14-02Pg1exHMNWJQEBPR:Layout 1 2/14/23 12:55 AM Page 1

పాఠశాల
సెల్ నెరవేర్చుకునేలా జిల్లాస్థాయిలో

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

సిఎం జగన్‌తో ఆస్ట్రేలియా ఎంపిల భేటీ 2లో

మార్చి 13కు రాజ్యసభ వాయిదా 5లో

శ్రీకాకుళం fb.com/vaartha

PUBLISHED FROM SRIKAKULAM, VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM

14-2-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 14, పేజీలు : 10+6 వెల : 6.50



సోమవారం బెంగళూరులోని యలహంకలో ఏరోఇండియా ఎయిర్ షోను ప్రారంభించి తిలకిస్తున్న ప్రధాని మోడీ. చిత్రంలో గవర్నర్ గెహ్లోట్, సిఎం బొమ్మయి తదితరులు

## ఆసియాలోనే అతిపెద్ద ఎయిర్‌షో

ఏరో ఇండియా 2023ను ప్రారంభించిన ప్రధాని మోడీ 2లో

# ఇక 'మా భవిష్యత్తు నువ్వు జగన్'

### మార్చి 18 నుంచి వైఎస్సార్సీ ప్రత్యేక కార్యక్రమం
### పనితీరు మారని ఎమ్మెల్యేలకు మరో అవకాశం
### సరిగ్గా పనిచేయని వారికి సీట్లు ఇవ్వను..
### 'గడపగడపకు' సమీక్షించిన సిఎం జగన్

**విజయవాడ,ఫిబ్రవరి13,ప్రభాతవార్తప్రతినిధి:** ఎంఎల్‌ఏలు పనితీరులో ఎప్పటికప్పుడు మెరుగుదల ఉండాలని ఏపి సిఎం వై.ఎస్.జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. మార్చి 18 నుంచి నుంచి 'మా భవిష్యత్తు నువ్వు జగన్' పేరిట ప్రత్యేక కార్యక్రమం నిర్వహించాలన్నారు. నియోజకవర్గంలో సంక్షేమ పథకాల అమలు, గడప, గడపకు కార్యక్రమం అంశంలో ఎంఎల్‌ఎల పనితీరుపై తనకు కచ్చితమైన నివేదిక ఉందన్నారు. ఈ విషయంలో పనితీరు సరిగ్గాలేని ప్రజాప్రతినిధులకు వచ్చే ఎన్నికల్లో సీట్లు మళ్లీ ఇవ్వడం కష్టమనే విషయాన్ని గ్రహించాలన్నారు. మనకు పదవులిచ్చింది, పనిచేయడానికి, ప్రజలు జరగని పనులు గురించి అడిగితే జవాబుదారీతనంతో ఉందాం. వాళ్లు అడిగినవి చేసి పెడదామని సిఎం జగన్ వ్యాఖ్యానించారు.సోమవారం ఆయన ఎంఎల్‌ఏ, ఎంఎల్సీ, మంత్రులు. ఇన్‌చార్జీలతో గడప, గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంపై సమీక్షను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ≫2



సోమవారం 'గడప,గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో సిఎం జగన్ దివంగత రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద నివాళిని అర్పిస్తున్న దృశ్యం

### వ్యవసాయ, అనుబంధ రంగాల్లో..

# మహిళలకు కీలక భాగస్వామ్యం

### వారికి జీవనోపాధి, సుస్థిర ఆదాయమే లక్ష్యం: సిఎం జగన్

**విజయవాడ, ఫిబ్రవరి13, ప్రభాతవార్త ప్రతినిధి:** వ్యవసాయంతో అనుబంధ రంగాల్లో గ్రామీణ మహిళలకు కీలక భాగస్వామ్యం కల్పించేందుకు ఏపీ ప్రభుత్వం చర్యలు చేపట్టింది.ఇప్పటికే పాడిపరిశ్రమ,సన్నజీవులు,కోళ్ళపెంపకం వంటి అంశాల్లో స్త్రీలకు ప్రభుత్వం అన్ని రకాలు చేయూతను అందిస్తోంది.ఈ చర్యలతో పాటు వ్యవసాయరంగంలో స్త్రీలకు అండగా నిలవాలనే దిశలో ప్రణాళికయుతంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సిఎం వైఎస్ జగన్మోహన రెడ్డి ఆదేశాలు జారీ చేసారు.అనుబంధరంగాల్లోను స్త్రీల భాగస్వామ్యం మరింత వృద్ధి చేసేందుకు ప్రభుత్వం సంపూర్ణ చేయూతను అందిస్తోందని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు.రైతులకు వ్యవసాయంతో పాటుగా ప్రత్యామ్నయ ఆదాయ వనరులను వృద్ధి చేసుకునేందుకు వీలుగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అందుబాటులోకి తీసుకుని వస్తుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు, సిఎం జగన్ జీవనక్రాంతితో పాటుగా వ్యవసాయరంగంలో అందుబాటులోకి తీసుకుని వచ్చిన వివిధ పథకాల అమలుపై ఎప్పటికప్పుడు విస్తృత స్థాయిలో పర్యవేక్షణ నిర్వహిస్తున్నారు. అధికారులకు ఈ పథకాల అమలుకు సంబంధించి అధికారులకు మార్గదర్శకాలు జారీ చేస్తున్నారు. ప్రతి రైతు ఆర్థికంగా వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాలపైన దృష్టిపెట్టాలన్నారు. వారు ఆర్థికంగా నిలద్రొక్కునేందుకు సంక్షేమ పథకాలను అమలు చేయాల్సివుందన్నారు.ఆ దిశలోఅక్క చెల్లెమ్మలు తక్కువ శ్రమ, తక్కువ పెట్టుబడితో ఆర్థికంగా పరిపుష్టిని సాధించి, జీవనస్థాయిని పెంచుకునేందుకు ప్రభుత్వం వారిని ప్రోత్సహిస్తుందన్నారు.

అందులో భాగంగానే అమూల్ పాలవెల్లువ కార్యక్రమంలో భాగంగా అమూల్‌తో చేసుకున్న ఒప్పందంతో అనుహ్య లాభాలను పాల ఉత్పత్తిదారులు సాధిస్తున్నారని వివరించారు.పాల ఉత్పత్తి రంగంలోమహిళలు గత ప్రభుత్వ హాయంలో కన్నా రెట్టింపు ఆదాయాన్ని సాధిస్తున్నారన్నారు. మహిళలకు వ్యవసాయ అనుబంధంగా జీవన క్రాంతి పథకం కింద 45 ఏళ్ల నుంచి 60 ఏళ్ల వారికి లబ్ధికల్పిస్తామన్నారు. మొత్తం మూడు విడతలుగా జీవన పథకాన్ని అమలు చేస్తారు. వ్యవసాయ అనుబంధరంగాలపై గత ప్రభుత్వాలు ఉదాశీనతను ప్రదర్శించాయన్నారు. వాటికి పునర్జీవం కల్పించాలని ప్రభుత్వం ఎన్నడు ఆలోచన చేయలేదన్నారు.తాను ప్రజాసంకల్ప పాదయాత్రం సందర్భంగా ఇచ్చిన ఈ రంగాలకు మంచి చేకూరుస్తామని వాగ్దానం చేసామన్నారు. ఈ రోజు నెరవేర్చామన్నారు.చిత్తశుద్ధితో పథకాలు చేపడితే ఎలా ఉంటాయన్న అనే అందుకు ఉదాహరణగా మనం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. అక్కచెల్లెమ్మలకు తోడుగా నిలవాలన్నదే తమ ప్రభుత్వ ఆశయమన్నారు. వారికి జీవనోపాధి కోసం ఐటీసీ,అమూల్,రిలయెన్స్ పీఅండ్‌జీ,హెచ్‌ఎల్ఎల్,అల్లానా వంటి సంస్థలతో ఒప్పందం,ఆయా సంస్థల సహకారంతో అక్కచెల్లెమ్మలకు ఆయా వ్యాపారాల్లో తోడ్పాటుకల్పిస్తామన్నారు. ఆ విధంగా వారికి వ్యాపారంలో లాభాలు వచ్చే విధంగా ప్రభుత్వం సహకారమందిస్తోందన్నారు.గొర్రెలు,మేకల యూనిట్లల్లో నాణ్యమైన జీవాలు రావడానికి వీలుగా ఇద్దరు పశువైద్యులు,సెర్ప్ అధికారులు,బ్యాంకు అధికారులతో కమిటీని ఏర్పాటు చేసామన్నారు.అవి లబ్ధిదారులకు అడుగడుగునా తోడుగా నిలుస్తాయన్నారు,వారికి ధృవీకరణ తరువాతే వాటి కొనుగోలుకు అవకాశం కల్పిస్తామన్నారు. గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాల ద్వారా జగనన్న జీవక్రాంతి,చేయూత,ఆసరా పథకాల ద్వారా అవసరమైన సేవలు అందిస్తామన్నారు,కీలకంగా పశువులు,జీవాలకు టీకాలు వేయండ,ఇతర వేటర్నరీ సర్వీసులు ఆర్బీకెల పరిధిలో చేస్తామన్నారు. రైతులకు మాదిరిగా పశువులకు పశు కిసాన్ క్రెడిట్ కార్డులు ఇస్తామన్నారు. వైఎస్సాఆర్ సన్నజీవుల నష్ట పరిహారం (ఇన్సురెన్స్)ను ఆర్బీకెల పరిధిలోకి తీసుకుని వస్తున్నామన్నారు.రాష్ట్రంలో మేకలు,గొర్రెలు పెంపకందారులకు అల్లానా గ్రూపు అందుబాటులో ఉంటుందన్నారు. వ్యవసాయ అనుబంధరంగా మరింత సృజనాత్మకతను సాదించే దిశలో మహిళలరు శిక్షణ అందిస్తామన్నారు. వ్యవసాయంతో పాటుగా మేకలు,పశువులు,కోళ్ళు. చేపల సాగు వంటివి చేపడితే రైతు కుటు ంబాలకు అండగా ఉంటుందన్నారు. కరువు,కాటకాలు వచ్చినా అవి ఆదుకుంటాయన్నారు.

# 'సుప్రీం' కొత్త జడ్జిల ప్రమాణం



జస్టిస్ రాజేశ్‌బిందాల్, జస్టిస్ అరవింద్‌కుమార్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా నియమితులైన జస్టిస్ రాజేశ్ బిందాల్, జస్టిస్ అరవింద్‌కుమార్‌ల చేత సోమవారం ఉదయం భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ ప్రమాణస్వీకారం చేయించారు. ఇప్పటివరకూ అలహాబాద్ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా ఉన్న జస్టిస్ రాజేశ్ బిందాల్, గుజరాత్ హైకోర్టు చీఫ్‌జస్టిస్‌గా ఉన్న జస్టిస్ అరవింద్‌కుమార్ సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా పదోన్నతి పొందారు.

కొత్తగా ఇద్దరు న్యాయమూర్తుల పదోన్నతితో సిజెఐతో కలిపి సుప్రీంకోర్టులో 34 మంది జడ్జీల నియామకం పూర్తయింది. ఈ ఇద్దరు న్యాయమూర్తుల పేర్లను సుప్రీంకోర్టు కొలీజియం జనవరి 31న ప్రతిపాదించగా, కేంద్ర న్యాయశాఖ క్లియరెన్స్ ఇవ్వడంతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోద ముద్ర వేశారు. 1961, ఏప్రిల్ 16న జన్మించిన బిందాల్ మూడేళ్ల 2 నెలలపాటు ఆ పదవిలో కొనసాగనున్నారు. 1962, జులై 14న జన్మించిన జస్టిస్ కుమార్ నాలుగేళ్ల 5 నెలలపాటు ఆ పదవిలో కొనసాగనున్నారు. సుప్రీంకోర్టు జడ్జిల పదవీ విరమణ వయసు 65 యేళ్లన్నది గమనార్హం.






# 17న కృష్ణాబోర్డు త్రిసభ్య కమిటీ భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, ఫిబ్రవరి13:** యాసంగి సీజన్‌లో ప్రాజెక్టుల కింద ఆయకట్టుకు సాగునీటి అవసరాలపై చర్చించి నీటి వాటాలను నిర్ణయించేందుకు ఈనెల 17న కృష్ణా నదీ యాజమాన్య బోర్డు త్రిసభ్య కమిటీ సమావేశం నిర్వహించనున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన ఈఎన్సీలతో పాటు కృష్ణా బోర్డు సభ్య కార్యదర్శి పాల్గొనే ఈ సమావేశం జలసౌధ బోర్డు కార్యాలయంలో జరగనుంది. ఈ నీటి సంవత్సరం కృష్ణా నదీ జలాల్లో తెలుగు రాష్ట్రాలు ఎంత నీటిని వినియోగించుకున్నదీ చర్చించి లెక్క తేల్చటంతో పాటు రెండు రాష్ట్రాలకు ఆ నీటిని మినహాయించి ప్రస్తుతం శ్రీశైలం నాగార్జున సాగర్ రిజర్వాయర్‌లో ఉన్న నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని రెండు రాష్ట్రాల అవసరాల మేరకు నీటి కోటాలపై నిర్ణయం తీసుకోనున్నారు. అంతేగాక వేసవిలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల తాగునీటి అవసరాలను కూడా చర్చించుకున్నారు.బోర్డు సభ్య కార్యదర్శి డి.ఎం రాయిపురే అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి రెండు రాష్ట్రాల ఈఎన్సీలు హాజరు కావాలని ఈ మేరకు బోర్డు కార్యాలయం సమాచారం అందజేసింది.



గవర్నర్ బిశ్వభూషణ్‌తో సిఎం జగన్

### రాజ్యాంగానికి వన్నె తెచ్చిన

# గవర్నర్ బిశ్వభూషణ్

### ఆయనతో మర్యాదపూర్వకంగా సిఎం జగన్ భేటీ

**విజయవాడ,ఫిబ్రవరి13,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ సంపూర్ణంగా సర్వతోముఖాభివృద్ధి చెందాలన్న లక్ష్యానికి గవర్నర్ బిశ్వభూణ్ చక్కని మార్గదర్శనం చేసారని సిఎం జగన్మోహనరెడ్డి అన్నారు.ఛతీస్‌గఢ్‌కు బదిలీపై వెళ్లనున్న గవర్నర్ బిశ్వభూణ్ హరిచందన్,ఆయన సతీమణ సుప్రవ దంపతులను సిఎం జగన్ తనశ్రీమతి భారతీతో కలసి సోమవారం మర్యాదపూర్వకంగా కలుసు ≫2



హతురాలి తల్లిని పరామర్శిస్తున్న వాసిరెడ్డి పద్మ

### తాడేపల్లిలో అంధయువతి

# దారుణ హత్య

### గంజాయి మత్తులో ఈ దుశ్చర్యకు పాల్పడిన నిందితుడు

### హతురాలి కుటుంబానికి అండగా ఉంటామన్న మహిళా కమిషన్ చైర్‌పర్సన్ పద్మ

**విజయవాడ, ఫిబ్రవరి13, ప్రభాతవార్తప్రతినిధి:** తాడేపల్లిలోని ఎన్టీఆర్ కట్ట ప్రాంతంలో సోమవారం ఓ అంధయువతి దారుణ హత్యకు గురైంది.అదే గ్రామానికి చెందిన ఒక యువకుడు ఆమెను గంజాయి మత్తులో కత్తితోదాడి చేసి చంపినట్లు సమాచారం.ఈ ఘటనలో నిందితునిపై కఠిన చర్యలు తీసుకుంటామని, హతురాలి కుటుంబాన్ని ఆదుకుంటామని ఎపి ≫2

### భక్త కన్నప్ప ధ్వజారోహణంతో శివయ్య బ్రహ్మోత్సవాలకు శ్రీకారం 3లో

14-02Pg2exHMNWJQE:Layout 1 2/14/23 12:56 AM Page 1





సోమవారం గడప,గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు

# ఇక 'మా భవిష్యత్తు నువ్వు జగన్'

≫ సరిగ్గా పనిచేయని శాసనసభ్యుల వివరాలు వెల్లడించారు. ఇంకా 14నెలలు గడువుంది. కష్టపడండి ప్రయోజనం ఉంటుందని హితవు పలికారు.ఏం చేయలేదని,అడగటం సహజం, మనం చేసినవి, చేయబోతున్నవి చెబుదామని వ్యాఖ్యానించారు. మనంప్రజలపైన, వాళ్లు మనపైన నమ్మకం పెట్టుకున్నామన్నారు. మన పనితీరు అడుగుతున్నారు, చేస్తున్నారు కాబట్టి ఇంకా మంచి చేయాలని అడుగుతున్నారు.దేశ చరిత్రలోనే సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ వాటి ఫలితాలపైనా ఆరా తీస్తూ అందరికి అందుతున్నాయో లేదో తెలుసుకుని వస్తున్నాం.గడప,గడపకు వెళ్లకుండా సాకులు చెప్పకండి. అధికారులపై దూషణలకు దిగుతూ మన అసమర్థతను చాటుకోవడం ఎంత వరకు సబబనేదో ఆలోచించుకోవాలన్నారు.అటువంటి ఎంఎల్ఏలు తమ పనితీరు మార్చుకోవాలన్నారు. నిర్లక్ష్యం అస్సలు ఉపేక్షించను. ఇప్పటికైనా అప్రమత్తమయితే మంచి ఫలితాలుంటాయన్నారు.మార్చి 18 నుంచి మనం ప్రారంభించే మా భవిష్యత్తు నువ్వు జగన్ కార్యక్రమంలో చేపట్టాల్సిన అంశాలు,పార్టీ కార్యకర్తల అనుసరించాల్సిన వ్యూహాలపై అంతర్గత ఆదేశాలను సిఎం జగన్ ఈ సమావేశంలో జారీ చేసారు.ఇప్పటి వరకు 93శాతం మంది గృహసారథులను, కన్వీనర్లు నియమించుకున్నామన్నారు. మిగిలిన వాళ్లను వీలైనంత త్వరగా నియమించాలన్నారు.రాష్ట్రంలో మనం 175 స్థానాలను వచ్చే ఎన్నికల్లో గెలవాలన్నారు.మనం కలిసి పనిచేస్తే,ఇగోలకు పోకుండా ఉంటే మనం అన్ని సీట్లు గెలిచి తీరతామన్నారు.విపక్షాలు విశృతంగా వ్యవహరిస్తాయి,విషప్రచారాలు చేస్తాయన్నారు. వాటిని మనం ఎదురు వెళ్లాలన్నారు.మనం కబుర్లు చెప్పం.కార్యాచరణతో ఉంటాం,ఇక మనం ప్రజలు విశ్వసిస్తున్నాం,వారు మనతో ఉంటారన్నారు.గత ప్రభుత్వం అస్సలంటా విఫలమైంది.ఈ విషయాన్ని మనం ప్రజలకు గడప,గడపలో వివరించాలన్నారు.రాష్ట్రంలో పార్టీపరంగా మనం నిర్మాణాత్మకంగా వ్యవహరిస్తున్నామన్నారు. ఇప్పటికి 5లక్షల మంది గృహసారథులను నియమించుకున్నామన్నారు. ఫిబ్రవరి16లోగా అక్కడక్కడ మిగిలినవి పూర్తి చేయాలన్నారు. రాష్ట్రంలో 365 మండలాల్లో మొదటి విడత గ్రామ సారథుల శిక్షణ పూర్తయిందని,రెండవ విడత ఈనెల 14 నుంచి ప్రారంభమవుతుందన్నారు. ఫిబ్రవరి19 వరకు ఇవి నడుస్తాయన్నారు.మండలాల వారిగా జరిగే ఈ శిక్షణ కార్యక్రమాల్లో ఎంఎల్ఏలు విధిగా పాల్గొనాలన్నారు.ఆ తరువాత సచివాలయాల కన్వీనర్లు,గృహసారథులను డోర్‌టుడోర్ కాంపెయిన్ చేయాలన్నారు.గత ప్రభుత్వం కన్నా మనం ప్రభుత్వం అందించిన మెరుగైన పాలనా విధానాలను ప్రజలకు వివరించాలన్నారు.ఉన్నది లేనట్లు, లేనిది ఉన్నట్లు ప్రచారం, ప్రసారాలు చేసే కొన్ని మాధ్యమాలను తిప్పి కొడదామన్నారు. ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్లు నియోజకవర్గాలు ఐయిదు జిల్లాల్లో ఎంఎల్సీ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి.ఆయా జిల్లాల ప్రజాప్రతినిధులు,మంత్రులు సంఘటితంగా. వ్యూహాత్మకంగా వ్యవహరించి అన్ని స్థానాలు గెలుచుకోవాలన్నారు. సిఎం జగన్ ఈసమావేశం ఆరంభంలో ప్రాంగణంలో వున్న దివంగత వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సమావేశంలో సీఎం జగన్ చలోక్తులు విసురుతూ,ప్రజాప్రతినిధులను ఉత్తేజపరుస్తూ మాట్లాడారు. పనితీరు సరిగ్గాలేని ఎంఎల్ఏ జాబితాను ఆయన ఈ సమావేశంలో చదివినా,వారిని ఎలా తమ పని మెరుగుపర్చుకోవాలో వివరించారు.మనం జనంతో మమేకమైనవారం, వారి మధ్య నుంచే వచ్చాం,వారితోనే ఉంటాం,మళ్లీ విజయం సాధిస్తామనే దీమాను వ్యక్తం చేసారు.

# ఆసియాలోనే అతిపెద్ద ఎయిర్‌షో

**బెంగళూరు, ఫిబ్రవరి 13:** కర్ణాటకలో జరుగుతున్న లోహ విహంగాల ఆకర్షణీయమైన ప్రదర్శన 'ఏరో ఇండియా–2023'ను ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం ఉదయం ప్రారంభించారు. ఐదు రోజుల పాటు అంటే 17వ తేదీ వరకు యలహంక వైమానిక స్థావరంలో దేశ విదేశాలకు చెందిన యుద్ధ, పౌర విమానాలు, హెలికాప్టర్లు కొలువు తీరబోతున్నాయి. ఇది ఆసియాలోనే అతిపెద్ద ఎయిర్ షో కావడం విశేషం. రక్షణ శాఖ ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఏరో ఇండియాను ఆర్భాటంగా నిర్వహిస్తోంది. ఈ ఎయిర్‌షోను ప్రారంభించేందుకు మోదీ ఆదివారం రాత్రే మోదీ బెంగళూరుకు చేరుకున్నారు. ఆయనకు సిఎం బసవరాజ్ బొమ్మై తదితరులు ఘన స్వాగతం పలికారు. ఈ షోను ప్రారంభించిన అనంతరం పలు విమానాల విన్యాసాలను ఆయన తిలకించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కర్ణాటక ముఖ్యమంత్రి బసవరాజు బొమ్మై తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, ఈ ప్రదర్శన ఎన్నో అవకాశాలకు రన్‌వేగా నిలుస్తుందన్నారు. 'నవ భారత సామర్థ్యాలను చాటిచెప్పేందుకు బెంగళూరు గగనతలం వేదికైంది. ఏరో ఇండియా మన బలాన్ని, సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తోంది. ఇది కేవలం ప్రదర్శన మాత్రమే కాదు. మన ఆత్మవిశ్వాసానికి ప్రతీక. ఈ రోజు దాదాపు 100 దేశాలు మన ప్రదర్శనలో పాల్గొంటున్నాయంటే, భారత్‌పై ఈ ప్రపంచానికి ఎంత విశ్వాసం ఉందో స్పష్టమవుతోంది. ఇప్పుడు విదేశీ రక్షణ రంగ ఉత్పత్తులకు మన దేశం కేవలం మార్కెట్ మాత్రమే కాదు, ఎన్నో దేశాలకు బలమైన రక్షణ భాగస్వామిగా మారింది. ప్రపంచంలోనే అతిపెద్ద రక్షణ రంగ ఎగుమతిదారుగా ఎదిగే దిశగా భారత్ ముందడుగు వేస్తోంది అని మోదీ వెల్లడించారు.

**సందర్శకులకు అనుమతి**

కరోనా కారణంతో 2021లో జరిగిన గత వైమానిక ప్రదర్శనలో సందర్శకులకు అవకాశం కల్పించలేదు. ఈ సారి ఎలాంటి ఆంక్షలు లేకపోవడంతో టిక్కెట్లకు కూడా భారీగా జనం వచ్చారు. 16,17 తేదీల్లో ప్రదర్శనను సాధారణ ప్రజానీకం సందర్శించవచ్చు. విమానాల విన్యాసాలు ఉదయం 10 గంటలకు, మధ్యాహ్నం 2 గంటలకు చొప్పున రోజుకు రెండుసార్లు జరుగుతాయి. ప్రదర్శనలో ప్రపంచంలోని పలు దేశాల వైమానిక సంస్థలు, వాయుసేన విమానాలు పాల్గొంటాయి. హెలికాప్టర్లు, విమానాలు, రక్షణ రంగ పరికరాల తయారీ కంపెనీలు తరలివచ్చాయి. నూతన రక్షణ రంగ వస్తు ప్రదర్శన కుతూహలం కలిగించనుంది. ఈ ఐదు రోజులూ సమావేశాలు, విమానాల కొనుగోలు ఒప్పందాలు జరగనున్నాయి. సందర్శకుల కోసం ఫుడ్ కోర్టులను ఏర్పాటు చేశారు. నగరం నలుమూలల నుంచి యలహంకకు బిఎంటిసి ప్రత్యేక బస్సులు నడపనుంది. ఈ యేడాది రికార్డుస్థాయిలో 98 దేశాలు ఈ ప్రదర్శనలో పాల్గొంటున్నాయి. 809 రక్షణ, వైమానిక రంగ ప్రదర్శనకారులు తమ విన్యాసాలను ప్రదర్శించనున్నారు. భారతీయ, విదేశీ రక్షణ రంగ సంస్థలు ఈ ప్రదర్శనలో భారీ ప్రదర్శనకారుల విభాగంలో తమ ఉత్పత్తులను ప్రదర్శించనున్నారు. వీటిల్లో ఎయిర్‌బస్, బోయింగ్, లాక్హీడ్ మార్టిన్, ఇజ్రాయెల్ ఏరోస్పేస్, బ్రహ్మోస్ ఏరోస్పేస్, ఆర్మీ, ఏవియేషన్, హెచ్‌సి రోబోటిక్స్, సాబ్, సఫ్రాన్, రోల్స్ రాయిస్, ఎల్‌అండ్‌టి, భారత్ ఫోర్జ్ లిమిటెడ్, హెచ్‌ఎఎల్, బిఇఎల్, బిడిఎల్, డిఇఎంఎల్ వంటి సంస్థలున్నాయి. ఈ ఎయిర్‌షోలో భాగంగా భారత్; విదేశీ రక్షణ కంపెనీల మధ్య రూ.75 వేల కోట్ల విలువైన 251 ఒప్పందాలు జరగనున్నట్లు కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. కాగా 2019 ఏరో ఇండియాలో రెండు సూర్యకిరణ్ విమానాలు ఆకాశంలో ఢీకొట్టుకుని కూలిపోగా పైలట్లు గాయపడ్డారు. మరుసటి రోజు పార్కింగ్, ప్రదేశంలో మంటలు చెలరేగి వందకుపైగా కార్లు బూడిదగా మారాయి. ఈ సారి అటువంటి విపత్తులు సంభవించకుండా పకడ్బంధీ ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.



యలహంకలో వినూత్న ఎయిర్‌షోను తిలకిస్తున్న ప్రధాని మోదీ

# కేంద్రంపై పోరాటానికి ఉమ్మడి వ్యూహం కోసం
# 14 ప్రతిపక్షాల నేతలు సమావేశం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** పార్లమెంట్‌లోని 14 ప్రతిపక్ష పార్టీలకు చెందిన నేతలు సోమవారం సమావేశమయ్యారు. పార్లమెంట్ ఉభయసభల్లో వ్యూహాత్మకంగా కేంద్ర ప్రభుత్వంపై పోరాడేందుకు ఐక్యంగా వ్యవహరించాలని నిర్ణయించే దిశగా ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. రాజ్యసభలో కాంగ్రెస్ పక్షం నేతయైన మల్లికార్జున్‌ఖర్గే చాంబర్‌లో ప్రతిపక్ష నేతల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్, ఆర్‌జెడి, డిఎంకె, ఎన్‌సిపి, జెడియు, ఆప్, వామపక్ష పార్టీల నేతలు పాల్గొన్నట్లు అధికారికవర్గాలు తెలిపాయి. అదానీ గ్రూప్‌పై వచ్చిన ఆరోపణల విషయంలో సంయుక్త పార్లమెంటరీ కమిటీతో దర్యాప్తు జరిపించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే.

## తాడేపల్లిలో అంధ బాలిక హత్య ఘటనపై
# సిఎం జగన్ స్పందన
## హతురాలి కుటుంబానికి రూ.10లక్షల ఆర్థిక సాయం

**విజయవాడ,ఫిబ్రవరి13,ప్రభాతవార్తప్రతినిధి:** తాడేపల్లిలో అంధబాలిక హత్యపై సిఎం జగన్ తీవ్రంగా స్పందించారు. హతురాలి కుటుంబానికి రూ.10లక్షల ఆర్థిక సాయాన్నిప్రకటించారు. ఒక అంధ బాలిక పట్లగా నిర్దాక్షిణ్యంగా వ్యవహరించిన ఘటనపై విచారణ త్వరిగతిన జరగాలన్నారు. నిందితునిపై దిశ పరిధిలో కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.బాలికపట్ల ముందురోజు అనుచితంగా వ్యవహరించిన అంశంపై పోలీసు స్పందించని విషయాన్ని సీఎం జగన్ సీరియస్‌గా తీసుకున్నారు.అక్కడి పోలీసులు ఎందుకు నిఘా చర్యల విషయంలో విఫలమవుతుందనే అంశంపై శాఖ పరమైన విచారణ జరగాలని సిఎం జగన్ ఆదేశించారు.

# సిఎం జగన్‌ను కలుసుకున్న ఆస్ట్రేలియా ఎంపిలు



సోమవారం సిఎం జగన్‌ను కలుసుకున్న ఆస్ట్రేలియా ఎంపీలు

**విజయవాడ,ఫిబ్రవరి13,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో వాణిజ్య విధానాలు,ఇతర దేశాలతో దౌత్య సంబంధాలపై రాష్ట్రంలో ఆస్ట్రేలియాకు చెందిన ఎంపీల బృందం పర్యటించింది,ఎపిలో వాణిజ్య విధానాలపై ఆసక్తిని వ్యక్తం చేస్తూ ఈ విషయంలో ఎపి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను అభినందించింది.ఈ పర్యటనల్లో భాగంగా ఆస్ట్రేలియాకు చెందిన విక్టోరియా స్టేట్‌కు చెందిన లేబర్‌పార్టీ ఎంపిలు సిఎం జగన్‌ను కలిసారు. వీరిలో లేజిస్లేటివ్ కౌన్సిల్ ప్రభుత్వ విప్.లెజిస్లేటివ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ ఉన్నారు.వీరు సిఎం జగన్ తమ పర్యటనల్లో భాగంగా సోమవారం తాడేపల్లిలోని ఆయన కార్యాలయంలో కలుసుకున్నారు. ఎనర్జీ, విద్య, నైపుణ్యాభివృద్ధి రంగాలపై సిఎం జగన్ ప్రభుత్వం చూపిస్తున్న చొరవనుఈ సందర్భంగా వారు సిఎం జగన్ ఎదుట ప్రస్తావించి, ప్రశంసించారు.పవన విద్యుత్తు,సౌరశక్తి రంగాల కింద ఎపి ప్రభత్వం కార్యకలపాలు ఆసక్తికరంగా ఉన్నాయని సిఎం జగన్‌ను కలిసిన తరువాత మీడియాతో ఆస్ట్రేలియా లేజిస్లేటివ్ కౌన్సిల్ ప్రభుత్వ విప్‌లీటర్మ లీస్ తెలిపారు. ఎపి ప్రభుత్వానికి ఆయా రంగాల్లో తమ సహకం ఉంటుందని తెలిపారు.ఆస్ట్రేలియా ఎంపీలను రాష్ట్ర ప్రభుత్వం తరపున సిఎం జగన్ ఘనంగా సత్కరించారు.

**SINGAM KUIL YELLOW MONDAY**
DrawDate on:13/02/23

DAY - SINGAM SERIES Dr No:174
1st Prize Rs.100000/- 786725
2nd Prize Rs.7000/- 79188
3rd Prize Rs.3500/-
08235 21864 29792 56577 64132 71508 73695 81570 94585 97279
4th Prize Rs.200/-
1075 1172 1251 1517 1712 6916 6959 8653 8934 9275
5th Prize Rs.100/-
0698 0753 1214 3254 3794 5918 7049 8225 8317 9822
6th Prize Rs.50/-
0001 0826 3113 4196 6020 6940 9098 0082 0907 3193 4204 6114 6947 9214 0193 1037 3285 4442 6132 7115 9305 0221 1219 3294 4523 6198 7562 9340 0283 1227 3305 4552 6289 7856 9425 0286 1228 3449 4635 6394 8010 9514 0322 1351 3506 4726 6417 8033 9672 0336 1503 3681 4821 6554 8040 9823 0344 1693 3800 4844 6737 8140 9877 0364 1843 3818 4845 6795 8275 9926 0413 2819 3826 5204 6827 8492 0448 2858 3893 5564 6890 8562 0475 3019 3920 5650 6904 8900 0508 3025 4046 5942 6908 9037 0818 3097 4097 5980 6931 9056

DAY - KUIL SERIES Dr No:174
1st Prize Rs.100000/- 473752
2nd Prize Rs.7000/- 90917
3rd Prize Rs.3500/-
01361 13969 16329 16411 27491 28028 66502 78619 89717 91835
4th Prize Rs.200/-
2241 4378 4395 4427 6741 6862 7944 8117 8953 9496
5th Prize Rs.100/-
0411 0872 0948 2249 3291 3421 3601 5862 6617 7812
6th Prize Rs.50/-
0119 2175 3745 5145 6260 7476 8829 0271 2218 3810 5270 6267 7575 8846 0376 2340 3823 5326 6299 7684 8926 0410 2352 4034 5587 6432 7718 8989 0420 2701 4277 5593 6503 7738 8998 0469 2738 4319 5621 6570 7742 9039 0641 2753 4321 5744 6601 7780 9757 0786 2773 4323 5827 6644 8179 9774 0897 2784 4359 5897 6984 8242 9798 0938 2817 4459 5913 7008 8336 9986 0990 2978 4616 5967 7189 8371 1215 3347 4670 6144 7240 8575 1311 3443 4994 6199 7278 8584 1591 3566 5101 6232 7292 8757 1892 3663 5137 6244 7394 8806

**THANGAM VAIRAM LUCK MONDAY**
DrawDate on:13/02/23

DAY - THANGAM SERIES Dr No:174
1st Prize Rs.100000/- 887591
2nd Prize Rs.7000/- 41349
3rd Prize Rs.3500/-
00119 07094 07529 17465 18045 29122 44778 52027 68589 79745
4th Prize Rs.200/-
1164 1812 2545 4849 4953 5685 8072 8486 8949 9811
5th Prize Rs.100/-
0050 1084 1633 3764 4026 4699 4824 5665 6947 8341
6th Prize Rs.50/-
0068 2264 3882 5301 6682 8457 9598 0118 2450 3966 5348 7176 8488 9614 0225 2661 3972 5376 7547 8528 9622 0653 2685 4090 5417 7643 8573 9688 0763 2880 4269 5597 7803 8611 9739 0778 2936 4283 5628 7822 8613 9793 0963 2975 4301 5814 7893 8824 9824 1247 3024 4487 5821 7899 8841 9837 1347 3037 4717 5850 7900 8944 9952 1393 3067 4776 6072 8035 8965 9971 1511 3381 4873 6131 8046 8988 1572 3495 4917 6206 8144 9098 1869 3730 5006 6460 8178 9114 2215 3762 5093 6546 8277 9286 2248 3770 5120 6661 8405 9292

DAY - VAIRAM SERIES Dr No:33
1st Prize Rs.50000/- 275639
2nd Prize Rs.7000/- 45630
3rd Prize Rs.3500/-
20012 25684 33234 53642 53991 54845 65664 80344 81671 93652
4th Prize Rs.200/-
0142 0881 1200 1581 1784 4466 4625 5769 6113 9914
5th Prize Rs.100/-
0506 2128 2958 3705 4933 5324 5549 6996 7039 8669
6th Prize Rs.50/-
0294 1707 4348 5296 6782 8150 9293 0353 2121 4448 5316 6979 8206 9402 0443 2454 4519 5534 7027 8255 9542 0460 2567 4580 5550 7041 8267 9557 0521 2697 4607 5649 7185 8403 9702 0744 2953 4738 5657 7229 8483 9766 0882 3059 4881 5661 7426 8509 9852 0910 3305 4919 5711 7428 8815 9898 0957 3472 5015 5748 7510 8934 9929 1243 3798 5072 5752 7722 8991 9989 1246 3948 5082 5850 7739 9001 1320 3950 5109 6404 7768 9009 1339 4110 5163 6535 7932 9016 1497 4157 5187 6565 7965 9088 1557 4230 5268 6651 7968 9263

**KUMARAN VISHNU SUN MONDAY**
DrawDate on:13/02/23

DAY - KUMARAN SERIES Dr No:174
1st Prize Rs.50000/- 135675
2nd Prize Rs.7000/- 24476
3rd Prize Rs.3500/-
35793 37067 40017 72772 75541 79335 82132 91561 94004 95628
4th Prize Rs.200/-
2367 3855 4549 4988 6671 6970 8489 8609 8989 9989
5th Prize Rs.100/-
2432 3373 3910 3969 4857 5816 6074 7208 8094 8451
6th Prize Rs.50/-
0003 1769 2570 4523 5794 6963 8718 0299 1776 2604 4535 5871 6991 8779 0399 1923 2707 4594 5893 7005 8849 0441 1928 2792 4732 6436 7298 8935 0712 1933 3005 4813 6667 7507 9074 0715 1998 3147 4833 6685 7564 9078 0937 2046 3153 4893 6693 8081 9196 1129 2047 3156 4974 6706 8167 9460 1178 2058 3255 5164 6719 8196 9571 1454 2077 3259 5231 6724 8240 9714 1528 2101 3529 5315 6738 8345 1597 2113 3584 5464 6780 8349 1607 2536 4266 5551 6827 8524 1716 2543 4457 5636 6866 8579 1745 2551 4499 5710 6909 8622

DAY - VISHNU SERIES Dr No:174
1st Prize Rs.50000/- 847720
2nd Prize Rs.7000/- 37632
3rd Prize Rs.3500/-
03291 06228 36888 42966 67801 77323 82948 83096 92706 99461
4th Prize Rs.200/-
0201 0441 1150 1298 7145 7312 8236 8416 9451 9837
5th Prize Rs.100/-
1346 2254 2412 3045 5530 5638 6037 6348 8539 8918
6th Prize Rs.50/-
0001 1738 3158 4622 5896 7389 8785 0067 1771 3349 4739 5966 7419 8920 0082 1804 3392 4803 5998 7479 8993 0212 1901 3403 4941 6250 7598 9232 0307 1948 3428 5063 6276 7630 9368 0386 2025 3511 5228 6302 7686 9539 0588 2079 3544 5283 6354 7867 9546 0664 2171 3615 5374 6545 7883 9864 0831 2178 4113 5409 6758 8002 9929 1034 2384 4220 5534 6765 8149 9938 1154 2444 4222 5575 6874 8186 1262 2564 4251 5757 6994 8361 1500 2694 4359 5804 7103 8454 1516 2777 4509 5885 7223 8608 1593 2990 4605 5889 7280 8654

**ROSA DEAR ROYAL MONDAY**
DrawDate on:13/02/23

DAY - ROSA SERIES Dr No:174
1st Prize Rs.100000/- 126418
2nd Prize Rs.7000/- 43789
3rd Prize Rs.3500/-
07057 09892 31727 34266 40674 41945 50610 73424 76278 97650
4th Prize Rs.200/-
3369 3659 3817 6837 7287 7379 8813 9371 9579 9809
5th Prize Rs.100/-
0339 1501 1724 1969 2255 4066 4104 4927 8673 9664
6th Prize Rs.50/-
0049 2577 3766 5242 6033 7296 9023 0088 2604 3793 5245 6147 7468 9087 0178 2627 3813 5286 6225 7552 9160 0275 2642 3909 5290 6303 7570 9358 0281 2684 4151 5425 6316 7628 9417 0323 2740 4370 5498 6389 7775 9677 0425 2880 4501 5610 6423 7910 9748 0558 2901 4599 5628 6612 7939 9817 0696 3016 4638 5639 6619 8294 9886 0985 3195 4745 5677 6654 8300 9997 1219 3224 4895 5738 6704 8448 1256 3236 5060 5784 6808 8625 1389 3355 5183 5853 6944 8632 1874 3418 5237 5886 7060 8719 1974 3677 5241 6017 7158 8847

DAY - DEAR SERIES Dr No:174
1st Prize Rs.100000/- 536184
2nd Prize Rs.7000/- 21648
3rd Prize Rs.3500/-
12249 18953 22541 46468 47164 65472 69597 71838 78690 93557
4th Prize Rs.200/-
0309 0420 0912 0921 3057 3252 3711 7339 8483 8717
5th Prize Rs.100/-
1271 1554 2692 2848 3971 5239 5672 5739 8036 8565
6th Prize Rs.50/-
0088 1486 2567 4148 6211 7648 8394 0115 1627 2815 4390 6349 7675 8460 0128 1662 2861 4949 6406 7741 8540 0239 1710 3085 4960 6547 7797 8583 0259 1777 3093 5029 6701 7828 8585 0293 1780 3134 5037 6720 8058 8603 0325 1872 3155 5043 6818 8085 8765 0327 1964 3180 5155 6825 8120 8929 0370 2068 3507 5208 6869 8121 9107 0466 2223 3724 5294 6975 8152 9309 0545 2303 3936 5343 7005 8246 0856 2364 3938 5571 7130 8267 1005 2404 3972 5778 7527 8271 1083 2406 4004 5971 7534 8341 1111 2499 4126 6155 7596 8377

**NALLANERAM MANI LUCK MONDAY**
DrawDate on:13/02/23

DAY - NALLANERAM SERIES Dr No:174
1st Prize Rs.50000/- 751406
2nd Prize Rs.7000/- 72428
3rd Prize Rs.3500/-
18074 30730 35670 44489 46124 49059 52036 69394 70765 93642
4th Prize Rs.200/-
0132 0728 3456 5047 5337 7361 7789 8077 8478 9816
5th Prize Rs.100/-
0264 0328 1200 2906 4801 5311 5435 6824 7730 8299
6th Prize Rs.50/-
0098 1279 2818 4104 5362 7499 8649 0119 1311 2820 4147 5381 7563 8798 0161 1415 2932 4211 5464 7676 9071 0284 1472 3086 4465 5728 7736 9350 0311 1689 3198 4476 5851 7805 9428 0318 1837 3257 4485 5895 7914 9527 0388 2084 3320 4500 5958 7951 9662 0461 2143 3329 4699 6295 8173 9827 0571 2248 3362 4734 6438 8223 9882 0682 2296 3387 4781 6596 8310 9912 0815 2379 3410 4874 6699 8357 0969 2408 3507 4923 6971 8387 1105 2503 3838 4997 7132 8390 1206 2716 3869 5081 7197 8501 1229 2784 3952 5279 7413 8542

DAY - MANI SERIES Dr No:33
1st Prize Rs.50000/- 687897
2nd Prize Rs.7000/- 67483
3rd Prize Rs.3500/-
01628 07399 52004 52125 57419 65081 65968 67205 84155 84822
4th Prize Rs.200/-
2525 4615 5195 5366 6466 6721 7684 8282 8516 9515
5th Prize Rs.100/-
0375 1618 1657 1860 5544 6163 7031 7333 8203 8599
6th Prize Rs.50/-
0086 1257 2411 3845 5347 6760 8714 0279 1338 2460 3867 5524 6840 8743 0394 1436 2468 4185 5549 6884 8843 0528 1465 2512 4202 5851 7082 9263 0552 1579 2526 4417 5949 7477 9307 0833 1729 2664 4430 5980 7536 9336 0881 1792 2706 4466 5997 7650 9339 0952 1837 2791 4556 6335 7678 9417 1009 1878 2827 4770 6348 8081 9604 1055 1885 2953 4845 6384 8216 9657 1061 1955 3008 4955 6597 8320 1086 1993 3100 5226 6681 8399 1124 2052 3109 5257 6711 8473 1193 2080 3257 5276 6717 8564 1255 2221 3714 5314 6723 8582

**SWARNALAXMI LION PEARL MONDAY**
DrawDate on:13/02/23

DAY - SWARNALAXMI SERIES Dr No:174
1st Prize Rs.50000/- 527333
2nd Prize Rs.7000/- 62674
3rd Prize Rs.3500/-
16205 16706 27640 38831 49407 62131 73324 73914 84544 95438
4th Prize Rs.200/-
0294 1615 2675 2905 5870 6245 7042 7986 8669 8803
5th Prize Rs.100/-
0392 1143 1745 3349 6926 7382 7780 8832 9217 9992
6th Prize Rs.50/-
0091 1751 3320 4616 6425 7921 9010 0208 2062 3574 4713 6588 8079 9100 0249 2104 3626 4722 6738 8115 9231 0305 2164 3721 4791 6916 8122 9324 0379 2247 3909 4796 6936 8355 9405 0433 2320 3952 5004 7121 8356 9700 0768 2356 3984 5198 7167 8391 9727 0943 2465 4169 5245 7168 8437 9845 1165 2547 4261 5386 7280 8563 9862 1341 2751 4433 5449 7305 8605 9909 1411 2790 4436 5485 7326 8649 1466 2807 4441 5497 7369 8713 1539 2943 4504 5890 7565 8858 1547 3133 4595 6296 7657 8915 1558 3263 4606 6403 7696 8941

DAY - LION SERIES Dr No:33
1st Prize Rs.50000/- 315140
2nd Prize Rs.7000/- 48845
3rd Prize Rs.3500/-
15604 26380 26819 37379 48514 59775 61416 72211 83924 94266
4th Prize Rs.200/-
0719 1077 1526 3521 4305 4336 5351 6552 6970 9622
5th Prize Rs.100/-
0105 0620 0784 1460 1706 4249 5583 8015 8848 9621
6th Prize Rs.50/-
0013 1220 2890 4208 5732 7646 9067 0027 1306 2919 4335 5816 7942 9238 0089 1355 3038 4496 5888 8067 9259 0106 1581 3102 4574 5926 8105 9297 0140 1682 3186 4714 5948 8154 9358 0160 1770 3232 4861 6008 8462 9464 0169 1794 3332 4935 6066 8532 9492 0233 1882 3466 5099 6268 8588 9511 0245 1965 3478 5115 6325 8736 9709 0347 1978 3535 5139 6413 8764 9757 0489 1982 3571 5188 6570 8787 1041 1987 3576 5189 6653 8911 1049 2128 3705 5191 6667 8929 1158 2451 3749 5348 7068 8949 1208 2833 3843 5504 7087 9041

# గవర్నర్ బిశ్వభూషణ్

≫ కున్నారు. ఈ సందర్భంగా గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ నివాసగృహం వద్ద రాజ్‌భవన్ అధికారులు సూర్యప్రకాశ్,నారాయణస్వామి ఇతర సిబ్బంది నుంచి సిఎం జగన్ దంపతులు ఘన స్వాగతం లభించింది.ఉభయ కుశలోపరి అనంతరం గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌తో సిఎం జగన్ బేటీ అయ్యారు. హుందాతనంతో ఆయన రాష్ట్రానికి చేసిన సేవలు మరువలేనివన్నారు. పరిపాలనా వ్యవస్థలో తాను నూతనంగా అడుగులు పెట్టిన నేపథ్యంలో గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ అందించి సహకారం ఎన్నటికి మరువలేనివన్నారు.రాష్ట్రానికి గవర్నర్ బిశ్వభూషణ్ అందించన సేవలు రాజకీయాల్లోను, పాలనవ్యవస్థకు ఒక గుర్తింపును తీసుకుని వచ్చాయన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు రాజ్యాంగానికి వన్నె తెచ్చారన్నారు. ప్రజలతో దగ్గరగా సంబంధ బంధావ్యాలు కలిగివున్నారన్నారు.గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచివుంటారన్నారు. ఆయన వెళ్లవలసి రావడం ప్రజాస్వామ్య సంప్రదాయ రీత్యా బాధాకరమైనా,దేశంలోని మరో రాష్ట్రానికి గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ విశిష్ట సెవలందుతాయన్నారు. అక్కడికి ప్రజలకు మేలు జరుగుతుందన్నారు.గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌తో మాట్లాడే సందర్భంలో సిఎం జగన్ భావోద్వేగానికి గురైనట్లు సమాచారం. ప్రభుత్వానికి,గవర్నర్ నడుమ అవగాహనతో కూడిన సంబంధాలు ఉంటే ప్రజాస్వామ్యవ్యవస్థలో ఎటువంటి ఫలితాలు సాధించవచ్చునో గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ నిరూపించారన్నారు. సిఎం జగన్,ఆయన శ్రీమతి భారతీలు గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్, సుప్రవ దంపతులను సముచితరీతిన సత్కరించి. జ్ఞాపికలను, నూతన వస్త్రాలను అందజేసారు. గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ దంపతులు సిఎం జగన్ దంపతులను సత్కరించి జ్ఞాపికలను ఇచ్చారు.సిఎం జగన్ తన పట్ల చూపిన ఆపాయ్యత,అనురాగాల పట్ల గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.అవినీతి,పారదర్శకత్తో కూడిన పాలనా వ్యవస్థను ఏర్పాటు చేయాలన్న లక్ష్యంలో ఆత్మస్థయిర్యం, నిబ్బరత్తో ముందుకు సాగిపోవాలని ఉద్భోదించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో విశ్వసనీయతే రాణింపు దోహదం చేస్తుందని వ్యాఖ్యానించారు.

# అంధయువతి దారుణ హత్య

≫ మహిళా కమీషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ ప్రకటించారు. యువతిని దారుణ హత్యచేసిన నిందితునిపై అతనికి సహకరించిన వారిపై చర్యలు కోరుతూ విజయవాడ ప్రభుత్వాస్పత్రి మార్చురీ దగ్గర కొద్దిసేపు మహిళా సంఘాలు ఆందోళన చేసాయి.ఎన్టీఆర్ కట్ట ప్రాంతంలో నివశించే తల్లిదండ్రులతో కలిసి నివసిస్తున్న అంధయువతి (17)ని అదే గ్రామానికి చెందిన యువకుడు రాజు గంజాయి మత్తులో నిన్న ఇంట్లోకి చొరబడి అనుచితంగా ప్రవర్తించాడు.అతని చేష్టలతో కుంగిపోయిన యువతి ఆమె తల్లిదండ్రులకు ఫిర్యాదు చేయడంతో తీవ్రంగా మందలించారు. రాజు ఈ విషయంలో తనకు ఎటువంటి చెడు ఉద్దేశంలేదని, మత్తులో తొందరపడ్డానని పెద్దల ఎదుట ప్రాధేయపడ్డాడు. తనను క్షమించాలని కోరాడు.దీంతో అంతా సమసిపోయిందని భావించారు.అతనిపైకేసు పెట్టేందుకు యువతి తల్లి భావించినా, పెద్దలు నచ్చచెప్పారు. ఈ నేపథ్యంలో రాజు జరిగిన ఘటనతో యువతిపై కక్ష పెంచుకుని,తిరిగి ఈ రోజు ఎవ్వరు లేని సమయంలో అంధయువతిపై కత్తితో దాడిచేసి గాయపరిచాడు.ఆమె గొంతు కోసాడు.ఈ క్రమంలో ఆమె వేసిన కేకలకు చుట్టుపక్కల వారు రావడంతో పారిపోయాడు. యువతిని సమీప ప్రజలు విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మరణించింది.ఈ ఘటనలో నిందితుడు గంజాయి మత్తులోనే హత్యకు పాల్పడినట్లు సమాచారం.అతనిపై గతంలోను పలు కేసులున్నట్లు చెబుతున్నారు.పూర్తి నేరచరిత్ర వున్న అతన్ని తొలిరోజు ఘటనలో రాజీపెట్టిన వ్యక్తులే హత్యకు ప్రోత్సహించారని హతురాలి తరపు బంధువులు,కట్ట ప్రాంత వాసులు ఆరోపిస్తున్నారు. ఈ పరిణామాల నడుమ నిందితుడు హత్య చేసిన తరువాత డీఎస్పీ ఎదుట లొంగిపోయినట్లు సమాచారం. ఈ ఘటనపట్ల స్థానిక ప్రజలు ఆందోళనకు దిగారు.నిందితుడిని అరెస్ట్ చేసి శిక్షించాలని, తాడేపల్లి ఎన్టీఆర్ కట్ట సెంటరులో గంజాయి సేవించే వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు.ఈ హత్యోందతం తెలియడంతోనే ఎపి మహిళా కమీషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ విజయవాడ మార్చురీకి చేరుకున్నారు.అక్కడ వున్న హతురాలి తల్లిని ఆమె పరామర్శించారు.ఆమె తల్లిని ఓదార్చారు.అత్యంత పాశవికంగా ఈ ఘటనకు పాల్పడిన రాక్షసుడిలాంటి యువకునిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.హతురాలి కుటుంబాన్ని మహిళా కమీషన్‌పరంగాను, ప్రభుత్వం ద్వారా ఆదుకుంటామని వెల్లడించారు.ఆమె హతురాలి కుటుంబంతో మాట్లాడుతుంటే కొందరు మహిళా సంఘాల నాయకులు నినాదాలు చేయగా,జరిగింది దారుణమైన హత్య ,దీనిలో నిందితులను వదిలేది లేదని పద్మ గట్టిగా చెప్పారు.బాధలో ఉన్న కుటుంబానికి అండగా ఉండండి రాజకీయాలు చేయవద్దని హితవు చెప్పారు.

## వారం - వర్జ్యం

**14-2-2023 మంగళవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
మాఘ మాసం, కృష్ణ పక్షం, కార్తి ధనిష్ఠ
నవమి రా.02-35; అనూరాధ రా.09-33
వర్జ్యం రా.02-54 ల 04-25
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** స్త్రీలకు స్థిరాస్తి యోగం. వాహన రుణాలు తీరుస్తారు. చర్చలు వాయిదా.

**వృషభం:** సాహస నిర్ణయాలు అమలు. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి.

**మిథునం:** సామాన్య ధన లాభాలుంటాయి. కళాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది.

**కర్కాటకం:** ధార్మిక చింతన అలవడుతుంది. విలువైన వస్తువులు కొనుగోలు.

**సింహం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. అకారణంగా మనోవేదనకు లోనవుతారు.

**కన్య:** శత్రువులు మిత్రులవుతారు. నూతన వ్యక్తులతో పరిచయం. రుణాలు తీరుస్తారు.

**తుల:** ఆకస్మిక ప్రయాణ సూచనలున్నాయి. వృథా ఖర్చులను నియంత్రించలేరు.

**వృశ్చికం:** భాగస్వామ్య వ్యాపారులకు సామాన్యం. రాజీ ధోరణి అలవడుతుంది.

**ధనుస్సు:** విద్యార్థులకు శుభ యోగం. ఆరోగ్య సలహాలు, సూచనలు పాటించండి.

**మకరం:** ఉద్యోగులకు పనివత్తిడి అధికం. ప్రముఖులను కలుసుకుంటారు.

**కుంభం:** ముఖ్యమైన నిర్ణయాలు అమలు. ఉత్సాహంగా గడుపుతారు. గృహ ప్రాప్తి.

**మీనం:** వృత్తి వ్యాపారస్తులకు లాభాలుంటాయి. కుటుంబంలో స్వల్ప తగాదాలు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## దేశంలోనే అత్యధికంగా పెట్టుబడులను

# ఆకర్షిస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్



మాట్లాడుతున్న మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ

**సచివాలయం, ఫిబ్రవరి13, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పారిశ్రామికంగా, ఆర్థికంగా మంచి పురోగతిని సాధిస్తున్నదని రాష్ట్రం సమాచార, పౌర సంబంధాలు, బిసి సంక్షేమం, సినిమాటోగ్రఫీశాఖల మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ అన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా జగనన్న ప్రభుత్వం అమలు చేస్తున్న పటిష్టమైన పలు ప్రణాళికల వల్లే ఇది సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. సోమవారం వెలగపూడిలోని ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో నాలుగో బ్లాక్ పబ్లిసిటీ సెల్‌లో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ గత మూడున్నరేళ్లలో జగనన్న ప్రభుత్వం రాష్ట్రంలో సాధించిన అభివృద్ధి, సంక్షేమం ప్రగతిని వివరించారు. రాష్ట్రంలోని పేద లందరికీ ఇప్పటివరకు దాదాపు రూ.1.92 లక్షల కోట్లు పైనే సంక్షేమాన్ని అందించడం జరిగిందని ఆయన తెలిపారు.

**దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఏపి ఆర్థిక వ్యవస్థ**

2021-22 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర జీఎస్‌డిపి 11.43 శాతంగా నమోదై దేశంలోనే అత్యంగ వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా ఏపి గుర్తింపు పొందడం ఇందుకు నిదర్శనం అన్నారు. జాతీయ స్థాయిలో జిడిపి 8.7 శాతం నమోదు అవ్వగా రాష్ట్ర జీఎస్‌డిపి కేంద్ర జిడిపి కంటే 2.73 శాతం అదనంగా నమోదు అయినట్లు ఆయన తెలిపారు. కోవిడ్-19 సమయంలో భారత దేశ వృద్ధి రేటు -6.60 శాతం నమోదైన సందర్భంలో కూడా రాష్ట్రంలో 0.08 శాతం వృద్ధి రేటు నమోదు అయినట్లు తెలిపారు. రాష్ట్ర తలసరి ఆదాయం దేశ తలసరి ఆదాయం కంటే 38.5 శాతం ఎక్కువగా సాధించడమే కాకుండా దేశంలోనే రాష్ట్రం ఆరవ స్థానంలో నిలిచిందన్నారు. అయితే గత ప్రభుత్వ పాలనలో 2018-19 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర జీఎస్‌డీపీ కేవలం 5.36 శాతంగా మాత్రమే నమోదు అయిన విషయాన్ని అందరూ గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు.

**దేశంలోనే అత్యధిక పెట్టుబడులను ఆకర్షిస్తున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్**

దేశంలోనే అత్యధిక స్థాయిలో పెట్టుబడులను ఆకర్షిస్తున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని మంత్రి తెలిపారు. గత నాలుగేళ్ల నుంచి ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఏపి అగ్రగామిగా నిలిచిందన్నారు. డిపార్ట్‌మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ నివేదిక ప్రకారం 2022 జూలై చివరి నాటికి దేశ వ్యాప్తంగా రూ.1,71,285 కోట్లు పెట్టుబడులు వచ్చాయని అందులో మన రాష్ట్రం ఇతర రాష్ట్రాలతో పోటీపడి రూ.40,361 కోట్ల మేర పారిశ్రామిక పెట్టుబడులను ఆకర్షించి దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందన్నారు. అదే విధంగా వచ్చే నెల మార్చిలో విశాఖ వేదికగా గ్లోబల్ ఇన్వెస్టిమెంట్ సమ్మిట్‌లో రాష్ట్రానికి అన్ని రంగాల్లో ఇంకా పెట్టుబడులు వచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు.

## వృద్ధులు,దివ్యాంగులకు మరింత సదుపాయం

### నేడు వారంరోజుల దర్శన కోటా విడుదల

**తిరుమల,ఫిబ్రవరి 13 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడు కొండల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు వస్తున్న భక్తుల్లో ప్రత్యేక దర్శనాల కోటాక్రింద వృద్ధులు, దివ్యాంగులకు మరిన్ని సదుపాయాలను తిరుమల తిరుపతి దేవస్థానం కల్పిస్తోంది. ఇందుకోసం ఆలయానికి దక్షిణమాఢవీధిలో ప్రత్యేక గ్యాలరీలను ఏర్పాటుచేశారు. ఈ గ్యాలరీల్లో వేచి ఉండే భక్తులకు సాఫీగా, సంతృప్తికరంగా ఎక్కడా ఎలాంటి తోపులాటలేకుండా స్వామివారి దర్శనం చేయించుకునే వెసలుబాటు కల్పిస్తున్నారు. ఈ టోకెన్లను ప్రతి నెలా ఆన్‌లైన్‌లో విడుదల చేస్తున్నారు. రోజుకు వెయ్యిమంది ఈ ప్రత్యేక దర్శన కోటాను విడుదలచేస్తున్నారు. ఆన్‌లైన్‌లో టోకెన్లు అందుకున్న వృద్ధులు, దివ్యాంగులు, పలురకాల దీర్ఘకాలిక వ్యాధులతోబాధపడుతున్న వారు అందుకుని ఆయ రోజుల్లో తిరుమలకు వస్తే ఆలయానికి సమీపంలోని గ్యాలరీల్లో వేచిఉండవచ్చు.ఇక్కడ వారికి పాలు,కాఫీ, అల్పాహారం, అన్నప్రసా దాలు అందిస్తారు. ఈనెల 22నుంచి 28వతేదీ వరకు ఈ ప్రత్యేక దర్శనాల కోటా టోకెన్లను మంగళవారం ఉదయం 9గంటలకు టిటిడి విడుదల చేస్తోంది.

## నిత్యకళ్యాణం పచ్చతోరణం శ్రీకాళహస్తీశ్వరుని బ్రహ్మోత్సవం

### ఊరంతా విద్యుత్ అలంకరణలు, మామిడి తోరణాలు





**శ్రీకాళహస్తి,పిబ్రవరి 13 ప్రభాతవార్త:** పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయంలో బ్రహ్మోత్సవాలు సోమవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి.ఈ ఏడాది శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ప్రతిష్టాత్మకంగా శివరాత్రి బ్రహ్మోత్సవాలను నిర్వహించుటకు ప్రణాళికలు రూపొందించారు. రెండు నెలల పాటు ఏర్పాట్లు చేసారు.గతంలో ఎన్నడూ లేని విధంగా ఆహ్వానాలు అందించారు.ఇక ఉభయదారులకు ఎనలేని ప్రాధాన్యత కల్పించి ఆహ్వానాలు అందించారు.సోమవారం శివయ్యకు అత్యంత ప్రాధానమైనది.ఈ నేపధ్యంలో ఉదయం నుంచి ఆలయానికి భక్తులు పోటేత్తారు.సాయంత్రం అంగరంగ వైభవంగా శ్రీకారం చుట్టారు.

**ఊరంతా సంబరాలు:**

శ్రీకాళహస్తి పట్టణంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఊరంతా సంబరాలు చోటు చేసుకున్నాయి. సోమవారం బిక్షాల గాలిగోపురం, దక్షిణ గోపురం, రెండవ గేటు వద్ద పూలతో 'శివరాత్రి బ్రహ్మోత్సవాలు' రూపకల్పన చేసారు. ఇక పట్టణంలోని నాలుగు మాడావీధులతో పాటు తేరువీధి,నెహ్రూవీధి,నగరివీధి,బజారువీధి, బాబూ అగ్రహారంలో నిత్యకళ్యాణం పచ్చతోరణం అన్నట్లు మామిడి తోరణాలు, అరటి చెట్లతో ముస్తాబు చేసి పండగ వాతావరణం కల్పించారు.విద్యుత్ దీపాల తోరణాలతో పట్టణం దేదీప్యమానంగా వెలిగిపోతుంది. ముఖ్యంగా సన్నిధివీధిలో ఏర్పాటుచేసిన తోరణాల పందిళ్లు చూపరులను ఇట్టే ఆకట్టుకుటుంది. స్వర్ణముఖినదిపై నిర్మించిన మూడు వంతెనలపై లైటింగ్, భక్తకన్నప్ప కొండపై ఏర్పాటు చేసిన పార్వతి పరమేశ్వరుల విగ్రహాలు సుమారు 15కిలోమీటర్ల పరిధిలోని గ్రామాలకు దర్శనమిస్తూ ఆకట్టుకుంటుంది.ఇక నంది సర్కిల్ ప్రత్యేకాకర్షణగా ఉంది.

**ఆకట్టుకుంటున్న విద్యుత్ తోరణాలు:**

దక్షిణకైలాసంగా పేరుపొందిన శ్రీకాళహస్తి పట్టణంలో మహాశివరాత్రి ఉత్సవాలకు అంగరంగ వైభవంగా ముస్తాబై భక్తకన్నప్ప ధ్వజారోహణంతో శ్రీకారం చుట్టారు. ఆలయంలో విద్యుత్ దీపాలు ఆకట్టుకుంటున్నాయి. ప్రత్యేకంగా తెప్పించిన బెంగళూరు పూలతో చేసిన అలంకరణలు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. స్వామివారి గర్భాలయం, దక్షిణా మూర్తి వద్ద అలంకరణ, ఆలయప్రధాన ద్వారం వద్ద ఉన్న ధ్వజస్తంభానికి పూలసొబగులు ఆకట్టుకోగా, నాలుగుమాడావీధుల్లో అరటితోరణాలతో చక్కగా ముస్తాబుచేశారు. ఇక భక్తకన్నప్ప కొండ, నాలుగు మాడవీధుల్లో ఉన్న చలువ పందిళ్ళు, నవయుగ రాజగోపురం ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఓంకారనాధ జెండాలు రెపరెపలాడుతూ శ్రీకాళహస్తికి వచ్చే భక్తులకు, పట్టణ ప్రజలకు ఆధ్యాత్మిక భావన పెంపొందిస్తున్నాయి.



విశ్వనాథ్ చిత్రపటానికి నివాళిని ఘటిస్తున్న మండలి తదితరులు

## సంప్రదాయక విలువలను వివరించిన ఘనత కళాతపస్విదే

### డాక్టర్ మండలి బుద్ధప్రసాద్

**విజయవాడ,ఫిబ్రవరి13,ప్రభాతవార్తప్రతినిధి:** సనాతన సంప్రదాయక విలువలను సగటు ప్రేక్షకునికి వివరించిన ఘనత కళాతపస్వి డాక్టర్ కె.విశ్వనాథ్‌కే దక్కుతుందని ఏపి అధికార భాషా సంఘం పూర్వాధ్యక్షులు డాక్టర్‌మండలి బుద్ధ ప్రసాద్ స్పష్టం చేసారు.ఆయన చిత్రాల్లో సామాజిక స్పృహ ,చైతన్యం కన్పించేవన్నారు.ఆయనలేని లోటు తీర్చలేనిదన్నారు.విజయవాడ నగరంలో అభిరుచి సాహిత్య,సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో కళా తపస్వి,దాదాసాహెబ్ పాల్కే అవార్డు గ్రహీత కె.విశ్వనాథ్ సంస్మరణ సభ ఘనంగా జరిగింది.ఈ సభలో మండలి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ విశ్వనాథ్ కళాసేవా దృక్పథాన్ని సన్నుతించారు. నటునిగా విశ్వనాథ్ అత్యంత ప్రతిభావంతమైన నటనతో ప్రేక్షకులను ఆలరించారన్నారు. ఆయన చిత్రాల్లో ఎక్కువగా పల్లె వాతావరణంలోని మానవీయ సంబంధాలను చూపించేవారన్నారు. ఆయన ప్రతి చిత్రం ఒక కళాఖండమన్నారు.ఆయన మరణంతో తెలుగు చలనచిత్ర రంగంలో ఒక శకం ముగిసిందన్నారు.నిజానికి దగ్గరగా విలువలతో కూడిన సినిమాలకు విశ్వనాథ్ ప్రేరణనన్నారు. మంచి కథాంశంతో ఎటువంటి చిత్రం తీసినా అది విజయవంతమవుతుందని నేటి తరం ఆయన గమనించి తెలుసుకోవాలన్నారు. సంస్థ గౌరవాధ్యక్షుడు ఎంసీదాస్‌తో పాటు పలువురు వక్తలు ఈ సభలో మాట్లాడారు.సభా ప్రారంభంలో అతిధులు విశ్వనాథ్ చిత్రానికి పూలమాలలు వేసి నివాళిని అర్పించి దీపాంజలి ఘటించారు.



## ఎస్‌ఆర్‌ఎం అంకుర సంస్థల రూపకల్పనపై సమీక్ష

**మంగళగిరి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** ఏపి ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీలో సోమవారం అంకుర సంస్థల రూపకల్పనపై నిపుణులతో కూడిన స్టీరింగ్ కమిటీ సమావేశం జరిగింది.యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్‌కుమార్ ఆరోరా కమిటీ చైర్‌పర్సన్‌గా వ్యవహరించారు.ముఖ్యఅతిధిగా హజరైన ఏపి ఇన్నోవేషన్ సొసైటీ సీఈవో అనిల్ తెంటు కీలకవిషాయాలపై పలు సూచనలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అంకుర సంస్థల ఏర్పాటుకు అవసరమైన అంశాలు, టెక్నాలజీ వినిమయంపై మాట్లాడారు.అంకుర సంస్థల ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేయడానికి ఎటువంటి ప్రణాళికలు తయారు చేయాలో చర్చించారు.

ఎపి ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీ హెచ్ ల్యాబ్ రిసెర్చ్ సెంటర్ సీఈవో డాక్టర్ ఉదయన్ భక్షి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సెంటర్ ఫర్ ఫోర్ద్ ఇండస్ట్రియల్ రివల్యూషన్ హెచ్ పురుషోత్తమ్ కౌశిక్, సిఐఐ నార్త్ ఇండియా చైర్మన్ డాక్టర్ దినేష్ దువా,ఐఐటి కాన్పూర్ ప్రొఫెసర్ యతీంద్రనాథ్ సింగ్,ప్రొఫెసర్ దీపక్ పండిత్ (బిఎంఎల్ వర్సిటీ) తదితరులు పాల్గొన్నారు.దేశవ్యాప్తంగా సరైన టెక్నాలజీతో నూతన అంకుర సంస్థల ఏరా ్పటుకు కృషిచేయాలని నిర్ణయించారు.

## శిల్పకళలో నైపుణ్యం ఉంటే మార్కెట్లో డిమాండ్

### శిల్పకళాప్రదర్శన, అమ్మకాలు ప్రారంభోత్సవంలో టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల, ఫిబ్రవరి 13ప్రభాతవార్త ప్రతినిధి:** శిల్పకళలో నైపుణ్యం సంపాదించినవారికి మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని, శిల్పకళాశాలలో కళంకారీ కోర్సుల్లో చేరే విద్యార్థులకు ప్రవేశ సమయంలో లక్షరూపాయలు డిపాజిట్ చేయడానికి చర్యలు తీసుకుంటామని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. విద్యార్థులు శిల్పకళలో ప్రావీణ్యం సాధించి ,శిల్పకళను బ్రతికించాలని ఉద్బోధించారు. సోమవారం తిరుపతి అలిపిరి వద్ద ఉన్న ఎస్వీ శిల్పకళాశాలలో మూడురోజులు జరిగే శిల్పకళా ప్రదర్శన, అమ్మకాలను ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ సదాభార్గవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇఒ ధర్మారెడ్డి మాట్లాడుతూ అంతరించిపోతున్న శిల్పకళ సాంప్రదాయ సంగీత, నృత్యకళలను పోషించడానికి తిరుమల తిరుపతి దేవస్థానం కృషి చేస్తోందని అన్నారు.

## నేడు భక్తజన వల్లభుని ధ్వజారోహణం

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:** మహాశివరాత్రి బ్రహోత్సవాల్లో మొదటి పూజలు శివయ్య భక్తుడు తిన్నడికి ఇస్తారు. ఇది అది నుంచి వస్తున్న ఆచారం.అప్పటితోనే శివరాత్రి బ్రహోత్సవాలకు అంకురార్పణ గావిస్తారు.ఇక్కడి ఆలయంలో వెలసిన స్వయంభువుకు రెండోరోజు పూజలు నిర్వహిస్తారు. సాధారణంగా ఏ ఆలయంలో అయినా ఒకేధ్వజ స్తంభం ఉండటం అనవాయితీ. అయితే శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆలయప్రధాన ద్వారం వద్ద సుమారు 40 అడుగుల ఎత్తుగల రాతిస్తంభం, దానిపక్కనే గురుదక్షిణామూర్తికి బంగారు ధ్వజస్థంభం, ఆలయంలోపల ప్రవేశించిన తరువాత మరో బంగారు తాపటం ధ్వజస్తంభం కనబడుతుంది.శ్రీకృష్ణదేవరాయులు విజయయాత్ర నిర్వహిస్తు ఇక్కడికి వచ్చినపుడు తన విజయ చిహ్నంగా ఆలయంలో ఏదైనా నిర్మాణం చేపట్టాలని ఇక్కడినిర్వాహాకులను కోరగా అప్పటికే ఆలయ నిర్మాణం పూర్తిఅయ్యింది. మరి ఆయన విజయ యాత్రకు సూచకంగా ఇక్కడ సుమారు 40 అడుగుల ఎత్తుగల ఏకశిల రాతి స్తంభాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో పైభాగాన నంది విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.ప్రస్తుతం దీన్ని చుట్టూ పెన్సింగ్ వేశారు.కాగా శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి దానికి బంగారుతొడుగు తయారు చేయించి కొత్త అందాలను కల్పించారు. దాంతో ఉత్తరం చూస్తున్న ఏకశిలా విగ్రహంపై నందిని చూడాలనుకునే భక్తులు కోట మండపం వద్దకు వెళ్ళి నందిని దర్శించుకొని దండం పెట్టడం జరుగుతోంది.ఈ విజయస్థంభం వద్దే గతంలో మహిళా భక్తులు నేతి దీపాలు వెలిగించే వారు.

**ఇక్కడిస్వామికి నవగ్రహకవచం ప్రత్యేకార్షణ**

శ్రీకాళహస్తీశ్వరునికి నవగ్రహకవచం ప్రత్యేకార్షణ. సాధారణంగా ఏ శివాలయంలో అయినా విగ్రహానికి అభిషేకాలు, పూజలుచేయటం ఆచారం.కాని శ్రీకాళహస్తీశ్వ రాలయంలో ఇందుకు భిన్నంగా ఉంటాయి. ఇక్కడి మూలవిరాట్టును తాకరు. శంఖంతోనే అభిషేకాలు నిర్వహిస్తారు. పూజలు,హారతులు కేవలం మూలవిరాట్టుకు అలంకరించి నవగ్రహ కవచానికే అందిస్తారు. మహాశివరాత్రి బ్రహోత్సవాల్లో మూలవిరాట్టుకు భక్తులు అభిషేకాలు నిర్వహించరు. 13 రోజులపాటు దేవస్థానమే ఉభయదారులుగా పూజలు జరుపుతుంది.ఇక ఇక్కడి ధ్వజస్తంభంలోకూడా నాలుగువైపులా పంచ మూర్తులను చిత్రించటం గమనించదగ్గ విషయం.అలాగే ధ్వజారోహణం సందర్భంగా కూడా పంచమూర్తుల కలశాలను నాలుగుదిక్కులా ఏర్పాటు చేసి పూజలు నిర్వహిస్తారు.ఈ ధ్వజస్థంభానికి బంగారు తాపడం ను మాజీ చిత్తూరు శాసనసభ్యురాలు జరిపించారు.

**ధ్వజారోహణానికి ప్రత్యేక ఆకర్షణ భక్తుల మొక్కుల చీరలు**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహాశివరాత్రి బ్రహోత్సవాల్లోస్వామి ధ్వజారోహణలో ప్రత్యేకం భక్తులు సమర్పించిన చీరలను ధ్వజస్తభంపై అధిరోహించటం.అయితే ఇక్కడ మొక్కులు మొక్కుకున్నవారికి తప్పక భక్తజన వలభుడు తీరుస్తాడని ప్రతీతి.దాంతో ఏడాదికి ఆ ఏడాది భక్తులు సమర్పిస్తున్న చీరల సంఖ్య గణనీయంగా పెరుగుతుంది.

## రాష్ట్రంలో తొలిసారి కాకినాడలో 'తల్లిపాల నిధి'

### నవజాత శిశువులకు ఎంతో మేలు : కలెక్టర్ కృతికా శుక్లా





**కాకినాడ,ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో తొలిసారిగా కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో తల్లిపాల నిధిని ఏర్పాటును ప్రారంభించుకోవడం చాలా సంతోషమని,ఈ తల్లిపాల నిధి ద్వారా నవజాత శిశువులు ఎంతో మేలు చేకూరుతుందని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా పేర్కొన్నారు.కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి పిల్లల వార్డులో ఏర్పాటు చేసిన తల్లిపాల నిధిని కలెక్టర్ కృతికా శుక్లా,ధరిత్రి,సుషేనా ఫౌండేషన్ల ప్రతినిధులు,జీజీహెచ్ వైద్య అధికారులతో కలిసి సోమవారం ఉదయం ప్రారంభించారు. తొలుత వైద్యులను, ఇంజక్షన్‌లను చూసి భయపడే చిన్నారులకు వారిలోని భయాన్ని తొలగించే నిమిత్తం జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్, ఇతర స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో లక్ష రూపాయలతో వార్డుల్లో ఆహ్లాదకర వాతావరణం కల్పించడంతో పాటు, చక్కని వాల్ పైయింటింగ్స్‌ను కలెక్టర్ కృతికా శుక్లా, రెడ్ క్రాస్, స్వచ్ఛంద ప్రతినిధులతో కలిసి రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాత్రి లాక్టేషన్ మేనేజ్‌మెంట్ యూనిట్ (సీఎల్ఎంసీ)ను సుషేనా, ఎన్.సి.సీ, ఇతర స్వచ్ఛంద సంస్థలతో పాటు, సీఎస్ఆర్ నిధులు రూ.50 లక్షలతో తల్లిపాల నిధిని కాకినాడ జీజీహెచ్‌లో ప్రారంబించడం జరిగిందన్నారు. తొమ్మిది నెలల క్రితం ధాత్రి, సుషేనా ఫౌండేషన్ల ప్రతినిధులతో ఎంవోయూ చేసుకోవడం జరిగిందన్నారు.మొదటి ఆరు నెలలు తల్లిపాలు శిశువుకి మంచి ఆరోగ్యం, వ్యాధి నిరోదక శక్తిని ఇస్తుందన్నారు. ఇప్పటి వరకు వివిధకారణాల వలన తల్లిపాలు లేని ఎన్ఐసీయూ లలో చికిత్స పొందే శిశువులకు డబ్బాపాలు పట్టించేవారమని, ఇటువంటి సమస్యలు అధిగమించేందుకు ఈ తల్లిపాల నిధి ఎంతో ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు.అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేసిన తల్లిపాల నిధి ద్వారా ఆరోగ్యవంతమైన తల్లుల నుండి పాలు సేకరించడం జరుగుతుందన్నారు.తల్లుల నుండి సేకరించిన పాలను ల్యాబ్‌కు పంపించి పరీక్షలు జరిపిన తర్వాతే శిశువులు అందివ్వడం జరుగుతుందన్నారు. తల్లిపాల నిధి ఏర్పాటుకు కృషి చేసిన జీజీహెచ్ వైద్య బృందాన్ని కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం ధాత్రి, సుషేనా ఫౌండేషన్ ప్రతినిధులను కలెక్టర్ కృతికా శుక్లా సత్కరించారు.అనంతరం అనాధలకు, జీజీహెచ్‌లో పేదలకు బట్టలు అందించే నిమిత్తం కాకినాడ ఐఎంఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బట్టల సేకరణ బాక్స్‌ను కలెక్టర్ ప్రారంబించారు.ఈ కార్యక్రమంలో సుషేనా ఫౌండేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ దుర్గాప్రసాద్, ధాత్రి ఫౌండేషన్ ప్రతినిధి డాక్టర్ సంతోష్‌కుమార్, పద్మశ్రీ అవార్డుగ్రహీత డాక్టర్ సంకురాత్రి చంద్రశేఖర్, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ శాంతిప్రభ,జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ డి.హేమలతాదేవి, రంగరాయ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నరసింహారావు,రెడ్‌క్రాస్ చైర్మన్ వైడీ.రామారావు, ఆర్ఎంవో డాక్టర్ అనిత, జీజీహెచ్ పిల్లల వార్డు విభాగ అధిపతులు, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

## భక్త కన్నప్ప ధ్వజారోహణంతో శివయ్య బ్రహ్మోత్సవాలకు శ్రీకారం



శ్రీకాళహస్తీశ్వరుని బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్త కన్నప్పను ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:** పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తూ పూజలందుకున్న దివ్య క్షేత్రం శ్రీకాళహస్తీశ్వరుని బ్రహ్మోత్సవాలు సోమవారం భక్తుడు కన్నప్ప ధ్వజారోహణంతో ప్రారంభమయ్యాయి. ఈ మేరకు ఏర్పాట్లకు సంబంధించి స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆలయ కార్యనిర్వహణాధికారి వికె సాగర్‌బాబు గతంలో కన్నా భిన్నంగా భక్తుల మనోభావాలకు అనుగుణంగా విజయవంతంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ ఏడాది బ్రహ్మోత్సవాలను సుమారు రూ.4కోట్ల బడ్జెట్‌ను అనుమతించినట్లు ఇఒ తెలిపారు. ఈ మేరకు ఏర్పాట్లును చేపట్టినట్లు తెలిపారు. బడ్జెట్ లోపల భక్తుల మనోభావాలకు అనుగుణంగా మహాశివరాత్రి రోజు భక్తులకు సుదర్శనంతో సంతృప్తి పరచుటకు చర్యలు తీసుకుంటామని వివరించారు. దేవాదాయశాఖ కమిషనర్ అనుమతించిన బడ్జెట్‌తోనే గతంలో ఎన్నడూ నిర్వహించని రీతిలో ఉత్సవాలు నిర్వహించుటకు చర్యలు తీసుకున్నట్లు వివరించారు. సాధారణంగా ఏ ఆలయంలో అయినా బ్రహ్మోత్సవాలు అంటే పది రోజుల పాటు నిర్వహించటం జరుగుతోందని అయితే శ్రీకాళహస్తీశ్వరాలయంలో 13రోజుల పాటు నిర్వహించటం సంప్రదాయమని వివరించారు. మొదటి ఉత్సవాన్ని భక్తజన వల్లభుడు భోళాశంకరుడు వాయులింగేశ్వరుడు 'భక్త కన్నప్ప' ధ్వజారోహణానికి ఇవ్వటం గమనించదగ్గ విషయం అన్నారు. స్థానిక నాయకులు, భక్తుల సూచనల మేరకు ఏర్పాట్లు చేసామన్నారు. గత ఏడాది రెండులక్షలమంది భక్తులువచ్చినట్లు అంచనా కట్టారని ఈ ఏడాది మూడు లక్షల మంది వస్తారని అంచనా వేసి ఈ మేరకు ఏర్పాట్లు చేసామన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలతో కార్యక్రమాలతో ప్రారంభమయ్యాయి.

**యాత్రికులకు బస సదుపాయం, ఉచిత భోజన సదుపాయం:**

ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజూ ఐదువేల మంది భక్తులకు అన్నదానంలో అవకాశం కల్పించుటకు చర్యలు తీసుకున్నామని శివరాత్రి జనజాగరణ రోజు పదివేల మందికి అన్నదానం నిర్వహించుటకు పాలకుల సూచనలతో ఏర్పాట్లు చేసామన్నారు. వచ్చే యాత్రికులకు బస సదుపాయం కల్పించామన్నారు.వారికి కనీస సదుపాయాలు చేపట్టామన్నారు. తాత్కాలిక స్నానఘట్టాలను సువర్ణముఖి నదిలో ఏర్పాటు చేసామన్నారు. మంచినీటి సదుపాయం, మరుగుదొడ్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ ఏడాది ఉత్సవాల్ని ఎలాంటి వివాదాలు, విమర్శలకు అవకాశం లేకుండా నిర్వహించుటకు అందరు సహాకరించాలన్నారు.

**కన్నుల పండువగా భక్త కన్నప్ప ధ్వజారోహణం:**

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో సోమవారం సాయంత్రం బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరిగింది. మొదటి పూజలు భోళాశంకరుడు తన భక్తుడు తిన్నడు అనే భక్తకన్నప్పకు ప్రసాదించారు.ఈ నేపధ్యంలో సాయంత్రం భక్తకన్నప్ప కొండపై శాస్త్రోక్తంగా పూజలుజరిపి ధ్వజారోహణ కార్యక్రమాల్ని జరిపారు. భక్తకన్నప్ప విగ్రహాన్ని కన్నులు మిరుమిట్లు గొల్పునట్లు ముస్తాబు చేసి కొండపైకి తీసుకెళ్లారు. అక్కడి ఆలయం వద్ద ప్రతిష్టించి ఆలయప్రధానార్చకులు డాక్టర్ ఎస్ఎంకె స్వామినాధన్ గురుకుల్ కలశస్థాపన చేయగా ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి వేదపండితులు వేదమంత్రాల్ని పఠిస్తుండగా శాస్త్రోక్తంగా పూజలు జరిపారు.అనంతరం కొత్తగా ఏర్పాటు చేసిన పంచలోహ కవచంతో అలంకరించిన ధ్వజ స్థంభంపై వస్త్రాన్ని అధిరోహించారు.ఈ కార్యక్రమాల్లో హర హర మహాదేవ శంభోశంకరా అంటూ నినాదాలు చేస్తూ ధ్వజారోహణ జరిపారు.ఈ పూజలతో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరిగింది. అనంతరం భక్తకన్నప్పను పట్టణంలో ఊరేగింపు జరిపారు.ఈ కార్యక్రమాల్లో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ధర్మకర్తల మండలి సభ్యులు వైకాపా నాయకులు ఇఒ వికె సాగర్‌బాబు, డెప్యూటీ ఇఒ ఎన్ఆర్ కృష్ణారెడ్డి, ఏఇఒలు సతీష్‌మాలిక్, ఉత్సవాల ఇన్‌చార్జి లోకేష్‌రెడ్డి, ప్రోటోకాల్ ఇన్‌చార్జి నాగభూషణం, ఆలయ ఇన్స్‌పెక్టర్ హరియాదవ్ సుదర్శనం తదితరులు హాజరయ్యారు. మంగళ వారం ఉదయం ఆలయంలో శ్రీకాళహస్తీశ్వరుని ధ్వజారోహణ జరుగుతుందని అధికారులు తెలిపారు.

## విదేశీ వైద్యుల పర్యవేక్షణలో నందమూరి తారకరత్న

**కుప్పం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:** సినీ నటుడు నందమూరి తారకరత్న్కు విదేశీ వైద్యుల పర్యవేక్షణలో వైద్య సేవలు అందిస్తున్నారు. బెంగళూరులోని నారాయణ హృదయాలయ ఆస్పత్రిలోనే తారకరత్న్కు విదేశాలనుంచి వచ్చిన వైద్య నిపుణులు దగ్గరుండి వైద్య చికిత్సలు అందిస్తున్నట్లు తెలిసింది. కాగా తారకరత్న్కు మెరుగైన వైద్యం కోసం విదేశాలకు తరలిస్తారనే పుకార్లు సైతం చెల రేగాయి. అయితే విదేశాల నుంచే వైద్య బృందాన్ని తారకరత్న్కు చికిత్స అందించేనిమిత్తం బెంగళూరుకు రప్పించినట్లు సమాచారం. న్యూరాలజీకి సంబంధించి వైద్య నిపుణులు చికిత్స చేస్తున్నారని తెలిసింది. హృదయాలయ ఆస్పత్రి నుంచి ఎలాంటి హెల్త్ బులెటిన్ అందకపోవడంతో నంద మూరి అభిమానులు కొంత ఆందోళనకు గురయ్యారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పంచాయతీరాజ్ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
నిట్ నెం.45 & 49/2022-23, తేది: 06.02.2023
కార్యనిర్వాహక ఇంజనీరు, పంచాయతీరాజ్ డివిజన్, టెక్కలి పరిధిలో 5 పనుల నిమిత్తం రూ.42.90 లక్షల అంచనాతో ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు తేది: 13.02.2023 తదుపరి ఇ-మార్కెట్ ప్లేస్ https://tender.apeprocurement.gov.in లో లభ్యమగును.
సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, పంచాయతీరాజ్ డివిజన్, టెక్కలి
DIPR.No.7886/CL/Advt/1/1/2022-23, తేది: 13.02.2023

14-2Pg4 :Layout 1 2/14/23 12:57 AM Page 1



వార్త


మన అదృష్ట, దురదృష్టాలకు తరచు కారణమయ్యేది మన మాటలు.

-సర్.డబ్ల్యు.ర్యాలీ

# పేదరికంపై ఇదేనా పోరాటం?


ధనిక, పేదల మధ్య వ్యత్యాసంతగ్గించి సమసమాజాన్ని నిర్మించడమే ధ్యేయంగా ఎంతోకృషి చేస్తున్నామని, అందుకోసం లక్షలాది కోట్లు వెచ్చిస్తున్నట్లు పాలకపెద్దలు పదేపదే చెబుతున్నారు. రాజ్యాంగం రూపకర్తలు కూడా ఆ కోణంలోనే రాజ్యాంగాన్ని మనకు అందించారు. పాలకులు చెప్తున్నట్లుగా పేద ప్రజల అభ్యున్నతికి, సంక్షేమానికి గత ఏడున్నర దశాబ్దాలుగా లక్షలాది కోట్లు ఖర్చుపెట్టారు, ఖర్చుపెడుతూనే ఉన్నారు. అయినా ధనికులు మరింత లక్ష్మీపుత్రులుగా ఎదిగిపోతున్నారు. పేదలు మరింత పేదలుగా దిగజారిపోతున్నారు. భారతదేశపు మొత్తం సంపదలో యాభైఎనిమిది శాతంపైగా కేవలం గుప్పెడు మంది గుప్పిట్లో చిక్కుకుపోయినట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఒక్క భారతదేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా ఈ అంతరాయం అంతకంతకు పెరుగుతున్నది. భారతదేశానికి సంబంధించినంతవరకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న వివిధ సంక్షేమ పథకాల ద్వారా పేదల సంఖ్యలో కొంత మార్పుకన్పిస్తున్నా వెచ్చిస్తున్న నిధులు, చేపడుతున్న పథకాల స్థాయిలో పేదల సంఖ్య తగ్గడం లేదనే చెప్పొచ్చు. పేదరికం నిర్మూలన విషయంలో చైనా, ఇండోనేషియా, వియత్నాం తదితర దేశాలతో పోలిస్తే భారత్ చాలా వెనుకబడిపోయింది. భారత్ చెప్పుకోదగ్గ ప్రగతిని పేదరిక నిర్మూలనలో సాధించలేదని ఆర్థిక నిపుణులు కూడా అంగీకరిస్తున్నారు. ప్రభుత్వం గతంలో వెల్లడించిన లెక్కల ప్రకారమే పరిశీలించినా ఈ విషయం స్పష్టమవుతున్నది. 1990లో భారత్‌లో పేదలసంఖ్య 33.8 కోట్లు ఉండగా అది 2013 నాటికి 21.18 కోట్లకు తగ్గింది. అంటే 23ఏళ్లలో కొన్ని లక్షల కోట్లు వెచ్చించిన తర్వాత పేదల అభ్యున్నతికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన పిదప 12కోట్లు మాత్రమే తగ్గించగలిగారు. ఇదే సమయంలో పొరుగునున్న చైనాలో నిరుపేదల సంఖ్య 75.6 కోట్ల నుండి రెండున్నర కోట్లకు తగ్గిపోయింది. బ్రెజిల్, ఇండోనేషియా తదితర దేశాల్లో కూడా పేదల సంఖ్య అత్యంత గణనీయంగా తగ్గిపోతున్నది. ప్రపంచం మొత్తం పేదల్లో 30శాతంపైగా భారత్‌లోనే ఉన్నారని అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి.భారత్, ఆఫ్రికా దేశాలు ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాల్‌గా ఈ పేదరికం తయారవుతున్నది. పేదరికంతోపాటు అసమానత ఆందోళన కలిగించే అంశం. అమెరికా, ఐరోపా, లాటిన్ అమెరికా, ఆసియా దేశాలన్నింటిలోనూ అసమానతలు పెరుగుతున్నట్లు నివేదికల ద్వారా బయటపడుతున్నది. పారిశ్రామిక ఉత్పత్తిరంగంలో చైనా సాధించిన ప్రగతి నుంచే అనేక పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం ఉంది. ప్రధానంగా అతికొద్దిమంది సంపన్నుల్లో అత్యధిక పేదలతో భారత్ తీవ్ర అసమానతల దేశంగా నిలుస్తున్నదని ఇటీవల విడుదల అవుతున్న నివేదిక స్పష్టం చేస్తున్నది. 1980 నుంచి భారత్ చేపట్టిన ఆర్థిక సంస్కరణలు ఈ పరిస్థితికి కారణమనే విమర్శలను తోసిపుచ్చలేం. 1980తో పోలిస్తే భారత్‌లో ప్రైవేట్ వ్యక్తుల సంపద రెట్టింపు అయింది. పేదప్రజల సంపద మాత్రం నానాటికి దిగజారిపోయింది. అలాగే ఇటీవల కాలంలో చైనాలోనూ ప్రైవేట్ వ్యక్తుల సంపద అత్యధికంగా పెరిగింది. దానిని నియంత్రించేందుకు డ్రాగన్ ప్రభుత్వం అవినీతిపై వ్యాపార గుత్తాధిపత్యంపై పోరును ప్రకటించింది. భారత్‌లోనూ 1980లో 290 శాతం ఉన్న ప్రైవేట్‌వ్యక్తుల సంపద 2020 నాటికి 560శాతానికి పెరిగింది. కొవిడ్ కారణంగా ఈ అసమానతలు మరింతపెరిగిపోయాయి.కొవిడ్ మహమ్మారి సృష్టించిన బీభత్సంలో కోట్లాదిమంది జీవనోపాధి కోల్పోయి ఆదాయం లేక అర్థాకలితో అల్లాడిపోతుంటే మరొకపక్క కొందరు సంపన్నులు రోజు వెయ్యికోట్లు ఆదాయం సమకూర్చుకున్నారంటే పరిస్థితి ఎలాఉందో అర్థంచేసుకోవచ్చు. భారత్ ఇప్పటికైనా పేదరిక నిర్మూలనలో పటిష్టమైన విధానానికి శ్రీకారం చుట్టాలి. వ్యవసాయాభివృద్ధి, గ్రామాల్లో వ్యవసాయేతర రంగాల్లో ఉపాధికల్పన, అన్నింటి కంటే ముఖ్యంగా మౌలికవసతులతోపాటు మానవ వనరుల అభివృద్ధికి కృషిజరగాలి.అందరికి ముఖ్యంగాగ్రామీణ ప్రాంతంలో ఉపాధి కల్పించినట్లు అయితే పేదరికం, ఆదాయ అసమానతలు కొంతమేరకైనా తగ్గించవచ్చు. భారత్‌లో నేటికి 60 శాతం మందికిపైగా వ్యవసాయమే జీవనాధారం కల్పిస్తున్నది. ఈ రంగం అనుబంధ వృత్తి వ్యాపారాల్లోనూ, ఉద్యోగాల్లోనూ పెద్దసంఖ్యలో అందించగలదు. వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు, లాభసాటిగా మార్చేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు పాలకులుచెబుతున్నా ఆచరణలో కన్పించడంలేదు. రైతుల ఆదాయాన్ని 2022 నాటికి రెట్టింపు చేస్తామని కేంద్రం ప్రకటించినా గడువు దాటిపోయినారెట్టింపు సంగతి దేవుడెరుగు నష్టాలు పెరిగిపోయాయి. ఎన్ని సబ్సిడీలు ఇచ్చినా, మరెన్ని పథకాలు చేపట్టినా రైతులకు గిట్టుబాటుధర అనేది రాకపోతే వ్యవసాయమే ప్రయోజనం లేకుండాపోతున్నది.రైతులకు వ్యవసాయంలో ఆదాయం రానంతకాలం పేదరికాన్ని దేశం నుంచి పారద్రోలడం ఆచరణసాధ్యంకాదని వ్యవసాయ రంగ నిపుణులే అంగీకరిస్తున్నారు. మరొకపక్క భారతీయ కార్మికుల్లో తొంభైశాతం పైగా అసంఘటిత రంగాల్లోనే పనిచేస్తున్నారు. వారికి ఉద్యోగ భద్రత లేదనే చెప్పొచ్చు. పెరుగుతున్నధరలు,జీవన విధానానికి అనుగుణంగా వారి జీతభత్యాలు పెరగడంలేదనేది అందరికి తెలిసిందే. ఉద్యోగాల్లో మహిళలవాటా సైతం మాటల్లో కాకుండా చేతల్లో పెంచి చూపించాలి. అలాగే స్వచ్ఛమైన నీరు అందకపోవడం, పారిశుద్ధ్యలోపాలు కూడా పేదలఆరోగ్యం ఎదుగుదలను దెబ్బతీస్తున్నాయి. ఆర్థికంగా కోలుకోలేకపోతున్నారు. ఏదిఏమైనా పేదరిక నిర్మూలనకు త్రికరణశుద్ధిగా అన్ని కోణాల్లో పోరాటం చేయాల్సిన తరుణమిది.

శత్రువు బాణాన్ని ఎదుర్కోవడం సులభమే, కానీ స్నేహితుని కత్తిపోటు నుండి తప్పించుకోవడం కష్టం.



డార్కి థామ్సన్

వ్యర్థమైన మాటలు వేలాదిగా చెప్పడం కన్నా శాంతిని, కాంతిని ప్రసాదించే ప్రయోజనకరమైన మాట ఒక్కటి చాటు.



గౌతమ బుద్ధుడు

## ప్రజావాక్కు



### అడ్డంకులు, ఆంక్షలు ఎందుకు?

లోకేష్ పాదయాత్రకు జనం స్పందన లేదంటూ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారంమొదలెట్టారు.అదే నిజమైతే పోలీసుల ఆంక్షలు ఎందుకు? పాదయాత్ర, సభలు, సమావేశాలు ప్రజాస్వామ్యంలో భాగం. అది రాజకీయ పార్టీల ప్రజాస్వామ్య హక్కు. ప్రసంగం అయిదు నిమిషాల్లో ముగించాలని మైకు లాక్కోవడం ఎందుకు? విధి నిర్వహణలో ఉన్న పోలీసు కానిస్టేబుల్ గుండెపోటుతో మరణిస్తే తొక్కిసలాటలో మరణించినట్లు సొంత మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తారు? నిజానికి అన్నివర్గాల ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి తమ సమస్యలు చెప్పుకుంటున్నారు. పాలక పక్షం ప్రజాసమస్యలపై దృష్టి పెట్టకుండా అసత్యప్రచారం చేస్తే మరింత నష్టం జరుగుతుందన్న వాస్తవాన్ని గుర్తించాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### ప్రభుత్వవైద్యం అందని ద్రాక్షేనా?

రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో కొత్తగా అయిదు వైద్య కళాశాలలు, జిల్లాకో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులను నిర్మిస్తామని నూతన ఆరోగ్య ప్రణాళికా పత్రంలో పేర్కొంది. ఆ ప్రస్తావనను క్రితం వార్షిక బడ్జెట్‌లో చేసి రెండువేల కోట్ల రూపాయల కేటాయింపులనుజరిపింది. అయితే గ్రామీణస్థాయిలో పేదలకు అందించే వైద్యంనానాటికీ విస్మరణకు గురవుతుండడంబాధాకరం. నేటికీ ఇక్కడిప్రజలు సాధారణ రోగాలకు కూడా 50-60మైళ్లు వెళ్లాల్సిన దుస్థితి నేడు నెలకొంది. ఇక అత్యవసర పరిస్థితులలో వైద్యం అనేది అందని ద్రాక్షగానే ఉంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు దాటినా ఇంకా అంబులెన్స్ సౌకర్యం లేని ప్రాంతాలు, ఇంజెక్షన్లు, మందులు లేని ఆస్పత్రులు 60 శాతం దాకా ఉన్నాయన్న జాతీయ ఆరోగ్య మిషన్ వారి వార్షిక నివేదిక బట్టి తెలుస్తోంది. దీనిని బట్టి మన ప్రజారోగ్య వ్యవస్థ ఎలాంటి దుస్థితిలో కొట్టుమిట్టాడుతున్నదో విదితమవుతుంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఇ-రేస్‌తో పెరిగిన హైదరాబాద్ కీర్తి

హుస్సేన్‌సాగర్ తీరాన రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ కో సంయుక్తంగా వరల్డ్ ఛాంపియన్ షిప్ ఇ-రేస్ పోటీలను విజయవంతంగా నిర్వహించడంతో హైదరాబాద్ కీర్తి అంతర్జాతీయంగా మరింత పెరిగింది. ప్రపంచస్థాయికి ఏమాత్రం తీసిపోకుండా నిర్వహించిన ఇ-రేస్ పోటీలకు దేశంలోనే తొలిసారిగా భాగ్యనగరం ఆతిథ్యం ఇవ్వడం తెలుగువారందరికీ గర్వకారణం.ఎలక్ట్రిక్ కార్లతో ఈ పోటీలను చూసేందుకు సినీతారలు, ఇతర సెలబ్రేటీలు తరలివచ్చి పోటీలకు వన్నె తెచ్చారు.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### న్యాయవ్యవస్థ బలోపేతం కావాలి

ఎట్టకేలకు సుప్రీంకోర్టు న్యాయమూర్తుల ఖాళీలు పూర్తిగా భర్తీ కావడం సంతోషదాయకం.ఇందుకు గతకొంత కాలంగా సుప్రీంకోర్టు కొలీజియం చూపిస్తున్న చొరవ ఫలితమేనని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఇందుకు వారిని అభినందించాలి. అలాగే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆయా రాష్ట్రాల హైకోర్టులు, ఆ కింది కోర్టులలో న్యాయమూర్తులు, ఇతర సిబ్బంది ఖాళీలను యుద్ధ ప్రాతిపదికన భర్తీ చేయాలి. కేంద్రంలోని వివిధ ట్రిబ్యునళ్లు, నేరపరిశోధన విభాగాల్లోని ఖాళీలను కూడా భర్తీ చేసి బాధితులకు సత్వర న్యాయం అందేలా గట్టి కృషి జరగాలి. దశాబ్దాల తరబడి లక్షల సంఖ్యలో కేసులు పరిష్కారం కావడం లేదు. నేరగాళ్లకు శిక్షపడటం లేదు.దీంతో ఘరానాపెద్దలు, మోసగాళ్లు మరింత రెచ్చిపోతున్నారు.న్యాయవ్యవస్థకు సవాళ్లు విసురుతున్నారు. కేంద్రంలో పూర్తిమెజారిటీతో అధికారంలో ఉన్న పాలకులు ఎటువంటి సంకుచిత ఆలోచనలకు,అనుమానాలకు తావివ్వకుండాన్యాయవ్యవస్థ బలోపేతానికి చిత్తశుద్ధితో పనిచేయాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ధాన్యం డబ్బులేవి?

రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లు దాదాపు నిలిచిపోయాయి. రైతులు ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యం కొనే నాథుడు లేక కల్లాల్లోనే సగం ధాన్యం ఉండిపోయింది. ధాన్యం కొనుగోళ్లు నిలిచిపోవడంతో ఇంకా నూర్చవలసిన కుప్పలు కూడా రైతులు అలాగే ఉంచేశారు. రోజులు గడచిన కొద్దీ ధాన్యమంతా ఎలుకలపాలు అవుతోంది.మరోవైపు అమ్మిన ధాన్యానికి నెలలు గడుస్తున్నా డబ్బురాని దుస్థితి నెలకొంది. తీసుకువచ్చిన రుణాలకు రోజురోజుకువడ్డీ భారం పెరిగిపోతున్నాయి. ఈ పాలకుల అసమర్థ పాలనతో రైతులపరిస్థితి అగమ్యగోచరంగా మారింది.

-ఉప్పలపాటి రాజా, గంగన్నపాడెం, ఏలూరుజిల్లా

### భాషా పండితుల సమస్యలు తీర్చండి!

దశాబ్దాల నుండి ద్వితీయశ్రేణి భాషాపండితులుగా పనిచేస్తున్న పండితులను స్కూల్ అసిస్టెంట్ స్థాయికి పెంచాలనే సంకల్పంతో,వారి సమస్యలను అర్థంచేసుకున్న మాతృభాషాభిమాని, కవి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 2018 ప్రపంచతెలుగు మహాసభల సందర్భంగా హామీ ఇవ్వడం భాషా పండితులకు సంతోషాన్నిఇచ్చింది.అందుకు అనుగుణంగా చర్యలకు పూనుకున్నది.జీవో2,3లను కూడా జారీచేసింది. ఎలాంటి పదోన్నతులు లేక పదవీవిరమణ చేస్తున్న భాషాపండితుల కలను సాకారంచేసేదిశగా తెలంగాణప్రభుత్వంచర్యలు చేపట్టాలి.

-యాడవరం చంద్రకాంత్‌గౌడ్, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రభుత్వ బడుల్లో డిజిటల్ విద్య

**రాష్ట్రంలోని 26,065 ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో చదువుతున్న 18,84,169 మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య, నమోదు, హాజరు, కొన సాగింపుతోపాటు దశలవారీగా డిజిటల్ విద్యావిధానాన్ని ప్రవేశ పెట్టి, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని మెరుగుపర్చేందుకు మౌలికవసతుల ఏర్పాటుకై ఈ పథకం రూపొందించబడింది. ఇందుకోసం 7,289 కోట్ల రూపాయలతో 'మన ఊరు-మ బడి' ప్రణాళికకు రాష్ట్రమంత్రివర్గం ఆమోదం తెలిపింది. 2021-22 విద్యాసంవత్సరంలో మొదటి దశలో 65 శాతం (సుమారు 13 లక్షల మంది) విద్యార్థులను కవర్ చేసేలా మొత్తం పాఠశాలల్లో ప్రస్తుత విద్యా సంవత్సరంలో విద్యార్థుల నమోదు ఎక్కువగా ఉన్న 9,123 (35 శాతం) పాఠశాలల్లో ఈ పథకం ప్రారంభించనుంది.**



డా.సంగని మల్లేశ్వర్

ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలు రాష్ట్ర అభివృద్ధి,సంక్షేమ పథకాలు, వైద్యం, విద్యావ్యాప్తి, ఇతర వేటి పరిష్కారానికి ఉమ్మడి రాష్ట్రంలో ప్రయారిటీ కాలేదు. మిలిదశ ఉద్యమ సమయంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన కేజి టు పిజి హామీకి కట్టుబడి నిర్మించిన 'మన ఊరు-మన బడి' తొలి దశలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 700 పాఠశాలలను ఒకేరోజు ప్రారంభించడం సంతోషకరం. విద్యార్థులు పకలతో వచ్చి పట్టాతో ఇంటికి వెళ్లే విధంగా నాడు మహాత్మాజ్యోతిరావు ఫూలే బహుజనులకు విద్య లేకపోవడం ప్రధాన కారణం అనే సత్యాన్ని గుర్తించి విద్యాభివృద్ధికి కృషి చేస్తే నేడు ముఖ్యమంత్రి భావితరానికి బతుకునిచ్చే గురుకులాలు స్థాపించి తరతరాలు గుర్తించే బీజమై అక్షరజ్యోతిని వెలిగించేందుకు అధునాతన హంగులతో ఒకే చోట జ్ఞాననిధి ఏర్పాటుచేశారు. రాష్ట్రప్రభుత్వం చేపట్టిన 'మన ఊరు- మన బడి' బుడిబుడి అడుగులు వేస్తున్నది. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేటలో రూ.11.50 కోట్ల వ్యయంతో నిర్మించారు. గుణాత్మక మార్పుకు ఒడిగట్టి భావిభారత సరస్వతి పుత్రులకు వెలుతురునిచ్చే విధంగా ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీ, బాలికల గురుకులాలు తీర్చిదిద్ది, జీవితగమ్యానికి దారిచూపిన కేజీ టు పిజి సత్ఫలితాలు ఇస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత విద్యాప్రమాణాలకు ప్రభుత్వం పెద్దపీట వేయడం వల్ల సర్కారు బడి వద్దు అనే రోజులు పోయి సర్కారు బడి ముద్దు అనే రోజులొచ్చాయి. విద్యారంగంలో కేసిఆర్ సమూల మార్పులు తెచ్చారు. ఒకతరం చదివితే ఇక ఆ సమాజానికి తిరుగులేదని నమ్మి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాలను పెంచేందుకు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దీనితో తెలంగాణ సర్కారు బడులకు ప్రాధాన్యం పెరిగింది. ప్రభుత్వ గురుకులాల్లో అడ్మిషన్ల కోసం పెరుగుతున్న పోటీ ఇందుకు నిదర్శనం. మన ఊరు- మన బడి కోసం తొలివిడతలో భాగంగా ఎంపికచేసిన పాఠశాలలు 2023 ఫిబ్రవరి 1న ప్రారంభించబడ్డాయి. అందులో భాగంగా ఇటీవల ఆరెకరాల విస్తీర్ణంలో ప్రారంభించిన గంభీరావు పేట కేజి టు పీజి క్యాంపస్ కార్పొరేట్ విద్యాసంస్థలను అధిగమించింది. మొత్తం 70 తరగతి గదుల్లో 3500 మంది తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ మీడియంలో అభ్యసించేందుకు ఆధునిక హంగులతో



ఎడ్యుకేషన్ హబ్‌లా ఈ సముదాయం నిర్మించబడింది. 'మన ఊరు- మనబడి' అనేది కేవలం ఒక ప్రభుత్వ కార్యక్రమం లాగా కాకుండా ప్రజలు కూడా భాగస్వాములై ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ముందుకు రావాలని కెటిఆర్ 'గిఫ్ట్ ఏ స్మైల్'లో భాగంగా పిలుపునిచ్చారు. భాగస్వాములను చేసేందుకు ఆకర్షితమైన ఆఫర్ ఇచ్చింది. ఒక ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేసేందుకు రూ. ఒక కోటి, అంతకుమించి ఆర్థిక సహాయంచేస్తే దాతలు సూచించిన పేరును ఆ పాఠశాలకు, రూ.10 లక్షలకుపైగా సహాయం అందిస్తే దాతలు సూచించిన పేరును ఒక తరగతి గదికి పెట్టుకొని సార్థకం చేసుకోవాలని తెలంగాణప్రభుత్వం ఆహ్వానించింది. నిన్న,మొన్నటి దాకా శిథిలావస్థలో కునారిల్లిన పాఠశాలలు సైతం నేడు అధునా తన హంగులతో కొత్త సొగసును సంతరించుకుంటూ, రాష్ట్రం అంతటా అసలు, సిసలైన సరస్వతీ నిలయాలుగా మారుతున్నాయి. విద్యాప్రమాణాలు పెంచేందుకే రాష్ట్ర ప్రభుత్వం తొలిగా గురుకులాలకు శ్రీకారం చుట్టింది. మన ఊరు- మన బడి అనేది తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన అద్భుతమైన పథకం. వచ్చిన ఆదరణతో కొత్త ఒరవడి 'మన ఊరు-మనబడి' కార్యక్రమంతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలలను ఆధునీకరించి విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన చేయడమే సర్కారు ఉద్దేశం. మానవ జన్మకు ఇంకేం కావాలి. తనకు జన్మనిచ్చిన ఊరుకు ఏమైనా చేద్దామనే ఆలోచన అందరికి రాదు. ఒకవేళ జన్మసార్థకత చేసుకోవడానికి కొన్నిసార్లు ప్రయత్నం చేసినా అవకాశం దొరకదు. బతుకు తెరువు కోసం విదేశాలకు వెళ్లి నాలుగు పైసలు కూడపెట్టుకున్నాకా తనకు ఓనమాలు నేర్పిన బడి అనే దేవాలయంలో పూజలు చేద్దామంటే సమయం కుదరదు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో రూపురేఖలు మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం 2021 బడ్జెట్ సమావేశాల్లో కొత్త పథకాన్ని ప్రకటించింది. రాష్ట్రంలోని 26,065 ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో చదువుతున్న 18,84,169 మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య, నమోదు, హాజరు, కొన సాగింపుతోపాటు దశలవారీగా డిజిటల్ విద్యావిధానాన్ని ప్రవేశ పెట్టి, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని మెరుగుపర్చేందుకు మౌలికవసతుల ఏర్పాటుకై ఈ పథకం రూపొందించబడింది. ఇందుకోసం 7,289 కోట్ల రూపాయలతో 'మన ఊరు-మ బడి' ప్రణాళికకు రాష్ట్రమంత్రివర్గం ఆమోదం తెలిపింది. 2021-22 విద్యాసంవత్సరంలో మొదటి దశలో 65 శాతం (సుమారు 13 లక్షల మంది) విద్యార్థులను కవర్ చేసేలా మొత్తం పాఠశాలల్లో ప్రస్తుత విద్యా సంవత్సరంలో విద్యార్థుల నమోదు ఎక్కువగా ఉన్న 9,123 (35 శాతం) పాఠశాలల్లో ఈ పథకం ప్రారంభించనుంది. ఇందుకోసం మొదటి దశలో దాదాపు రూ.3,497.62 కోట్లుఖర్చు చేయనున్నారు. పిల్లల చదువులకు సరికొత్త భరోసాను కెసిఆర్ ప్రభుత్వం కల్పించింది. 2023-24 వార్షిక బడ్జెట్ మొత్తంలో విద్యారంగానికి 10.2 శాతం నిధులు, 29,616 కోట్లు కేటాయించి కెసిఆర్ చిత్తశుద్ధిని చాటుకున్నారు. ●

# కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలు ప్రజానుకూలమేనా?



శ్రీనివాస్ గుండోజు

ప్రజాస్వామ్యంలో పాలకులు ప్రజలకు సేవకులు మాత్రమే. రాజులు కారనే అక్షర సత్యాలను నేటి పాలకులు మరచిపోతున్నట్టు కనిపిస్తోంది. కేంద్రంలోని సర్కార్ తీరు చూస్తుంటే ప్రభుత్వరంగ సంస్థల్లో పెట్టుబడుల ఉపసంహారణ, వాటాల అమ్మకాలు, ఒకరిద్దరు కార్పొరేట్ బడాబాబుల అర్హతలేని కంపెనీలకు ప్రభుత్వ కాంట్రాక్టులు అప్పగింత, అంబానీ, అదానీలకు అప్పనంగా జాతి సంపదను దోచిపెట్టడాలు, కార్పొరేట్ శక్తులకు లబ్ధిచేకూరేలా వ్యవసాయ సాగుచట్టాల రూపకల్పన, పెట్రోల్, డీజిల్, నిత్యావసర సరుకుల ధరల పెరుగుదల, ఆహార పదార్థాలపై అంత్యక్రియలపై జిఎస్టీ వడ్డింపులు లాంటి నిర్ణయాలపై ఎన్నో విమర్శలు, ఆరోపణలు కేంద్ర ప్రభుత్వంపై గత కొన్ని సంవత్సరాలుగా వస్తున్నప్పటికీ ప్రజాక్షేత్రంలో ప్రజాస్వామ్య ప్రభుత్వంలో అధికారంలో ఉన్న పాలకులు ఆయా ప్రభుత్వ నిర్ణయాలపై, చట్టాలపై ఆరోపణలకు, విమర్శలకు స్పందించకపోవడం నిజంగా శోచనీయం. ఈ తీరుతో కేంద్రప్రభుత్వానికి సామాన్య ప్రజలు, విద్యావంతులు, మేధావులు దూరం అయ్యే అవకాశాలు లేకపోలేదు. ఇక అదానీ షేర్లపై హిండెన్‌బర్గ్ సంస్థ వెల్లడించిన సంచలన నివేదిక ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్నప్పటికీ,అదానీ నష్టపోతే దేశంలోని ప్రజలు ఇన్వెస్ట్ చేసిన ఎల్ఐసి, ఎసిబిఐ లాంటి సంస్థలు నష్టపోవాల్సిన విధంగా పరిస్థితులు తయారయ్యాయనే విషయాలపై సైతం కేంద్రం ఇప్పటివరకు స్పందించకపోవడం, అదానీ చేస్తున్న ఆర్థిక కుంభకోణాలకు కేంద్రం ఫుల్ సపోర్టు ఉందనే ఆరోపణలకు బలం చేకూరుస్తోంది. 2009 నాటి సత్యం కుంభకోణాన్ని ఓసారి పరిశీలిస్తే లేని లాభాలు ఉన్నట్లు చూపించి 8వేల కోట్ల మోసానికి పాల్పడ్డ సత్యం రామలింగరాజుకు కోర్టు ఏడుయేళ్లు జైలు శిక్ష వేసి 14 ఏళ్లపాటు సెక్యూరిటీస్ మార్కెట్‌లోకి అడుగు పెట్టకుండా రామలింగరాజుపై నిషేధాజ్ఞలు విధించింది. అప్పట్లో సత్యం స్కాం మాత్రమే దేశంలో అతిపెద్ద ఆర్థిక కుంభకోణం. కానీ ఇప్పుడు ప్రపంచ కార్పొరేట్ చరిత్రలోనే అతిపెద్ద ఆర్థిక కుంభకోణంగా హిండెన్‌బర్గ్ రీసెర్చ్ అదానీ స్కామ్‌ను బయటపెట్టింది. సమన్యాయం పాటించి కోర్టులు శిక్షవేస్తే అదానీకి 700 ఏళ్ల శిక్ష పడుతుందని ఆర్థిక విశ్లేషకుల అంచనా. మరి కేంద్ర ప్రభుత్వం అదానీ చేసిన అతిపెద్ద ఆర్థిక కుంభకోణంపై విచారణ చేపట్టి శిక్షించగలదా? అంటే ఖచ్చితంగా 'నో' అనే చెప్పాలి. ఎందుకంటే కేంద్రప్రభుత్వం అదానీకి ఎలా సహకరిస్తూ వస్తోందో అదానీ కోసం చట్టాలను, నిబంధనలను మారుస్తూ జాతి సంపదను అదానీకి దోచిపెడుతోందో పలువురు ఆర్థిక నిపుణులు పలు సందర్భాల్లో చేసిన విమర్శలకు కేంద్రం జవాబు ఇవ్వని పరిస్థితులను పరిశీలిస్తే అర్థమవుతుంది. అదానీ వ్యవహారానికి సంబంధించి అదానీకి కేంద్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఫలితంగా అదానీ అక్రమంగా ప్రభుత్వ కాంట్రాక్టులు, ప్రభుత్వ రంగ సంస్థలు పొందడం,కేవలం గడచిన మూడేళ్లలోనే ప్రపంచ కుబేరుల పంచన అదానీ చేరడం జరిగిందని పలువురు మేధావులు, విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ మేరకు ఆయా మేధావులు, విశ్లేషకులు వెలువరుస్తున్న విషయాలను చూస్తే వారి ఆరోపణల్లో నిజాలు ఉన్నాయనే భావన కలుగుతుంది. 2018లో అహ్మదాబాద్, మంగుళూరు, లక్నో, జైపూర్, గౌహతి, తిరువనంతపురం లాంటి ఆరు విమానాశ్రయాలను కేంద్రం ప్రైవేట్‌పరం చేయాలని నిర్ణయించినప్పుడు ఇందులో నాలుగు విమానాశ్రయాలు మంచి లాభాల్లో ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం అమ్మకానికి పెట్టడం జరిగింది. ఆయా నిబంధనలతో ముఖ్యంగా విమానాశ్రయం బిడ్డింగ్‌లో పాల్గొనే సంస్థ గతంలో విమానాశ్రయాలను నిర్వహించిన అనుభవం కలిగి ఉండాలి. ఒకే సంస్థకు రెండు విమానాశ్రయాలను కేటాయించకూడదు. అలాగే 30 ఏళ్లకు మించి విమానాశ్రయాలను లీజుకు ఇవ్వకూడదు. కేంద్రం నీతి ఆయోగ్ నిబంధనలను పాటించినట్లయితే అదానీ కంపెనీకి ఒక్క విమానాశ్రయాన్ని సైతం కట్టబెట్టే అవకాశమే లేదని విశ్లేషకులు తెలుపుతున్నారు. కానీ 2019లో ఒకటికాదు, రెండు కాదు ఏకంగా ఆరు విమానాశ్రయాలను, 30 ఏళ్లు కాదు ఏకంగా 50 ఏళ్లపాటు నిర్వహించుకోవడానికి కేంద్ర ప్రభుత్వం అప్పచెప్పేసింది. గత విమానాశ్రయాల బిడ్డింగ్‌ల విషయాలను తరచిచూస్తే, విమానాశ్రయాలను నిర్వహించడంలో విశేష అనుభవం కలిగిన జిఎంఆర్ కంపెనీ తాము ఢిల్లీ, ముంబై రెండు ఎయిర్‌పోర్ట్‌లను నిర్వహిస్తామని అడిగినప్పటికీ ఒకే కంపెనీకి రెండు ఎయిర్‌పోర్టులు ఇవ్వరాదనే డిపార్ట్మెంట్ ఆఫ్ ఎకనామిక్ అఫైర్స్ నిబంధనలను అనుసరించి జిఎంఆర్ ప్రపోజల్‌ను తిరస్కరించిన సందర్భాలున్నాయి.ఒక్క విమానాశ్రయాలే కాదు అదానీ సొంతం చేసుకున్న ఏ ప్రభుత్వరంగ సంస్థ అమ్మకం, కొనుగోలు తీరును పరిశీలించినా అదానీ కోసం కేంద్రం చట్టాలను, నిబంధనలను సవరించి, తుంగలోతొక్కేసి ఏవిధంగా జాతి సంపదను అదానీకి కట్టబెడుతూ వెళుతున్నాదో అర్థమవుతుంది. సామాన్యులపై పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్, నిత్యావసర సరుకుల ధరల పెరుగుదలను భారం వేస్తూ, దేశంకోసం దేశభక్తి పేరుతో తన తప్పిదాలను ఏవిధంగా సమర్థించుకోగలదో కేంద్రం దేశ ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉంది. ●

# ఆర్థిక సవాళ్లతో సతమతమవుతున్న పాకిస్థాన్

డా.ఎ.కుమారస్వామి

పాకిస్థాన్‌లో రోజురోజుకు దిగజారిపోతున్న ఆర్థిక వ్యవస్థ ఒకవైపు, వరదల కారణంగా మూడోవంతు భూభాగం తీవ్రంగా దెబ్బతిని పంట ఉత్పత్తి చేసే భూ కమతాలు, ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. మతతత్వ, ఉగ్రవాదంతో ప్రపంచ దేశాలను భయభ్రాంతులకు గురిచేసిన పాకిస్థాన్ నేడు అదే ఉగ్రవాద చర్యలతో ఆర్థికవ్యవస్థ క్షీణించి అస్థిరపాలన పర్యవసానంగా కనీసం ప్రజలకు తినడానికి తిండి కూడా అందించలేని దౌర్భాగ్యమైన స్థితి. మరోవైపు బెలూచిస్థాన్ ప్రాంత ప్రజలు భారత్‌లో చేరతామని పాక్‌కి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నారు. ప్రస్తుతం పాకిస్థాన్ పరిస్థితి శ్రీలంకలో ఉన్న సంక్షోభాన్ని తలపిస్తుంది. వీటన్నింటికితోడుగా అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ నుండి రుణం పొందే అవకాశం కష్టతరంగా మారింది. అణ్వస్త్ర దేశంగా విర్రవీగే పాకిస్థాన్ నేడు అప్పులకోసం విదేశాల ముందు మోకారిల్లాల్సిన పరిస్థితి దాపురించింది అంటూ ఏకంగా పాకిస్థాన్ ప్రధాన మంత్రి షహబాజ్ షరీఫ్ చేసిన వ్యాఖ్యలు పాక్ దుస్థితికి తార్కాణం. దక్షిణాసియా దేశమైన పాకిస్థాన్ భారతదేశం కంటే ఒక రోజు ముందు స్వాతంత్ర్యం సాధించింది. పాకిస్థాన్ సారవంతమైన నేలను కలిగిన దేశం. స్వాతంత్ర్యానంతరం రాజ్యాంగాన్ని, పాలన వ్యవస్థను, ప్రజాస్వామ్య స్ఫూర్తిని నిర్వీర్యం చేస్తూ వచ్చింది. పాకిస్థాన్ ఆర్థిక సంక్షోభంతో బియ్యం,గోధుమలు, వంట గ్యాస్ వంటి కనీస అవసరాల కోసం ప్రజలు ఘర్షణ పడుతున్న సంఘటనలు ప్రసార మాధ్యమాల్లో సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. పాకిస్థాన్‌లో 2022తో పోలిస్తే 2023 జనవరి నాటికి విపరీతంగా ధరలపెరుగుదలతో ప్రజలకు పూటగడవడమే కష్టంగా మారి,నిత్యావసరాల సరుకుల లేమితో కొట్టుమిట్టాడుతోంది. గత సంవత్సరం గ్యాస్ సిలిండర్ ధర రూ. 2373 ఉండగా, ఈ సంవత్సరం జనవరి నాటికి రూ.2680కి చేరింది. పెసరపప్పు కిలో రూ.172 ఉండగా నేడు రూ.260, కిలో చికెన్ రూ.203 ఉండగా, నేడు రూ.366కు పెరిగింది. గత సంవత్సరం డజన్ అరటిపండ్లు రూ.83 దగా ఈ సంవత్సరం రూ.120కి పెరిగింది. 20కిలోల గోధుమపిండి ధర రూ.1112 ఉండగా ఈ ఏడాదికి రూ.1812కు చేరింది. ప్రస్తుతం విదేశీ మారక నిల్వలు 10.19 బిలియన్ అమెరికన్ డాలర్లకు చేరడంతో మూడు వారాలకు సరిపడా దిగుమతులను మాత్రమే కొనుగోలు చేసే అవకాశం ఉంది. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు 50 శాతానికిపైగా క్షీణించాయి. పాకిస్థాన్ ప్రభుత్వం తన ఆదాయంలో ఎక్కువ శాతం రక్షణ రంగానికి ఖర్చు చేస్తోంది. దీంతో ప్రస్తుతం పాకిస్థాన్ ద్రవ్యోల్బణం రేటు 28.7 శాతంగా ఉంది. దీంతో పాకిస్థాన్ ఆర్థిక సహాయం కోసం యూఏఈ, సౌదీ అరేబియా లాంటి దేశాల వైపు చూస్తోంది. పాకిస్థాన్‌లో 2010నుంచి 2020 వరకు ఎకనామిక్ గ్రోత్ కేవలం 1.5శాతం మాత్రమేఉంది.పాకిస్థాన్‌కు అప్పులు కూడా పుట్టడం లేదు. తమది చెప్పుకోవడానికి అణ్వస్త్ర దేశమైనా అప్పుల కోసం అడుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని స్వయంగా పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ వాపోయారు.దేశం తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న సమయంలో మిత్రదేశాల నుంచి మరిన్ని రుణాలను అడగాల్సి రావడం ఇబ్బందికరంగా మారింది. గత 70ఏళ్ల కాలంలో ప్రభుత్వాలు ఆర్థికపరమైన సవాళ్లను ఎదుర్కోలేకపోవడం వల్లే ఇలాంటి పరిస్థితి ఏర్పడింది. విదేశాల



నుంచి అప్పులు తీసుకోవడం పరిష్కారం కాదన్న షహబాజ్ షరీఫ్ ఆ తర్వాత రుణాలు చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు. ప్రస్తుతం సౌదీ అరేబియా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్,పాకిస్థాన్‌కు రుణాలను మంజూరు చేస్తూ ఆదుకుంటున్నాయి. పాకిస్థాన్ పెంచి పోషించిన తెహ్రీక్ ఇ తాలిబాన్ పాకిస్థాన్‌కు కొత్త తలనొప్పిగా మారారు. తాలిబన్లు పాకిస్థాన్‌కు అత్యంత కీలక ప్రాంతాలైన ఖైబర్ ఫక్తున్‌ఖ్వా, బెలూచిస్తాన్, పంజాబ్ లాంటి ప్రదేశాల్లో సైన్యం, పోలీసు టార్గెట్‌గా పనిచేస్తూ అనేక ఉగ్రవాద సంస్థలను తమలో కలుపుకుని పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా పనిచేస్తున్నారు. ఇక్కడ చెప్పుకోవలసిన మరో అంశం ఏంటంటే పాకిస్థాన్‌లో బెలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీలను తాలిబన్లు తమ సంస్థలో విలీనం చేసుకున్నట్లు కూడా పాకిస్థాన్ నిఘావర్గాలు పేర్కొన్నాయి. పాకిస్థాన్ స్థానిక యువకులను తాలిబన్లు సైన్యంలో చేర్చుకుంటూ, ఆయుధ శిక్షణ కూడా అందిస్తుంది. దీంతో పాకిస్థాన్ ప్రభుత్వం తాలిబన్లు తమను కఠినంగా అణచివేస్తారని భయాందోళనకు గురి అవుతుంది. ఒకవేళ తాలిబన్ల మీద పాకిస్థాన్ యుద్ధం చేయాల్సి వస్తే ఎదుర్కోలేని దుస్థితి నెలకొంది. అఫ్ఘానిస్థాన్ దగ్గర నాటో దళాలకు చెందిన సుమారుగా 22వేల వాహనాలు, వీటితోపాటుగా అమెరికా సైన్యం దాదాపు 64వేల మిషన్ గన్స్‌ను అఫ్ఘాన్‌లోనే వదిలివెళ్లారు.ఎం16,ఏ47 రకానికి చెందిన ఆయుధాలు సమారుగా మూడు లక్షలకుపైగా అఫ్ఘాన్‌లో ఉన్నట్లుగా సమాచారం. కాబట్టి ఇంత ఆధునికమైన ఆయుధాలు, కమ్యూనికేషన్ వ్యవస్థ కలిగిన తాలిబన్ల మీద పాకిస్థాన్ సైన్యం ఏవిధంగా విజయం సాధించగలదు? తినడానికి తిండి లేదు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఎదిరించగలరా? అనే ప్రశ్న తలెత్తుతోంది. గణాంకాల ప్రకారం కేవలం 68శాతం మంది పిల్లలుమాత్రమే ప్రాథమిక విద్యను పూర్తి చేసినట్లు నివేదికలు పేర్కొంటున్నాయి. వీటితోపాటుగా ప్రపంచంలోనే అతి తక్కువగా అక్షరాస్యత కలిగినదేశం.అక్కడ 34.8శాతం మిలిటెంట్లవైపు ఆకర్షిస్తున్న హక్కానీ యూనివర్సిటీలు కాకుండా పూర్వవైభవం తీసుకొచ్చి యువతను దేశాభివృద్ధికి పాల్పడేవారిలా విద్యావ్యవస్థను తీసుకొచ్చి అందరికీ విద్యను అందించాలి. విద్య వైపు మళ్లించి వారిని అత్యున్నత పౌరులుగా తీర్చిదిద్ది ఆ దేశ ఆర్థికాభివృద్ధికి తోడ్పడినట్లయితే ప్రపంచమంతా కూడా సంతోషిస్తుంది. భారత్‌తో సత్సంబంధాలు ఏర్పరచుకోవటమే పాక్‌కి మేలు అంటూ పాకిస్థాన్ రక్షణనిపుణులు ప్రభుత్వానికి సలహాఇస్తున్నారు. దీంతోనే పాకిస్థాన్ శ్రేయస్సు ముడిపడి ఉంది అంటున్నారు. స్వాతంత్ర్య కాలం నుంచి కాశ్మీర్ విషయంలో కాశ్మీర్ పాకిస్థాన్‌దే అంటూ నానా యాగి చేసిన పాకిస్థాన్ కాశ్మీర్ అంశంపైనా సామరస్యపూర్వకంగా ఒక నిర్ణయానికి రావాలి. తద్వారా రెండుదేశాలు అభివృద్ధి సాధిస్తాయని పాక్ ఉపదేశించే వచనం అందుకుంది. భారత్‌తో మూడుయుద్ధాల్లో తలపడ్డ వాటివల్ల కష్టాలు, పేదరికం, నిరుద్యోగం మిగిలాయి. మూడు యుద్ధాలతో ఇప్పుడు తాము పాఠాలు నేర్చుకున్నాం అన్నారు.ఇప్పుడు శాంతియుతంగా జీవించాలని అనుకుంటున్నామని కాశ్మీర్‌వంటి సమస్యలపై భారత ప్రధాని మోడీ నిజాయితీగా చర్చలు జరపాలని పాక్ ప్రధాని పిలుపునిచ్చారు. పాకిస్థాన్‌లోని ఆర్థిక సంక్షోభానికి అనేక కారణాలున్నాయి. ముఖ్యంగా రాజకీయ అనిశ్చితి కారణంగా ఏ ప్రభుత్వం కూడా సంవత్సరాలు కొనసాగే పరిస్థితి లేదు. పైగా ఆర్మీ జనరల్స్ పాలనలో జోక్యం పాకిస్థాన్ పాలనా వైఫల్యానికి ఒక కారణంగా భావించవచ్చు. ఇమ్రాన్‌ఖాన్ పాలన కాలంలోనే ఆర్థిక వ్యవస్థ కట్టడి కోసం ప్రభుత్వం అనేక చర్యలను ప్రారంభించింది. ఏకంగా ప్రభుత్వం వాహనాలను, అమెరికాలోని పాకిస్థాన్‌కు చెందిన విలువైన భవనాన్ని అమ్ముకోవడం ఈపరిస్థితికి పరాకాష్ఠగా చెప్పవచ్చు. 1971 సంవత్సరంలో ఏకంగా బంగ్లాదేశ్ స్వాతంత్ర కోసమే కృషి చేసిన దేశం మనది. భారతదేశం సర్వేజనా సుఖినోభవంతు కోరుకుంటోంది. ప్రపంచ శాంతికి కృషి చేస్తోంది. కాబట్టి ఇప్పటికైనా పాకిస్థాన్ గుణపాఠం నేర్చుకుని నిజంగా నేర్చుకున్నట్లయితే కాశ్మీర్ విషయాన్ని ముందుకు వచ్చి ఖచ్చితంగా అది భారత భూభాగానికి అందించాల్సిన అవసరం ఉంది. ●



# జిఎస్‌టి పరిహారం జాప్యంలో రాష్ట్ర ప్రభుత్వాలదే లోపం

## ఎజి సర్టిఫికెట్ ఇస్తే..బకాయిలు చెల్లిస్తాం

### 2017-18 నుంచి కేరళ ఆ సర్టిఫికెట్లు ఇవ్వలేదు


### ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** జిఎస్‌టి పరిహారం చెల్లింపుల్లో కేంద్రం జాప్యం చేస్తోందంటూ ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న పలు రాష్ట్రాల నుంచి విమర్శలు వచ్చిన నేపథ్యంలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ వివరణ ఇచ్చారు. సోమవారం ఈ అంశంపై లోక్‌సభలో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆమె సమాధానమిచ్చారు. ఆయా రాష్ట్రాలు అకౌంటెంట్ జనరల్ (ఎజి) సర్టిఫికెట్ సమర్పించకపోవడం వల్లే జిఎస్‌టి పరిహారం చెల్లింపు ఆలస్యమవుతోందని ఆమె వెల్లడించారు. 2017..18 నుంచి కేరళ ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్కసారి కూడా అలాంటి సర్టిఫికెట్ సమర్పించలేదని ఆమె గుర్తు చేశారు. గతేడాది మే 31 వరకు అన్ని రాష్ట్రాలకు రూ.86,912 కోట్లమేర జిఎస్‌టి పరిహారం విడుదల చేశామని ఆమె తెలిపారు. జిఎస్‌టి పరిహారాన్ని ఎవరికి విడుదల చేయాలనేది చట్టప్రకారం జిఎస్‌టి కౌన్సిల్ నిర్ణయిస్తుంది తప్ప..కేంద్ర 'ప్రభుత్వం కాదని ఆమె అన్నారు. జిఎస్‌టి చెల్లింపులకు ఎజి ధ్రువీకరణ పత్రం తప్పనిసరని ఆమె తెలిపారు. ఓవేళ ఆ సర్టిఫికెట్ పొందడంలో ఆలస్యం జరిగితే..అది ఎజికి, ఆ రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన అంశమని, అది వారే పరిష్కరించుకోవాలని ఆమె సూచించారు. సర్టిఫికెట్ కేంద్రానికి చేరడంలో ఆలస్యం జరగడం వల్ల జిఎస్‌టి పరిహారం బకాయి పడుతోందని ఆమె పేర్కొన్నారు. ఈ అంశంలో కేరళఎంపి ఎన్‌కెరామచంద్రన్ అనుబంధ ప్రశ్న సంధించగా, రాష్ట్ర ప్రభుత్వంతో ఓసారి కూర్చొని ఎజి సర్టిఫికెట్ పంపించాలని కోరాలని ఆమె సూచించారు. ఆ సర్టిఫికెట్లను స్వీకరించాక బకాయిలను క్లియర్ చేస్తామని హామీ ఇచ్చారు. తమిళనాడు ప్రభుత్వం 2017-18కి ఎజి సర్టిఫికెట్ ఇచ్చాక నిధులు విడుదల చేశామని ఆమెగుర్తుచేశారు. తమిళనాడువిషయంలోనే 2020-21కి రూ.4223 కోట్ల పరిహారానికి ఎజి సర్టిఫికెట్లు రాగా, కొన్ని వివాదాలు ఉన్నప్పటికీ ప్రాసెస్ చేశామని, బకాయిలను క్లియర్ చేస్తామని ఆర్థిక మంత్రి తెలిపారు.

# 35 వేలు దాటిన భూకంప మృతులు

## 90 వేలమందికిపైగా గాయాలు, 4.7 తీవ్రతతో మరోసారి టర్కీలో ప్రకంపనలు





**ఇస్తాంబుల్, ఫిబ్రవరి 13:** టర్కీ, సిరియాల్లో 7 రోజుల క్రితం సంభవించిన భూకంపం వల్ల మరణించినవారి సంఖ్య ఈ నెల 13 వరకెల్లా 35 వేలు దాటింది. టర్కీలో 31,643మంది, సిరియాలో 3581 మంది మరణించినట్లు అధికారులు తెలిపారు. ఈ రెండు దేశాల్లో కలిపి మొత్తం 35,224మంది మరణించారు. మరో 90 వేలమందికిపైగా గాయపడినట్లు అధికారులు తెలిపారు. ఒక్క టర్కీలోనే గాయపడినవారి సంఖ్య 80 వేలు దాటింది. శవాలను ఖననం చేయడానికి టర్కీలోని భూకంపప్రాంతాల్లోని శ్మశానాల్లో బుల్డోజర్లు, పొక్లెయిన్లు నిరంతరం పని చేస్తున్నాయి. భూకంపం సంభవించి ఆదివారానికి 6 రోజులు గడిచినా..శిథిలాల నుంచి ఇంకా కొందరు ప్రాణాలతో బయటపడ్డారు. హతాయ్ ప్రావిన్స్‌లో ఓ గర్భిణీని గుర్తించిన సహాయక సిబ్బంది ఆమెను ఆస్పత్రికి తరలించారు. అదియామన్ నగరంలో ఇద్దరు చిన్నారులను శిథిలాల నుంచి సజీవంగా కాపాడారు. వీరిలో ఒకరు ఆరేళ్ల బాలుడు కాగా, మరొకరు బాలిక. కిరిఖాన్ నగరంలో 88 యేళ్ల వృద్ధురాలిని రక్షించినట్లు టర్కీ, జర్మనీ సహాయక బృందాలు తెలిపాయి. శిథిలాల కింద చిక్కుకున్నవారిని గుర్తించేందుకు థర్మల్ కెమెరాలులాంటి ఆధునిక పరికరాలను వినియోగిస్తున్నారు. భారీ భూకంపం వల్ల జరిగిన ప్రాణ, ఆస్తి నష్టం నుంచి కోలుకోవడానికి ఈ రెండు దేశాలకు ఎంత సమయం పడుతుందన్నది చెప్పలేని పరిస్థితి. భూకంపం ధాటికి కుప్పకూలిన వేలాది భవనాల శిథిలాల కింద ఇంకా ఎవరైనా సజీవంగా ఉన్నారా.? అన్నదానిపై స్పష్టత రావాల్సి ఉంది. శిథిలాల తొలగింపు పూర్తయినపుడే ప్రాణ నష్టం గురించిన స్పష్టత వస్తుంది. ఈ భూకంపం నుంచి బతికి బయటపడినవారిలోనూ లక్షలాదిమంది నిరాశ్రయులుగా మారారు. వారందరికీ పునరావాసం కల్పించాల్సి ఉంది. తక్షణం వారికి కనీస వసతులు కల్పించే పనిలో టర్కీ ప్రభుత్వంతోపాటు ప్రపంచ దాతృత్వ సంస్థలు నిమగ్నమయ్యాయి. మరోవైపు సిరియా పరిస్థితి కాస్త భిన్నమైందన్నది గమనార్హం. టర్కీతో పోలిస్తే భూకంపం వల్ల జరిగిన ప్రాణ నష్టం తక్కువే అయినా..ఆ దేశంలో స్థిరమైన ప్రభుత్వం లేకపోవడం మరో సమస్య. కొన్ని ప్రాంతాలు ఇంకా తీవ్రవాదుల ఆధీనంలోనే ఉన్నాయి.

**టర్కీలో మళ్లీ భూకంపం, తీవ్రత 4.7:** టర్కీలో మొదటి ప్రకంపనలు వారం రోజుల క్రితం(గత సోమవారం) రాగా, తాజాగా ఆదివారం అర్ధరాత్రివేళ పలు చోట్ల భూమి కంపించింది. రిక్టర్ స్కేల్‌పై 4.7గా ప్రకంపనలు నమోదయ్యాయని అమెరికా జియోలాజికల్ సర్వే తెలిపింది. దక్షిణ టర్కీ నగరం కహ్రమన్మరాస్ సమీపంలో 15.7 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు అధికారులు తెలిపారు. అయితే, ఈ భూకంపం వల్ల ప్రాణ, ఆస్తి నష్టం జరిగినట్లు సమాచారం లేదు.

# రాహుల్‌గాంధీకి లోక్‌సభ సెక్రటేరియట్ నోటీసు

## రేపటిలోగా పార్లమెంట్‌కు వివరణ ఇవ్వాలి



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పార్లమెంట్‌కు తప్పనిసరిగా క్షమాపణలు చెప్పాలని బిజెపి ఎంపి నిశికాంత్‌దూబే సోమవారం అన్నారు. లేదంటే లోక్‌సభలో ప్రధాని నరేంద్రమోడీపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు రాహుల్‌గాంధీ తన సీటు కోల్పోవాల్సి వస్తుందని ఆయన అన్నారు. ప్రధాని మోడీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలపై ఇద్దరు బిజెపి ఎంపిలు దూబే, ప్రహ్లాద్‌జోషి అధికార ఉల్లంఘన నోటీసు దాఖలు చేశారని, దానికి సమాధానం పార్లమెంట్‌కు నివేదించాలని ఆదివారం లోక్‌సభ సెక్రటేరియట్ రాహుల్‌గాంధీని అడిగింది. దీనిపై బుధ వారం కల్లా సభలో స్పందించాలని లోక్‌సభ సెక్రటేరియట్ కోరింది. బిజెపి ఎంపి దూబే మీడియాతో మాట్లాడుతూ లోక్‌సభ స్పీకర్‌కు నోటీసు ఇవ్వ కుండా ప్రధాని మోడీపై రాహుల్‌గాంధీ అటువంటి ఆరోపణలు చేయకూ డదన్నారు. లోక్‌సభ సెక్రటేరియట్‌కు తాము ఇచ్చిన నోటీసులో ప్రధానిపై రాహుల్‌గాంధీ చేసిన ఆరోపణలకు బుధవారం నాటికల్లా స్పీకర్‌కు ఆధా రాలు సమర్పించాలని తాము కోరామని, లేదంటే పార్లమెంట్‌కు ఆయన తప్పనిసరిగా క్షమాపణ చెప్పాలని తాము ఆ నోటీసులో కోరామని ఆయన అన్నారు. అలా రుజువులు దాఖలు చేయని పక్షంలో ఆయన సభలో సభ్య త్వం కోల్పోవాల్సి వస్తుందన్నారు. దేశ ప్రధాని, పార్లమెంట్ గౌరవాన్ని భంగపరిచేలా, సభను తప్పుదోవ పట్టించేలా, అవమానకరంగా ఉన్న ఎంపి రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలపై బిజెపి ఎంపి దూబే ఈ నెల 8న లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాకు లేఖ రాశారు. ప్రధానిపై సభలో రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలకు ఆధారాలతో కూడిన సాక్ష్యాలను సమర్పించలేదని స్పీకర్‌కు రాసిన లేఖలో దూబే పేర్కొన్నారు. ఆయన వ్యాఖ్యలు పార్లమెంట్‌ను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని దూబేఅన్నారు. సభాహక్కులను ఉల్లంఘించిన ఎంపి రాహుల్ గాంధీపై తక్షణమే చర్యలు తీసుకోవాలని దూబే ఆ లేఖలో కోరారు.



# ఉత్తరకొరియా అధినేత కిమ్ కుమార్తె పేరు పౌరులెవరూ పెట్టుకోకుండా నిషేధం!

**ప్యాంగ్యాంగ్, ఫిబ్రవరి 13:** ఉత్తరకొరియా అధినేత కిమ్‌జోంగ్ ఉన్ తన పదేళ్ల కుమార్తె జుయేను తన వారసురాలిగా ప్రకటించనున్నట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో ఆ బాలిక పేరును ఇతరులెవరూ కలిగి ఉండకూడదన్న ఆదేశాలు జారీ అయినట్లు తెలుస్తోంది. ఇటీవల ఆ బాలికను బాహ్య ప్రపంచంలోకి పదే పదే తీసుకురావడం, ఆమెను గౌరవనీయమైన కుమార్తె అంటూ ఆ దేశ అధికారిక మీడియా అభివర్ణించడం తెలిసిందే. ఈ నేపథ్యంలో జుయే పేరున్న వారంతా తమ పేరు మార్చుకోవాలని ఆ దేశ పౌరులకు అధికారులు అంతర్గత ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. కిమ్ కుమార్తె పేరు జుయేను ఎవరూ వాడకుండా నిషేధం విధించినట్లుగా భావిస్తున్నారు.

దాంతో, జుయే పేరున్న మహిళల కోసం అధికారులు జల్లెడ పడుతున్నారు. పేరు మార్చుకోవాలని వారిపై ఒత్తిడి తెస్తున్నారని రేడియో ఫ్రీ ఏషియా వార్తా సంస్థ తెలిపింది. తమ నాయకులను గౌరవించేలా..వారి పేర్లను ప్రజలు ఉపయోగించకుండా ఉత్తరకొరియా చట్టాలున్నాయి. కిమ్ ఉల్ సంగ్ కాలం నుంచే ఇలాంటి చట్టాలున్నాయని చెబుతున్నారు. కిమ్‌జోంగ్ ఉన్ అధికారం చేపట్టిన తర్వాత ఆయన పేరుతోపాటు ఆయన భార్య సోల్‌జు పేరును పౌరులు కలిగి ఉండకుండా నిషేధం విధించారు. కిమ్ మొదటిసారి గతేడాది తన కుమార్తెను ప్రపంచానికి పరిచయం చేశారు. ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి ప్రయోగస్థలం వద్దకు ఆమెను వెంట తీసుకెళ్లారు. తాజాగా మిలిటరీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా రాజధాని ప్యాంగ్యాంగ్‌లో ఆ దేశంలోని కీలక ఆయుధాలను ప్రదర్శించారు. ఆ కార్యక్రమానికి కిమ్ తన కుమార్తెను తీసుకెళ్లడం గమనార్హం. దాంతో,ఆ బాలికను మూడునెలల వ్యవధిలో ఐదుసార్లు బయటకు తీసుకువచ్చినట్లయింది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 82, మృతులు ముగ్గురు

## దేశంలో మొత్తం బాధితులు 4,46,84,200

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి13:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24గంటల్లో దేశవ్యాప్తంగా 82 కేసులు నమోదయ్యాయి. మృతి ముగ్గురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,84,200కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,51,610మంది కోలుకోగా 1837మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటివరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,753 కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగామరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసులసంఖ్య 81,37,294కిచేరగా,79,88,788మంది వరకు కోలుకున్నారు.1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసులసంఖ్య 68,30,136కిచేరింది.అందులో 67,57,314మంది కోలుకున్నారు.71,579మందిమరణించారు.కర్ణాటకలో కరోనా పాజిటీవ్‌కేసుల సంఖ్య 40,73.197చేరింది.అందులో40,32,751మందికోలుకున్నారు.40,309 మంది మరణించారు.తమిళనాడులో కరోనాబాధితులసంఖ్య 35,94,728కి చేరింది. అందులో 35,56,632మంది కోలుకున్నారు. 38,049మంది మరణించారు.

# ఎల్టీటీఇ ప్రభాకరన్ జీవించే ఉన్నాడు!

## ప్రపంచ తమిళ సమాఖ్య అధ్యక్షుడు నెడుమారన్



**చెన్నై, ఫిబ్రవరి 13:** ఎల్టీటీఇ అధినేత ప్రభాకరన్ ఇంకా బతికే ఉన్నారంటూ ప్రపంచ తమిళ సమాఖ్య అధ్యక్షుడు, కాంగ్రెస్ మాజీ నేత నెడుమారన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే ఆయన బయటకు వస్తారని ఈలం తమిళుల మెరుగైన జీవనం కోసం ఒక ప్రకటన చేయబోతున్నారని తెలిపారు. తంజావూరులో ముల్లివైక్కల్ మెమోరియల్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. శ్రీలంకలో ప్రభుత్వంపై ఇటీవల చోటుచేస్తున్న ప్రజా తిరుగుబాటు, రాజపక్ష దేశాధ్యక్ష పదవికి రాజీనామా చేసి, విదేశాలకు పారిపోవడం వంటి పరిణామాల నేపథ్యంలో ప్రభాకరన్ మళ్లీ బయటకు రావడానికి ఇదే సరైన సమయమని ఆయన చెప్పారు. ప్రభాకర్‌కు ఈలం తమిళులు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తమిళులు సంపూర్ణ మద్దతును పలకాలని కోరారు. ప్రభాకర్‌కు తోడుగా తమిళనాడు ప్రభుత్వం, తమిళ రాజకీయ పార్టీలు, తమిళనాడు ప్రజలు నిలవాలని అన్నారు. కుటుంబసభ్యులతో ప్రభాకరన్ టచ్‌లో ఉన్నారని చెప్పారు. ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నారని తెలిపారు. అయితే ప్రభాకరన్ ఎక్కడ ఉన్నారనే ప్రశ్నకు బదులుగా ఆ వివరాలను తాను ఇప్పుడు వెల్లడించలేనని చెప్పారు. మరోవైపు ప్రభాకరన్ చనిపోయారంటూ 2009 మే 18న శ్రీలంకం ఆర్మీ ప్రకటించింది. ప్రభాకరన్ మృతదేహం ఫోటోలను కూడా విడుదల చేసింది. ప్రభాకరన్ కుమారుడు కూడా చనిపో యాడని తెలిపింది. ముల్లైతీవు ప్రాంతంలో శ్రీలకం సైన్యంతో జరిగిన పోరులో ప్రభాకరన్ చనిపోయారని వెల్లడించింది. ఈ నేపథ్యంలో ఇన్నేళ్ల తర్వాత ప్రభాకరన్ బతికే ఉన్నారంటూ నెడుమారన్ చేసిన వ్యాఖ్యలు తమిళనాడులో కలకలం రేపుతున్నాయి.

# జమ్మూకశ్మీర్ నియోజకవర్గాల పునర్విభజనపై పిటిషన్ కొట్టివేత



**శ్రీనగర్, ఫిబ్రవరి 13:** జమ్మూకశ్మీర్ రాష్ట్రంలో చేపట్టిన నియోజకవర్గాల పునర్విభజన కసరత్తు చెల్లుబాటును సుప్రీంకోర్టు సమర్థించింది. రాజ్యాంగం పరిధిలో శాసనసభ, లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనకు ఏర్పాటు చేసిన డీలిమిటేషన్ కమిషన్, సంబంధిత ప్రక్రియ చెల్లుబాటులను ప్రశ్నిస్తూ శ్రీనగర్ వాసులు దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్, జస్టిస్ ఎఎస్ ఓకాతో కూడిన ధర్మాసనం విచారించింది. జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు, జమ్మూకశ్మీర్‌ను రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా పునర్విభజన చేయడంపై పెండింగ్‌లో ఉన్న పిటిషన్ల విచారణపై తాజా తీర్పు ప్రభావం ఉండదని పేర్కొంది. నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ బిజెపికి అనుకూలంగా చేశారన్నది ప్రతిపక్షాల ఆరోపణగా ఉంది. 2026కి ముందు దేశంలో ఎక్కడా కూడా నియోజకవర్గాల పునర్విభజన చేయడం కుదరదని, కనుక ప్రభుత్వ నిర్ణయం రాజ్యాంగం కింద చెల్లుబాటు కాదని పిటిషనర్లు హాజి అబ్దుల్ ఘని, మహమ్మద్ అయూబ్ మట్టో పేర్కొన్నారు. దేశంలో నియోజకవర్గాలను 1971 జనాభా లెక్కల ప్రకారం చేశారని, 2026 వరకు దీన్ని మార్చడానికి లేదని వాదించారు. 2019లో పార్లమెంట్‌లో ఆమోదం పొందిన జమ్మూకశ్మీర్ పునర్విభజన చట్టం కింద డీలిమిటేషన్ కమీషన్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. జమ్మూకశ్మీర్ నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ గతేడాది మేలోనే పూర్తికావడం విశేషం. నూతన జమ్మూకశ్మీర్ అసెంబ్లీలో 114 సీట్లు ఉంటాయి. ఇందులో పాక్ ఆక్రమిత కశ్మీర్‌కు 24 స్థానాలు కేటాయించారు. ఇవి పోను 90 స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉంది. ఇందుఒల జమ్మూ ప్రాంతానికి 43 ఇవ్వగా, కశ్మీర్ ప్రాంతానికి 47 కేటాయించారు.

# అమెరికా గగనతలంలోకి వస్తున్నవి గ్రహాంతర జీవులేనా?



**వాషింగ్టన్, ఫిబ్రవరి 13:** గగనతలంలో అనుమానాస్పద వస్తువుల కదలికలు అమెరికాను కలవరపెడుతున్నాయి. వరుసగా మూడో రోజు నింగిలో ఎగురుతున్న గుర్తుతెలియని వస్తువులను అగ్రరాజ్యం కూల్చేసింది. మిచిగాన్ రాష్ట్రంలోని హ్యూరన్ సరస్సుపై ఆదివారం 20వేల అడుగుల ఎత్తులో కల్పించిన ఆ వస్తువును ఎఫ్-16 యుద్ధ విమానంతో కూల్చేసినట్లు పెంటగాన్ మీడియా కార్యదర్శి వెల్లడించారు. చైనాకుచెందిన ఓ అనుమానిత బెలూన్‌ను ఇటీవల అమెరికా ధ్వంసం చేసిన విషయం విదితమే. ఆ తర్వాత కొద్ది రోజులు నుంచి ఇలాంటి అనుమానాస్పద వస్తువుల కదలికలు తరచుగా వెలుగులోకి వస్తున్నాయి. గత శుక్రవారం అలస్కాలో, శనివారం కెనడాలోని యూకాన్ ప్రాంతంలో ఈ గుర్తుతెలియని వస్తువులు కల్పించగా, అధ్యక్షుడు జో బైడెన్ ఆదేశాలతో యుఎస్ మిలిటరీ వాటిని కూల్చేసింది. తాజాగా మిచిగాన్ రాష్ట్రంలో కూల్చివేత జరిగింది. పౌర విమానాల రాకపోకలకు ముప్పుగా భావించి ఆ వస్తువును కూల్చేసినట్లు పెంటగాన్ తెలిపింది. అయితే ఆ శకలాల నుంచి ప్రజలకు ఎలాంటి ప్రమాదం రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపింది. అయితే ఆ శకలాలనుంచి ప్రజలకు ఎలాంటి ప్రమాదం రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపింది.

అయితే ఈ మూడు వస్తువులు ఏంటీ? అవిఎక్కడి నుంచి వచ్చాయి అనే దానిపై ఇంత వరకూ ఎలాంటి సమాచారంలేదు. ప్రస్తుతం అమెరికా మిలిటరీ ఆవస్తువుల శకలాలను స్వాధీనం చేసుకునే పనిలో ఉంది. అయితే వరుసగా ఇలాంటి వస్తువులు కనిపిస్తుండడంతో అవన్నీ గ్రహాంతరవాసుల సంబంధించినవి అయి ఉండొచ్చని కొందరు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇదేవిషయం గురించి ఉత్తర అమెరికా గగనతలాన్ని పర్యవేక్షించే యుఎస్ ఎయిర్‌ఫోర్స్ జనరల్ గ్లెన్ వాన్‌హెర్క్‌ను ప్రశ్నించగా, ఆ అనుమానాలను కొట్టి పారేయలేమని ఆయన సమాధానమివ్వడం విశేషం. ఆ వస్తువులు ఎక్కడి నుంచి వస్తున్నాయి? వాటి లక్ష్యమేంటనేది మేం ఇప్పుడే కచ్చితంగా చెప్పలేం. ప్రస్తుత పరిస్థితుల్లో మేం అన్ని కోణాల్లో ముప్పును అంచనా వేస్తున్నాం. అయితే అవి బెలూన్లు అని కాకుండా వస్తువులనే చెప్పగలం. దానికి కొన్ని కారణాలున్నాయి. ఆ వస్తు వులు ఏంటీ అనేది గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నాం. ఇంటెలిజెన్స్ నిపుణులు వాటిని గుర్తిస్తారు. అయితే వీటి వెనుక ఎలాంటి అనుమానాలనూ ప్రస్తుతానికి కొట్టి పారేయలేం అని వాన్‌హెర్క్ తెలిపారు.

# మార్చి 13కు రాజ్యసభ వాయిదా

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు మొదలైనప్పటి నుంచి పలు అంశాలపై చర్చ జరపాలంటూ విపక్ష పార్టీలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూనే ఉన్నాయి. ఈ క్రమంలో అదానీ గ్రూప్‌పై వచ్చిన ఆరోపణలపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జెపిసి) వేయడంతో పాటు కాంగ్రెస్ ఎంపీ రజనీ పాటిల్ సస్పెన్షన్‌ను ఎత్తివేయాలంటూ విపక్షపార్టీలు ఆందోళన చేపట్టాయి. ఈ నిరసనల సరవనం సోమవారం కూడా కొనసాగింది. ఈ నేపథ్యంలో సభను మార్చి 13 వరకు వాయిదా వేస్తున్నట్లు రాజ్యసభ చైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్ ప్రకటించారు. సోమవారం రాజ్యసభ కార్యకలాపాలు ప్రారంభమైనప్పటి నుంచి విపక్ష ఎంపీల నిరసనలు కొనసాగాయా. రాజ్యసభలో విపక్ష నేత, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మాట్లాడేందుకు చైర్మన్ అనుమతి ఇవ్వాలంటూ ప్రతిపక్ష ఎంపీలు పట్టుబట్టడంతో చైర్మన్ అందుకు అంగీకరించారు. దీన్ని వ్యతిరేకిస్తూ అధికార పార్టీ సభ్యులు కూడా నినాదాలు చేయడం మొదలుపెట్టారు. దీంతో ఖర్గే చేసిన వ్యాఖ్యలను తొలగిస్తున్నట్లు చైర్మన్ వెల్లడించారు. ఇలా అధికార, విపక్ష ఎంపీల నినాదాలు చేయడంతో పాటు పలువులు ఎంపీలు పోడియం ముందు నిరసన చేపట్టారు. ఇలాసభ్యుల ఆందోళనల నడుమ సభను వాయిదా వేస్తున్నట్లు చైర్మన్ ప్రకటించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషీ, సభా కార్యకలాపాలను అడ్డుకున్నందుకు విపక్షనేతలు ప్రభుత్వానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. షెడ్యూల్ ప్రకారం బడ్జెట్ సమావేశాలు రెండు విడతలుగా జరగను న్నాయి తొలి విడతలో భాగంగా జనవరి 31న మొదలైన ఈ సమావేశాలు నేటి వరకు కొనసాగాయి. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న బడ్జెట్ 2023- 24ను ప్రవేశపెట్టాయి. అయితే కొంత విరామం తర్వాత రెండో విడత బడ్జెట్ సమావేశాలు మార్చి 13న తిరిగి ప్రారంభమవుతాయి.


# గూగుల్‌కు బాంబు బెదిరింపు కలకలం



**ముంబై, ఫిబ్రవరి 13:** సెర్చ్ ఇంజిన్ దిగ్గజం గూగుల్‌కు బాంబు బెదిరింపు కాల్ కలకలం రేపింది. మహారాష్ట్ర పుణెలోని గూగుల్ కార్యాల యంలో బాంబు పెట్టినట్లు ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్ లో ఉన్న గూగుల్ ఆఫీస్‌కు కాల్ రావడంతో తీవ్ర ఆందోళన నెలకొంది. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది పోలీసులు ఫిర్యాదు చేశారు. అయితే సంఘటనా స్థలంలో ఎలాంటి బాంబు లేకపోవడంతో గందరగోళం సద్దుమణిగింది. ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లో ఉన్న గూగుల్ కార్యాలయానికి ఆదివారం రాత్రి కాల్ వచ్చిందని, దీనిపై సిబ్బంది ఫిర్యాదు మేరకు పోలీసులు రంగంలోకి దిగారని తెలిపారు. ఇక ఈ ఫోన్ కాల్ హైదరాబాద్ నుంచి వచ్చినట్లు పోలీసులు గుర్తించారు. ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా కాల్ చేసిన వ్యక్తిని హైదరాబాద్‌లో అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా పుణె జోన్ 5 డిప్యూటీ పోలీస్ కమిషన్ విక్రాంత్ దేశ్ ముఖ్ మాట్లాడుతూ, పుణెలోని మంధ్వా ప్రాంతంలోని ఒక బహుళ అంతస్తుల కమర్షియల్ బిల్డింగ్ 11వ ఫ్లోర్‌లో గూగుల్ కార్యాలయం ఉందని, ఆఫీస్ ప్రాంగణంలో బాంబ్ పెట్టినట్లు ఆదివారం రాత్రి ఫోన్ వచ్చిందని చెప్పారు. వెంటనే పోలీస్ శాఖ అలర్ట్ అయిందని, బాంబ్ స్క్వాడ్‌తో గూగుల్ కార్యాలయంలో తనిఖీలు నిర్వహించిందని, కానీ ఎలాంటి బాబు దొరకలేదని తెలిపారు. హైదరాబాద్ నుంచి ఫేక్ బెదిరింపు కాల్ వచ్చినట్లు గుర్తించామని చెప్పారు.తాగిన మైకంలోఅతడు ఈ కాల్ చేశాడని తెలిపారు. అతన్ని హైదరాబాద్‌లో అరెస్ట్ చేయడం జరిగిందని, ఘటనకు సంబంధించి విచారణ జరు గుతోందని చెప్పారు.

# మా గగనతలంలోనూ అమెరికా బెలూన్లు

## ఆరోపించిన డ్రాగన్ దేశం



**బీజింగ్, ఫిబ్రవరి 13:** అమెరికా గగన తలంలోకి ప్రవేశించిన చైనా నిఘా బెలూన్‌ను అగ్రరాజ్యం కూల్చేయడం ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలను పెం చింది. ఈ పరిణామాలపై తాజాగా డ్రా గన్ స్పందిస్తూ అమెరికాపై తీవ్ర వ్యా ఖ్యలు చేసింది. అగ్రరాజ్యం కూడా తమ దేశ గగనతలంలోకి బెలూన్లను పంపిం దని ఆరోపించింది. ఇతరదేశాల గగన తలాల్లోకి అమెరికా కూడా అక్రమంగా ప్రవేశిం చడం అసాధారణమేమీ కాదు. 2022 జనవరి నుంచి పదిసార్లకు పైగా అమెరికా బెలూన్లు మా అనుమతులు తీసుకోకుండా మా గగనతలంలో ప్రయాణించాయి అని చైనా విదేశాంగశాఖ అధికార ప్రతినిధి వాంగ్ వెన్‌బిన్ సోమవారం జరిగిన మీడియా సమావేశంలో ఆరోపించారు. అయితే ఆ చొర బాట్లపై చైనా ఎలా స్పందించిందని అడగ్గా ఆ ఘటనల్లో మేం చాలా బాధ్యతగా, ప్రొఫెషనల్‌గా ప్రవర్తించాం అని చెప్పడం గమనార్హం. అయితే ఆ బెలూన్లు ఏంటి? ఎందుకు పంపించారన్న వివరాలను మాత్రం వాంగ్ వెల్లడించలేదు. అమెరికాలో కనిపించిన భారీ నిఘా బెలూన్‌ను అగ్రరాజ్యం కూల్చేసిన విషయం తెలిసిందే. క్షిపణి స్థావరాలపై గూఢచర్యం కోసమే ఆ ఎయిర్‌షిప్‌ను తమ దేశంపైకి చైనా ప్రయోగించిందని ఆరోపించిన అగ్రరాజ్యం దాన్ని కూల్చేసింది. అయితే ఈ చర్యను డ్రాగన్ తీవ్రంగా ఖండించింది. అది వాతావరణ పరిశోధనలకు ఉద్దేశించిన బెలూన్ అని, గాలుల ప్రభావం వల్ల దారి తప్పి, అమెరికాకు వెళ్లిందని వాదించింది. ఈ విషయంలో అమెరికా అతిగా స్పందించిందని విమర్శించింది. అయితే ఈ బెలూన్‌ను కూల్చివేసిన తర్వాత ఆ శకలాలను డ్రాగన్‌కు ఇచ్చేందుకు అగ్రరాజ్యం నిరాకరించింది. ఆ బెలూన్‌లో కమ్యూనికేషన్ సంకేతా లను సేకరించగలిగే పరికరాలు ఉన్నట్లు తెలిపింది. ప్రస్తుతం వాటిపై అమెరికా దర్యాప్తు సాగిస్తోంది.


# పసిఫిక్ మహాసముద్రంలో పెను తుఫాన్

## విమానాలు రద్దు, స్కూళ్లకు సెలవులు



**అక్లాండ్, ఫిబ్రవరి 13:** దక్షిణ పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడిన పెను తుఫాన్ ధాటికి న్యూజిలాండ్ అల్లకల్లోలానికి గురవుతోంది. అతలాకుతలమవుతోంది. భారీ నుంచి అతి భారీ వర్షాలు ద్వీప దేశాన్ని ముంచెత్తు తున్నాయి. బలమైన ఈదురుగాలులల ప్రభావానికి చివురుటాకులా వణికిపోతోంది. అక్లాండ్ సహా పలు నగరాలు తుఫాన్ బారి నపడ్డాయి. ఈ పరిస్థితుతలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఎమర్జెన్సీ ప్రకటించింది. ముందు జాగ్రత్త చర్యగా పలు చర్యలు తీసుకుంది. ఈ తుఫాన్ పేరు గాబ్రియెల్లె. పసిఫిక్ మహాసముద్రం దక్షిణ ప్రాంతంలో ఏర్పడింది. నార్త్ ఐలండ్‌లోని అతి పెద్ద నగరం అక్లాండ్ వద్ద తీరాన్ని తాకింది. ఈ తుపాన్ తీరానికి తాకిన సమయంలో 140 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచినట్లు రేడియో న్యూజిలాండ్ తెలిపింది. సౌత్ ఐలండ్‌పైనా దీని ప్రభావం కనిపించింది. వెల్లింగ్టన్, క్రైస్ట్ చర్చ్ సహా పలు నగరాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిశాయి. ముందు జాగ్రత్త చర్యగా అధికారులు పలుకీలక నిర్ణయాలను తీసుకున్నారు. అక్లాండ్‌కు విమాన సర్వీసులను రద్దుచేశారు. అక్లాండ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్‌ను తాత్కాలికంగా మూసివేశారు. షెడ్యూల్ ప్రకారం, ఈ విమానాశ్రయంనుంచి టేకాఫ్ తీసుకోవాల్సిన విమానాలు రద్ద య్యాయి. న్యూజిలాండ్ నార్త్ ఐలండ్‌లోని తీరప్రాంత నగరాలు కోరమాండల్, గిస్ బోర్న్, విటియంగా, కువాటును, వైటై బే, ఒపిటో బే అల్లకల్లోలానికి గురయ్యాయి. ఆయా నగరాల్లో బీచ్‌లను అధికారులు యుద్ధ ప్రాతిపదికన ఖాళీ చేయించారు. విటియంగా, కోరమాండల్, గిస్ బోర్న్ నగరాలు అంధకారంలో చిక్కుకున్నాయి. విద్యుత్ సరఫరా వ్యవస్థ స్తంభిం చిపోయింది. అత్యవసర సేవలను మాత్రమే అందుబాటులో ఉంచిన అక్లాండ్ కౌన్సిల్‌మిగిలిన వాటన్నింటినీ మూసివేసింది. అక్లాండ్‌లో గల అన్ని పాఠశాలలు, యూనివర్శిటీలకు కౌన్సిల్ అధికారులు సెలవు ప్రకటించారు. నార్త్ అక్లాండ్‌లో 15వేల సర్వీసులకు విద్యుత్ సరఫరా నిలిపివేసినట్లు వెక్టార్ కంపెనీ తెలిపింది.

# రెండు హృదయాలే మరో ప్రపంచం




## -నేడు ప్రేమికుల దినోత్సవం

వి.ఆర్.పురం, ఫిబ్రవరి 13,ప్రభాతవార్త

నిజమైన ప్రేమికులకు కలిసిన రెండు హృదయాలే మరో ప్రపంచం. వారికి సుఖము, దుఖ:ం రెండు సమానమని చెప్పటంలో ఎలాంటి సందేహం లేదు. కలిసిన రెండు హృదయాల కోసం ప్రేమికులు తీసుకునే అనేక నిర్ణయాలు ఇందుకు నిర్వచనంగా నిలుస్తుంటాయి. తమ ప్రేమ జయిస్తే, ఇద్దరు ఒక్కటై ఈ ప్రపంచంలో సంతోషంగా జీవిస్తుంటారు. అదేవారి ప్రేమ విఫలమైతే ఆత్మహత్యలకు పాల్పడి తమ నూరేళ్ళ జీవితాలను అర్ధాంత రంగా ముగించి, వారితోపాటు పేగు బంధాలను దుఖ:సాగరంలో ముంచి వెళ్తుంటారు.

**వాలెంటైన్ డే ఎలా పుట్టిందంటే...!**

కీ.శ 270 సంవత్సరంలో రోమన్ దేశంలో చక్రవర్తి రెండో క్లాడియస్ తమ పౌరులను యుద్ధ వీరులుగా తీర్చిదిద్దేందుకు అక్కడ పెళ్ళిళ్ళను నిషేదించాడు. వాలెంటైన్ అనే ఆదేశ పౌరుడు చక్రవర్తి శాసనాన్ని దిక్కరించి, ప్రేమికులను ఒక్కటిచేసి పెళ్ళిళ్ళు జరిపించాడు. దీంతో ఆగ్రహించిన చక్రవర్తి వాలెంటైన్‌ను ఉరిశిక్ష ఖరారు చేసి జైల్లో బందించాడు. చెరశాలలు, ఉరితాళ్ళేవి ప్రేమను ఆపలేవన్న చందంగా, వాలెంటైన్ చెరసాల్లో తన కిటికి వైపు వాలిన పూల మొక్కను వంచి తన రక్తంతో, వాలెం టైన్‌ను గుర్తుంచుకోమంటూ రాసి జైలర్ కూతురికే పంపాడు. వాలెంటైన్ స్మృత్యార్థం ప్రతీ సంవత్సరం ఫిబ్రవరి 14న ప్రపంచంలోని అనే దేశాల్లో ప్రేమికులు ప్రేమికుల దినోత్సం జరుపుకుంటున్నారు.

**ప్రేమ అనే రెండక్షరాలకు ప్రాణం పోసి, ప్రపంచానికి సందేశం ఇచ్చాడు**

వాలెంటైన్ ప్రేమికులకు ప్రాణభయం అక్కరలేదని ఆనాడే చెప్పకనే చెప్పి, ప్రేమ అనే రెండక్షరాలకు ప్రాణంపోసి, ప్రపంచానికి సందేశం ఇచ్చాడు. ప్రేమ కోసం కులాలను, మతాలను ఎదిరించి, అయిన వాళ్ళను ఆప్తులను, బంధాలను, అనుబంధాలను కాదనుకొని, కలిసిన రెండు హృదయాలతో, కష్ట సుఖాలను పంచుకుంటు, ప్రేమికులకు ఆదర్శంగా నిలుస్తు, తమ శేషజీవితాన్ని గడుపుతున్న నిజమైన ప్రేమికులందరికి ప్రభాతవార్త వాలెంటైన్ డే శుభాకాంక్షలు తెలుపుతుంది.

# అనారోగ్య కళాకారుడికి ఆర్థిక సహాయం



యలమంచిలి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

యలమంచిలి శ్రీ ఘంటసాల కల్చరల్ అసోసి యేషన్ అధ్యక్షుడు ఆదారి పూరి జగన్నాథం ఆధ్వర్యంలో నలుగురు సభ్యులతో కలిసి అనా రోగ్యంతో బాధపడు తున్న కసింకోట మండలం పల్లపు సోమవారం గ్రామంలో నివాసముంటున్న ప్రముఖ హార్మోనిస్ట్ పుల్లా వీరినాయుడుకు హౌస్ హోల్డ్ కిట్, మందులు కొనుగోలు నిమిత్తం ఆర్థిక సహాయం చేశారు. గతంలో పల్లా వీరు నాయుడు ప్రముఖ రంగస్థలం నటులకు డ్రామాలకు హార్మోనియం, తబలా వాయించి మంచి పేరు ప్రఖ్యాతలు గడించారు. వీరు తెలుగు రాష్ట్రాల్లోనే కాక చెన్నై, కర్ణాటక, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లో కూడా నాటకాలకు వాయిద్య సహకారం అందించి ఆ కార్యక్రమాలు ఎంతో ప్రజాధరణ పొందారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల కల్చరల్ అసోసియేషన్ సభ్యులు విశ్రాంతి ఉద్యోగులైన యలమంచిలి అప్పారావు, బిఎస్ఎన్ ఎల్ సూరిబాబు, కోన శంకర్రావు, ఆవాల నూకరాజు పాల్గొన్నారు.

# వైఎస్సార్ యంత్రసేవా పథకం కార్యక్రమాలపై రివ్యూ

యలమంచిలి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



యలమంచిలి వ్యవసాయ సహాయ సంచాలకులుగా రవీ ప్రకాష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం డివిజన్లలో పనిచేస్తున్న సిబ్బంది అందరి తో డిపార్ట్‌మెంట్ అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను రివ్యూ చేశారు. పొలంబడి, ఈపంట నమోదు, వైఎస్సార్ యంత్రసేవా పథకం వంటి కార్యక్రమాలపై రివ్యూ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వ్యవ సాయ అధికారి సుమంత, సౌజన్య, ఉమాదేవి, శంకర్ గోవిందు నాలుగు మండలాల్లో పనిచేస్తున్న వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# చెట్లను, వాటి కొమ్మలను నరికేస్తే ఆక్సిజన్ ఎక్కడ నుంచి వస్తుంది



యలమంచిలి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

కొన్ని వేల రూపాయిలు ఖర్చు పెట్టి ఆప్తులను బ్రతికించుకుందామని అనుకున్నా కూడా, ఆక్సిజన్ దొరకక పోవడంతో కోవిడ్ సమయంలో చాలామంది తమ వారి ప్రాణాలు నిలబెట్టుకోలేకపోయారు. చెట్లను పెంచడం, వాటి నరికివేతను ఆపడం, అడవుల కొట్టివేతను అరికట్టడం వల్ల గాలిలో సహజంగా ఆక్సిజన్ లభిస్తుందని చెబుతూ కోవిడ్ సమయంలో కనిపించిన ఆక్సిజన్ కొరతను పర్యావరణవేత్తలు ఉదాహరణగా చూపిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను ప్రజలు ఇప్పటికైనా గ్రహించకపోతే, ఆక్సిజన్ కొరత, వాయు కాలుష్యం భవిష్యత్తులో ఒక సాధారణ సమస్యగా మారిపోయే ప్రమాదంగా ఉందని హెచ్చరిస్తున్నారు. యలమంచిలి పట్టణంలో గత నెల రోజులుగా పలు కారణాలతో ఎక్కడపడితే అక్కడ చెట్ల కొమ్మలను, ఒక్కోచోట చెట్లను అవసరం లేకపోయినా ఇష్టానుసారం తొలగిస్తున్న తీరును చూస్తుంటే పరిసర ప్రాంతాల నుంచి వివిధ పనుల కోసమై పట్టణానికి వస్తున్న ప్రజలకు నిలువ నీడ కరువవ్వడమే కాకుండా భవిష్యత్తులో యలమంచిలిలో కొన్ని ప్రదేశాలలో ఊపిరి తీసుకోవడానికి కూడా ఆక్సిజన్ కొనుక్కోవల్సిన పరిసితి ఏర్పడవచ్చని పర్యావరణవేత్తలు అంటున్నారు. దీనిపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి పట్టణంలో పబ్లిక్ ప్రదేశాలలో ఎన్ని చెట్లు ఉన్నాయి. వాటి నిర్వహణ బాధ్యతలు చేపట్టాలని అనవసరంగా చెట్లను కానీ, వాటి కొమ్మలను కానీ నరికేవేయకుండా చూడాలని పలువురు పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.

# అక్రమంగా మద్యం సీసాలు తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

యలమంచిలి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో అయ్యప్ప స్వామి గుడి సమీపంలో ఎర్రవరం గ్రామానికి చెందిన వ్యక్తి అక్రమంగా 06 మద్యం సీసాలు తరలిస్తుండగా సోమవారం అదుపులోకి తీసుకుని అరెస్టు చేసి మద్యం సీసాలను సీజ్ చేసి, వ్యక్తిని రిమాండ్‌కు తరలించినట్లు టౌన్ ఎస్సై పాపి నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఎస్సై పాపి నాయుడు మాట్లాడుతూ ఎవరైనా చట్ట వ్యతిరేకంగా మద్యం తరలించిన లేదా విక్రయించినా చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.


# మాడుగుల పోలీస్ వారి ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ

జి.మాడుగుల, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



మాడుగుల పోలీస్ వారి ఆధ్వర్యంలో సీఆర్‌పిఎఫ్ 198 బెటాలియాన్ కమాండెంట్ రాజేష్ పాండే ఆదేశాల మేరకు సీఆర్‌పిఎఫ్ క్యాంపు ఇన్‌చార్జి డిఎస్పీ రాజా కె.సి. దుప్పట్లు పంచిపెట్టే కార్యక మాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి జీ.మాడు గుల సిఐ.సత్య నారాయణ, ఎస్ఐ శ్రీనివాస్, సిఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ నానక్ సింగ్, ఎం.వి.రవి, డాక్టర్ శశికాంత్, జి.మాడుగుల సర్పంచ్ కె.రాంబాబు, జి.మాడుగుల ఎంపీటీసీ సీఆర్‌పిఎఫ్ సిబ్బంది కలిసి జి.మాడుగుల మండలంలోని వంతల, గిమ్మిలి, కోడాపల్లి, కొక్కరపల్లి, సులభం, చుట్టుపక్కల మారుమూల గ్రామాలలో నివసిస్తున్న పేదవారికి జి.మాడుగుల పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంచిపెట్టారు.

# విజయవంతమైన నేత్ర వైద్య శిబిరం



చోడవరం ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

చోడవరం నియోజకవర్గం పరిధిలో గల రావిక మతం మండలం కొత్తకోటలో సోమవారం నిర్వ హించిన ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంత మైంది. గ్రామంలో గల పోస్ట్ ఆఫీస్ వద్ద, రాజా బిల్డింగ్‌లో కొత్తకోట వాసవీ క్లబ్ న్యూ, వనిత క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో డా.వైఎస్ఆర్ కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఏసు ప్రభులో 100 మంది యాత్ర రోగులకు పరీక్షలు నిర్వహించగా వారిలో 46 మందినీ శాస్త్ర చికిత్సల నిమిత్తం విశాఖ శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి తరలించారు. ఈ కంటి వైద్య శిబిరాన్ని వాసవీ క్లబ్, వనిత క్లబ్ సభ్యులు ప్రారంభించారు. శంకర్ ఫౌండేషన్ ఆప్తలమిక్ ఆఫీసర్ హరిచందన, శంకర్ ఫౌండేషన్ క్యాంపు కో ఆర్డినేటర్ అరుణ్ కుమార్, సహాయ సిబ్బంది, వాసవీ క్లబ్ ప్రెసిడెంట్ కె.రమేష్, సెక్రటరీ కె.నరేంద్ర, ట్రెజరీ పి.అశోక్, వైస్ ప్రెసిడెంట్ కె.రామారావు, వనిత క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# తల్లి బిడ్డలను వేరు చేసే సిజేరియన్ విజయవంతం

చింతపల్లి ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



చింతపల్లి ఏజెన్సీలోనే మొట్టమొదటిసారిగా గర్భం నుంచి తల్లి బిడ్డలను వేరు చేసే (సిజేరి యన్ ఆపరేషన్) జరిగిందని రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ మెంబర్ నర్సింగరావు అన్నారు. సోమ వారం స్థానిక ఏరియా ఆసుపత్రిలో అంతర్ల గ్రామానికి చెందిన పోలోజి జ్యోతికి ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆదిత్య కీర్తి, గర్భిణుల వైద్య నిపుణులు సుధాశారదలు మొట్టమొదటి సిజేరియన్ ఆపరేషన్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గర్భిణీ స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యలకు నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి వెళ్ళవలసి వచ్చేద న్నారు. గర్భిణీ స్త్రీలకు ఆర్థిక భారం, వ్యయ ప్రయాసలతో అనేక ఇబ్బందులను ఎదుర్కొనేవారన్నారు. కానీ నేడు గర్భిణీ స్త్రీలకు అన్ని విధాలా వైద్యాన్ని ఈ ప్రాంతంలో అందించడం సంతోషించదగ్గ విషయ మన్నారు. గర్భిణులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా వైద్యాధికారుల కృషి చేస్తున్నారన్నారు. వైద్యా ధికారులు థెరిస్సా, రమేష్, సర్పంచ్ దురియా పుష్పలత, ఎంపిపి అనుషాదేవి, జెడ్పిటిసి పోతురాజు బాలయ్య, ఎంపిటిసి దాసరి ధారాలక్ష్మి, వైకాపా మండలాధ్యక్షుడు మోరి రవి తదితరులు పాల్గొన్నారు.

# మాడుగుల మండలం సవరణ, అంచనా బడ్జెట్ల ఆమోదం



మాడుగుల ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

మాడుగుల మండల పరిషత్ సవరణ, అంచనా బడ్జెట్లను సోమవారం సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఎంపిపివీ రామధర్మజ అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో 2022-23 సవరణ బడ్జెట్ 2023-24 అంచనా బడ్జెట్‌ను ఎంపీడీవో పీఎస్ఎల్వి మీనా కుమారి సమావేశంలో ప్రవేశపెట్టగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. 2022-23 సవరించిన బడ్జెట్లో ఆదాయం 31 కోట్ల 57 లక్షల 92,000 500 రూపాయలు కాగా, వ్యయం 31.53 లక్షల 55000గా చూపించారు. అంత్య నిలవ నాలుగు లక్షల 37వేల 500గా తేల్చారు. ఇక 2023 24 అంచనా బడ్జెట్లో ఆదాయం 34 కోట్ల 83 లక్షల 15000 కాగా వ్యయం 34 కోట్ల 61 లక్షల 12000, అంత్య నిలవ నాలుగు లక్షల మూడు వేల రూపాయలుగా నిర్ధారించారు. అలాగే 2022 23, 2023 24 సాధారణ పద్దు కింద సవరణ అంచనా బడ్జెట్లను కూడా సమావేశం ఆమోదించింది. తలసరి గ్రాంటు సవరించినది 8 లక్షల 90000 కాగా, తొమ్మిది లక్షలు అంచనా బడ్జెట్ గా రూపొందించారు. అలాగే సీనరేజ్ గ్రాంటు కోటి 45 లక్షల 94,500 కాగా అంచనా బడ్జెట్ కోటి 50 లక్షల 50 వేలుగా రూపొందించారు. ఇక ఆస్తి మార్పిడి పై సర్‌చార్జి సవరణ అంచనా బడ్జెట్‌లు 6 లక్షలుగా పేర్కొన్నారు. మొత్తం సాధారణ పథకం కోటి 60 లక్షల 84500 సవరణ బడ్జెట్ గాను కోటి 65 లక్షల 50 వేల రూపాయలు పేర్కొన్నారు. అయితే మాడుగుల మండలానికి సీనరేజు పద్దు కింద ఎంత వస్తుంది వాటి వివరాలు తెలియజేయాలని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు టీవీ రాజారం ఎండిఓను కోరారు. పలువురు సభ్యులు తమ గౌరవ వేతనం బకాయిల గురించి ప్రస్తావించారు. వివిధ పద్దుల సవరణ అంచనా బడ్జెట్ల వివరాలు పరిశీలిస్తే.. 15% షెడ్యూల్ కులాల అభివృద్ధి పథకం కింద 2022-23 సవరణ బడ్జెట్లో 24 లక్షల 12000 అంచనా బడ్జెట్లో 242000 చూపించగా, ఆరు శాతం షెడ్యూ ల్ జాతుల అభివృద్ధి పథకంలో 9,65,000 సవరణ బడ్జెట్ గాను, 9,90,000 అంచనా బడ్జెట్ గాను పేర్కొన్నారు. ఇక 15% మహిళా శిశు సంక్షేమ కింద 24 లక్షలు 12,000 సవరణ బడ్జెట్ గాను, 24 లక్షల 82000 అంచనా బడ్జెట్ గాను వివరించారు. 12 శాతం త్రాగునీరు పథకంలో 1930000 సవరణ బడ్జెట్ గాను 19 లక్షల 80000 అంచనా బడ్జెట్ గాను రూపొందించారు. 23% ఇంజనీరింగ్ పనులు కింద 37 లక్షలు సవరణ బడ్జెట్ గాను, 30 లక్షలు అంచనా బడ్జెట్ గాను రూపొందించారు. 15% మండల పరిషత్ కార్యాలయ నిర్వ హణ కింద 24 లక్షల 12000 సవరణ బడ్జెట్ గాను, 24 లక్షల 82000 అంచనా బడ్జెట్ గాను పేర్కొ న్నారు. నాలుగు శాతం అగంతగా నిధులు కింద ఆరు లక్షల 43000 సవరణ బడ్జెట్ గాను, ఆరు లక్షల 62000 అంచనా బడ్జెట్ గాను పేర్కొన్నారు. ఇక 10 శాతం సంక్షేమ కార్యక్రమాలు పద్ధతి కింద 16 లక్షలు సవరణ బడ్జెట్ గాను, 16 లక్షల 55000 అంచనా బడ్జెట్ గాను పేర్కొన్నారు. అలాగే సభ్యుల గౌరవ వేతనం ప్రయాణభత్యాలు కింద తొమ్మిది లక్షలు సవరణ బడ్జెట్ గాను, 9 లక్షల 50 వేలు అంచనా బడ్జెట్ గాను రూపొందించారు. ఇక సిబ్బంది జీతభత్యాలకు సవరణ బడ్జెట్లో రెండు కోట్ల 30 లక్షలు, అంచనా బడ్జెట్లో రెండు కోట్ల 49 లక్షల 55 వేల రూపాయలు గాను చూపించారు. చివ రగా జాతీయ గ్రామీణ ఉపాధి కల్పనా పథకంలో 27 కోట్లు సవరణ బడ్జెట్ గాను, 30 కోట్ల అంచనా బడ్జెట్ గాను రూపొందించారు. ఈ సమావేశంలో జడ్పిటిసి కే రమణమ్మ మండల ఉపాధ్యక్షుడు కే శ్రీనివాస్, రాజారామ్ పలువురు ఎంపీటీసీలు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ మహిళా దినోత్సవం

చోడవరం ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



సరోజినీ నాయుడు జయంతి పురస్కరించుకొని సోమవారం జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు చోడవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు బి రవికల ఆధ్వర్యంలో సరోజినీ నాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సరోజినీ నాయుడు జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు దేశభక్తి గేయాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# న్యాయమూర్తిని నియమించాలని వినతి



చింతపల్లి ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

ప్రథమ శ్రేణి న్యాయస్థానంలో పూర్తిస్థాయి న్యాయమూర్తిని నియమించాలని గిరిజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోనంగి చిన్నయ్య పడాల్, జిల్లా ఉపాధ్యక్షులు పాంగి ధనుంజయ్‌లు డిమాండ్ చేశారు. సోమవారం వారు స్థానిక తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తూ స్థానిక ప్రథమ శ్రేణి న్యాయ స్థానంలో వారానికి శుక్రవారం ఒక్క రోజు మాత్రమే పూర్తిస్థాయి కేసులు పరిశీలన జరుగుతుందన్నారు. మిగిలిన రోజులు అంతా నర్సీపట్నంలోనే కేసులు పరిష్కారం, వాయిదాలు జరుగుతున్నాయన్నారు. ఇన్‌ఛార్జ్ న్యాయమూర్తి వలన అనేక ఇబ్బందులు ఉన్నాయని వారు తెలిపారు. చింతపల్లి, జికె వీధి, కొయ్యూరు మండలాలకు చెందిన వారు చింతపల్లి న్యాయ స్థానానికి వస్తుంటార న్నారు. నర్సీపట్నం న్యాయ స్థానానికి వెళ్లి తిరిగి రావడానికి ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. చిన్న చిన్న కేసుల్లో ఉన్న సామాన్య వ్యక్తులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. చింతపల్లి ప్రథమ శ్రేణి న్యాయ స్థానానికి పూర్తిస్థాయి న్యాయమూర్తిని నియమించాలని వారు కోరారు.

# వైకాపా పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదు


## నాలుగేళ్లు కావస్తున్న నెరవేరని హామీలు -సామాన్యులకు సమ్మెట పోటుగా తయారైన వైకాపా ప్రభుత్వం -ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో తెదేపా నాయకుల ఆరోపణ

చింతపల్లి ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



ప్రతిపక్ష నాయకునిగా పాదయాత్ర సమయంలో అవ్వ తాతలను ముద్దాడి, మూడువేల రూపాయలు పెన్షన్ ఇస్తానని నమ్మబలికి అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం నాలుగేళ్లు పూర్తి చేసుకోబో తున్నప్పటికీ నేటికీ ఆ హామీ నెరవేర్చ కపోవడం వైకాపా ప్రభుత్వ నయవంచనకు నిదర్శనమని తెదేపా నాయకుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సహకార సంస్థ మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్ అన్నారు. ఆ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఉల్లి లక్ష్మయ్య, మండల మాజీ అధ్యక్షుడు బేరా సత్యనారాయణ ఆధ్వర్యంలో అంజలి శనివారం గ్రామంలో సోమవారం నిర్వహించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు, ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ వంజంగి కాంతమ్మ, జిల్లా మాజీ అధికార ప్రతినిధి కొట్టగుల్లి సుబ్బారావు, మహిళా ప్రధాన కార్యదర్శి బొర్రా విజయ రాణిలతో కలసి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ఏర్పడి నాలుగేళ్లు కావస్తున్నప్పటికీ ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా, అభివృద్ధిని విస్మరించారన్నారు. సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారన్నారు. నిత్యావసర సరుకుల ధరలు పెంచి పోషిస్తున్న వైకాపా అస్తవ్యస్త పరిపాలనతో ప్రజలు విసుగెత్తి ఉన్నారన్నారు. ఇటువంటి ప్రభుత్వాన్ని సాగనంపవలసిన సమయం సమీపించిందని, ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మాజీ ఎంపిటిసి పొత్తూరు రామారావు, వైస్ సర్పంచ్ కుమారి, శ్యాంసుందర్, నారాయణరావు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# జోవెలిన్ త్రోకు ఎంపికైన కందుకూరి లావణ్యకు ప్రోత్సాహం అందజేత



భీమునిపట్నం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

స్థానిక కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ వారి సేవా కార్యక్రమాల్లో భాగంగా క్రీడా విభాగంలో హర్యానాలో కురుక్షేత్రలో జరుగుతున్న నేషనల్ వెటరన్ అథ్లెటిక్ మీట్‌లో 800 మీటర్స్ రన్నింగ్, 80 హార్డిల్స్, 400 హార్డిల్స్, 80 మీటర్స్ హార్డిల్స్, జోవెలిన్ త్రో, తదితర విభాగంలో ఎంపికైన భీమిలికి చెందిన కందుకూరి లావణ్య, నాగేశ్వరరావు దంపతులకు ప్రోత్సాహం నిమిత్తం రూ.5వేల నగదు ఫౌండషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ అందజేశారు.

# పాత పరదేశిపాలెంలో కూల్చిన పాఠశాల భవనం

భీమునిపట్నం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త




భీమిలి మండలం, పాత పరదేశిపాలెంలో ఆదివారం అర్ధరాత్రి ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి విద్యుత్ ఆఫ్ చేసి జెసిబితో పాఠశాల భవనం కూల్చి వేసిన సంఘటన సంచలనం సృష్టించింది. రియల్ ఎస్టేట్ వ్యాపారి పట్నాల మరడయ్య రెడ్డి పాఠశాల భవనం తనదని హైకోర్ట్ ఆర్డర్ ఉందని చెబుతూ పాఠశాలను కూల్చి వేశాడు. విషయం తెలుసుకున్న మండల రెవెన్యూ అధికారి వేణు గోపాలరావు, ఎమ్.ఇ.ఒ.బాలమణి సంఘటన స్థలాన్ని సోమవారం పరిశీలించి పాఠశాల భవనం కూల్చివేసిన వారిపై చర్యలు తీసుకోవాలని భీమిలి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎమ్.ఇ.ఒ.బాలమణి అందించిన వివరాలు ప్రకారం పాఠశాల భవనం శిథిలం అయిపోవడం కారణంగా చాలా కాలం క్రితం పాఠశాలను మరో భవనంలోకి మార్చడం జరిగిందన్నారు. పాఠశాలకు 8సెంట్లు భూమి తామిచ్చామని, పాఠశాల భవనంలో ఓ గదిలో ఓ వ్యక్తి తిష్ట వేశాడని ఆయనకు ఏం బుద్ధి కలిగిందో ఆదివారం అర్ధరాత్రి జెసిబితో పాఠశాలను కూల్చేశాడన్నారు. పాఠశాల భవనం కూల్చివేసిన వ్యక్తిపై, జెసిబి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశామని చెప్పారు.

# ఉత్సాహంగా ఎడ్ల బండి పోటీలు



ఆనందపురం ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

అనందపురం మండలం గండిగుండం గ్రామాల్లో భూలోక మాత ఉత్సవాలను పురస్కరించుకొని భారీ ఎత్తున ఎడ్లబండి పోటీలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గన్ రెడ్డి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలలో విశాఖపట్నం విజయనగరం శ్రీకాకుళం తూర్పు గోదావరి జిల్లాల నుండి సుమారు 45 ఎడ్లబండ్లతో పోటీలలో పాల్గొన్నారు. మూడు రౌండ్లలో నిర్వహించిన ఈ పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచిన వారికి 15000 నగదు బహుమతి అలాగే 7 స్థానాలలో గెలుపొందిన వారికి వరుసగా 12, 10, 8, 6,4, 3 వేల రూపాయలు నగదు ప్రోత్సాహాన్ని సర్పంచ్ గండ్రెడ్డీ శ్రీను ఆర్థిక సాయంతో అందజేశారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి భీమిలి నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్తంశెట్టి మహేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా భారీ సాంస్కృతి కార్యక్రమాలు, కోలాటం, బాణా సంచా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు బంక సత్యనారాయణ, కోరాడ వెంకట్రావు బంటు చిన్న, ఎర్ర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్స్ వేగవంతం చేయండి

## బాధితులను పరామర్శించిన దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి

పాడేరు, ఫిబ్రవరి14,ప్రభాతవార్త



ముంచంగిపుట్టు మండలం జార్జుల పంచాయితీ గుర్రలబాయలు గ్రామంలో బోగడయతు మహేష్ బైక్ ప్రమాదంలో గాయపడి బాధపడుతూ పాడేరు ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని తెలుసుకున్న దారెల సర్పంచ్ పాంగి పాండు రంగ స్వామి హుటహుటీన ఆసుపత్రికి చేరుకుని బోగడయతు మహేష్‌కు, లావరాజు, పుండారిని పరామర్శించి చికిత్స పొందుతున్నా తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు ఆపరేషన్స్ వేగవంతంగా చికిత్స చేయాలని అనంతరం డాక్టర్‌తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని ధైర్యంగా ఉండాలని ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకు రావాలని సర్పంచ్ పాండురంగ స్వామి భరోసా ఇచ్చారు సర్పంచ్ వెంట టీడీపీ నాయకులు జంపరంగి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# పివిటిజిల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయండి

## ఐటిడిఏ పిఓ రోణంకి గోపాల క్రిష్ణ

పాడేరు ఫిబవరి 13 ప్రభాతవార్త



దేశ వ్యాప్తంగా ఆదిమ జాతి గిరిజనులు (పివిటిజిలు) అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తోందని ఐటిడిఏ పిఓ రోణంకి గోపాలక్రిష్ణ స్పష్టం చేశారు. పాడేరు ఐటిడిఏ పరిధిలో నివశిస్తున్న ఫోర్ట, గదబ, కోదు సామాజిక వర్గాల పూర్తి వివరాలు సేకరించాలని ఆదేశించారు. సోమవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో తహశీల్దారులు, ఎంపిడిఓలు, ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడ్జెట్ పివిటిజిల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తోందని, త్వరలో నిధులు విడుదల అవు తాయని చెప్పారు. పివిటిజి గ్రామాల్లో విద్యుత్తు, రహదారుల నిర్మాణాలు, తాగునీటి సదుపాయాల వం టి సామాజిక అభివృద్ధి, గృహ నిర్మాణాలు, స్వయం ఉపాధి పథకాలు వంటి వ్యక్తిగత లబ్ది చేకూరు తోందన్నారు. గతవారం ఢిల్లీలో ఐటిడిఏల పిఓలతో సమావేశం నిర్వహించారని చెప్పారు. ఎంపిడిఓలు, తహశీల్దారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని సచివాలయం సిబ్బంది సహకారంతో పివిటిజిల జనాభా, ఉప కులాల వారీగా వివరాలు సమగ్రమైన డేటా సేకరించాలని చెప్పారు. పివిటిజిల డేటా సేకరణ పక్కాగా ఉండాలని సూచించారు. ఈనెల 20వ తేదీలోగా డేటా సేకరించి సమర్పించాలని సూచించారు. పివిటిజిల అభివృద్ధికి సమగ్రమైన ప్రణాళికలు రూపొందించి కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తామన్నారు. ఈ సమావేశంలో ఐటిడిఏ పిఓలు ఎం.వేంకటేశ్వరరావు, వివిఎస్.ప్రభాకర రావు, డిఎల్‌పిఓ పివిఎస్ కుమార్, ఎంపిడిఓలు, తహశీల్దారులు, అరకు వ్యాలీ గిరిజన సంక్షేమశాఖ ఇఇ కె.వేణు గోపాల్, పిఐయు ఇఇ కె.లావణ్య కుమార్, జిసిసి డిఎం.కె.పార్వతమ్మ, పాడేరు ఎంపిడి ఓ.నవీన్ సాయి పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో హెడ్ కానిస్టేబుల్ మృతి

అనంతగిరి/నర్సీపట్నం/ గూడెం కొత్తవీధి, ప్రభాతవార్త

అనంతగిరి మండలం కోదంగూడ గ్రామ సమీపంలో మలుపువద్ద వేకువజామున 3 గంటల సమయంలో కారుబోల్తా పడిన ఘటనలో హెడ్ కానిస్టేబుల్ మృతి చెందారు. నర్శిపట్నం టౌన్ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ఏ.రాంబాబు (51), మరో ఇద్దరితో కలసి అరకు అందాలను తిలకించేందుకు ఆదివారం కారులో వచ్చారు. సోమవారం ఉదయం తిరుగు ప్రయాణంలో అనంతగిరి కోదంగూడ సమీపంలోని అదుపుతప్పి కారు బోల్తా కొట్టింది. ఈ ప్రమాదం రాంబాబు తలకు గాయాలు కావడంతో 108 వాహనంలో ఎస్ కోట తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లుగా పోలీసులు తెలిపారు. ప్రమాదంలో మరో ఇద్దరు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రోలుగుంట తహశీల్దార్‌పై విచారణ జరపాలి

నర్సీపట్నం ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



ఏకపక్షంగా రికార్డులు మార్చేస్తూ, తప్పుడు నివేదికలు తయారు చేస్తూ ఆదివాసీలకు శ్రీ అన్యాయం చేస్తున్న రోలుగుంట తహశీల్దార్‌పై జాయింట్ కలెక్టర్, ఏసీబీ విచారణ చేపట్టాలని అఖిలభారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం అఖల భారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం జాతీయ కార్యదర్శి పిఎస్. అజయ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జరిగిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ రోలుగుంట మండలం, ఎం.కె.పట్నం శివారు చటర్జీపురం గ్రామం గదబ ఆదివాసీల సాగులో వున్న భూమికి గాను, రికార్డు ఆఫ్ రైట్స్ చట్టానికి విరుద్ధంగా గత ఏడాది నవంబర్ 22న, తూర్పుగోదావరి జిల్లాకు చెందిన గిరిజనేతరుని పేరున ప్రస్తుత తహశీల్దార్ కే వెంకటేశ్వరరావు రికార్డు మార్చేశారన్నారు. చటర్జీపురం ఆదివాసీలు ఈ గిరిజనేతరునిపై నర్సీపట్నం సివిల్ కోర్టులో గత ఏడాది ఆగస్టు 10న కేసు వేశారని తెలిపారు. ఆ విషయాన్ని కేసు పత్రాలను ఆర్డీవో, రోలుగుంట తహశీల్దార్ కార్యాలయానికి తెలియజేశామన్నారు. ఈ కేసులో గిరిజనేతరుడు గెలవాలనే ఉద్దేశ్యంతోనే ఆదివాసీలకు ఎలాంటి సమాచారం నోటీసు ఇవ్వకుండా ఏకపక్షంగా తహశీల్దార్ వెంకటేశ్వరరావు రికార్డు మార్చేశారని ఆరోపించారు. పాత మల్లంపేట గ్రామం, సర్వే నెంబర్ 850లో 36 ఎకరాలలో గదబపాలెం గదబ ఆదివాసి గత 50 ఏళ్లుగా సాగులో వున్నారన్న విషయం వెంకటేశ్వరరావుకి తెలుసన్నారు. రోలుగుంట మండలం, అడ్డసారం గ్రామంలో ఎస్సీ ఎస్టీ బీసీ ఓసీల వర్గాలకు చెందిన 56 కుటుంబాల సాగులో వున్న 30 ఎకరాల భూమికి కూడా రికార్డు మార్చి వేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని, దీనిపై ఏసీబీ, రెవెన్యూ జిల్లా అధికారులు కలసి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. రెండు మండలాలకు చెందిన ఆదివాసీ, సాగుదార్లు నర్సీపట్టణం స్పందనలో ఫిర్యాదు సమర్పించారు. ఈ ధర్నాలో ఆదివాసి హక్కుల సంఘం అధ్యక్షులు నల్లి కళ్యాణం, గిరిజనులు పాల్గొన్నారు.

# మెడికల్ షాపును ప్రారంభించడం అభినందనీయం



## మార్కెట్ యార్డ్ చైర్మెన్ : రాజా రమేష్

అరకులోయ, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

అరకులోయ మండలం సిరగాం పంచాయితీ దిబ్బవలసకు గ్రామస్తుడు గెమ్మెలి మోహన్‌రావుకు చెందిన ఐటీడీఏ వాణిజ్య సముదాయంలోని దుకాణం నెం.7ను మార్కెట్ యార్డ్ చైర్మెన్ కిల్లో రాజా రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన యువత మెడికల్ షాపు పెట్టడం చాలా సంతోషకర విషయం అని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఎప్పుడు ఏ సహకారం కావాలన్నా తమవంతు పూర్తి సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు. గిరిజన ప్రాంతంలో మందుల దుకాణం ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్ ఆనందరావు, పాస్టర్ జాన్‌బాబు, సుంకరమెట్ట మాజీ సర్పంచ్ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

## కోటవురట్ల వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా

# మండల కో కన్వీనర్‌గా పెన్నాడ అప్పలరాజు

కోటవురట్ల, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



వైస్సార్సీపీలో మరింత చురుగ్గా పనిచేసేందుకు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడంతో పాటు పార్టీని మరింత బలోపేతం చేయటం, ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొడుతూ సోషల్ మీడియాలో దూసుకుపోయేందుకు వైస్సార్సీపీ సోషల్ మీడియా విభాగం తరుపున కన్వీనర్ల నియామకం చేపట్టింది. అందులో భాగంగా పాయకరావుపేట నియోజకవర్గం కోటవురట్ల మండల వైస్సార్సీపీ సోషల్ మీడియా కో కన్వీనర్‌గా పెన్నాడా అప్పలరాజును నియమించింది. దీనిపట్ల అప్పలరాజు ఆనందం వ్యక్తం చేస్తూ పార్టీ నాపై పెట్టిన నమ్మ కాన్ని నిలబెట్టుకుంటానని, పార్టీ బలోపేతానికి మరింతగా నావంతు కృషి చేస్తానని నాపై నమ్మకంతో ఈ పదవి వచ్చినందుకు ఎమ్మెల్యే గొల్ల బాబురావుకి, అలాగే మాజీ ఎమ్మెల్సీ డి.వి. సూర్యనారాయణ రాజు, కోటవురట్ల మండల జడ్పీటీసీ సిద్దబత్తుల ఉమాదేవి సత్యనారాయణకు కృతజ్ఞతలు తెలియజేశారు.


విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
మంగళవారం 14, ఫిబ్రవరి 2023



## సీఎం జగన్మోహన్‌రెడ్డిని కలిసిన కె కె రాజు

విశాఖపట్నం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



గడప గడపకుకు మన ప్రభుత్వ కార్యక్రమంపై తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో రీజనల కోఆర్డినేటర్లు జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, సమన్వయకర్తలతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొని అనంతరం ముఖ్యమంత్రిని కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన వినతులు, నియోజకవర్గం అభివృద్ధి పనులపై వినతి పత్రాన్ని విశాఖపట్నం ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు అందజేశారు.

## ఎంపీ ఎంవివికి, రాజేంద్రప్రసాద్‌కు దిల్‌వాలా చిత్ర సన్నివేశాలు వివరించిన చిత్ర దర్శకుడు


11లో

## పనితీరు మార్చుకోకుంటే వచ్చే ఎన్నికల్లో టికెట్ ఇచ్చేది లేదు : సీఎం జగన్

- ఎమ్మెల్యేల పనితీరుపై సర్వే నివేదిక - 30 మంది ఎమ్మెల్యేలు వెనుకబడ్డారు : ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి



విశాఖపట్నం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పనితీరు మెరుగుపరచుకోని వారిపై ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంపై సమీక్ష నిర్వహించిన సీఎం ఎమ్మెల్యేల పని తీరుపై చేసిన సర్వే నివేదికను ప్రదర్శించారు. 30 మంది ఎమ్మెల్యేలు వెనుకబడ్డారని, పనితీరు మార్చుకోకుంటే వచ్చే ఎన్నికల్లో సీట్లు ఇచ్చేది లేదని సీఎం జగన్మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంపై సమీక్ష నిర్వహించిన సీఎం ఎమ్మెల్యేల పనితీరుపై చేసిన సర్వే నివేదికను ప్రదర్శించారు. పనితీరు మెరుగుపరచుకోని వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్కువ రోజుల పాటు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో తిరిగిన పలువురు ఎమ్మెల్యేల వివరాలు వెల్లడించారు. కార్యక్రమ విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శించవద్దని హెచ్చరించారు. మార్చి 18 నుంచి మా భవిష్యత్ నువ్వే జగన్ పేరిట ప్రత్యేక కార్యక్రమం నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు. ఈలోగా కన్వీనర్లు, సచివా లయ సమన్వయకర్తలకు శిక్షణ ఇవ్వాలని సీఎం ఆదేశించారు. పలు నియోజక వర్గాల్లో పెండింగ్‌లో ఉన్న గృహ సారథులు, కన్వీనర్ల నియామకం వెంటనే పూర్తి చేయాలని వారికి ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వాలని సీఎం నిర్దేశించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో ఎన్నికల కోడ్పైన సీఎం దృష్టి సారించారు. ఎన్నికల కోడ్ అమలుల్లో ఉన్న జిల్లాల్లో కార్యక్రమం నిర్వహణపై ఎమ్మెల్యేలతో చర్చించారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న జిల్లాలు మినహా, మిగతా అన్ని జిల్లాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం విస్తృతంగా చేపట్టాలని సీఎం జగన్ దిశా నిర్దేశం చేశారు.

## జగనన్నే మా భవిష్యత్ పేరిట

# వైసీపీ ఇంటింటి ప్రచారం

-ఈనెల 20 నుంచి జగనన్నే మా భవిష్యత్తు ప్రచారం -ముత్తంశెట్టి, కె కె రాజులకు మార్కులే మార్కులు- రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి, గాజువాక ఎమ్మెల్యే నాగిరెడ్డికి కూడా అభినందనలు

విశాఖపట్నం , ఫిబ్రవరి 13, ప్రభాతవార్త






ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికలకు అంతా సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను. చేపట్టిన అభివృద్ధి పనులను ఇంటింటికి తీసుకెళ్లేందుకు అధికార పార్టీ ప్రచార కార్యక్రమం చేపడుతున్న నేపథ్యంలో ఈనెల 20 నుంచి రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో జగనన్నే మా భవిష్యత్తు పేరుతో ప్రచారం చేపట్టనున్నట్లు వైసీపీ నేతలు వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సోమవారం సాయంత్రం తాడేపల్లిలో నిర్వహించిన పార్టీ ఎమ్మెల్యేలు, సమన్వయకర్తలు, కోఆర్డినేటర్ల సమావేశంలో ప్రధానంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. గతంలో నిర్వహించిన సమావేశాల్లో శాసనసభ్యులు, సమన్వయకర్తల పనితీరును కొలబద్దగా తీసుకొని రా ్యంకులు ఇవ్వడం జరిగేది ఈ సమావేశంలో కూడా శాసనసభ్యులు సమన్వయకర్తలు రా ్యంకులు ఇచ్చారు. మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు మొదటి 10 ర్యాంకుల్లో ఉండడం విశేషం, ఈ విషయానిన సీఎం స్వయంగా ప్రకటించడంతో వారిద్దరి ఆనందానికి అవధులు లేవు.ఇదే తరహాలో రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయడు, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అభినందించారు. ఈ నేపథ్యంలో జగన్మోహన్‌రెడ్డి ప్రసంగిస్తు ఉత్తరాంధ్ర జిల్లాల సౌత్ వెనుకబడి వుందని అసంతృప్తిని వ్యక్త_ం చేశారు. కె కె రాజుకు విశాఖపట్నం ఉత్తర నియోజవకర్గం టికెట్ ను ఇప్పటికే ఖరారు చేయగా ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు టికెట్ ఖరారు చేయాల్సి ఉంది, గత మూడు నెలలుగా వీరిద్దరూ నిత్యం నియోజకవర్గం ప్రజలతో మమేకమవుతూ ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తూ వస్తున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లడంతో విజయవంతం అయ్యారు. పార్టీ శ్రేణులు ఇతర నేతలతో సమన్వయం చేసుకుంటూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి కొత్తదనాన్ని తీసుకొచ్చారు. ముఖ్యంగా మహిళా ఓటర్లను ఆకర్షించడంలో ప్రధాన పాత్ర పోషించారు. ఈ నేపథ్యంలో ఇద్దరికీ ముఖ్యమంత్రి వద్ద మంచి మార్కులు వచ్చాయి. దీంతో ఆయా నియోజకవర్గాల్లోని పార్టీ శ్రేణులు హర్షాతిరేకాలు వ్యక్తపరుస్తున్నాయ. ఈ సందర ్భంగా ఇతర నాయకులకు కూడా పార్టీని ప్రజలలో మరింత బలోపేతం చేయడానికి పార్టీ నాయకులకు సీఎం జగన్మోహన్‌రెడ్డి మరింత ఉత్సా హాన్ని నింపారు.

# రాబోయే ఎన్నికల్లో ఏపీలో బీజేపీదే అధికారం

-కేంద్రం సహకారంతో ఆంధ్రాలో అన్ని రకాలుగా అభివృద్ధి జరిగింది

- బీజేపీ జాతీయ కార్యదర్శి సునీల్ దియోధర్ వెల్లడి




విశాఖపట్నం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

రాబోయే ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ ప్రభుత్వం రావడం ఖాయం అని, కేంద్రం సహకారంతో ఆంధ్రాలో అన్ని రకాలుగా అభివృద్ధి జరిగిందని బీజేపీ జాతీయ కార్యదర్శి సునీల్ దియోధర్ అన్నారు. వైసీపీ ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం చేస్తుందని అన్నారు.రాష్ట్రంలో వైసీపీ, టీడీపీ విఫలం అయిన పార్టీలు అన్నారు. ఆంధ్రాప్రజల పరిస్థితి పెనం నుంచి పొయ్యిలో పడినట్టు అయిందని విచారం వ్యక్తం చేశారు. ఏపీకి బీజేపి మాత్రమే ప్రత్యామ్నాయం అన్నారు. టీడీపీ, వైసీపీ కుటుంబ కులతత్వ అవినీతి పార్టీలు అని అభివర్ణించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మాధవ్‌ను గెలిపించాలని కోరారు. బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్సీ పివీఎన్ మాధవ్ మాట్లాడుతూ పార్టీ అధిష్టానం ఆదేశాలతో రెండోసారి ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీలో వున్నాను అని తెలిపారు. 2017 ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలు నేరవేర్చాము అన్నారు. 2014 నుంచి కేంద్రం నుంచి ఉత్తరాంధ్రకు నిధులు, సంస్థలు బాగా వచ్చాయి అని తెలిపారు. 2019లో విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ వచ్చింది అని మిగతా 11లో

## మహాశివరాత్రికి ఆలయాలు ముస్తాబు

-దేవదాయ ధర్మదాయ శాఖ ఉపకమిషనర్ సుజాత

విశాఖపట్నం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



ఈనెల 18వ తేదీన మహాశివరాత్రి పర్వదిన వేడుకలకు ఉమ్మడి ఉత్తరాంధ్ర జిల్లాలోని ప్రముఖ శివాలయాలను ముస్తాబు చేస్తున్నట్టు దేవదాయ ధర్మదాయ శాఖ ఉపకమిషనర్ ఎన్.సుజాత తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ శ్రీకాకుళం, మన్యం, విజయనగరం, అనకాపల్లి, విశాఖపట్నం, అల్లూరి జిల్లాలోని శివాలయాల్లో ప్రతే ్యక క్యూ లైన్లు ఏర్పాటు చేస్తున్నామని వృద్ధులు, గర్భిణీలు పిల్లల సౌకర్యం సకల చర్యలు చేపడుతున్నామని వికలాంగులకు వీల్ చైర్స్ సమకూరుస్తున్నట్లు చెప్పారు. భక్తుల కు తాగునీరు మజ్జిగను పంపిణీ చేస్తామని పిల్లలకు బిస్కెట్స్ అందజేస్తామని చెప్పారు శ్రీకాకుళం జిల్లాలోని శ్రీముఖ లింగేశ్వరస్వామి దేవస్థానం, ఆవివలస ఎండ్ల మల్లేశ్వరస్వామి ఆలయం పట్టణంలోని రుద్ర కోటేశ్వరస్వామి ఆలయం విజయనగరం జిల్లాలోని రామతీర్థాలు, ధర్మవర ంలోని సన్యాస ఈశ్వరస్వామి ఆలయం వంగరలోని సంగమేశ్వరస్వామి ఆలయం పుణ్యగిరిలోని దారగంగమ్మదేవస్థానం, విశాఖ జిల్లాలోని అప్పికొండ సోమేశ్వరస్వామి ఆలయం పూర్ణామార్కెట్ శ్రీ దుర్గా ్గలమ్మ అమ్మవారి దేవస్థానం, అనకాపల్లి జిలాల్ల చీమలాపాడులోని కళ్యాణ పోతురాజు, పెద్దింటి అమ్మవారి దేవస్థానం, పంచదార్లలోని ధర్మలింగేశ్వరస్వామి దేవస్థానంలో మిగతా 11లో

## నేడు విశాఖలో

# టూరిజం పోలీస్ స్టేషన్ ప్రారంభం

- వర్చువల్ విధానంలో ప్రారంభించనున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి

(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)

విశాఖ నగరంలో టూరిజం పోలీస్ స్టేషన్‌ను మంగళవారం ప్రారంభించనున్నారు. టూరిజం ప్రాంతాల్లో పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలో ్ల ఒకేసారి పోలీస్ స్టేషన్లను ప్రారంభించాలని ప్రభుత్వం తలంచింది. అందులో భాగంగా విశాఖ నగరంలోని ఆర్కే బీచ్ వద్ద టూరిజం పోలీస్ స్టేషన్ ప్రారంభించడానికి అన్ని ఏర్పాట్లను చేశారు. ఈనెల 14వ తేదీ మంగళవారం ఉదయం 10.30 గంటలకు వర్చువల్ విధానంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విశాఖ నగరంలోని టూరిజం పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించనున్నట్టు పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ పేర్కొన్నారు.

# విచారణపై మీనవేషాలెందుకో..!

- ఒత్తిళ్లకు లొంగుతారా..? చర్యలు తీసుకొంటారా...? - ఉన్నతాధికారులతో సాన్నిహిత్యం, రాజకీయ నేతల అండదండలే కారణమా? - వివాదాల చుట్టూ అనకాపల్లి డిఎస్పీ

(విశాఖ క్రైమ్/ అనకాపల్లి ప్రభాతవార్త)

ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం అనకాపల్లి డిఎస్పీ సునీల్ పేరు తెలియని వారుండరు. ఎందుకంటే ఆయన పేరు వివాదాల చుట్టూ పరిభ్రమిస్తూనే ఉంది. అతనిపై వచ్చిన ఆరోపణలకు తోడు తవ్వేకొద్దీ బయటకు వస్తున్న ఉదంతాలు ఎన్నో,,, గంజాయి కేసులో పట్టుబడ్డ కారులో షికారు చేస్తూ అడ్డంగా బుక్కయ్యారు. అంతేనా.. నంబర్ ప్లేట్ మార్చి విశాఖ బీచ్ రోడ్డులో తిరుగుతూ ఓ వాహనాన్ని ఢీకొట్టి దొరికిపోయారు. అయినప్పటికీ డిఎస్పీపై విచారణ వ్యవహారంలో మీనమేషాలు లెక్కిస్తున్నారు. ఉన్నతాధికారులతో ఉన్న సాన్నిహిత్యం.. రాజకీయ నేతల సిఫార్సే అందుకు కారణమన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

### పలు ఆరోపణలు..

ఎప్పటికప్పుడు వివాదంలో చిక్కుకోవడం అనకాపల్లి డీఎస్పీకి కొత్తేమీ కాదన్న లేకపోలేదు. సివిల్, అక్రమ కేసులు బనాయిస్తానంటూ హెచ్చరింపులు, వ్యతిరేక కథనాలు రాసిన మీడియా ప్రతినిధులపై బెదిరిం పులకు పాల్పడుతున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. తాజాగా గంజాయి కారులో షికార్లతో పాటు బీచ్ రోడ్డులో ఓ వాహనాన్ని ఢీకొట్టడం వరకు డీఎస్పీపై అనేక ఆరోపణలు, విమర్శలు చక్కర్లు కొడుతున్నాయి. ఈయన శైలి ముందు నుంచే వివాదస్పదంగా ఉందని సంబంధిత శాఖలోనే చర్చించుకుంటున్నారు. ఈ వ్యవహారం సోషల్ మీడియాలో పెద్దవైరల్‌గానే మారింది..

### డిఎస్పీ పై చర్యలకు మీనమేషాలెందుకో..?

అనకాపల్లి డిఎస్పీ సునీల్ వచ్చిన పలు ఆరోపణల నేపథ్యంలో డిఎస్పీ అనుసరించి తీరు ఆశాఖ ప్రతిష్టను మసకబారేలా చేస్తోంది. సివిల్ సెటిల్మెంట్స్‌తో పాటుగా నేరాల్లో పట్టుబడిన వాహనాలను సొంతానికి వాడుకొని అడ్డంగా బుక్కైన డిఎస్పీ ధోరిణితో సొంత శాఖ వాళ్ళే విస్తూ పోతున్నారు. సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన అయ్యగారి వ్యవహారం, సివిల్ సెటిల్మెంట్స్ పై వాక్స చ్చిన ఆరోపణలు నేపథ్యంలో రాష్ట్ర డిజీపీకి ఇప్పటికే నివేదిక అందినా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల పలు అనుమానులు వ్యక్తం మిగతా 11లో

## పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయాలి

జిల్లా కలెక్టర్ మల్లిఖార్జున్


11లో



## శిఖరంపై..శివయ్యా

ఇక నిత్యం పూజలందుకోవయ్యా
11లో

## పనులు పురోగతిలో జరుగుతున్నాయని ఎంత కాలం చెబుతారు

పాడేరు కలెక్టర్ సుమిత్‌కుమార్


11లో

## అల్లూరి జిల్లాలో 70 వేల మంది ఉపాధిహామీ వేతనదారులకు ఆధార్ సీడింగ్ చేసుకోవాలి : డ్వామా పిడి రమేష్‌రామన్

**ఒక్క మండలంలో 3వేల మందికి ఎన్‌పిసిఐ అవ్వక ఉపాధి లేని పరిస్థితి ఏపిఓ**

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లాలో గల 22 మండలాల్లో 70 వేల మంది ఉపాధిహామీ వేతనదారులు ఆధార్ సీడింగ్ చేసుకోవాలని జిల్లా పిడి రమేష్‌రామన్ అన్నారు. రాజవొమ్మంగి మండలంలో 17 మందిలో 3వేల మందికి బ్యాంక్‌ల్లో ఎన్‌పిసిఐ ( నేషనల్ పేమెంట్ కార్పోరేషన్ ఆప్ ఇండియా) చేయించుకున్న తరువాత పనికి రమ్మని చెప్పామని రాజవొమ్మంగి ఉపాధిహామీ ఏపిఓ సురేష్‌కుమార్ సోమవారం ప్రభాతవార్త అడుగగా తెలిపారు. ఈవిషయంపై జిల్లా పిడి రమేష్ రామన్ ను పోన్‌లో వివరణ కోరగా అంతమంది ఉండరని తప్పుడు సమాచారం మన్నారు. అనంతరం ప్రభాతవార్తతో మాట్లాడుతూ జిల్లాలో 4 లక్షలు మంది వేతనదారులు పనికి రావడానికి వీలుగా ఎన్‌పిసిఐ పూర్తి అయ్యిందన్నారు. 70 వేల మందికి ఆధార్ సీడింగ్, అప్‌డేషన్ అయిన తరువాత ఎన్‌పిసిఐ చేసుకోవాలని వెల్లడించారు. వీరిలో వలస పోయిన వారు, చనిపోయినవారు, రెండు ఆధార్‌కార్డులు ఉన్నవారిని గుర్తిస్తున్నట్లు వివరించారు. రంపచోడవరం డివిజన్ దేవీపట్నంలో పోలవరం ముంపుకు గురౌతున్న 30 గ్రామాలకు చెందిన 35 వేల మంది గోకవరం మండల ప్రాంతానికి వెళ్ళిపోయారన్నారు. వారు పనులకు వచ్చే అవకాశం లేదన్నారు. జిల్లాలో ఉపాధిహామీ పనులకు వచ్చి చేసుకోవడానికి 98 శాతం మంది అర్హత కలిగేలా చేసామన్నారు.

## పరవాడ ఇఎస్ఐ ఆసుపత్రిని వెంటనే తెరవాలి

**అధికారులను కోరిన ఇఎస్ఐసి కేంద్ర బోర్డు మెంబర్ కెవి శేఖర రాజు**

పరవాడ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



ఇఎస్ఐ ఆసుపత్రిని తెరవాలంటూ వార్తలో వచ్చిన వార్తకు కార్మిక సంఘాలు, ఇఎస్ఐసి కేంద్ర బోర్డు మెంబర్ కెవి శేఖర రాజు కార్మిక రాజ్య బీమా సంస్థ ఉప ప్రాంతీయ కార్యాలయంలో అధికారులను కలిసి వెంటనే ఇఎస్ఐ ఆసుపత్రి తెరవాలని కోరారు. సోమవారం విశాఖపట్నంలో కార్మిక రాజ్య బీమా కార్యాలయంలో జనరల్ పర్పస్ మెడికల్ కేర్ సబ్ -కమిటీ సమాలోచక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న కేంద్ర, రాష్ట్ర బోర్డు మెంబర్లు పలు కార్మిక సంఘాల నాయకులతో పాటు బిఎంఎస్ నాయకులు మాట్లాడుతూ పరవాడలో వెంటనే ఇఎస్ఐ ఆసుపత్రి పనిచేసే విధంగా చూడాలని పాల్గొన్న కార్మిక శాఖ అధికారులను కోరారు. అధికారులు వెంటనే తగిన చర్యలు తీసుకోకపోతే న్యాయ పోరాటంకు దిగుతామని హెచ్చరించారు. పరవాడ ప్రాంతంలో అనేక పరిశ్రమల నుంచి ప్రతినెల ఇఎస్ఐ నగదు వాటాను కార్మికుల నుంచి రికవరి చేసి కార్మిక బీమా సంస్థకు చెల్లిస్తున్న వారికి సరైన వైద్య సహాయం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో ఇఎస్ఐ ఆసుపత్రి సేవలు కార్మికులు వారి కుటుంబ సభ్యులకు సరిగా అందడం లేదని వీటిపై సంస్థ ఉన్నతాధికారులు దృష్టి పెట్టాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఇఎస్ఐ బోర్డు అధికారులు, మెంబర్లు, బిఎంఎస్ నాయకులు అఖిలభారత ఉపాధ్యక్షులు మళ్ల జగదీశ్వరరావు, రాష్ట్ర కోశాధికారి లాలం ప్రసాదు, మండల కార్యదర్శి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్లు కన్నా... జూనియర్ మంత్రి దాడిశెట్టి రాజా హయాంలోనే అభివృద్ధి

పాయకరావుపేట, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని ఇష్టం వచ్చినట్లు అబద్దాలు మాట్లాడితే రాబోయే ఎన్నికల్లో ప్రజలు బుద్ధిచె పుతారనిజెడ్పీటీసి లంక సూరిబాబు, మార్కెట్‌యార్డు వైస్‌చైర్మన్ గూటూరు శ్రీనువాసరావు హెచ్చరించారు. తునిలో జరిగిన బహిరంగసభలో 40 ఏళ్ళ రాజకీయ అనుభవం ఉన్నయనమల రామకృష్ణుడు సోదరులను విమర్శించేస్థాయి మంత్రి దాడిశెట్టిరాజాకు లేదంటూ ఆయనపై విమర్శలు చేసిన మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనితపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా మంత్రిగా పనిచేసిన యనమల రామకృష్ణుడు తునిఎలాంటి అభివృద్ధి చేయకపోవడంతో ప్రజలు ఛీకొట్టి యువకుడైన దాడిశెట్టిరాజాను రెండుసారుఎమ్మెల్యేగా తునిప్రజలు గెలిపించుకున్నారని జగన్మోహన్‌రెడ్డి రాజాకు మంత్రిపదవి కూడఇచ్చారని అన్నారు. రాజా నిజాయితీగా ప్రభుత్వ పథకాలు నిరుపేదలకు అందించడంతోపాటతన సొంతనిధులతో నిరుపేదలకు అండగాఉంటూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారఅన్నారు. మీరు సీనియర్లు అనిచెప్పిన యనమల సోదరులు ఏరోజైనా తుని అభివృద్ధి చేసాంఅని ప్రశ్నించారు. మీకు వచ్చే ఎన్నికల్లో టికెట్‌రాదని చెప్పి అయ్యన్నపాత్రుడు, గంటా శ్రీనివాసరావద్వారా తెలుసుకున్న మీరు తునిలో యనమల రామకృష్ణుడు ద్వారా టికెట్ ప్రయత్నాలు చేయడవాస్తవం కాదా అనిప్రశ్నించారు. అదేవిధంగా ఐటీశాఖామంత్రి అమర్నాద్ ఓపెద్ద రాజకీయ కుటుంబనుండి వచ్చిన వ్యక్తిని ఆయనకు రాజకీయ అనుభవం లేదని అంటున్న మీకు కనీసరాజకీయ పరిజ్ఞానం లేదని అర్ధమవుతుందని అన్నారు. స్కూలు గోడలకు రంగులేసిఅభివృద్ధి చేస్తున్నామని వైసీపీ కల్లబొల్లి కబుర్లు చెపుతుందని అంటున్నమీరు ఒక్కసిపాయకరావుపేటలో స్కూలు పరిశీలించి నాడు మీ టీడీపీ ప్రభుత్వహయాంలో ఉన్నస్కూళ్ళను నేడు వైసీపీ ప్రభుత్వహయాంలో ఉన్న స్కూళ్ళకు తేడా చూసి మాట్లాడాలని అన్నారు 2024 ఎన్నికల్లో మళ్ళీ టిడీపీ పార్టీని ప్రజలు చిత్తుచిత్తుగా ఓడిస్తారని మీకు పాయకరావుపేటల టికెట్‌ఇచ్చే పరిస్థితి లేదని అన్నారు. ఒకవేళ టికెట్ ఇచ్చినా రాష్ట్రంలో ఉన్న అందరి ఎమ్మెల్యేల కన్నా చిత్తుగా ఓడిస్థామని వైసీపీ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసీఎమండలపార్టీ అధ్యక్షులు ధనిశెట్టిబాబూరావు, వైస్‌ఎంపీపీ స్వామి, వైసీపీనాయకులు ఇసరపుతాతారావు, జగతాశ్రీను, కేశనకుర్తిసత్తిబాబు, వేమగిరిలక్ష్మణరావు, లచ్చుబాబుతదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ గంజాయిలకు విద్యార్థులు దూరంగా ఉండాలి

**పేట సిఐ అప్పలరాజు**

పాయకరావుపేట, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



డ్రగ్సు గంజాయి వంటి మాదకద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని సీఐ అప్పలరాజువిద్యార్థులకు పిలుపుఇచ్చారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆదిత్య ఐటిఐ కాలేజీలో గంజాయిడ్రగ్సు వీటిపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సీఐ అప్పలరాజుమాట్లాడుతూ మంచి చదువులు చదివి ఉన్నతస్థానాల్లో ఎదగాల్సిన మీరు గంజాయి, డ్రగ్సుతదితర మాదకద్రవ్యాలకు బానిసై జీవితాలు నాశనం చేసుకోవద్దని అన్నారు. గంజాయిడ్రగ్సుతదితర మాదకద్రవ్యాల వల్ల ఆరోగ్యం ఏవిధంగా తగులబడిపోతుందో విద్యార్థులకువివరించడంతో పాటు అలవాటుంటే వాటిని మానేసి వారికి ఎలాంటి శిక్షలు పడతాయోవివరించారు. కొంతమంది వ్యక్తులు ముందు ఉచితంగా ఈ గంజాయి డ్రగ్సుయువతకు ఇచ్చిఅలవాటుచేసి ఆతరువాత యువత వాటికి అలవాటు పడేలా చేసి యువతనువారికి అలవాటు పడిన మరుక్షణం వారినుంచి డబ్బులు గుంజుతారని అన్నారు. ఒక్కసారిమాదకద్రవ్యాలకు అలవాటు పడితే మళ్ళీ వాటిని మానుకోవడం ఎవరితరం కాదని అన్నారుయువతముఖ్యంగా విద్యార్థులు ఇటువంటి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి విద్యార్థులు భవిష్యత్తుకుమంచి బాటలు వేసుకోవాలని కోరారు. ఐటీఐలో చదువుతున్న ప్రతిఒక్కరూ బాగా నిరుపేదకుటుంబానికి చెందిన వ్యక్తులు కనిపిస్తున్నారని మీమీద మీతల్లిదండ్రులు ఎన్నో ఆశలుపెట్టుకుని చదివిస్తున్నారని వారి ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులంతా మంచిపౌరులుగా చేసి ఉన్నతస్థాయిలో ఉండాలని పిలుపు ఇచ్చారు. రాష్ట్రంలో ఐటిఐ స్టూడెంట్సుకొంతమంది గంజాయి డ్రగ్సుతదితర మాదకద్రవ్యాలు తీసుకుంటున్నట్లు కొన్ని సమాచారాలున్నాయని అందువల్ల ముఖ్యంగా ఐటిఐ విద్యార్థుల్లో ఇలాంటి డ్రగ్సుఅలవాట్లు లేకుండా చూసేందుకు అవగాహనా సదస్సునిర్వహించినట్లు చెప్పారు. ఈమాదకద్రవ్యాలకు అలవాటుపడిన వాళ్ళు బ్రెయిన్ శరీరంలో నరాల బలహీనత వచ్చికొన్నిరోజులకు శరీరం అంతా పాడై చనిపోవడమేనని అన్నారు. ఎస్ఐలు రమేష్, జోగారావు వీరబద్రా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ డ్రగ్సు నివారించడం వల్ల కలిగే నష్టాలతో పాటుడ్రగ్సుఅమ్మిన తరలించినా నేరమేనని చట్టపరంగా పోలీసులు ఎటువంటి కేసులునమోదుచేస్తారో వివరించారు. ఈకేసులలో ఇరుక్కున్న యువకులు ఎంత చదువు చదివినవారైనా ఉపయోగం ఉండదని వారి జీవితాలు నాశనం అయిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిఐ ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ల కోత - కోర్టు ఆదేశాలతో చెల్లింపు

మాకవరపాలెం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



అధికారం పార్టీ నాయకులు తల్చుకుంటే అధికారులు అలసత్వానికి న్యాయ స్థానం జోక్యంతో దిగివచ్చి మొత్తం పింఛను సొమ్మును వారి చేతులతో స్వయంగా ఇవ్వాల్సిన స్థితి ఏర్పడింది. ఈమేరకు మండలంలోని బీమబోయినపాలెం గ్రామానికి చెందిన అర్హులై గతకొంత కాలంగా ప్రభుత్వ పథకం నుంచి పింఛన్లు తీసుకుంటున్న వారి అర్హతలను మాకవరపాలెం ఎంపీడీఓ పింఛను నిలిపివేయడం జరిగింది. 2022 సెప్టెంబరు నుంచి కొంతమందిని ప్రతిపక్ష పార్టీ టిడిపి సానుభూతిపరులుగా భావించి అధికారపార్టీ నాయకులు సిఫార్స్ మేరకు ఎంపిడిఓ పింఛను నిలిపివేయడంతో అప్పటిలో తీవ్ర దుమారం రేపింది. దీంతో ప్రతిపక్షపార్టీ చెందిన బి.బి.పాలెం సర్పంచ్ రుత్తల నందకిషోర్‌పాత్రో తమ నాయకులతో కలిసి ఎంపిడిఓ అరుణశ్రీ కలిసి ఫిర్యాదు చేసిన ఫలితం రాకపోవడంతో న్యాయస్థానం ఆశ్రయించారు. దీంతో 2022 సెప్టెంబరు 30వ తేదిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అర్హులైన లబ్ధిదారులకు ఇవ్వవలసిన బకాయి సొమ్ముతో సహా ప్రతి నెల పింఛను ఇవ్వాలని ఆదేశించింది. న్యాయస్థానం ఆదేశాలు ఇచ్చినా అధికారులు మరల నిర్లక్ష్యం చేసి పింఛన్లు ఇవ్వకుండా తాత్సారంచేస్తూ వచ్చారు. చేసేదిలేక లబ్ధిదారులు మరలా న్యాయస్థానం ఆదేశాలు సైతం అధికారులు అనుసరించ లేదంటూ కోర్టుధిక్కారణ కేసును హైకోర్టులో వేశారు. దీంతో హైకోర్టు తరుపన మరలా ఫిబ్రవరి 2వ తేది మరోసారి ఆదేశాలు జారీచేసింది. కోర్టు ఆదేశాలు అనుసరించి లబ్ధిదారులకు ఇప్పటికి వరకూ చెల్లించవలసిన పూర్తి బకాయిలతో పాటు ప్రతినెల పింఛను అందజేయాలని ఆదేశించింది. దీంతో అధికారులు దిగివచ్చి బి.బి.పాలెం గ్రామానికి చెందిన రొంగలి నూకరాజుకు రూ. 79,250 కామిరెడ్డి పరమటయ్యకు రూ.36,500 కూండ్రపు రాంబాబుకు రూ. 36,500 సూరెడ్డిరమణకు రూ. 20,000 చొప్పున వారికి రావలసిన పింఛను సొమ్ము మొత్తం చెక్కుల రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా పింఛను దారులు ఒక్కసారిగా వారిలో ఆనందం వెల్లు విరిసింది. అర్హులైన మాకు గతకొన్ని నెలలుగా పింఛను లేకుండా చేశారని న్యాయ స్థానం దయతో మాకు మళ్ళ న్యాయం జరిగిందంటూ వారు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై బీమబోయినపాలెం సర్పంచ్ రుత్తల నందకిషోర్‌పాత్రో విలేకరులతో మాట్లాడుతూ అధికారపార్టీ నాయకులకు తొత్తులుగా వ్యవహరించిన అధికారులకు న్యాయస్థానం ఆదేశాలు చెంపపెట్టు లాంటివన్నారు. కోర్టు ఆదేశాలు ఇచ్చినా అధికారులు అమలుచేయలేని స్థితి ఏర్పడడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమపథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందజేయవలసిన అధికారులే రాజకీయ నాయకులు ఆదేశాలతో పనిచేస్తుంటే సామాన్యులు పరిస్థితి ఏమిటని సర్పంచ్ ప్రశ్నిస్తున్నారు.

## నూతన దంపతులకు హీరో సుమన్ ఆశీర్వాదం




గాజువాక, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

జీవీఎంసీ 75వ వార్డులో ఉన్న సీతానగరం గ్రామంలో నివసిస్తున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం యువనేత వైసీపీ రాష్ట్ర సీనియర్ నాయకులు, ఉత్తరాంధ్ర సర్దార్ గౌతు లచ్చన్న గీత సహకులాల యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఏకుల వెంకటేశ్‌గౌడ్ తమ్ముడు ఈ మధ్య కాలంలో నూతనంగా వివాహితులైన ఏకుల సూర్యప్రకాశ్‌గౌడ్, అరుణకుమారి దంపతులను ఆశీర్వదించడానికి వారి స్వగృహానికి విచ్చేసిన అభినవ సినీనటులు సుమన్ నూతన దంపతులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఏకుల వెంకటేశ్ గౌడ్, ఏకుల అఖిల వెంకటేశ్, గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి, నాయకులు మార్టుపూడి పరదేశి, వానపల్లి ప్రసాద్‌రావు, ములకలపల్లి వెంకటేశ్, గొందేశి వెంకటరమణారెడ్డి, వెంపాడ అప్పారావు, జెర్రిపోతుల గోవిందరావు, అనిపెద్ది మసేన్‌రావు, అనిపెద్ది ప్రభూజీ, నెల్లి సాధూరావు, అనిపెద్ది అప్పలరాజు, వీరమల్ల ఉమాశంకర్, బుర్రు నాగరాజు, నడిమింటి మాధురి, డాక్టర్ ర్ధాని కరుణాకర్, కూర్మయోహోను, కూర్మ ఆదిత్య, అనిపెద్ది ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఓబీసీ సాధనకు విశేష కృషి

గాజువాక, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



అఖిల భారత శిష్టకర్ణ అసోసియేషన్ ఆధ్వర్యంలో డెలిగేట్స్ మీటింగు హైదరాబాద్‌లో అంగరంగ వైభవంగా జరిగింది. కుల అభివృద్ధి గురించి, ఓబీసీ సాధన గురించి జరుగుతున్న తీవ్ర ప్రయత్నాలు విషయమై పెద్దలు వివరించారు. కార్యక్రమంలో జాతీయ బీసీ కమిషన్ చైర్మన్ బి.జె.పి కేంద్ర ముఖ్య నాయకులు, రాజ్యసభ సభ్యులు డా.కె.లక్ష్మణ్, తెలంగాణా బీసీ కమిషన్ అధ్యక్షులు, ప్రముఖ బీఆర్ఎస్ నాయకులు వకులాపురం కృష్ణమోహన్ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిధులు మాట్లాడుతూ చిరకాల కోరిక అయిన ఓబీసీ త్వరలోనే సాకారం కాబోతుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కులజాతయ అధ్యక్షులు డీవీ కృష్ణారావు, ఏపీ అధ్యక్షులు పోలు మహంతి ఉమామహేశ్వరరావు, ఇతర పెద్దలుతో పాటు వివిద రాష్ట్రాల సంఘ పెద్దలతో పాటు సాధికారిక కమిటీ కన్వీనర్ అక్కుమహంతి రాజా, గాజువాక సంఘ అధ్యక్ష, కార్యదర్శులు బలివాడ సత్యారావు, బాసంగి తిరుపతిరావు, సంఘ సభ్యులు మణిపాత్రుని సత్యనారాయణలు పాల్గొన్నారు. వీరందరినీ శాలువాలతో ఘనంగా సత్కరించారు.

## శ్రీచైతన్య పాఠశాలలో ఘనంగా సస్యభారత్ కార్యక్రమం

గాజువాక, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



స్థానిక శ్రీనగర్ శ్రీచైతన్య పాఠశాలలో సస్యభారత్ పేరిట కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యంగా రైతులు వారి యొక్క వస్త్రధారణ, వ్యవసాయ రంగం ప్రాముఖ్యత మరి ముఖ్యంగా సేంద్రీయ వ్యవసాయం, వాటి ఉత్పత్తులు మానవాళికి ఎంత అవసరమో తెలయజేస్తూ పాఠశాల విద్యార్థులు సోమవారం పలు కార్యక్రమాలు చేపట్టారు. విద్యార్థుల వస్త్రధారణ, వారు తయారుచేసిన వివిద వ్యవసాయ సంబంధ నమూనాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఇదే కార్యక్రమంలో వివిద జాతీయ స్థాయి ఒలింపియాడ్ పరిక్షల్లో విజేతలైన 60మంది విద్యార్థులకు నగదు బహుమతులు, ప్రశంశాపత్రాలను, బంగారు, వెండి, కాంస్య పతకాలను అందజేశారు. బహుమతులను ప్రిన్సిపాల్ కామాక్షి, డీన్ అర్జున్, అకాడిమిక్ కో-ఆర్డినేటర్ వెంకటరమణ, ఇంచార్జి అప్పారావు, ఉపాధ్యాయ సిబ్బంది అందజేశారు.

## ప్లాస్టిక్ నిషేదం తప్పనిసరి : గుడివాడ లతీష్

గాజువాక, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



ప్లాస్టిక్ నిషేదం తప్పనిసరి అని అతిక్రమించిన వారు ఎంతటి వారైనా చర్యలు తప్పవని 68వ వార్డు వైసీపీ ఇంచార్జి గుడివాడ లతీష్ హెచ్చరించారు. సోమవారం వార్డులోని వ్యాపారస్థులతో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లతీష్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా మానేయాలను ప్లాస్టిక్ వాడకంతో ఎన్ని అనర్దాలు వస్తున్నాయో తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలుచేసింది కాబట్టి ప్రతీ ఒక్కరూ తప్పక పాటించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు సంద్రాన నూకరాజు, చిట్టిబాబు, నంబారు రాజు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ పిల్లలకు సామగ్రి వితరణ

గాజువాక, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



జీవీఎంసీ 74వ వార్డు పరిధి అంబేద్కర్ కాలనీలో ఉన్న అంగన్వాడీ కేంద్రానికి ఆ ప్రాంతానికి చెందిన వాలంటీర్ వరలక్ష్మి తన సొంత నిధులతో పిల్లలకు అవసరమైన సామాగ్రి వితరణ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా 74వ వార్డు కార్పొరేటర్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తిప్పల వంశీరెడ్డి పాల్గొని ఆయన చేతుల మీదుగా అంగన్వాడీ టీచర్ ఉమామహేశ్వరికి అందజేశారు. ఈ సందర్భంగా వంశీరెడ్డి మాట్లాడుతూ చిన్నారలు అలనాపాలన చూస్తూ సొంత పిల్లల వలే చూసుకుంటూ వారిని సంరక్షిస్తున్న టీచర్‌లను, ఇతర సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. అలాగే ఒక వాలంటీర్‌గా విధులు నిర్వహిస్తూ మరో పక్క సామాజిక బాధ్యతగా సహకారం అందిస్తున్న వరలక్ష్మిని ప్రతీ ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో విజయలక్ష్మి, సత్య, కోట్యాడసంతోషి, కొయ్యన్న పైడితల్లి తదితరులు పాల్గొన్నారు.

## 63వ వార్డులో యువగళం, ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమాలు

గాజువాక, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



జీవీఎంసీ 63వ వార్డు ఎస్సీ కాలనీలో యువగళం, క్రాంతినగర్‌లో ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమాలను విశాఖ పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షురాలు తోట రత్నం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు విశేష స్పందన వస్తుందని అది చూసి ప్రతిపక్షాలకు నిద్రలేకుండా పోయిందని అన్నారు. అనంతరం ఇదేం కర్మ రాష్ట్రానికి అంటూ వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేస్తూ వార్డులో ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మి, సత్యవతి, దేవుడమ్మ, రాములమ్మ మసేనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తాటాకు ఇల్లు దగ్ధం : రూ.1.50 లక్షలు నష్టం

కొయ్యూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



కొయ్యూరు మండలం చీడిపాలెం పంచాయతీ సింగవరం గ్రామంలో ఆదివారం రాత్రి అకస్మికంగా జరిగిన అగ్ని ప్రమాదంలో తాటాకు ఇల్లు దగ్ధమై రూ.1.50 లక్షలు ఆస్థినష్టం అయినట్లు అంచనా. గ్రామానికి చెందిన వాసా విజయ అనే మహిళ నివాసం ఉంటున్న తాటాకు ఇల్లు దగ్ధం కావడంతో సామాగ్రి, కోళ్ళు, సర్వం కాలిపోయి కట్టుబట్టలతో మిగిలింది. ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని ఆమె కోరుతుంది. ప్రమాద ప్రాంతాన్ని రెవిన్యూ అధికారులు, సర్పంచ్ నత్తూరు సోమన్నదొర పరిశీలించారు

## ఎస్‌డిఎల్‌సి సభ్యునిగా 'ఎంపిపి'..డిఎల్‌సి సభ్యునిగా 'జెడ్పీటిసి'

కొయ్యూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త




ఏజన్సీలో ఆర్ఒఎఫ్ఆర్ పట్టాలపంపిణీ, లబ్ధిదారుల ఎంపిక తదితరాలను చర్చించేందుకు అవసరమైన కమిటీసభ్యులను ఆర్ఒఎఫ్ఆర్ యాక్ట్2006 ప్రకారం జెడ్పీచైర్మన్ జల్లిసుభద్ర ఎంపికచేసిన సబ్ డివిజనల్ స్థాయి, జిల్లాస్థాయి కమిటీల్లో కొయ్యూరు ఎంపిపి బడుగు రమేష్‌బాబు, జెడ్పీటిసి నూకరాజులకు అవకాశం కల్పించారు. ముగ్గురు ఎంపిపిలు సభ్యులుగాగల సబ్‌డివిజనల్ లెవెల్ కమిటీలో ఎంపిపి బడుగురమేష్‌బాబు, ముగ్గురు జెడ్పీటిసిలు సభ్యులుగాగల జిల్లాస్థాయికమిటీలో జెడ్పీటిసి వారా నూకరాజు సభ్యునిగా ఎంపికకావడం గమనార్హం. సబ్‌డివిజన్ స్థాయి, జిల్లాస్థాయి రెండు కమిటీల్లో కూడా మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు ఎంపికకావడంపై స్థానికంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈమేరకు వీరు ఈనెల 14 నుండి అరకువేలీలో నిర్వహించనున్న శిక్షణ కార్యక్రమానికి హాజరుకానున్నట్టు తెలుస్తోంది.

## షిరిడి ఆయిబాబా ఆలయంలో 10వ వార్షికోత్సవం

**మహా అన్నదాన కార్యక్రమం**



చింతూరు ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

చింతూరులోని శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో సోమవారం 10వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో కాగడ హారతి, పంచామృత అభిషేకం, గణపతి పూజ, లక్ష్మిగణపతి ఆరాధన, మధ్యాహ్న హారతి, మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్వామి వారి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శనం చేసుకోని స్వామివారి స్వామివార తీర్ధప్రసాదాలను స్వీకరించారు.

## కాసేపట్లో ఇంటికి చేరాల్సింది.. అనంతలోకాలకు..

**ఆర్టీసి బస్సు దిగుతూపడిపోయి లుబ్బర్తి గిరిజనుడు మృతి**

కొయ్యూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త




విద్యాభ్యాసం చేస్తున్న కన్నకుమార్తెను కళ్లారాచూసివచ్చి, ఓ కాసేపట్లో ఇంటికి చేరాల్సిన ఓ తండ్రి బస్సు దిగుతూ బస్సు కిందపడి అక్కడికక్కడే మృతిచెందిన అరుదైన సంఘటన ఇది. కొయ్యూరు ఎస్ఐ రాజారావు అందించిన వివరాలప్రకారం.. మండలంలోని చింతలపూడి పంచాయితీ లుబ్బర్తి గ్రామానికిచెందిన తూబెసన్యాసిరావు (53) గూడెంకొత్తవీధి మండలంలో ఇంటర్మీడియట్ చదువుతున్న తనకుమార్తెను చూసేందుకు ఈనెల 12న వెళ్లి మరలా అదేరోజు తిరుగుప్రయాణంలో పాడేరునుండి మంపవెళ్లే ఆర్టీసిబస్సుఎక్కి లుబ్బర్తి జంక్షన్‌లో బస్సు దిగుతుండగా, డ్రైవర్ బస్సును అకస్మాత్తుగా ఒక్కసారిగా ముందుకు నడపడంతో సన్యాసిరావు బస్సునుండి ఒక్కసారిగా కిందకుపడిపోయి బస్సు వెనకచక్రంక్రిందకు దొర్లడంతో బస్సు సన్యాసిరావు శరీరం మీదనుండి వెళ్లడంతో నడుము కిందభాగం, మర్మావయవాలువద్ద తీవ్రగాయాలై సన్యాసిరావు అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ విషయమై సంఘటనా స్థలాన్ని సిబ్బందితోపాటు పరిశీలించిన కొయ్యూరు ఎస్ఐ రాజారావు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. కూతుర్నిచూసి వస్తూ కాసేపట్లో ఇంటికిచేరాల్సిన సన్యాసిరావు అనంతలోకాలకు వెళ్లిపోవడంతో ఆ కుటుంబీకులు కన్నీరుమున్నీరవుతున్నారు.

## రోడ్డు, విద్యుత్, తాగునీరు సౌకర్యాలు కల్పించండి

**ఎంపిపి, ఎంపిడిఓలకు బూదరాళ్ల పంచాయితీ గిరిజనుల వినతి**


కొయ్యూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



తమగ్రామాలకు కనీసఅవసరాలైన రోడ్డు, తాగునీరు, విద్యుత్ సౌకర్యాలను కల్పించాలంటూ మండలంలోని బూదరాళ్లపంచాయితీ తీనురాయి, తూములోవ, నూకరాయితోట గిరిజనులు కోరుతున్నారు. ఈమేరకు సోమవారం మండలకేంద్రానికి వచ్చిన ఈ మూడుగ్రామాల గిరిజనులు ఎంపిపి బడుగురమేష్‌బాబు, ఎంపిడిఓ మేరీరోజ్‌లకు వేర్వేరుగా వినతులు అందించారు. ఈ సంధర్భంగా ఎంపిపి బడుగురమేష్‌బాబు మాట్లాడుతూ మారుమూల బూదరాళ్ల పంచాయితీలోని పలు గ్రామాలకు ఇప్పటికే మిషన్‌కనెక్ట్ పాడేరు' కార్యక్రమంలో భాగంగా రోడ్డుసదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు పంపినట్టు తెలిపారు. ఇప్పటికే కనీసరోడ్డులేని గ్రామాలకు ఎన్ఆర్ఇజిఎస్ ద్వారా మట్టిరోడ్డు నిర్మాణపనులు చేపట్టనున్నట్టు హామీ ఇచ్చారు. చీడిపల్లి నుండి తూములోవగ్రామానికి, లోయలపాలెం నుండి తీనురాయికి, బూదరాళ్ల నుండి నిమ్మలగొంది గ్రామాలకు ఎన్ఆర్ఇజిఎస్ ద్వారా పార్మేషన్ వర్కులు చేయించడానికి ఇప్పటికే ఎన్ఆర్ఇజిఎస్ ఎపిఓ రాజుతో మాట్లాడినట్టు వివరించారు. ఇక విద్యుత్, తాగునీటిసౌకర్యాల కల్పనకు అధికప్రాధాన్యతనిచ్చి వాటికల్పనకై ఐటిడిఎపిఓ దృష్టిలో పెట్టనున్నట్టు వివరించారు. కార్యక్రమంలో పలువురు గిరిజనులు పాల్గొన్నారు.

## నూతన ఆలయంలో తొలిసోమవారం రుద్రాభిషేకం

కొయ్యూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



మండలంలోని ఎం.మాకవరంలో ఈనెల10న ప్రతిష్టించిన విశాలాక్షి సమేత నాగలింగేశ్వరస్వామి నూతన ఆలయంలో సాంప్రదాయప్రకారం తొలిసోమవారం రుద్రాభిషేకం కార్యక్రమాన్ని అంగరంగవైభవంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా పురోహితులు భద్రాద్రిరామశర్మచే నిర్వహించిన ప్రత్యేకపూజల్లో గ్రామంలోనే చుట్టుప్రక్కల గ్రామాలకుచెందిన భక్తులు, ముఖ్యంగా మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు. శివాలయకమిటిసభ్యులు నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంతో గ్రామంలో ఆధ్యాత్మికంగా పండగ వాతావరణం చోటుచేసుకుంది.

## జాతీయ కుష్టి వ్యాధి నిర్మూలనా కార్యక్రమ ర్యాలీ

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



రాజవొమ్మంగిలో సోమవారం రాజవొమ్మంగి పిహెచ్‌సి వైద్యాధికారిణి డా.లిఖిత ఆధ్వర్యంలో జాతీయ కుష్టి వ్యాధి నిర్మూలనపై ర్యాలీని వైద్యసిబ్బంది, విద్యార్థులు నిర్వహించారు. రాజవొమ్మంగి పురవీధులు గుండా ర్యాలీ సాగింది. అల్లూరి జంక్షన్ వద్ద జరిగిన కార్యక్రమం డా.లిఖిత మాట్లాడుతూ కుష్టి వ్యాధికి వయస్సుతో పనిలేదన్నారు. ఎవరికైనా రావచ్చునని వెల్లడించారు. శరీరంపై రాగి రంగు స్పర్శలేని మచ్చలు, కాళ్ళు చేతులు ముడతలు, మచ్చలు ఉన్న ప్రాంతంలో చమట పట్టదని అన్నారు. అరికాళ్ళలో స్పర్శలేకపోవడం, కనురెప్పలు మూతపడవని వివరించారు. ఈలక్షణాలు ఉంటే వెంటనే పిహెచ్‌సికి వచ్చి పరీక్షలను చేయించుకోవాలని అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఐ.ఇ.సి మెటీరియల్ ద్వారా ప్రజలందరికీ అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో డా.లిఖిత, పి.పద్మావతి, గొడుగు నాగవాసు, టి.రమాబాయి, లక్ష్మమ్మ, యంపిహెచ్‌విలు, ఎఎన్‌యంలు, ఆశవర్కర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కిక్ బాక్సింగ్ పోటీల్లో ఎం.పవన్ సతీష్‌కు మొదటి స్థానం

భీమునిపట్నం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



డార్జిలింగ్‌లో గోర్క స్టేడియంలో వాకో, కెఎఫ్ఐ వారి ఆధ్వర్యంలో ఈ నెల 8 నుంచి 10 వరకు నిర్వహించిన ఛాంపియన్ ఆఫ్ వెస్ట్ బెంగాల్-2023 కిక్ బాక్సింగ్ పోటీల్లో ఎం.పవన్ సతీష్ మొదటి స్థానంలో నిలిచి టైటిల్ గెల్చుకున్నారు. సంగీవలస అనీల్ నీరుకొండ ఆసుపత్రిలో రేడియోలజీ విభాగంలో ఆఫీస్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న పవన్ సతీష్ 46-49 కిలోల విభాగంలో టైటిల్‌ని సాధించారు. ఈ సందర్భంగా వెస్ట్ బెంగాల్ యూత్ ఎఫైర్స్ అండ్ స్పోర్ట్స్ మినిస్టర్ అరూప్ బిస్వాస్ చేతుల మీదుగా ట్రోఫీ, మెడల్ అందుకున్నారు. పవన్ సతీష్ సాధించిన ఈ విజయం పట్ల హాస్పిటల్ యాజమాన్యం జనరల్ సెక్రటరీ దామిరెడ్డి జయభరత్ రెడ్డి, సిఇఓ నిరంజన్ కుమార్, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ రాధా మాధవ్ త్రిపాఠి, మెడికల్ సూపరింటెండెంట్ కృష్ణమూర్తి, వైద్యులు, రేడియోలజీ విభాగం తోటి ఉద్యోగులు ఆనందం వ్యక్తం చేసి అభినందించారు.

## ఘనంగా కవియిత్రి సరోజినీ దేవి నాయుడు జయంతి



అరకులోయ, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

గిరిజన మహిళ సంఘం (ఐద్వా అనుబంధం)గా సోమవారం గిరిజన సంఘం ఆసిస్‌లో స్వాతంత్ర్య సమరయోధురాలు కవియిత్రి సరోజినీ దేవి నాయుడు జయంతి నిర్వహించారు. ఈమె 1879 ఫిబ్రవరి 13న హైదరాబాదులో జన్మించారని సరోజిని నాయుడు చిన్నతనం నుంచి కార్యదీక్ష పట్టుదలతో చదివారని ఇంగ్లీషు భాషపై మక్కువ కనబరిచేవారని పదకొండో సం.లోనే అనర్గళంగా ఇంగ్లీషు మాట్లాడేవారని అన్నారు. ఆ వయస్సులో ఇంగ్లీషులో రచనలు రాయడం మొదలుపెట్టారని ఆమె రాసిన కావ్యాలలో కాల విహంగాల, స్వర్గద్వారం, విరిగిన రెక్కలు అనేవి చాలా ప్రసిద్ధమైనవని మహిళలకు విద్య అవసరమని భావించి 1906లో విద్యాభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. దేశమంతా ఎన్నో మహిళా సమావేశాలు ఏర్పరచి మహిళల్లో చైతన్యం తీసుకురావడానికి పాటు పడ్డారు. స్వాతం త్ర్య సాధనలో తను పాలు పంచుకున్నారన్నారు. ఆమె వెనుకడుగు వేయకుండా మరింత ముందుకు దూసుకువెళ్ళేవారని ఆమె సేవలు గుర్తించి ఉత్తర ప్రదేశ్ గవర్నర్‌గా నియమించారన్నారు. ఆమె తన 70వ యేట 1949 మార్చి 2న లక్నోలో తుది శ్వాస విడిచారన్నారు. ఈ కార్యక్రమంలో వివి జయ ఐద్వా రాష్ట్ర నాయకులు మహిళను ఉద్దేశించి మాట్లాడారు. మండల నాయకులు, శశికళ, సన్యాసమ్మ, భాగ్యవతి, నిర్మల, శ్రావణి పాల్గొన్నారు.

## పిల్లల్లో అభ్యసనా నైపుణ్యాలను పెంచాలి

నక్కపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



ప్రాథమిక స్థాయి నుంచి విద్యార్థులలో అభ్యసనాభివృద్ధి అమలుచేసి నైపుణ్యాలను పెంచాలని మండల లిప్‌మానిటరింగ్ అధికారి వేమగిరి నూకరాజు మండల విద్యాశాఖాధికారి డివిడిప్రసాద్ అన్నారు. సోమవారం నక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో నక్కపల్లిపాయకరావుపేట మండలాలలో ప్రాథమికోన్నతపాఠశాలల తెలుగు ఉపాధ్యాయుల లిప్ స్కూల్ కాంప్లెక్సు ఒకరోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. హెచ్ఎం రాణిలలిత ఆధ్వర్యంలోనిర్వహించిన ఈ తరగతులలో వేమగిరినూకరాజు మాట్లాడుతూ భోదనలో పిల్లల పూర్వ జ్ఞానాన్ని పరిశీలించి తదనుగుణంగా భోదన చెయ్యాలని చదవడం వ్రాయడంపై ప్రతి ఉపాధ్యాయుడు దృష్టిసారించాలని అన్నారు. అందుబాటులో ఉన్న వనరులను ఉపయోగించుకుని కృత్యాలద్వారా ఆసక్తి కలిగించేలా భోదించాలన్నారు. భాషాసామర్ధ్యం అత్యంత కీలకమైందని గుర్తించాలన్నారు. ఈశిక్షణాతరగతులను ఉదయం తొమ్మిదిగంటలనుండి సాయంత్రంఆరుగంటలవరకూ నిర్వహించాలని రిసోర్సు పర్సన్‌గా కెసత్తిబాబు వ్యవహరిస్తున్నట్లుఆయన తెలిపారు. ఉపాధ్యాయులు సందేహాలను ఈతరగతులలో నివృత్తిచేసుకుని లిప్టుభోదనపై పూర్తి అవగాహన కల్పించుకోవాలన్నారు. ఈ తరగతులలో నక్కపల్లి హైస్కూలు ఉపాధ్యాయులుఎన్‌విఎస్ ఆచార్యులు, టివిరమణ, నక్కపల్లి పాయకరావుపేట మండలాల తెలుగు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జేసీఐ విశాఖ వేలి 38వ అధ్యక్షుడిగా అమరేష్ ఐతిగాని

విశాఖపట్నం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త




యువతలో నాయకత్వ లక్షణాలు వ్యక్తిత్వ వికాసం, పెంపొందించడంతో పాటు ఉద్యోగ, ఉపాధి, అవకాశాలు కల్పించే దిశగా జేసీఐ విశాఖ వేలి నిరంతరం కృషి చేస్తుందని జేసీఐ ఇండియా జోన్ ఫోర్ అధ్యక్షుడు జి ఎస్ ఎన్ వర్మ అన్నారు. జేసీఐ విశాఖ వేలి 38వ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం నగరంలో ఓ హోటల్లో ఘనంగా జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా జేసీఐ ఇండియా జోన్ ఫోర్ అధ్యక్షుడు జెఎఫ్ఎస్ జి ఎస్ ఎన్ వర్మకీ, నోట్ స్పీకర్గా జేసీఐ ఇండియా మాజీ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ జెఎఫ్ఎస్ కే వి రావు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. 38వ అధ్యక్షునిగా సంఘమిత్ర మీడియా అధినేత అమరేష్ ఐతి నూతన అధ్యక్ష బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా జిఎస్ఎన్ వర్మ కే వి రావు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా తనకు అప్పగించిన బాధ్యతను కమిటీ సభ్యుల సహాయసహకారంతో దిగ్విజయంగా కొనసాగిస్తామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా తమ సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు యువతకు ఉద్యోగుపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. జేసీఐ ఆధ్వర్యంలో బ్లడ డొనేషన్ క్యాంప్లు ఫ్రీ మెడికల్ క్యాంపులు దంత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని అంతేకాక నూతన కమిటి ఆధ్వర్యంలో అభియాన్ పేరిట ఈ ఏడాది పదివేల మంది యువతకు స్కిల్ డవలప్మెంట్ కార్యక్రమం నిర్వహించి వారికి ఉద్యోగ, ఉపాధి, అవకాశాలు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో జోన్ ఫోర్ వైస్ ప్రెసిడెంట్ కొల్లూరు, రామ్ సూర్యడైరెక్టర్ ప్రోగ్రామ్ సురేష్ గొంపా, ప్రాజెక్ట్ ఛైర్మన్ దేవానంద్, తదితరులు పాల్గొన్నారు.

## టెన్నిస్ పోటీల్లో విశాఖ యువత ప్రతిభ

జగదాంబ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



టెన్నిస్ పోటీల్లో విశాఖ యువత ప్రతిభ కనబరిచారు. గుంటూరు నరస రావుపేటలో జరిగిన టెన్నిస్ పోటీల్లో వివిధ జిల్లాలకు చెందిన బాలబాలికలు తలపడ్డారు. మొదటి స్థానంలో నిషిత్ ఆరిమిల్లి, రెండో స్థానంలో కిరణ్కుమార్ నిలిచారు. మూడు నాలుగు స్థానాల్లో శివాజీ పిల్ల, నిశాంత్ దేవరపల్లితోపాటు 17 ఏళ్ళఒపు బాలికలు ఒకటవ స్థానం హర్షిణి విశ్వంద్, ద్వితీయస్థానంలో మోక్ష ధనంజయ, మూడోస్థానం భావన నిలిచారు. నాలుగు, ఐదు స్థానాల్లో హిమజారెడ్డి, నగరానీ చరిస్మా పోటీల్లో గెలుపొందారు. అండర్ 17 బాలికలు జట్టు కెప్టెన్ హర్శిని విశ్వనాథ్, మోక్ష ధనుంజయ టీం వైస్ కెప్టెన్గా వ్యవహరించగా,17 బాలురజట్టు కెప్టెన్గా నిషిత్ ఆరిమిల్లీ, వైస్కెప్టెన్ కిరణ్కుమార్ జట్టును ముందుకు నడిపించారు. వీరికి సర్టిఫికేట్లు అందచేసి క్రీడాకారులను అభినందించారు.

## తూర్పులో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ప్రారంభం

ఆరిలోవ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



తూర్పు నియోజకవర్గం పరిధిలోగల స్థానిక 10,12 వార్డులో తెలుగుదేశం పార్టీ నాయకులు సోమవారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. టీడీపీ ఎమెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావును గెలిపించాలని ఇంటింటికి ప్రచారం చేస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. 'అక్రమాల పాలన అంతం తెలుగు దేశం పాలనే మన పంతం' అనే నినాదంతో పాధయాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు ఇంచార్జ్ మద్దిల రాజశేఖర్, గాదు అప్పలనాయుడు, 12వ వార్డు ఇంచార్జ్ ఒమ్మి అప్పలరాజు, గాడి సత్యం,ఏడువాక సన్యాసిరావు, ఒమ్మి పోలరావు, ఒమ్మిరాజు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎమ్మెల్సీ తలశిల రఘురామ్ సతీమణి సంస్మరణ సభకు హాజరైన కాయల



విశాఖపట్నం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

విజయవాడలో సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎమ్మెల్సీ తలశిల రఘురామ్ సతీమణి తలశిల స్వర్ణకుమారి అనారోగ్యంతో కన్నుమూసిన విషయం విదితమే ఆమె సంస్మరణ సభ సోమవారం నిర్వహించిన నేపధ్యంలో ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు ఛైర్మన్ కాయల వెంకటరెడ్డి పాల్గొని ఆమెకు ఘన నివాళులు అర్పించారు.


## మహాశివరాత్రి సందర్భంగా 18న పలు సాంస్కృతిక కార్యక్రమాలు

జగదాంబ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

నగరంలోని దండుబజారు సమీపంలో గల శ్రీశ్రీశ్రీ విజయకనకదుర్గా కాశీవిశ్వేశ్వర ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా ఈనెల 18న పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిం చనున్నట్టు ప్రతిభ క్రీడా, సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో శివుడు వేషధారణ ప్రతిభ అడవిరాజు -పార్వతి -సంధ్యారాణి, జిల్లా స్థాయి పోటీలు,సినిమా పాటలు, శాస్త్రీయ, జానపద నృత్యం, చిత్రలేఖనం, ఫ్యాన్సీడ్రస్ పోటీలను ఆలయ ఆవరణలో ఈనెల 16వ తేదీ లోపల పోటీల్లో పాల్గొనదలచిన వారు 8106778611 నెంబర్లో నమోదు చేసుకో వాలన్నారు.విజయ కనకదుర్గా ఉత్సవ విగ్రహానికి దాతలుగా శ్రీనట్టి యల్లాజీ, దివ్యప్రవీణ దంపతులు వ్యవహరించారు.సాయంత్రం 4 గంటలకు శవపార్వతుల కలశాలతో ఊరేగింపు ఉంటుందని అధ్యక్షులు పల్లాచలపతిరావు,వ్యవస్థాపక కార్యదర్శి ప్రతిభ అడవిరాజు ఆలయ కార్యవర్గ సభ్యులు తెలిపారు.

## భూకబ్జాదారులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలి

జగదాంబ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



ఆంధ్రా, తెలంగాణారాష్ట్రం ఏదైనా సరే గుంటలు ,చెరువులు,రోడ్లు, వంకలు, వాగులు, చెరువు కట్టలు, పార్కులు, ప్రభుత్వ భూములు, దేవుడి మాన్యాలు, వక్ఫ్ భూములు, ప్రజల ఆస్తులు ఏవైనా ఆక్రమించే వారిపై ఫోక్సో చట్టం కింద అరెస్టుచేసి, బెయిల్ కూడా ఇవ్వకుండా రౌడీ సీట్లు ఒపెన్ చేయాలని భారత్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షుడు చింతాడ సూర్యం పేర్కొన్నారు. సోమవారం ఆయన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూభూ కబ్జాదారులు వారి స్వార్థంతో ఎక్కడ ఖాళీ స్థలం కనిపిస్తే అక్కడే రాబందుల్లా వాలుతూ, గుడిసెలు వేయడం, ఇల్ల పట్టాలు సంపాదించి అమ్ముకోవడం, రాత్రికి రాత్రే గుడిసెలు వేయడం వంటి దుర్మార్గపు చర్యలకు పాల్పడే వారిపై చట్టపరమైన కఠినచర్యలు తీసుకోవాలని విజ్ఞప్తిచేసారు.రాజకీయ నాయకులు ఓట్లకోసం భూకబ్జాదారులకు సపోర్టు చేయడం వల్ల వారు పేదల ముసుగులో భూకబ్జాలకు పాల్పడుతూ ప్రజా జీవనాన్ని అతలాకుతలం చేస్తున్నారని ఆరోపిం చారు.భూకబ్జాలకు పాల్పడుతున్న వారు ఎవరైనా ఉపేక్షించరాదని చింతాడ సూర్యం విజ్ఞప్తి చేసారు.

## అమోజాన్.ఇన్ పై గెట్ ఫిట్ డేస్తో మీ ఫిట్ నెస్ ప్రయాణం ఆరంభం

విశాఖపట్నం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

మీఫిట్ నెస్ పరిమాణాన్ని ఒక స్థాయి ఎక్కువ ఉంచండి కార్డియోతో కండరాలు రూపొందించడం, యోగా చేయడం లేదా ఏదైనా క్రీడ ఎంచుకోవడం వంటి ఫిట్ నెస్ కు మీదైన విధానం ద్వారా నాజూకుగా తయారై ఆరగ్యవంతమైన జీవనశైలి దిశగా అడుగువేయండి ట్రెడ్ మిల్స్ సైకిల్స్, యోగా మ్యాట్స్ స్మార్ట్ వాచ్ స్పోర్ట్ షూస్ స్పోర్ట్ అప్పారెల్ , జిమ్ యాక్ససరీస్ వంటి ఉత్పత్తులను ఒకే చోట ఉంచి కస్టమర్స్కు సమగ్రమైన షాపింగ్ అనుభవం ఇస్తోంది. ఈ గొప్ప డీల్స్ ను 10 నుంచి 12 ఫిబ్రవరి వరకు పొందండి. ఉత్తేజభరితమైన డిస్కౌంట్ను కస్టమర్స్ పొందవచ్చు ఇంకా ఫిట్ నెస్ క్రీడల ఎంపిక పై రూ.1500, కనీస ఆర్డర్ కొనుగోలు పై రూ.300వరకు అదనపు 10శాతం తగ్గింపు పొందవచ్చు పాల్గొంటున్న విక్రేతలు నుంచి ఆఫర్స్ డీల్స్తో ఫిట్నెస్ కోసం అమోజన్.ఇన్ ప్రత్యకంగా రూపొందించింది

## పరీక్షలను పకడ్బందీగా నిర్వహించండి

### జిల్లా కలెక్టర్ రవిపట్టాన్ శెట్టి



అనకాపల్లి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

జిల్లాలో మార్చి 15 నుండి ఏప్రిల్4 వరకు ఇంటర్మీ డియేట్ మొదటి, రెండో సంవత్సరపు పబ్లిక్ థియరీ పరీక్షలు జరుగుతాయని, ఈ పరీక్షలకు ముందుగా నిర్వహించే ప్రాక్టికల్ పరీక్షలకు పగడ్బందీగా నిర్వహిం చాలని జిల్లా కలెక్టర్రవిపట్టాన్శెట్టి పేర్కొన్నారు. సోమవారం జిల్లాకలెక్టర్ చాంబర్లో ఇంటర్మీడియేట్ పరీక్షల నిర్వహణకు సంబంధించి ఆర్ఐఒ ఉమా రాణి,ఇతరసంబంధిత శాఖల అధికారులతో జిల్లాకలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 20 నుండి మార్చి 7 వరకు ఒకేషనల్ కోర్సుల మొదటి, రెండో సంవత్సరపు ప్రాక్టికల్ పరీక్షలు,ఈనెల 26 నుండి మార్చి 7వ తేదీ వరకు ఇంటర్మీడియేట్ రెండో సంవత్సరం ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణ జరుతుందని ఈ పరీక్షల నిర్వహణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్నిఏర్పాట్లు చేయాల న్నారు. పరీక్షా కేంద్రాలలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని తెలిపారు. ఆర్ఐఒ మాట్లాడుతూ జిల్లాలో మొదటి సంవత్సరం విద్యార్థులకు ఫిబ్రవరి 15న నీతి, మానవ విలువల పరీక్ష, మరియు ఫిబ్రవరి 17న పర్యావరణ విద్య పరీక్ష ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించనున్నామని, పై పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులు ప్రధాన పరీక్షలు రాయడానికి అర్హులు అవుతారని పేర్కొన్నారు.కోర్సులకు సంబంధించి అనకాపల్లిలో మొదటి సంవత్సరం విద్యార్థులు 10568, రెండో సంవత్సరం విద్యార్థులు 13100 మంది విద్యార్థులకు ప్రాక్టికల్స్ నిర్వహణ 65 పరీక్ష కేంద్రాలలో నిర్వహించనున్నట్టుఆర్ఐఒ వివరించారు. ఈ సమావేశంలో ప్రాంతీయ తనిఖీ అధికారిణి ఉమారాణి, జిల్లా ఇంటర్మీడియేట్ విద్యా అధికారిణి బి.సు.ఆత, జిల్లా వైద్యాధికారి హేమంత్, ఎపిఇపిడిసిఎల్ రమణమూర్తి, అదనపు ఎస్పీ సత్యనారాయణరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కర్వ్డ్ స్కీన్ 108 ఎంపి కెమెరాతో ఒప్పోరెనో 8 టి 5జి

విశాఖపట్నం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

ప్రముఖ గ్లోబల్ స్మార్ట్ డివైజ్ బ్రాండ్ ఒప్పో, నేడు భారతదేశంలో రెనో 8 టి 5జ5న5 రూ. 29, 999 ధరలో విడుదల చేసింది. ఆర్ అండ్ డి , వినియోగదారు అనుభవాన్ని అందించే స్మార్ట్ఫోన్ను ఉత్పత్తి చేసేందుకు సాంకేతిక అవిష్కరణలకు బ్రాండ్లను నిబద్ధతను ప్రసిద్ధి చెందింది. రెనో 8 టితో ఒప్పో దీని విభాగంలో అత్యంత సన్నని తేలికైన హ్యాండెసెట్ కేవలం 7.7మి.మీ , 17గ్రాములతో మన్నిక కోసం 320కన్నా ఎక్కువ నాణ్యత 110పైచిలుకు తీవ్రతతో కూడిన విశ్వసనీయత పరీక్షలకు లోబడి తయారు చేశారు.ఇది గుండ్రని వంపుతో డెకరేటివ్ స్ట్రిప్లో కొద్దిగా పెరిగినట్లు ఉండే డ్యూయల్ కెమోరా మాడ్యూల్ను వర్టికల్ ఆలైన్ చేస్తుంది.

## కేంద్ర బడ్జెట్పై గీతం వర్సిటీలో వర్క్షాప్




రుషికొండ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

ఈఏడాది కేంద్రబడ్జెట్ పై విద్యార్థులలో అవగాహన కలిగించేందుకు గాను గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో సోమవారం ప్రత్యేక వర్క్షాప్ను నిర్వహించారు. కేంద్ర మాజీ మంత్రి దగ్గుబాటి పురందేశ్వరి ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగిస్తూ రానున్న 25సంవత్సరాలను భారతదేశ అమృత ఘడియాలు గా పరిగణిస్తూ కేంద్ర ఆర్థిక మంత్రి అన్ని వర్గాల ప్రజలు అభ్యున్నతి చెందేలా బడ్జెట్లో కొత్త ప్రకటనలు కేటాయింపులు చేశారని తెలిపారు కోవిడ్ -19 వంటి మహమ్మారితో పా4టు రష్యా ఉక్రెయిన్ యుద్ధ ప్రభావం ప్రపంచాన్ని కుదిపేస్తూ ఉండగా భారత ఆర్థిక రంగం సుస్థిరంగా ముందుకు సాగడానికి ప్రభుత్వ సంస్కరణలే కారణమన్నారు. ఐ ఎమ్ ఎఫ్ వంటి సంస్థల అంచనాల ప్రకారం భారత స్థూల జాతీయోత్పత్తి 6.8శాతానికి చేరనున్నదన్నారు. కేంద్ర బడ్జెట్ లో మహిళ సాధికారికత, యువతలో నైపుణ్యాల పెంపు విద్యారంగం ప్రగతికి పెద్దపీట వేశారని పేర్కొన్నారు. దేశ ఆర్థిక ప్రగతిలో మహిళా స్వయసహాయక సంఘాలు, చిన్న పొదుపు మొత్తాలు కీలక పాత్ర వహించేలా బడ్జెట్ లో పలు నూతన కేటాయింపులు జరిగాయన్నారు. దేశ జనాభాలో 16నుంచి 33 సంవత్సరాల వయుస్సు మధ్య 140కోట్ల యువజనాభా ఉందని వీరిని దేశ ప్రపంచ ఆర్థిక రంగంలో భాగస్వామ్యం చేసేలా నైపుణ్యాల పెంపుపై కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ లో కేటాయింపులు జరిగాయన్నారు.కేంద్ర బడ్జెట్ దారిద్రంలో ఉన్నవారి జీవితాలను సహితం మెరుగుపరిచే విధంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యుడు పి ఎస్ వి మాధవ మాట్లాడుతూ రుణభారాన్ని తగ్గించుకుంటూ భౌగోళిక రాజకీయాలను సమర్థంగా ఎదుర్కొంటూ కేంద్ర బడ్జెట్ ద్వారా దేశాన్ని ఆర్థికంగా బలోపేతం చేసే ప్రయత్నం జరిగిందన్నారు. ప్రముఖ ఛార్టెడ్ అకౌంటెంట్ లంక దినకర్ మాట్లాడుతూ దేశ బడ్జెట్లో ప్రథమంగా 15లక్షల కోట్ల రూపాయలు క్యాపిటల్ ఎక్సపెండీచర్గా కేటాయించారని దీనివల్ల జాతీయ రహదారులు వంతెనలు వంటి మౌలిక సధుపాయలు మెరుగుపడగలవన్నారు. పరోక్షంగా లక్షలాది మందికి ఉపాది లభిస్తుందన్నారు. అంత్యోదయ, ఆత్మనిర్భర్ భారత్కు కేంద్ర బడ్జెట్ నిదర్శనంగా నిలిచిందన్నారు. కార్యక్రమానికి గీతం కేంపస్ లైఫ్ ప్రొ వైస్ ఛాన్స్లర్ ప్రొఫెసర్ వై. గౌతమ్రావు, అధ్యక్షత వహించారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి గుణశేఖరన్ తదితరులు పాల్గొన్నారు.

## స్టీల్ప్లాంట్లో మెల్టింగ్ షాప్లో ప్రమాదంలో గాయపడిన రోగులను పరామర్శించిన ఎంపీ ఎంవివి సత్యనారాయణ





విశాఖపట్నం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

స్టీల్ప్లాంట్ స్టీల్, మెల్టింగ్ షాప్ ప్రమాదంలో తీవ్రగాయాలు కాబడి హాస్పిటల్లో చికిత్స పొందుతున్న స్టీల్ప్లాంట్ వర్కర్స్ను విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు (లోక్సభ) ఎంవివి సత్యనారాయణ పరామర్శించారు. వారికి ధైర్యం, భరోసా ఇస్తూ అక్కడి వైద్యులతో మాట్లాడి క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా తగు చర్యలు తీసుకోవలసిందిగా ఆదేశించారు, క్షతగాత్రుల కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పడం జరిగింది.

## చెక్కపై ప్రేమికుల కళాకృతి



నక్కపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

ఫిభ్రవరి 14 ప్రేమికుల దినోత్సవం పురస్కరించుకుని చెక్కపై ప్రేమికుల కళాకృతిని తయారు చేసినట్టు నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లుకు చెందిన కళాకారుడు దార్లరవి సోమవారం తెలియజేశారు. ప్రేమికుల కళాకృతిని చెక్కేందుకు రెండు గంటల సమయం కేటాయించినట్లు దార్లరవి తెలియజేశారు.

## వీరజవానులకు ఆత్మశాంతి కలగాలని కోరుకుంటూ చెక్కపై శిల్పాకృతితో శిల్పకళాకారుడి ప్రతిభ



నక్కపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త


వీరజవానులకు ఆత్మశాంతి కలగాలని కోరుకుంటూ చెక్కపై శిల్పాకృతితో శిల్పకళాకారుడి ప్రతిభ కనపరిచారు. 2019 ఫిబ్రవరి పుల్వామా దాడిలో మృతిచెందిన వీరజవానులకు ఆత్మశాంతి కలగాలని కోరుకుంటూ అశృనివాళి తెలుపుతూ ఈ సంఘటన జరిగి 2023 ఫిబ్రవరి 14కు నాలుగు సంవత్సరాలు అయ్యిందని దీనిని తయారు చేసేందుకు ఒక గంట సమయం కేటాయించినట్టు నక్కపల్లిమండలం చినదొడ్డిగల్లుకు చెందిన కళాకారుడు దార్లరవి సోమవారం తెలియజేశారు.



## ఎస్సీ, బీసీ హాస్టల్స్ ఆకస్మిక తనిఖీ... అసంతృప్తి

### అసహనం వ్యక్తం చేసిన విద్యార్థులు

నక్కపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



మండల కేంద్రంలో ఉన్న ఎస్సీ, బీసీ బాలుర హాస్టల్స్ను సోమవారం ఎండివో దెందుకూరి సీతారామరాజు, ఎంఇవో డివిడి ప్రసాదులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. నక్కపల్లి దేవుడు మడి వీధిలో ఉన్న బీసీ హాస్టల్ విద్యార్థులు ఆదివారం రాత్రి త్రాగడానికి మంచినీరు లేదని, భోజనం బాగోవడం లేదని, వార్డెన్ అసలు రావడంలేదని చెబుతూ ఆందోళనకు దిగారు. ఎవ్వరూ పర్యవేక్షణ లేకపోవడంతో హాస్టల్ విద్యార్థులు హాస్టల్లో ఇష్టానుసారంగా ఉంటున్నారని గమనించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మేడేటి శంకర్, వీరిలో ఉన్నవారు ఎండివో సీతారామరాజు దృష్టికి తీసుకువెళ్లడంతో స్పందించిన ఎండివో ఎంఇవో హాస్టల్ను సోమవారం ఉదయమే విద్యార్థులను కలుసుకునేందుకు వచ్చారు. ఆ సమయంలో హాస్టల్స్ లో ఆసక్తికరమైన సంఘటనలు చూసి ఆశ్చర్యానికి లోనైన అధికారులు గతంలో నేరుగా మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, వార్డు సభ్యులు గొడుగుల బంగారాజులు తీసుకొచ్చారని, హాస్టల్ను ఖాళీ చేయమని కూడా వీసం నానాజీ చెప్పడం జరిగిందని, అయినప్పటికీ పరిస్థితుల రీత్యా సరిచేస్తారనుకుంటే పట్టించుకోకుండా గాలికి వదిలేసినట్టు వదిలేస్తే ఎలా అని పూర్తిగా పర్యవేక్షణ లోపమని ఎండివో, ఎంఇవోలు అసహనం వ్యక్తం చేశారు. అనంతరం వార్డెన్ను మాట్లాడిన వారు విద్యార్థులతో చర్చించగా పరిసరాలు బాగోలేవని, విద్యార్థులు గదుల సక్రమంగా లేని విషయాన్ని ముందుగా గుర్తించారు. మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని, వండిన వంట కూడా రుచిగా లేదని, మంచినీటి సదుపాయం లేదని ఇలా పలు విషయాలు వారి దృష్టికి తీసుకురాగా స్పందించిన వారు వార్డెన్ తీరుపైన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సి, బీసీ హాస్టల్స్కు ఒక్కరే వార్డెన్ ఉండడం, ఎక్కువగా రెండు చోట్ల విద్యార్థులు తక్కువగా ఉండడంతో ఎక్కడో దగ్గర సర్దుబాటు చేసేటట్లు వార్డెన్తో ఎండివో, ఎంఇవోలు చర్చించారు. విద్యార్థులకు సక్రమంగా లేకపోతే తల్లిదండ్రులను పిలిపించి ఇండ్లకు పంపిస్తామని, జాగ్రత్తగా చదువుకోవాలని సూచించారు. అనంతరం హాస్టల్ రికార్డులను పరిశీలించారు. ఎండివో సీతారామరాజు జిల్లా బీసీ అధికారులకు తెలియజేస్తానని, బాధ్యతగా లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.



## విద్యార్థులతో భోజనం చేసి ఎండివో, ఎంఇవో ఎండిఎం పట్ల సంతృప్తి

నక్కపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



సక్షేమ హాస్టల్స్ తనిఖీల్లో భాగంగా సోమవారం ఎండివో , ఎంఇవోలు మండల కేంద్రంలోని ఏపిరెసిడెన్షియల్ పాఠశాల, ఎస్సీ కాలనీలో ఉన్న ఎలిమెంటరీ పాఠశాలను పరిశీలించారు. ఆ మేరకు ఏపీరెసిడెన్షియల్లో భోజనాన్ని పరిశీలించామని విద్యార్థినులతో కలిసి ఎండివో దెందుకూరి సీతారామరాజు, ఎంఇవో డివిడి ప్రసాదులు భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. మెనూ ప్రకారం పెట్టాలని, ఎక్కడా రాజీ పడవద్దని ప్రిన్సిపాల్కు సూచించారు. ముందుగా నక్కపల్లి ఎస్సీ కాలనీలో మధ్యాహ్నం భోజనాన్ని విద్యార్థులతో కలిసి చేసిన మండల స్థాయి అధికారులు హెచ్ఎం ప్రగడ శివాజీని, మధ్యాహ్న భోజన నిర్వాహకులను అభినందించారు. రుచికరంగా వండి పెట్టినప్పుడు ఎటువంటి ఆరోపణలు రావని, బాధ్యతగా ఎండిఎం విషయంలో ఉండాలని సూచించారు. రెసిడెన్షియల్ ప్రిన్సిపాల్ను ఎండివో, విషయంలో ఉండాలని సూచించారు. రెసిడెన్షియల్ ప్రిన్సిపాల్ను ఎండివో, ఎంఇవో అభినందించారు. నిరంతర పర్యవేక్షణ ఉంటాదని సీతారామరాజు తెలిపారు.



## ఇళ్ళస్థలాల ఆక్రమణలపై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు

నక్కపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



ఇళ్ళస్థలాల ఆక్రమణలపై నక్కపల్లి మండలం చినతీనార్లకు చెందిన ఆంధ్ర మత్స్యకార జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు కంబాల అమ్మోరియా సోమవారం జిల్లా కలెక్టర్కు ఇచ్చిన ఫిర్యాదు పత్రం ద్వారా సమస్య తెలియజేశారు. మండలంలో చినతీనార్ల గ్రామంలో సర్వేనెంబర్ 145లో 8.82 సెంట్లు శ్మశానభూమి ఉందని అందులో మాపూర్వీకులు కంబాల రాజన్న శ్మశానంనకు వాడుకొనేందుకు ఒకచెరువు కూడా తవ్వించినట్టు తెలిపారు. ఆచెరువు ఈ మధ్య సుమారు 4 నెలల క్రిందట గ్రామసర్పంచ్ అధికారులు అనుమతులు లేకుండా జేసీబీతో కప్పేసారు. ఆభూమి ఇళ్ళస్థలాలకు వద్దని అది శ్మశానం భూమని వేరే ఎక్కడైనా ఇళ్ళస్థలాలు ఇవ్వడని రాష్ట్రహైకోర్టుకు గ్రామస్థులు వెళ్ళగా అప్పుడు ఉమ్మడి జిల్లాకలెక్టర్ 8.92 సెంట్లు భూమిలో నుండి య3.50సెంట్లు మాత్రమే జగనన్న ఇళ్ళస్థలాలకు ఇవ్వమని నోట్పై చేసి కలెక్టర్ రాష్ట్రహైకోర్టుకు ఇవ్వగా కోర్టువారు 3.50 సెంట్లు భూమిమాత్రమే ఇవ్వగా అదిదాటి చాలామంది వారు వారు ఇష్టంవచ్చిన అనర్హులకు ఇళ్ళస్థలాలు ఇచ్చారు. ఆఇళ్ళస్థలాలు లబ్ధిదారులు స్థలం వద్ద పెట్టి విచారణ చెయ్యమని అలాగే చెరువు ఎవరి అనుమతులతో కప్పారని ఎంతభూమి ఇళ్ళస్థలాలకు ఇచ్చారో ఇంకా ఎంతభూమి శ్మశానంనకు ఉంచారో అన్న వాటిపై ఎంక్వయిరీ చేయమన్నామని ఈ విషయం జిల్లాఅధికారులు అలాగే మండల అధికారులకు ఫిర్యాదులు చేసినా నేటికీ చర్యలు తీసుకోలేదన్నారు. ఈ స్థలంలో రాజకీయం చేయడంతో అనర్హులకు ఇళ్ళస్థలాలు వచ్చినట్లు చెప్పారు. వాళ్ళు ఇళ్ళుకడితే అప్పుడు వాస్తవాలు బయటపడతాయన్నారు. శ్మశానం అన్న భయంతో వారు కట్టకుండా గ్రామంలో ఉన్న పేదలను ఇప్పుడు వెంటనే ఇళ్ళు కట్టకపోతే మీపేర్లు తొలగిస్థామని బెదిరిస్తున్నట్టు తెలిపారు. ఈ విషయంపై ప్రశ్నిస్తే ఎమ్మెల్యే వారికి రాజకీయంగా వత్తాసు పలుకుతున్నారని అధికారులను అడిగితే వాళ్ళనుంచి కూడా స్పందన లేదన్నారు. జగన్మోహన్రెడ్డి కలలు గన్న గ్రామస్వరాజ్యం తీసుకువచ్చి కులాలకు మతాలకు పార్టీలకు సంభంధం లేకుండా అన్నిపథకాలు అందాలని అన్నారు. తక్షణం విచారణ జరిపించి చర్యలు తీసుకోవాల్సిందిగా వీరు కలెక్టర్కు ఇచ్చిన ఫిర్యాదు ద్వారా కోరారు.

## విద్యార్థులకు కంటిపరీక్షా శిబిరాలు



నక్కపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా అంధత్వ నివారణ సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ముమ్మురంగా విద్యార్థులకు కంటిపరీక్షా శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా నక్కపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించారు. ఈ సంధర్భంగా సుమారు 691 మంది విద్యార్థులకు పరీక్షలు జరిపి వారిలో దృష్టిలోపం గల 44మందిని గుర్తించివారికి ఉచితంగా కళ్ళజోళ్ళు మంజూరుకొరకు జిల్లా అంధత్వసంఘానికి సిఫార్సు చేసారు. గొడ్డిచెర్ల పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ కిషోర్కుమార్ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆప్తాల్మిక్అధికారి మజ్జిగణపతిరావు విద్యార్థులు అందరికీ కంటిపరీక్షలు జరిపారు. హెచ్ఎం రాణిలలిత, అధ్యాపకులు తోడపువెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్
అక్కయ్యపాలెం బ్రాంచ్, విశాఖపట్నం
అక్కయ్యపాలెం బ్రాంచ్ కొరకు ఆవరణ కావలెను
మా బ్రాంచ్ కార్యాలయము కొరకు విశాఖపట్నం, అక్కయ్యపాలెం ఏరియాలో (ఇప్పటికే నిర్మించబడిన భవనం లేదా నిర్మాణంలో ఉన్నది) సుమారు 1500-2000 చ॥అ॥ల (కార్పెట్ ఏరియా) విస్తీర్ణంతో క్రింద అంతస్తులో సరిపడ (తగినంత) పార్కింగ్ స్థలముతో అద్దెకు కావలెను
ఆసక్తి గల పార్టీలు బ్రాంచ్ మేనేజర్ను సంప్రదించగలరు:
సెల్: 84649 29984, 83091 82578
తేది: 14-02-2023 సం/- అధీకృత అధికారి

## వరద నష్టపరిహారం అవకతవకలపై విచారణ జరిపించాలి : టిడిపి

వి. ఆర్. పురం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



గత ఏడాది జూలై, ఆగస్టు మాసాల్లో సంభవించిన గోదావరి వరదలకు గాను, వరద బాధితులకు ప్రభుత్వం మంజూరు చేసిన వరద నష్టం పరిహారం పంపిణీలో అవకతవకలు జరిగాయని, తక్షణమే దీనిపై విచారణ జరిపించాలని, వి.ఆర్.పురం జడ్‌పిటిసి సభ్యులు వాళ్ళ రంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఈమేరకు తెలుగుదేశం నాయకులు స్థానిక తహశీల్దార్ శ్రీధర్‌కు వినతిపత్రం అందించారు. అనంతరం ఆ పార్టీ నాయకులు విలేకరులతో మాట్లాడారు. గోదావరి వరదలకు సుమారు 8 గ్రామ పంచాయితీల పరిధిలోని గ్రామాలు నీటమునిగి, పంటలు నష్టపోయి, ఆస్తులు కోల్పోయి రహదారులు లేక అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. అలాంటి బాధితులకు వచ్చిన పరిహారంలోను అవకతవకలకు పాల్పడటం సిగ్గుచేటన్నారు. పంటనష్టం, ఆస్తి నష్టపరిహారం చెల్లించకున్నా, ఇల్లు పడిపోయిన, దెబ్బతిన్న బాధితులకైనా పరిహారం చెల్లించాలని వారు కోరారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఆచంట శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బురక కన్నారావు, ఐటిడిపి కన్వీనర్ ముత్యాల సిద్దు, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ కార్యదర్శి బొర్రా నరేష్ కుమార్, నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు బీరక సూర్య ప్రకాష్ రావు, మాజీ సొసైటీ ఛైర్మన్ ముత్యాల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## జన సైనికులు సభ్యత్వ నమోదు చురుగ్గా చేపట్టాలి : సాయికృష్ణ

వి.ఆర్.పురం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



జనసేనా పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ జనసైనికుల భవిషత్‌ను దృష్టిలో ఉంచుకొని, ఆపత్కాల పరిస్థితుల్లో కార్యకర్తలను ఆదుకోవడం కోసం ఈనెల 10 నుంచి 28వ తేదీన వరకు చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జనసైనికులు చురుగ్గా చేపట్టాలని, జనసేన అధ్యక్షులు ములకాల సాయికృష్ణ సోమవారం కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సభ్యత్వం నమోదు చేపించుకునేవారు వి.ఆర్.పురం పార్టీ మండల అధ్యక్షులు సాయికృష్ణ సెల్ :9666358945, ఒడ్డిగూడెం గూటాల సొమ్మరాజు సెల్: 7731929410, పెద్దమట్టపల్లి నూప కల్యాణ్ సెల్: 9989497280లను సంప్రదించాలని సూచించారు. సభ్యత్వ నమోదుకు సంప్రదించేవారు ఆధార్ కార్డ్, పాస్ ఫొటో ఒకటి, నామిని ఆధార్, ఓటర్ ఐడికార్డు, నగదు రూ.500లు, పర్మినెంట్ ఫోన్ నెంబర్ తేవాలన్నారు. కార్యకర్తలు సభ్యత్వం నమోదు కోసం చెల్లిస్తున్న రూ.500కు జనసేనాని మరో రూ.1000 చొప్పున కలిపి ఇన్సురెన్స్ కంపెనీకి చెల్లిస్తున్నారని సాయికృష్ణ చెప్పారు. దీంతో పార్టీ కార్యకర్తలకు ప్రమాద బీమా, ప్రమాదవశాత్తు మరణించిన వారికి రూ.5 లక్షలు, గాయపడిన వారికి రూ.50.వేల చొప్పున చెల్లించబడతాయని సాయికృష్ణ స్పష్టం చేశారు.

## రాష్ట్రస్థాయి సీనియర్ టైక్వాండో పోటీల్లో వుమెన్ ఛాంపియన్‌షిప్‌కు ప్రథమ స్థానం


యలమంచిలి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



రాష్ట్రస్థాయి సీనియర్ టైక్వాండో పోటీల్లో జిల్లా జట్టు ఓవరాల్ చాంపియన్ షిప్ సాధించినట్టు జిల్లా టైక్వాండో కోచ్ నాగిరెడ్డి సత్యనారాయణ తెలిపారు. ఆదివారం కాకినాడ డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ స్టేడియంలో జరిగిన 39వ రాష్ట్రస్థాయి సీనియర్ టైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీల్లో జిల్లా జట్టు ఓవరాల్ ఛాంపియన్ షిప్‌తో పాటు వుమెన్ ఛాంపియన్‌షిప్ ప్రథమ స్థానాన్ని కూడా కైవసం చేసుకున్నట్టు తెలిపారు ఈ పోటీల్లో బాలికల విభాగంలో యు. జయశ్రీ, టీ.శ్వేత, లిఖిత బంగారు పతకాలు, బి భవాని రజిత పథకం, ఆర్.పల్లవి కాంస్య పథకం సాధించగా బాలుర విభాగంలో ఎం.నాగేశ్వరరావు, విజయ్ కుమార్, ఐ.గురు ప్రసాద్ నాయుడు స్వర్ణ పథకాలు జి.విజయ్ జి.మోహన్, బి.శేషు కాంస్య పథకాలు సాధించి ఓవరాల్ ఛాంపియన్ షిప్‌ను దక్కించుకున్నారని తెలిపారు ఈ పోటీల్లో బంగారు పతకాలు సాధించిన విజేతలు మార్చి 24 వ తేదీ నుంచి 26వ తేదీ వరకు తమిళనాడులో చెన్నైలో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్టు తెలిపారు. వీరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహిస్తారని తెలియజేశారు. విజేతలను జిల్లా టైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఈ ములంపాక అచ్చం నాయుడు, న్యూ ఆంధ్రప్రదేశ్ టైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అభినందించారని తెలిపారు.

## ముగిసిన జై మోదకొండమ్మ చిత్రీకరణ

మాడుగుల ఫిబ్రవరి 13 ప్రభాతవార్త





ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం మాడుగుల ప్రాంతం ఇలవేల్పు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి మహిమా నిత్యాలపై గత కొద్ది రోజులుగా నిర్మిస్తున్న జై మోదకొండమ్మ చిత్రం షూటింగ్ సోమవారం సాయంత్రంతో ముగిసింది. మొత్తం ఆరు షెడ్యూల్స్‌లో ఈ చిత్రం పూర్తి చేసినట్టు దర్శక నిర్మాతలు పొలాకి శివ, హిమాలయ క్వాలిటీ స్వీట్స్ కిషోర్, శివాజీ రాజు చెప్పారు. శ్రీ మోదనందన క్రియేషన్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మించారు. చివరి రోజు సోమవారం మాడుగుల అటవీ ప్రాంతంలో ప్రముఖ నటి ప్రేమ మోదకొండమ్మ వేషధారణలో ఆదివాసి గిరిజనులు తమ పల్లెలో సంబరాలు జరుపుకున్న సన్నివేశాన్ని చిత్రీకరించారు. ఈ సందర్భంగా ఒక పాటను కూడా చిత్రీకరించారు. ఈ చిత్రానికి కెమెరామెన్‌గా పార్థు, మేనేజర్‌గా నవీన్, కో ప్రొడ్యూసర్‌గా జంధ్యాల బాలగంగాధరశర్మ వ్యవహరించారు. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ మాట్లాడుతూ జై మోదకొండమ్మ చిత్ర నిర్మాణంలో సహకరించిన మాడుగుల మోదకొండమ్మ ఆలయ కమిటీ వారికి, గ్రామ పెద్దలకు, అధికారులకు, సహకరించిన గ్రామస్తులకు, కోరిన వెంటనే షూటింగ్‌లో పాల్గొన్న స్థానిక నటీనటులకు ప్రతి ఒక్కరికి చిత్ర యూనిట్ ధన్యవాదాలు తెలియజేస్తూ, త్వరలో ఈ చిత్రాన్ని విడుదల చేసేందుకు కృషి చేస్తామని ఎప్పటిలాగే తమ చిత్రాన్ని ఆదరించాలని కోరారు.

## సీతమ్‌లో మెషీన్ లెర్నింగ్ ప్రత్యేక శిక్షణ

మాధవధార, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



సీతమ్ మెకానికల్ విద్యార్థులకు మెషీన్ లెర్నింగ్ అంశంపై ప్రత్యేక శిక్షణ శిబిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రారంభ సభలో ప్రసంగిస్తూ మెకానికల్ ఇంజనీరింగ్‌లో పలు స్థాయిల్లో కృత్రిమ మేధ, కంప్యూటరీకరణ వంటి అంశాలపై గట్టి అవగాహన కలిగి ఉండటం ద్వారా ఉద్యోగావకాశాలు మెరుగ్గా కలుగుతాయని డేటా ప్రో సొల్యూషన్స్ ట్రైనర్ శ్రీతరుణ్ వివరించారు. మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులు డిజైన్ లోనూ, డేటా విశ్లేషణ లోనూ కొత్త పోకడలను ఆకళింపు చేసుకోవాలని సీతమ్ కళాశాల డైరెక్టర్ మజ్జి శశిభూషణరావు పిలుపునిచ్చారు. ఈ సభలో కళాశాల ప్రిన్సిపాల్ డా.డివి రామమూర్తి, విభాగాధ్యక్షులు చలపాక వెంకట లక్ష్మి, మెకానికల్ ఆచార్యులు పాల్గొన్నారు.

## సీతమ్‌లో ఐఐటి ప్రొఫెసర్‌ల ఉపన్యాస పరంపర

మాధవధార, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



గత నాలుగు రోజులుగా సీతమ్ కళాశాలలో జరుగుతున్న ఐఐటి ప్రొఫెసర్‌ల ఉపన్యాస పరంపరలో భాగంగా డా.రంజన్‌కుమార్ బెహరా, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్, ఐఐటి పాట్నా, ప్రసంగిస్తూ నైతికత, మానవీయత, సంతృప్తి, ఆనందం వంటి విషయాలు ఒక దానితో ఒకటి ముడి పడి ఉన్న విషయాలని జీవితంపై సమగ్ర అవగాహన కలిగిన విద్యార్థులు జీవితంలోని ఒడిదుడుకులను ఎదుర్కొని ఆనందమయ జీవితం గడప గలుగుతారని అన్నారు. జీవితంలోఎదురయ్యే పలు సమస్యలకు పరిష్కారాలు సూక్ష్మ మైనప్పటికీ మౌలిక సూత్రాల ద్వారా గమనించ దగ్గవై ఉంటాయని ఆయన సులువైన భాషలో వ్యక్త పరిచారు. ఆనందం మన అనుభవంలోనే నిండి ఉంటుందని దానిని సులువైన సాధన ద్వారా పుణికి పుచ్చుకోవచ్చని కళాశాల డైరెక్టర్ మజ్జి శశిభూషణ రావు పేర్కొన్నారు. ఈ సభలో కళాశాల ప్రిన్సిపాల్ డా.డివి రామమూర్తి, వైస్ ప్రిన్సిపాల్ డా.టి.డి.వి.ఎ.నాయుడు, డీన్ రీసెర్చ్ డా.నరేంద్ర, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డా.వేణుమాధవ రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్టీల్ ప్లాంట్ ప్రమాద క్షతగాత్రులను పరామర్శించిన ఏపీ స్టేట్ కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ మూల వెంకట్రావు

మాధవధార, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ఎస్ఎంఎస్–2లో లిక్విడ్ స్టీల్ పేలి గాయాలపాలై నగరంలో గల సెవెన్ హిల్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న తొమ్మిది మంది కార్మికులను ఏపీ స్టేట్ కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ మూల వెంకట్రావు సోమవారం నేరుగా హాస్పిటల్‌కు వెళ్లి బాధితులను పరామర్శించి వారికి ధైర్యం, భరోసా కల్పిస్తూ అక్కడి వైద్యులతో మాట్లాడి క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. క్షతగాత్రుల కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఏపీ స్టేట్ కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ మూల వెంకట్రావు మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ వంటి సంస్థలో ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయని ఆకస్మాత్తుగా పేలిపోవడంతో ఈ ప్రమాదం చోటు చేసుకోవడం బాధాకరమని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ విషయంపై స్పందించి తక్షణమే మెరుగైన వైద్యం అందించాలని, ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని మూల వెంకట్రావు కోరారు.

## మౌళిక సదుపాయాలు కల్పించాలని వినతి

భీమునిపట్నం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



జీవీఎంసీ 4 వార్డు పరిధిలో నేరెళ్లవలస రాజీవ గృహ కల్ప హౌసింగ్ వాంబో కాలనీలో నివాసముంటు న్న ప్రజలు మౌళిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం భీమిలి జోనల్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి జోనల్ కమిషనర్ కి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా భీమిలి జోనల్ సిపిఎం పార్టీ కార్యదర్శి ఆర్ఎస్ ఎన్.మూర్తి మాట్లాడుతూ వాంబో కాలనీలో మౌళిక సదుపాయాలు రోడ్లు నీరు డ్రైనేజీ సమస్యలతో ఇక్కడ నివాసం ఉంటున్న ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. సిఐటియు నాయకులు రవ్వ నర్సింగ రావు, ఎస్ అప్పలనాయుడు, అన్న బత్తుల నర్సింగరావు, కాలనీ ప్రజలు కృష్ణ మూర్తి పంతులు బాధిత కుటుంబాలు పాల్గొన్నాయి. సమస్యనే తొందర్లోనే పరిష్కారం చేస్తామని జోనల్ కమిషనర్ హామీ ఇచ్చారు.

## గుడివాడలో ఒ.ఆర్.ఒ.పి పెన్షన్‌పై చర్చ చేసిన మాజీ సైనికులు

భీమునిపట్నం, ఫిబ్రవరి,13, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర అఖిలపక్ష సైనికులు అధ్వర్యం లో జరిగిన సమావేశంలో స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.ఎన్ మూర్తి మాట్లాడుతూ ఒ.ఆర్.ఒ.పి–2 విషయంలో మాజీ సైనికులకు పెన్షన్ తక్కువ రావటం అన్యాయమని విశదీకరించారు. ఇక ఉత్తరాంధ్ర నామినేటేడ్ సహాయ కార్యదర్శి సి.పి రెడ్డిలో మాట్లాడుతూ మాజీ సైని కులకు గత 25సం.లు ముందు అలోట్ మెంటైన 5 ఎకరాలు భూములు విషయంలో వారికి సహక రిస్తూ ముందుకు సాగాలన్నారు. ఉత్తరాంధ్ర నామినేటేడ్ చైర్మన్ ఎమ్.టి.ఎన్ రెడ్డి మాట్లాడుతూ సైనికు లు సంక్షేమానికి ఎవరెవరు పాటుపడుచున్న వారితో ముందుకు సాగాలనీ అన్నారు. రాష్ట్ర మాజీ సైనికు లు హక్కులు పోరాట సమితి ఆర్గనైజర్ సెక్రటరీ చిల్ల వెంకటరెడ్డి మాట్లాడుతూ సంక్షేమాలు విషయంలో నిరసన ప్రదర్శనకై ఛలో ఢిల్లీ కార్యక్రమాలకు ఉత్తరాంధ్రలో ఉన్న జిల్లా సంఘాలు, మండల సంఘాలు, గ్రామ సంఘాలు తదితర అధ్యక్ష కార్యదర్శులు పాల్గొనలనీ పిలుపునివ్వటం జరిగింది. ఉత్తరాంధ్ర నామినేటేడ్ అడ్వైజర్ ఎస్.ఎమ్‌బాబు, సహాయ కార్యదర్శులు జి సూరిబాబు, అనంతరావు, కొసన నరసింహ, జీరు సూర్య ప్రకాష్, దుంప రాము, చిల్ల కనకరాజు, బి.తోగులు రెడ్డి, పాండ్రంగి నాగరాజు, కె.రమణ, రిక్క దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సరోజినీ నాయుడు జయంతి

భీమునిపట్నం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



ఒకటవ వార్డు జివిఎంసి ప్రాథమిక పాఠశాల, బంగ్లా మెట్ట ప్రధానోపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో భారత కోకిల (నైటింగేల్ ఆఫ్ ఇండియా)గా ప్రసిద్ధి చెందిన సరోజినీ నాయుడు జయంతిని ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధురాలు, కవయిత్రి సరోజినీ దేవి 1925 డిసెంబరులో కాన్పూరులో జరిగిన అఖిల భారత జాతీయ కాంగ్రెస్ మహాసభలకి తొలి మహిళా అధ్యక్షురాలిగా, స్వతంత్ర భారతదేశపు తొలి మహిళా గవర్నరుగా కూడా పని చేశారని విద్యార్థులకు తెలియజేశారు. తనే దేశం, దేశమే తనుగా భావించి దేశ సేవ చేసిన అభేద భావాల మూర్తి రాజకీయ, సాంఘిక, సాంస్కృతిక, సాహిత్య రంగాలలో రకరకాలుగా సేవలు చేసి మానవ సేవ చేయదలుచుకున్న వారికి మార్గాలనేకం అని నిరూపించిన మహిమాన్వితురాలని, జీవితమంతా మానవ సేవకు, దేశసేవకూ అంకితం చేసి తన 75యేట 1949 మార్చి 2న లక్నోలో ప్రశాంతంగా కన్ను మూశారని 1930లో జరిగిన ఉప్పు సత్యాగ్రహంలో గాంధీజీతో సరోజినీ నాయుడు పాల్గొన్నారని తెలియజేశారు. సరోజినీ పన్నెండో ఏట మద్రాస్ విశ్వవిద్యాలయం మెట్రిక్యులేషన్ పరీక్షలో ప్రథమురాలిగా నిలిచి పలువురి ప్రశంసలందుకున్నారని, ఈమె 13సం.ల వయసులోనే ది లేడి ఆఫ్ ద లేక్ పేరున 1300 పంక్తుల కవితను ఆరు రోజుల్లో రాసి అందర్నీ ఆశ్చర్యపరిచారని తెలియజేశారు. సరోజినీ దేవి హైదరాబాదులో ఒక బెంగాలీ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించిందని ఈమె తండ్రి అఘోరనాథ్ చటోపాధ్యాయ, తల్లి వరద సుందరి దేవి అని, కులాంతర వివాహాలకు సమాజం చాలా వ్యతిరేకముగా ఉన్న ఆ రోజుల్లో సరోజినిదేవి గోవిందరాజులు నాయుడును బ్రహ్మో వివాహచట్టం (1872) ప్రకారం 1898 డిసెంబర్ 2న మద్రాసులో పెళ్ళి చేసుకున్నారని వీరి వివాహాన్ని కందుకూరి వీరేశలింగం పంతులు జరిపించారని సరోజినీ నాయుడు దంపతులకు నలుగురు పిల్లలు కలిగారని జయసూర్య, పద్మజ, రణధీర, లీలామణి అని విద్యార్థులకు వివరంగా తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరహరశెట్టి రమేష్, బుగత మల్లిక పాల్గొన్నారు.

## స్పందన కార్యక్రమంలో 10 అర్జీలు




భీమునిపట్నం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

జోన్–1, జివిఎంసి జోనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 10 అర్జీలు వచ్చినట్లు భీమిలి జోనల్ కమీషనర్ బి.రాము తెలిపారు. వీటిలో ఇంజనీరింగ్ విభాగానికి చెందినవి 9, ఉద్యానవన విభాగానికి–1 చొప్పున వచ్చినట్లు చెప్పారు. తదుపరి చర్యలకు సంబంధిత శాఖాధిపతులకు పంపడం జరిగిందనీ ఆయన అన్నారు.

## కడప ఎంపి సీటు కోసమే బాబాయ్ హత్య

భీమునిపట్నం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



కడప ఎంపి సీటు కోసమే సిఎం జగన్మోహన్ రెడ్డి బాబాయ్‌ను హత్య చేశారనీ భీమిలి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు అన్నారు. సోమవారం భీమిలి టిడిపి కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగనాసురా, నరకాసుర రక్తచరిత్ర బ్రోచర్ విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2019 ఎలక్షన్‌లో కేవలం ఎంపి సీటు కోసమే తన బాబాయ్‌ను హత్య చేసి గుండెపోటు వచ్చి చనిపోయినట్లు చిత్రీకరించారనీ అన్నారు. అనంతరం విజయసాయిరెడ్డి గుండెపోటుతో మరణించారని విలేకరుల సమావేశంలో చెప్పారనీ అన్నా రు. ఇదే అంశం వివేకానంద రెడ్డి కుమార్తె సునీత సిబిఐకి ఫిర్యాదు చేసిందనీ అన్నారు. ఆ ఎంక్వ యిరీలో అవినాష్ రెడ్డి హత్య చేసినట్లు వెల్లడయిందనీ చెప్పారు. ఇప్పుడు ఆ హత్య నుంచి తప్పించు కోవడానికి ఢిల్లీ వెళ్లి మంతనాలు చేశారనీ అన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలనపై విసుగు చెందిన సొంత చెల్లెలు షర్మిల తెలంగాణలో వేరే పార్టీ పెట్టినట్లు తెలిపారు. అవినాష్ రెడ్డి తనకు ప్రణహాని ఉందనీ భయంతో ఉన్నారనీ చెప్పారు. అంతేకాకుండా కోడికత్తి డ్రామాలాడి టీడీపీ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు తనపై హత్య చేయించినట్లు నాటకాలు ఆడినట్లు తెలిపారు. మరి కోడికత్తితో హత్య చేసిన యువకుడుని ఇంతవరకు అరెస్ట్ చేయలేదనీ అన్నారు. వైకాపా ప్రభుత్వంను ఎవరైనా ప్రశ్నిస్తే వారిని అరెస్ట్ చేయిస్తారనీ అలాంటిదో హత్యా ప్రయత్నం చేసిన యువకునిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. అయితే ఇది కేవలం బాబాయ్ హత్య కేసులో తప్పించుకోవడానికి జగన్మోహన్ రెడ్డి ఆడిన నాటకమనీ ప్రజలు గ్రహించాలనీ అన్నారు. కడప ఎంపి సీటు కోసు హత్య చేసిన జగన్మోహన్ రెడ్డి సి.ఎం పదవి కోసం ఎందరినీ బలి తీసుకుంటారో ప్రజలు గ్రహించాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, రూరల్ నాయకులు రాజు, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు గొల్లంగి ఆనందబాబు, మహిళా నాయకురాలు కురిమిన లీలావతి, విశాఖ పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు బోయి వెంకటరమణ, కార్యదర్శి సోడిపిల్లి నారాయణరావు, విశాఖ పార్లమెంట్ సెక్రటరీ పిట్ట సురేష్, రెండో డివిజన్ అధ్యక్షులు బడిగంట నీలకంఠం, సరగడ అప్పారావు, చిలక నరసింగరావు, చురకల రమణ, మద్దిల వెంకట గురుమూర్తి, మూడు మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో పాదయాత్ర చేసే హక్కు ఎవరికైనా ఉంది

భీమునిపట్నం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



ప్రజాస్వామ్యంలో పాదయాత్ర చేసే హక్కు ఎవరికైనా ఉందనీ భీమిలి నియోజకవర్గ ఇన్‌చార్జి కోరాడ రాజబాబు అన్నారు. సోమవారం విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ యువనేత, మాజీ మంత్రి నారా లోకేష్ నారా లోకేష్ 400 రోజులకు 4000 కిలో మీటర్ల పాదయాత్ర ప్రారంభం చేసి, 200 కిలోమీటర్లు పూర్తి చేస్తే ఆటంకాలు ఎదురయ్యాయనీ చెప్పారు. పాదయాత్ర చేస్తే అడుగడుగునా ఆటంకాలు కలిపించడంతో జగన్మోహన్ రెడ్డి నీకు భయం దేనికి నీకు 175 సీట్లు గెలుస్తామనీ ధీమా వ్యక్తం చేస్తున్న నీకు ఎందుకు భయం పట్టుకుందనీ చెప్పారు. గతంలో నీవు పాదయాత్ర చేస్తే అప్పుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నీకు ఎంత రక్షణ కల్పించారో గుర్తు లేదా అని ప్రశ్నించారు. అప్పుడు నీకు ఇప్పుడు నీవు చేసినట్లు చేస్తే అప్పుడు నీవు పాదయాత్ర కొనసాగించేవాడివా అని అన్నారు. ఇప్పుడు అడుగడుగునా లోకేష్ పాదయాత్రకు అడ్డుకట్ట వేస్తున్నావనీ చెప్పారు. నీవు పాద యాత్రలో ఇచ్చిన హామీలు నెరవే ర్చకపోవడంతో ప్రజలు నీమీద కోపంతో ఉన్నారనీ, ఇప్పుడు లోకేష్ పాదయాత్రకు అడ్డుకట్ట వేస్తున్నా వనీ చెప్పారు. మహిళలును, వృద్ధులను, రైతులను మోసం చేసావనీ చెప్పారు. లోకేష్ పాదయాత్రను ఆపినా 4000 కిలోమీటర్లు పూర్తి చేసేవరకు పాదయాత్ర చేస్తారనీ చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గంటానూకరాజు, రూరల్ అధ్యక్షుడు డి.ఎ.ఎన్.రాజు, కురిమిన లీలావతి, పిట్టా సురేష్, నర్సింహం, దామోదరం, చిలక నర్సింగరావు, పాసి నర్సింగరావు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అన్నం పరబ్రహ్మ స్వరూపం: కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్‌రావు

ఆనందపురం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



విద్యాగణపతి పూర్వక శ్రీ అయ్యప్పస్వామి సహిత శ్రీ సుబ్రహ్మణ్యస్వామి ఆలయ ధ్వజసంభ దశమ (10వ) వార్షికోత్సవం సందర్భంగా నెహ్రూ యువ జన సంఘం ఆధ్వర్యంలో వలందపేట గ్రామంలో మహానారాయణసేవ అన్నప్రసాద వితరణ ఘనంగా జరిగింది. తెలుగుదేశం పార్టీ నాయకులు వేములవలస ఉపసర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్‌రావు మీడియాతో మాట్లాడుతూ అన్నదానం అనేది రెండు పదాలతో రూపొందించబడింది. అన్నం అంటే ఆహారం, దానం అంటే ఇవ్వడం లేదా దానం చేయడం అన్నదానాన్ని వివిధ రకాల దానంలో మహాదానం అంటారు. ప్రతి జీవికి ప్రశాంతమైన జీవితాన్ని గడపడానికి కొన్ని ప్రాథమిక అంశాలు అవసరం. బట్టలు, ఆశ్రయం వంటి అంశాలు జీవన నాణ్యతను ప్రభావితం చేస్తున్నప్పటికీ, ఆహారం లేకపోతే జీవితమే లేదు. అందుకే అన్నం పరబ్రహ్మ స్వరూపం అంటారు. అన్నం లేదా ఆహారం లేకపోతే ఏ ప్రాణి జీవించలేదు. వేములవలస ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా అన్నదానానికి రూ.10వేల విరాళం అందజేశారు.

## గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

### భీమిలి నియోజకవర్గం టాప్-10లో నిలవడంతో అవంతికి ప్రత్యేక అభినందనలు తెలిపిన ముఖ్యమంత్రి

భీమునిపట్నం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

సోమవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంపై 175 మంది శాసనసభ్యులు సమన్వయ కర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వైసిపి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం మూడున్నర ఏళ్ళ పరిపాలనలో సంక్షేమ పథకాలు అన్ని అర్హతలు ఉన్న ప్రతీ గడప కు అందాయా లేదా అనే విషయంపై గడప గడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమంకి శ్రీకారం చుట్టి గడప గడపకు రాష్ట్ర వ్యాప్తంగా శాసనసభ్యులను పంపించగా దీనిని శాసనసభ్యులైన ముత్తం శెట్టి శ్రీనివాసరావు ప్రతిష్టాత్మకంగా తీసుకుని నియోజకవర్గంలో వార్డు గ్రామాల్లో ప్రజలు వద్దకు వెళ్ళి తిరిగి సంక్షేమ పథకాలు అందాయా లేదా అని అడిగి తెలుసుకొని వైసిపి ప్రభుత్వ పాలన ను ప్రజలకు వివరించడం అలాగే తక్షణమే చేయాల్సిన సమస్యలు ను అధికారులతో మాట్లాడి పరిష్కారం చేయడం చేయడం ఇవన్నీ పరిశీలించిన ముఖ్యమంత్రి 175 నియోజకవర్గాలలో భీమిలి నియోజకవర్గం టాప్ 10లో ఉండటంతో శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావుకి జగన్ మోహన్ రెడ్డి అభినందనలు తెలిపారు.

## స్పర్శ కుష్టు వ్యాధిపై ప్రచార కార్యక్రమం

### ర్యాలీ చేసి మానవ మానవహారంగా ప్రచారం

పాడేరు, ఫిబ్రవరి13,ప్రభాతవార్త



పాడేరు మండలం చింతల వీధి ఆరోగ్య ఉప కేంద్రంలో స్పర్శ కుష్టి వ్యాధిపై చింతల వీధి ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి, మానవ హారంగా ఏర్పడి ప్రచార కార్యక్రమం సోమవారం నిర్వహించారు. చింతల వీధి, నడుం వీధి మీదుగా ర్యాలీ చేస్తూ స్పెషల్ ఏమి మచ్చ కుష్టి వ్యాధి కావచ్చు అని పరీక్ష చేయించుకుంటే ఉచితంగా మందులు పొందవచ్చునని పారదోలుదాం నిర్మూలించుదాం అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ అసిస్టెంట్ శెట్టి నాగరాజు, కృష్ణవేణి ప్రజలను అవగాహన కల్పిస్తూ మైక్రో బ్యాక్టీరియా లెప్రే అని క్రిమి వలన కుష్టు వ్యాధి ప్రజలకు వ్యాపిస్తుందని శరీరంలో స్పర్శ లేని మచ్చ రాగి మచ్చలు లావుగా మారి నొప్పి కలిగించే నరాలు, చేతులు కాళ్లు తిమ్మిర్లు కలగడం, నొప్పిగా అనిపించని పుండ్లు, పూర్తిగా మూసుకుని కనురెప్పలు, చెవితమేలు మందంగా మారడం మొదలగు లక్షణాలు శరీరంలో కనిపిస్తే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో వచ్చి పరీక్షలు చేయించుకోవాలని అందులో నిర్ధారణ అవుతే వెంటనే ప్రభుత్వం ఉచితంగా మందులు ఇస్తుందని ఇది నిర్లక్ష్యం చేసుకోవడం వల్ల వ్యాధి ప్రబలి మనిషి ఆరోగ్యం క్షీణించే ప్రమాదం ఉందని ప్రజలు తక్షణమే ఇటువంటి లక్షణాలు కనిపించిన వాళ్ళు ప్రభుత్వ ఆస్పిటల్ వచ్చి పరీక్షలు చేయించుకుని చికిత్స తీసుకోవాలని అవగాహన కల్పించారు. చింతల వీధి ఆశా కార్యకర్తలు, చింతల వీధి పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ తలశిల రఘురాం సతీమణికి ఘన నివాళులు



పాడేరు, ఫిబ్రవరి14,ప్రభాతవార్త

ఎమ్మెల్సీ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ తలశిల రఘురాం సతీమణి కృష్ణకుమారి ఇటీవల మృతి చెందారు. దీంతో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఎమ్మెల్సీ రఘురాం నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించి సంతాప సానుభూతి తెలియజేశారు. అనారోగ్యంతో ఎమ్మెల్సీ రఘురాం భార్య కృష్ణకుమారి మృతి చెందటంతో ఎమ్మెల్సీ రఘురాంను ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్న దొర, పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, నెడ్ క్యాప్ చైర్మన్ కేకే రాజు, పార్వతీపురం ఎమ్మెల్యే అలజంగి జోగారావు, సోమవారం విజయవాడలోని ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి స్వర్గీయ కృష్ణకుమారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

## ఏజెన్సీలో టిబిపై సర్వే నిర్వహిస్తున్న ఐసిఎమ్ఆర్

పాడేరు, ఫిబ్రవరి14,ప్రభాతవార్త



ఇండియన్ కౌన్సిల్ ఫర్ మెడికల్ రీసెర్చ్ (ఐసిఎమ్ ఆర్) గీతం మెడికల్ కాలేజ్ ఆధ్వ ర్యంలో ఏజెన్సీలో టిబిపై సర్వే నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా పాడేరు, హుకుం పేట, జి.మాడుగుల మండలాల్లో ఈ టిబి సర్వేను నిర్వహిస్తున్నారు. సోమవారం పాడేరు మండలం కాండమామిడీ గ్రామంలో ఈ బృందం సర్వే నిర్వహించారు. జిల్లా టిబి లెప్రర్సి అండ్ ఎయిడ్స్ కంట్రోల్ ఆఫీసర్ డాక్టర్ టి.విశ్వేశ్వర నాయుడు, డిఐజి డాక్టర్ ప్రభావతి, మినుములురు సర్పంచ్ లంకెలు చిట్టమ్మ, మినుములురు పిహెచ్‌సి డా.ప్రవీణ్ కుమార్, గీతం మెడికల్ సైన్స్ కాలేజీ నుంచి డా.వి.ఎస్.శ్రీవిద్య, డా.పార్తిబన్, డా.ప్రత్యూష, డా.లోకేష్ అనిల్, సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల గైర్హాజరీపై చర్యలు చేపట్టండి

### రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్

పాడేరు, ఫిబ్రవరి 13,ప్రభాతవార్త



అల్లూరి జిల్లాలో పిల్లలకు విద్యా బుద్ధులు నేర్పి వారిని జాతికి అంకితం చేయాల్సిన ఉపాధ్యాయులే విధులకు డుమ్మా కొడుతూ స్వంత పనులు చక్కపెట్టుకుంటున్నట్టు ఆధారాలతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్‌కు కోకొల్లలుగా ఫిర్యాదులు అందుతున్నాయని ఇటువంటి వారిని చూస్తూ ఉపేక్షించేది లేదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం, కుమారి ఆదిలక్ష్మి త్రిపర్ణ అన్నారు. సోమవారం జిల్లా విద్యా శాఖాధికా రులతో పాడేరు కాఫీ హౌస్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో సభ్యులు సీతారాం మాట్లాడుతూ డ్రాప్ ఔట్లు జిల్లాలో ఎంతమంది ఉన్నారు, గుర్తించిన రికార్డులపై ఆరా తీశారు. వారిని చేర్పించిన పాఠశాలల వివరాలు, వారిని పర్యవేక్షిస్తున్న అధికారులు గురించి అడిగి తెలుసుకున్నారు. డుమ్మా కొడుతూ విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్న ఉపాధ్యాయుల వివరాలను రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్‌కు త్వరితగతిన నివేదిక సమర్పించాలని ఆయా మండల విద్యాశాఖ అధికారులుకు ఆదేశాలు జారీచేశారు.

## బాలలకు మత్తు పదార్ధాలను సరఫరా చేస్తున్న వారిపై కఠిన చర్యలు

అల్లూరి సీతారామ రాజు జిల్లాలోని అన్ని శాఖల సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ బాలలను మత్తు పదార్థాలు, వ్యసనాలకు గురిచేస్తున్న వారిపై కఠిన చర్యలు చేపట్టేలా ప్రణాళికా యుతంగా వ్యవహరించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు డా.గొండు సీతారాం, కుమారి ఆదిలక్ష్మి త్రిపర్ణలు ఆదేశాలు జారీ చేశారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా కమిషన్ సభ్యులు సోమవారం పాడేరులో పర్యటించారు. గిరిజన సంక్షేమ శాఖ, పోలీసు శాఖ, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ, ఎక్సైజ్ శాఖ, డ్రగ్ కంట్రోల్, జిల్లా విద్యాశాఖాధికారి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, స్త్రీ శిశు సంక్షేమ, తదితర శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కాఫీ హౌస్ లో నిర్వహించిన ఈ సమీక్షలో సభ్యులు సీతారాం మాట్లాడుతూ, బాలల, విద్యార్థుల జీవితాలను చిద్రం చేస్తున్న మత్తు పదార్థాలు, బాలల అక్రమ రవాణా వ్యవహారాలపై రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ డేగ కళ్ళతో పర్యవేక్షణ జరుపుతోందన్నారు. వీటికి దూరంగా ఉంచుతూ వారి బంగారు భవితకు ఎటువంటి చర్యలు తీసుకుంటే వాటిని విడనాడి పయనిస్తారో ఆయా అంశాలను ప్రభుత్వానికి, జిల్లా ఉన్నతాధికారులకు ఆదేశాలు, సూచనలు రూపంలో అందిస్తున్నామని అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో పిల్లలతో, విద్యార్థులతో గంజాయి, ఇతర మత్తు పదార్థాలు సరఫరా చేయిస్తున్న వారిని అరెస్టులు చేయడమే కాకుండా వారికి కఠిన శిక్షలు పడేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు, ప్రభుత్వ పూర్తి సహాయ సహకారాలతో బాలలు మత్తు పదార్థాలు, అక్రమ బాలల రవాణా రహిత రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్‌ను తీర్చిదిద్దేందుకు సమాయత్త మవుతున్నామని అన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కలసి పనిచేసి చక్కని ఫలితాలు రాబట్టాల్సిందేనని అన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులు, సిబ్బంది జాబితాను సేకరించి వారిపైన క్రమ శిక్షణ చర్యలకు ఆదేశాలు ఇవ్వనున్నామని పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యురాలు ఎం.రజనీ, ఐసిడిఎస్, పిడి ఎన్.సూర్యలక్ష్మి, సిడిపిఓలు, జిల్లా విద్యా శాఖాధికారి డా.పి రమేష్, గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ ఐ.కొండలరావు, అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఎల్.రజని, పిఒడిటిటి డా.భారతి, చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జిల్లా కన్వీనర్ లవకుశ ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శిఖరంపై శివయ్యా

## - ఇక నిత్యం నీకు పూజలేనయ్యా

మోతుగూడెం ఫిబ్రవరి, 13 ప్రభాతవార్త

ఎవరో ఒకరు ఎపుడో అపుడు నడవరా ముందుగా అటో ఇటో ఎటో వైపు అనే భావానికి స్ఫూర్తిగా వారిద్దరు మొదటి అడుగులు వేశారు. దశాబ్దాల కాలంగా ఏవరు పట్టించుకోకుండా వదిలివేయడంతో పొల్లూరు వాల్‌హౌస్ కొండపై ఆ శివాలయం మందిరం పాడుబడ్డాది. అందులో వున్న శివలింగానికి దూపదీప నైవేద్యాలు లేక వెలవెల బోయింది. బండరాయిగా మిగిలివున్న ఆ శివలింగానికి చిరాయువుగా పూజించబడెలా వారిరువురు సంకల్పానికి శివాలయం నిర్మాణం పూర్తి కావడంతో వారి కల నెరవేరింది. పోల్లూరు శివాలయం అర్చకుడు కుమారాస్వామి శర్మతో వేదమంత్రోచ్చారణలతో హోమాది ద్రవ్యాలతో పూజా కార్యక్రమాలను నిర్వహించి అటకేశ్వరునికి ప్రాణఃప్రతిష్ఠ చేయించారు. వివరాల్లో కెళితే 1966లో పోల్లురు జలవిద్యుత్ ప్రాజెక్టు నిర్మాణ సమయంలో వాల్‌హౌస్ వద్ద పైపులైన్ నిర్మాణం కొరకు పర్వత శిఖరంపై నాలుగు కిలోమీటర్ల పొడవున పొరుబాయి రిజర్వాయర్‌కు అండర్ గ్రౌండ్ టన్నల్ చేసే పనులను ప్రారంభించవలసి వచ్చింది. ఏ పనులైనా దిగ్విజయంగా పూర్తికావాలంటే భగవంతుని ఆశీస్సులు కరుణా కటాక్షాలు ఉండాలి కధ! ఆ నమ్మకంతోనే ఆనాడు ఆ కంపెనీ ఆధ్వర్యంలో ఆ మహాఅరణ్యంలో శివాలయం మందిరానికి శ్రీకారం చుట్టారు సుమారు 55 సంవత్సరాల క్రితం దూపదీప నైవేద్యాలతో పూజించబడిన ఆ చిన్న మందిరంలోని శివలింగానికి పూజకార్యక్రమాలు చేస్తే తప్ప భారీ యంత్ర పరికరాలతో పవర్ హౌస్ వాల్‌హౌస్ పనులు ప్రారంభించేవారు కాదటా! ఆనాటి కాంట్రాక్టు పనులు చేపట్టిన హిందుస్థాన్ లివర్ లిమిటెడ్ కంపెనీ వారు. 1976 తరువాత ప్రాజెక్టు నిర్మాణ పనులు పూర్తికావడంతో వారంతా తిరిగి వెళ్లిపోయారు. నాటి నుంచి నేటి వరకు ఏదో పండగకో పబ్బానికో ఏదో మొక్కుబడిగా కొందరు పూజలు చేసే వారంతే కొండ గుట్టలపై భారీ వృక్షాల అరణ్యం మధ్య అటకేశ్వరుడుగా కొలువైవున్నడు. ఆ ముక్కంటికి ఏ.పి.జెన్కోలలో పనిచేయుచున్న ఉద్యోగులు మూడు లక్షల రూపాయల వరకు విరాళాలు సేకరించారు. ఆ నగదుతో పాడుబడిన మందిరనకు మరమ్మత్తులు చేయించి ఆలయంగా రూపురేఖలు మార్చేశారు. నేడు భక్తుల రాక పెరిగింది. కొద్దిరోజుల్లో మహాశివరాత్రి పర్వదినాన్ని అక్కడ ఘనంగా నిర్వహించ తలపెట్టారు. మోతుగూడెం పొల్లురు తదితర గ్రామాల భక్తులు శివరాత్రి పర్వదినాలలో ఎవరికివారే స్వయంగా వచ్చి అరణ్య సంచరకుడై కొలువైవున్న అటకేశ్వరస్వామికి భక్తిపారవస్యంతో స్వయంగా వారే పూజా అభిషేకాలు కూడా చేసుకునేలా అవకాశాన్ని కల్పించారు. ఈ ఆలయ పునఃప్రతిష్ఠకు నాంది పలికిన వారే జాజుల రత్నకర్, రమాదేవి దంపతులు (మోతుగూడెం), ఉప్పల సన్యాసమ్మా తనయుడు ఉప్పల గోవిందరాజులు (పొల్లూరు) సివిల్ విభాగంలో విదినిర్వహణ కొనసాగుతున్న వీరు ప్రభాతవార్తకు తెలిపారు. ఈ సందర్భంగా సి.ఇ బి.శ్రీధర్ బాలకృష్ణ డిఇ సివిల్ ఈఇ బాబురావు పలువురు ఇంజనీర్లు కార్మికులు గ్రామస్తులు వీరిని అభినందించారు.

# పనులు పురోగతిలో జరుగుతున్నాయని ఎంతకాలం చెబుతారు

## జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

పనులు పురోగతిలో ఉన్నాయి.. పనులు జరుగుతున్నాయని ఎంతకాలం చెబుతారు.. తాగునీటి పథకాల నిర్మాణాలు జాప్యం చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ హెచ్చరించారు. పాడేరు డివిజన్ పరిధిలో జరుగుతున్న తాగునీటి పథకాల నిర్మాణాలపై గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇంజనీరింగ్ అధికారులతో సోమవారం ఆయన కార్యాలయంలో మండలాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రావిటీ పథకాలు, బోరుబావులు నిర్మాణం, పైపులైన్లు పురోగతి, బిల్లు వెబ్‌సైట్‌లో నమోదు, వేసవి కార్యచరణ ప్రణాళికలపై ఆరా తీశారు. టెండరు సొంతం చేసుకున్న కొంటాక్టర్లకు పనులు అప్పగించిన తరువాత నిర్మాణపు పనులు చేపట్టక పోతే రాత పూర్వకంగా నోటీస్ జారీ చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పనులు సకాలంలో పూర్తి చేయలేదని అనంతగిరి మండలం డి.ఇ. దుంబ్రిగుడ ఎఇలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా ప్రణాళికాబద్ధంగా పనులు పూర్తి చేయాలని సూచించారు. మార్చి 10వతేదీలో పనులు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు లక్ష్యాలను నిర్దేశించారు. నిర్మాణలు పూర్తి చేసిన పనులకు బిల్లులు ఆన్‌లైన్‌లో నమోదు చేసి చెల్లింపులు జరిగే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో 11 మండలాల డిఇఇలు, ఎఇలు తదితరులు పాల్గొన్నారు.

# జీలుగు కల్లు తాగి మృతిచెందిన కేసును ఛేదించిన పోలీసులు

## కుటుంబ కలహాలతో జీలుగు కల్లులో విషం కలిపిన వ్యక్తి అరెస్టు -మారుమూల గ్రామంలో సంఘటన జరిగినప్పటికీ కేసును ఛాలెంజ్‌గా తీసుకొని ముద్దాయిని పట్టుకున్న సిఐ అశోక్ కుమార్, ఎస్ఐ రామకృష్ణను అభినందించిన ఏఎస్పీ ప్రతాప్ శివ కిషోర్

గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



గూడెం కొత్తవీధి మండలం, సీలేరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఆకులూరు గ్రామానికి చెందిన పాంగి రామదాసు అను అతని ఇంటికి ఒరిస్సా నుండి బంధువులు వచ్చారని వారికి మర్యాద చెయ్యాలనే ఉద్దేశంతో ఈనెల 6న అదే గ్రామానికి చెందిన మఠం సహదేవ్ అను అతని వద్ద 10 లీటర్ల కల్లుకొని ఇంటికి తెచ్చి ఆ కల్లును పాంగి రామదాసు, అతని కుమారుడైన లోవరాజు, వచ్చిన బంధువులు కొర్ర డాలిమ, కొర్ర బొందులతో కలిసి రామదాసు ఇంట్లో సేవించారు. కల్లు తాగిన కొద్దిసేపటికి నలుగురికి వాంతులు, విరోచనాలు అవడంతో అక్కడ నుండి రామదాసు భార్య, గ్రామస్తులు సప్పర్ల గవర్నమెంట్ హాస్పిటల్‌కి అంబులెన్స్ తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం చింతపల్లి హాస్పిటల్‌కి పంపించారు. చింతపల్లి హాస్పిటల్‌లో ట్రీట్మెంట్ పొందుతూ ఈనెల 7న పాంగి లోవరాజు మృతి చెందారు. సదరు మృతిపై పాంగి లావరాజు భార్య సుమిత్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీలేరు పోలీస్ స్టేషన్‌లో పైన పేర్కొనబడిన కేసు నమోదు చేయబడింది. ఈ కేసును సీరియస్‌గా పరిగణించి ఎస్పీ ఎస్. సతీష్‌కుమార్ ఆదేశాల మేరకు చింతపల్లి సబ్ డివిజనల్ ఆఫీసర్ కె.ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ ఆధ్వర్యంలో సిఐ జి.కె.వీధి జి.అశోక్ కుమార్, సీలేరు ఎస్ఐ జె. రామకృష్ణ కేసును సవాలుగా తీసుకుని ముమ్మురంగా దర్యాప్తు చేస్తుండగా గతంలో మఠం త్రినాథ్‌రావు సన్/ఆఫ్ దొన్ను, 49 సం.ఎస్టీ పోర్జ, ఆకులూరు గ్రామం, గాలికొండ పంచాయతీ, జి.కె.వీధి మండలం, అల్లూరి సీతారామరాజు జిల్లా, అదే గ్రామానికి చెందిన చిన్నన్న కొడుకు అయిన మఠం సహదేవ్ సన్/ఆఫ్ ఇంద్రతో కలిసి వ్యవసాయం చేస్తూ, జీలుగు చెట్టు కల్లు గీసుకొని వచ్చిన డబ్బులను ఇద్దరం సమానంగా పంచుకొనేవాళ్ళు. అయితే మఠం త్రినాథ్‌రావుకు వయసు అయిపోవడం వల్ల, త్రాగుడుకు అలవాటు పడి సరిగ్గా పని చేయకపోవడంతో, మఠం సహదేవ్ రెండు సంవత్సరాల క్రితం మఠం త్రినాథ్‌రావుతో విభేదించి వారి ఇద్దరి మధ్య భూమి, కల్లు చెట్ల వ్యవసాయం జరిగింది. అప్పటినుండి ఇద్దరి మధ్య గొడవలు జరుగుతున్నాయి. సహదేవ్ వేరు అవ్వడం వల్ల మఠం త్రినాథ్ రావు జీవనం కష్టంగా మారింది. అదే సమయంలో మఠం సహదేవ్ కుటుంబంతో ఆనందంగా జీవిస్తున్నాడు. అది చూడలేక సుమారు రెండు వారాల క్రితం వాలిబాల్ కోర్ట్ దగ్గర మఠం త్రినాథ్‌రావు వ్యవసాయం చేయలేక పోతున్నాను నేను ఎలా బ్రతకాలి ఆ కల్లు చెట్టు అతనికి ఇచ్చేయమని గొడవ పడ్డాడు. ఉన్న చెట్లనే సరిగా పట్టించుకోవట్లేదు ఆ చెట్టును కూడా నీకే ఇచ్చేస్తే నేను ఎలా బతకాలని సహదేవ్ అడిగాడు. అప్పుడు మఠం త్రినాథ్‌రావు ఆ చెట్టుకి కల్లు తీసి ఎలా అమ్ముతావో నేను చూస్తానని హెచ్చరించి మఠం త్రినాథ్‌రావు వెళ్లిపోయాడు. అతడు కల్లు అమ్ముతూ ఎక్కువ డబ్బులు సంపాదిస్తున్నాడని అసూయతో మఠం సహదేవ్ ని చంపేస్తే భూమి కల్లు చెట్లు నాకే చెందుతాయనే ఉద్దేశ్యంతో బాగా ఆలోచించి సహదేవ్ గీస్తున్న కల్లు చెట్టు కుండే బిందెలో ఏజెన్సీ ప్రాంతంలో దొరికే బుగ్గి చెట్టు పిక్కలను పొడి చేసి అందులో కలిపితే కల్లు తీసినప్పుడు సహదేవ్ వాటిని తాగి వాంతులు, విరోచనాలు అయ్యి చనిపోతాడనే ఉద్దేశ్యంతో ఈనెల 5న ఉదయం గ్రామ దేవత పండగ జరిగే సమయంలో అందరూ ఇంటి వద్దనే ఉండడం వలన మఠం త్రినాథ్‌రావు గమనించి సుమారు సమయం మధ్యాహ్నం 3గంటల ప్రాంతంలో కొండపై ఉన్న సహదేవ్ కల్లు చెట్టు వద్దకు వెళ్లి అక్కడ దగ్గరలో ఉన్న 20 బుగ్గి చెట్టు పిక్కలను తీసుకొని వాటిని చెట్టు క్రింద ఉన్న రాయిపై పొడిలా చేసి చెట్టు ఎక్కి కల్లు బిందెలో పొడిని వేసి మరల దిగి, అటూ, ఇటూ కలిపి అక్కడ యధాతధంగా పెట్టి వెళ్లిపోయాడు. ఆ తర్వాత రోజు ఉదయం సహదేవ్ ఆ కల్లును త్రాగకుండా గ్రామంలో ఎగువ వీధికి చెందిన పాంగి రామదాసుకి అమ్మగా ఆ కల్లుని తాగి పాంగి రామదాసు అతని లోవరాజు, ఒరిస్సా నుండి వారి ఇంటికి వచ్చిన ఇద్దరు బంధువులు వాంతులు, విరోచనాలు చేసుకున్నట్లు అక్కడ నుండి అంబులెన్స్‌లో సప్పర్ల ఆసుపత్రికి వెళ్ళగా, అక్కడ నుండి చింతపల్లి ఆసుపత్రికి తీసుకొని వెళ్ళినారు. ఈ నెల 7న ఉదయం చింతపల్లి ఆసుపత్రిలో పాంగి లోవరాజు చనిపోయినట్లు అతని తండ్రి రామదాసును నర్సీపట్నం ఆసుపత్రికి తీసుకొని వెళ్తున్నట్లు తెలిసిందని అప్పటి నుండి ఏ సమయంలో నైనా పోలీసు వారు మఠం త్రినాథ్ రావు పట్టుకొవచ్చునే భయంతో గ్రామంలో లేకుండా తప్పించుకు తిరుగుతున్నాడని సోమవారం ఇంటి దగ్గర ఉన్న డబ్బులు తీసుకొని సప్పర్ల బస్ ఎక్కి ఒడిసా రాష్ట్రంలో ఉన్న మఠం త్రినాథ్‌రావు కూతురు దగ్గరికి పారిపోవాలని నడుముకొని వస్తుండగా ఇంతలో పోలీసులు పట్టుబడ్డాడని తెలిపారు. ఈ కేసుని ఛాలెంజ్‌గా తీసుకొని మారుమూల గ్రామమైన ఆకులూరు గ్రామానికి వెళ్లి కల్లు సాంపిల్లను ఎక్కి ఆధారాలు సేకరించి, అత్యంత చాకచక్యంగా ఆధునిక సాంకేతిక సహాయం లేకపోయినప్పటికీ అత్యంత చాకచక్యంగా నిందుతుడిని గుర్తించి అతడిని అరెస్ట్ చేసిన జి.కె.వీధి జి.అశోక్ కుమార్, సీలేరు ఎస్ఐ జె.రామకృష్ణ, సిబ్బందిని అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ ఎస్.సతీష్‌కుమార్, చింతపల్లి సబ్ డివిజనల్ ఆఫీసర్ కె.ప్రతాప్ శివ కిషోర్ అభినందించారు.

# కర్రి అప్పారావును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చెంగల

నక్కపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

ఇటీవల రోడ్డు ప్రమాదం గురై విశాఖలో చికిత్స పొందుతున్న రమణయ్యపేట మాజీ సర్పంచ్ కర్రి అప్పారావును మాజీ ఎమ్మెల్యే చెంగల వెంకటరావు సోమవారం పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



# అరకులోయలో పోలీస్ పెట్రోలింగ్ మొబైల్ వాహనం సేవలు ప్రారంభం

## వాహనాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ సతీష్ కుమార్



అరకులోయ ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

అరకులోయలో సోమవారం అల్లూరి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ పోలీస్ పెట్రో లింగ్ మొబైల్ వాహనాన్ని ప్రారంభించి, సేవలను అందుబాటులోకి తీసుకువచ్చారు. స్థానికులతో పాటు అరకులోయ అందాలను తిలకించడానికి విచ్చేస్తున్న పర్యాటకులకు, పోలీస్ సేవలను మరింతగా అందించేందుకు గాను పెట్రోలింగ్ మొబైల్ వాహనాన్ని ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో అల్లూరి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ పెట్రోలింగ్ మొబైల్ వాహనాన్ని వాహనాన్ని ప్రారంభించి సేవలను అందుబాటులో తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలను మరింత అందించేందుకుగాను అలాగే అరకులోయ పరిసర ప్రాంతాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు గాను పోలీస్ పెట్రోలింగ్ మొబైల్ వాహనాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. కాగా అరకులోయ మీదుగా జరుగుతున్న అక్రమ గంజాయి రవాణా, దొంగతనాలు తదితర వాటిని పెట్రోలింగ్ మొబైల్ వాహనం ద్వారా అడ్డుకోవచ్చునని చెప్పారు. అంతేకాకుండా మహిళలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, సకాలంలో స్పందించే విధంగా వాహన సేవలు ఉంటాయన్నారు. అరకులోయ అనేది మైదాన ప్రాంతంతో సమానంగా అభివృద్ధి చెందుతుందని, ఈ నేపథ్యంలో ఇక్కడ పెట్రోలింగ్ మొబైల్ వాహన సేవలు ఎంతో అవసరం అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని వాహన సేవలను ప్రారంభించామని ఎస్పీ తెలిపారు. అరకలోయలో పెట్రోలింగ్ మొబైల్ వాహన సేవలు 24/7 అందుబాటులో ఉంటాయని తెలియజేశారు. అరకులోయ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జిడి బాబు, సబ్ ఇన్‌స్పెక్టర్ సంతోష్, పోలీస్ సిబ్బంది, వైసిపి నాయకులు, మోటార్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధం





ఎస్.రాయవరం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

మండలంలోని మేజర్ పంచాయితీ తిమ్మాపురం శివారు కోనవాని పాలెం గ్రామంలో కోర్ని గురువులమ్మకు చెందిన పూరిల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల దగ్ధమైంది. ఈ ఘటనలో పూరిల్లు పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యింది. విషయం తెలుసుకున్న వీఆర్వో నూక రాజు, గ్రామ సర్పంచ్ కర్రి సత్యన్నారాయణ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. అనంతరం బాధితురాలు గురువులమ్మకు 25 కేజీల బియ్యం, కూరగాయలు, కిరాణా సామాగ్రి, చీరలు అందజేసిన సర్పం చ్ కర్రి సత్యనారాయణ అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ సింహా ద్రి యాదవ్, కోన దుర్గబాబు, గోవిందు, సత్తిబాబు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణం -కమనీయం

## సీహెచ్ఎల్ పురంలో భావనా రుషి జాతర.. -తరలి వచ్చిన భక్తులు -ఆకట్టుకుంటున్న విద్యుత్ కాంతులు





నక్కపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

మండలంలోని సీహెచ్ఎల్ పురం గ్రామంలో సోమ వారం పద్మశాలీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భద్రా వతీ సమేత భావనారుషి స్వామి కళ్యాణోత్స వం అంగరంగ వైభవంగా సాగింది. ప్రత్యేకంగా నిర్మించిన కల్యాణవేదికపై స్వామి, అమ్మవారి ఉత్సవమూర్తులను అలంకరించి రాజమహేంద్ర వరానికి చెందిన ఆమంచి ఆంజనేయ గురుస్వామి శాస్త్రోక్తంగా కళ్యాణాన్ని నిర్వహించారు. ఇందుకు సంబంధించి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. అనేక మంది దంపతులచే ఈ కళ్యాణ క్రతువు చేయించారు. అనంతరం గ్రామంలో కోలాట ప్రదర్శన, సన్నాయి వాయిద్యాలతో స్వామివారి ఊరేగింపు జరిగింది. మధ్యాహ్నం సుమారు 3 వేలమంది భక్తులకు అన్న ప్రసాదాలు. పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజమహేంద్రవరం ఆమంచి ఆంజనేయ గురుస్వామిని ఘనంగా సత్కరించారు. ఇందులో సీహెచ్ఎల్ పురం, జానకయ్యపేట గ్రామ పెద్దలు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# లెప్రసి వ్యాధిపై అవగాహన ర్యాలీ

ఎస్.రాయవరం ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



మండలంలోని ఎస్.రాయవరం గ్రామంలో కుష్టు వ్యాధి నివారణపై అవగాహనా ర్యాలీ నిర్వహించినట్లు వైద్యాధికారి ఎస్ఎస్ శక్తిప్రియ తెలిపారు. సోమవారం మండల కేంద్రమైన ఎస్.రాయవరంలో జిల్లా క్షయ నివారణ అధికారి శారదా భాయ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.కే. హేమంత్ ఆదేశాల మేరకు సర్వసిద్ధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డా.ఎస్ఎస్ శక్తిప్రియ పర్యవేక్షణలో ఆరోగ్య విస్తరణాధికారి బివి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఫ్యామిలీ డా.కాన్సెప్ట్ క్లినిక్ క్లస్టర్ సూపర్‌వైజర్ పి.ఎన్.వి.ఎస్.ప్రసాద్ సమక్షంలో జెడ్‌పిహెచ్ స్కూల్ విద్యార్థులతో స్పర్శ కార్యక్రమం ముగింపు పురస్కరించుకొని లెప్రసీ వ్యాధిపై అవగాహనా ర్యాలీని నిర్వహించారు. లెప్రసీ వ్యాధి అనగా చర్మంపై స్పర్శ లేని రాగి రంగు మచ్చ కావచ్చు లెప్రసి మచ్చ చేతి వేళ్ళు, పాదాల్లో నరాల్లో తిమ్మిరు కావచ్చు లెప్రసి కి సంకేతం అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించి తదుపరి మెయిన్‌బజార్ సర్కిల్‌లో విద్యార్థులతో మానవహారం నిర్వహించారు. వ్యాధి లక్షణాలు, ఉచితంగా అరు నెలలపాటు ప్రభుత్వం అందించే చికిత్సపై ఎఫ్.పి.సి క్లస్టర్ పర్యవేక్షకులు పి.ఎన్.వి.ఎస్.ప్రసాద్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం వన్, టు హెల్త్ సెక్రటరీలు పి.శ్రీరాములు, పి.నూకరత్నం వీరితో పాటు ఈ ర్యాలీలో గ్రామ సర్పంచ్ భూపతి అప్పారావు, ఎం.పి.టి.సి, బైపా శ్రీనివాసరావు, పంచాయితీ సెక్రటరీ ఏ.లక్ష్మణ రావు, ఇతర గ్రామ పెద్దలు, సచివాలయం సిబ్బంది, జెడ్.పి.హైస్కూల్ టీచర్‌లు అంగన్వాడి టీచర్స్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పీచు పరిశ్రమలో భారీ అగ్నిప్రమాదం



ఎస్.రాయవరం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

మండలంలోని కొరుప్రోలు గ్రామంలో పీచుపరిశ్రమలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. సోమవారం ఉదయం పదకొండుగంటల సమయంలో శ్రీ వేంకట పద్మావతి శ్రీ వేంకటేశ్వర క్వాయర్ ప్రొడక్ట్ ఇండస్ట్రీలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. విద్యుత్ తీగల నుండి పడిన అగ్గి రవ్వలే ప్రమాదానికి కారణమయ్యాయని కూలీలు తెలిపారు. నక్కపల్లి, యలమంచిలి అగ్నిమాపక శకటాలు మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నిం చాయి. అయినప్పటికీ గాలి వేగంగా వీయడంతో మంటలను అదుపు చేయడం కష్టతరంగా మారింది. గ్రామస్తులు కూలీలు తమవంతు మంటలార్పేందుకు కృషి చేశారు. సుమారు పదిహేను నుండి ఇరవై లక్షల రూపాయల ఆరబెట్టిన పీచు అగ్ని ప్రమాదంలో దగ్ధమైనట్లు యజమాని బిక్కిన శ్రీను తెలిపారు. సుమారు 4గం.ల సమయం పాటు శ్రమించి అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు.

# సీతమ్‌లో ఐఐటి ప్రొఫెసర్‌ల ఉపన్యాస పరంపర

మాధవధార, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త





గత నాలుగు రోజులుగా సీతమ్ కళాశాలలో జరుగుతున్న ఐఐటి ప్రొఫె సర్‌ల ఉపన్యాస పరంపరలో భాగంగా సోమవారం డా.రంజన్ కుమార్ బెహరా, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్, ఐఐటి పాట్నా, ప్రసంగిస్తూ నైతికత, మానవీయత, సంతృప్తి, ఆనందం వంటి విషయాలు ఒక దానితో ఒకటి ముడి పడి ఉన్న విషయాలనీ జీవితంపై సమగ్ర అవగాహన కలిగిన విద్యార్థులు జీవితంలోని ఒడిదుకులను ఎదుర్కొని ఆనందమయ జీవితం గడప గలుగుతారని అన్నారు. జీవితంలోఎదురయ్యే పలు సమస్యలకు పరిష్కారాలు సూక్ష్మమైన మౌళిక సూత్రాల ద్వారా గమనింప దగ్గవై ఉంటాయని ఆయన సులువైన భాషలో వ్యక్త పరిచారు. ఆనందం మన అణువణువులో నిండి ఉంటుందని దానిని మనం సులువైన సాధన ద్వారా పుణికి పుచ్చుకోవచ్చనీ కళాశాల డైరెక్టర్ మజ్జి శశిభూషణ రావుపేర్కొన్నారు. ఈ సభలో కళాశాల ప్రిన్సిపాల్ డా.డివి రామమూర్తి, వైస్ ప్రిన్సిపల్ డా.టి.డి.వి.ఎ. నాయుడు, డీన్ రిసెర్చి డా.నరేంద్ర, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డా.వేణుమాధవ రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విశాఖ సిటీ పోలీస్ స్పందనకు 42 ఫిర్యాదులు

## -స్వయంగా ఫిర్యాదులను పరిశీలించిన సీపీ శ్రీకాంత్



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ కమిషనరేట్ పోలీస్ సమావేశ మందిరంలో పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ స్పందన కార్య క్రమాన్ని నిర్వహించారు. లా అండ్ ఆర్డర్ డిసిపి-1 సుమిత్ సునీల్, డి.సి.పి (క్రైమ్స్) జి. నాగన్న, ఎసిబి ఎడిసిపి గంగాధరం, ఎస్.సి. ఎస్.టి సెల్ ఏసిపి బాపూజీలతో కలిసి అధికారులు, సిఐలు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్పందన కార్యక్రమంలో పాల్గొన్నారు. స్పందనలో కార్యక్రమానికి 42 మంది ఫిర్యాదుదారులు అందజేశారు. సి.పి శ్రీకాంత్ స్వయంగా ఫిర్యాదులను పరిశీలించి ఫిర్యాది దారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొన్నారు. వెంటనే సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. చట్టపరంగా తగిన చర్యలు తీసుకొని పరిష్కరించవలసిందిగా ఆదేశాలిచ్చారు. స్పందనలో ఫిర్యాదుదారులు ఇచ్చిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి, సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

# గీత దాటిన ఖాకీలపై వేటు

## -పద్మనాభం పీఎస్ హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ సస్పెండ్..!

## -అవినీతి ఖాకీల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్న సీపీ శ్రీకాంత్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

క్రమశిక్షణను అతిక్రమించే ఖాకీలపై విశాఖ నగర పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ కఠినంగా వ్యవహరిస్తున్నారు. పలు అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న దువ్వాడ ఎస్సై ఎం.రాధకృష్ణను విఆర్‌కు, పద్మనాభం లా అండ్ ఆర్డర్ హెడ్ కానిస్టేబుల్ టి.కాంతారావు, దువ్వాడ లా అండ్ ఆర్డర్ హెడ్ కానిస్టేబుల్ ఎం.సూరిబాబులతో పాటుగా పెందుర్తి లా అండ్ ఆర్డర్ కానిస్టేబుల్ ఆర్.సంతోష్ కుమారులను ఏఆర్‌కు బదిలీ చేసిన సంగతి తెలిసిందే. తాజాగా అవినీతి ఆరోపణల నేపథ్యంలో పద్మనాభం పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ టి.కాంతారావుతో పాటుగా అదే స్టేషన్ కానిస్టేబుల్ బంగారు నాయుడును పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ సస్పెండ్ చేసినట్టు తెలిసింది. దీంతో విశాఖ నగర పోలీస్ శాఖలో ఉన్న అవినీతి ఖాకీల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.

# పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయాలి : జిల్లా కలెక్టరు

విశాఖపట్నం ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధికి ఉన్న అవకాశాలను పరిశీలించి ప్రతిపాదనలు తయారు చేయాలని జిల్లా కలక్టరు డా.ఎ.మల్లిఖార్జున అధికారులకు సూచించారు. సోమవారం సాయంత్రం జిల్లా కలక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా టూరిజం కౌన్సిల్ సమావేశాన్ని కలక్టరు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సంస్థలు జిల్లాలో పర్యాటక పరంగా దోహదపడే కార్యక్రమాలను జిల్లా కలక్టరుకు వివరించారు. ఇందులో భాగంగా ఎలక్ట్రికల్ బైక్స్ యోయో రైడ్స్, విహాంగ్ ఎడ్వెంచెర్స్ వారి పారా మోటార్ ఫ్లైయింగ్, పారా సైలింగ్ నీటిపైన, రోడ్డు, ఇసుక, పర్వతాలపై రైడ్ చేయగల ఆల్టేరియన్ వెహికల్స్ వివరాలను సంబంధిత సంస్థల అధినేతలు కలక్టరుకు వివరించారు. వీటిని పరిశీలించిన కలక్టరు వాటిని ఎక్కడ ఏర్పాటు గావించాలి, ప్రజలకు, పర్యాటకులకు ఏవిధంగా ఎంటర్‌టైన్‌మెంట్ అందిస్తాయి. బీచ్‌లో పర్యాటకులకు ఎటువంటి ఇబ్బందులు, సమస్యలు తలెత్తకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర అంశాలను చర్చించారు. ఆయా సంస్థల ప్రాజెక్టులను పరిశీలించాలని టూరిజం రీజనల్ డైరెక్టర్‌ను ఆదేశించారు. జిల్లాలో రానున్న రోజులలో గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్, జి-20 సమావేశాల సందర్భంగా దేశ విదేశాలతో పాటు పలు రాష్ట్రాల నుండి పారిశ్రామికవేత్తలు, టూరిస్టులు విశాఖకు వస్తారన్నారు. విశాఖ జిల్లాను సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దడంతోపాటు, పర్యాటకులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేలా టూరిజంను అభివృద్ధి చేయాలన్నారు. జిల్లా జాయింట్ కలక్టరు కె.ఎస్. విశ్వనాధన్, డిసిపి సుమిత్ సునీల్ గర్గ్ పలు సూచనలు గావించారు. ఈ సమావేశంలో ఆర్కియాలజీ, అటవీ శాఖ, జివిఎంసి, పోలీస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎంపీ ఎంవివికి, రాజేంద్రప్రసాద్‌కు దిల్‌వాలా చిత్రా సన్నివేశాలను వివరించిన చిత్ర దర్శకుడు

విశాఖపట్నం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

దిల్‌వాలా చిత్రమునకు సంబందించిన సన్నివేశ వివరములను నటకిరీటి రాజేంప్రసాద్‌కి, విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు ఎంవివి సత్యనారాయణకు చిత్రదర్శకుడు వీరభద్రం చౌదరి వివరించారు. నభిషేక మరియు నరసింహ నిర్మాతలుగా, పలు విజయవంతంమైన చిత్రములు తీసిన ప్రముఖ చిత్ర దర్శకులు వీరభద్రం చౌదరి వారి డైరెక్షన్‌లో నరేష్ అగస్త్య హీరోగా, శ్వేతా ఆవస్త్ ప్రజ్ఞనయిన హీరోయిన్లగా డెక్కన్ డ్రీమ్ వర్ క్స్ ప్రొడక్షన్ నందు నిర్మిస్తూ తెరకెక్కిస్తున్న చిత్రం దిల్‌వాలా ఈ చిత్రంలో విశాఖ పార్లమెంట్ సభ్యులు, ప్రముఖ నిర్మాత ఎంవీవీ సత్యనారాయణ అతిధి పాత్రలో సీనియర్ నటులు నటకిరీటి రాజేంద్రప్రసాద్‌తో కలిసి నటిస్తున్నారు ఈ చిత్రం సంగీత సారధ్య బాధ్యతలు అనూప్ రూబెన్స్ నిర్వహిస్తున్నారని తెలిపారు.

# రాబోయే ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ ప్రభుత్వం రావడం ఖాయం

7వపేజీ తరువాయి

గుర్తు చేశారు. ఉత్తరాంధ్ర 34 నియోజకవర్గాల్లో జాతీయ రహదారుల అనుసంధానం జరిగింది అని పేర్కొన్నారు. స్టీల్‌ప్లాంట్‌లో హెచ్ ఆర్ ఏ, పెన్షన్ పాలసీ అమలు చేశామని అన్నారు. ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఏపీ బీజేపీ ఆంధ్వర్యంలో కేంద్రానికి తమ వాదన వినిపించారు. అని గుర్తు చేశారు. ప్రధాని వాజపేయి హయాంలో రూ. 1400 కోట్ల ఈక్విటి ఇచ్చారు అన్నారు. ప్లాంట్ సామర్థ్యం 20 మిలియన్ మెట్రిక్ టన్నులకు పెరగనున్న నేపథ్యంలో ఉపాధి కూడా పెరుగుతుంది అన్నారు. విశాఖ ఈఎస్ఐ ఆసుప త్రి మంజూరు అయిందని గుర్తు చేశారు. ఐఐఎం, గిరిజన యూనివర్సిటీలకు భూ కేటాయింపుల కోసం కృషి చేశాం అన్నారు. విశాఖకు సీజీహెచ్ఎస్ ఆరోగ్య కేంద్రం రావడంతో ఇక్కడే వైద్య సేవలకు అందుతున్నాయి అని తెలిపారు. కేంద్రం విశాఖను స్మార్ట సిటీగా అభివృద్ధి చేస్తుంది అన్నారు. అల్లూరి 125 జయంతి పురష్కరించుకొని మూడు స్ఫూర్తి కేంద్రాలు అబివృద్ధికి కేంద్రం ప్రణాళికలు ఆమోదించింది అని తెలిపారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి విష్ణుకుమార్‌రాజు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర గురించి మాట్లాడే హక్కు మాధవ్ కి మాత్రమే వుంది అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మాధవ్ ను గెలిపించాలని కోరారు. మీడియా సమావేశంలో బీజేపీ విశాఖ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు ఎం రవీంద్ర, రాష్ట్ర అధికార ప్రతినిధి సుహాసిని ఆనంద్, అనకాపల్లి ఇంచార్జి ప్రకాష్‌రెడ్డి యువ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు సురేంద్రమోహన్, యువమోర్చా జిల్లా అధ్యక్షులు అశోక్‌కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విజయానందరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి దామోదర్, సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి వేడుకలకు ఆలయాలు ముస్తాబు

7వపేజీ తరువాయి

అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయాల్లో నారికేల అభిషేకాలు, రుద్రాభిషేకాలు క్షీరాభిషేకాలు జరుగుతాయని చెప్పారు. 18వ తేదీ రాత్రంతా శివాలయాలు తెరిచే ఉంటాయని పేర్కొన్నారు. ముందు జాగ్రత్తగా ఆలయాల వద్ద గట్టి పోలీస్ బందో బస్తును ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఒకటి రెండు రోజుల్లో ఉత్తరాంధ్ర జిల్లాలోని ఎగ్జిక్యూటివ ఆఫీసర్లతో ఒక సమావేశానికి నిర్వహిస్తామని ఎండలు నేపథ్యంలో ఆలయాల ఆవరణల్లో చలువ పందిళ్లు వేయ్యాలని ఆదేశించామని పేర్కొన్నారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని ఇప్పటికే ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు మేనేజర్లుకు తగు ఆదేశాలు జారీ చేశామని వివరించారు.

# విచారణపై మీనవేషాలెందుకో..!

7వ పేజీ తరువాయి

అవుతున్నాయి. పలు సివిల్ వివాదాల్లో తల దూరు స్తున్నారంటూ పలుమార్లు చీవాల్లు లెక్కిస్తున్నారో అర్థం కావట్లేదని వమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అనకాపల్లి డీఎస్పీ సునీల్‌కి ఉన్నతాధికారలతో ఉన్న సాన్నిహిత్యం రాజకీయ పలుకబడి కారణాలు చేతనే చర్యలకు వెనకాడుతున్నారనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఏదేమైనప్పటికీ ఈ కేసులో ఉన్నతాధికారులు ఒత్తిళ్లకు లొంగి ఈ వ్యవహారాన్ని తోసిపుచ్చుతారు, నిబద్ధతతో విచారణ జరిపిస్తారా అనేది చూడాల్సి ఉంది.

# అద్భుతంగా వంజంగి మేఘాల కొండలు అందాలు

## తన్మయం చెందుతున్న పర్యాటకులు:-వంజంగి హిల్స్..కొత్తపల్లి జలపాతం పర్యాటక ప్రదేశాలకు -పోటెత్తిన వేలాది మంది పర్యాటకులు: పర్యాటకులతో కిటకిటలాడుతున్న వంజంగి మేఘాల కొండలు:

పాడేరు,నవంబర్ 13,ప్రభాతవార్త:

అల్లూరి సీతారామరాజు జిల్లా మన్యం ప్రకృతి అందాలకు పుట్టినిల్లు..ఎక్కడ చూసినా ప్రకృతి ప్రసాధించిన సహాజ అందాలు పచ్చటి కొండలు..లోయలు,,జలపాతాలు.వలిశపూల అందాలు.. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ప్రకృతి సోయగాలు ఇలా అనేక అందాలతో పర్యాటకులను మంత్రముగ్ధుల్ని చేస్తూ మన్యం అందాలు పర్యాటకులనుకట్టిపడేస్తున్నాయి.భారత దేశంలో రెండవ కాశ్మీర్‌గా రెండవ ఊటీగా ఖ్యాతి సంపాదించిన మన్యంలో ఉన్న అందాలు ఎంత వర్ణించినా తక్కువే.ఈ చలికాలంలో సీజన్‌లో అయితే మంచు కురుస్తూ..అలాగే వలిశపూల అందాలు పర్యాటకులను మరింత మంత్రముగ్ధుల్ని చేస్తూ ప్రకృతి అందాలు సోయగాలు కనువిందు చేస్తూ మన్యం అందాలు దర్శనం ఇస్తాయి.చలికాలంలో చింతపల్లి మండలం లమ్మసింగి అందాలతో పాటు ఈ ప్రాంతం జీరో డిగ్రీ ఉష్ణోగ్రత నమోదు అవుతూ పర్యాటకులను వింత అనుభూతిని కలిగిస్తూ ఉండటంతో లమ్మసింగి అందాలను తిలకించడానికి రాష్ట్రనలుమూలల నుంచి పర్యాటకులు వస్తూ వింత అనుభూతిని పొందుతారు.లంబసింగి సమీపంలో పాలసముద్రంలా కొండల మద్య నుంచిమేఘాలు వెళుతూ కనువిందు చేస్తూ ఉంటాయి.దీంతో లమ్మసింగి ప్రాంతానికిపర్యాటక ప్రదేశంలో ఒకటిగా గుర్తింపు వచ్చింది.అక్కడ పర్యాటకులకుఉండటానికి కాటేజీలు సైతం ప్రభుత్వం ఏర్పాటు చేసింది.ఉదయం పూట మాత్రమేచలికాలంలో దర్శనం ఇచ్చే పాలసముద్రంలా ఎంతగానో పర్యాటకులనుఅలరిస్తూ ఉంది.

# చిట్టీల పేరుతో 4 కోట్లకు టోకరా

### – సొమ్ముతో పరారైన వ్యాపారి – టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు



**సాలూరు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** సాలూరు పట్టణంలో ఈ మధ్యన చీట్టీ వ్యాపారస్తులు అలాగే అధిక వడ్డీలు ఆశ చూపి ఫైనాన్స్ వ్యాపారస్తులు ప్రజలను నమ్మించి వారు దగ్గర వసూలు చేసిన సొమ్ముతో పరారైన ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. తరువాత విషయం తెలుసుకున్న భాధితులు లబో దిబో మంటున్నారు. ఇదే కోవకు చెందిన ఘటన వివరాలిలా ఉన్నాయి. పట్టణంలో గొర్లెవీధిలో నివాసముంటున్న ఎం.సోమశేఖర్ అనే కిరాణా వ్యాపారి చాలాకాలంగా చీట్టీలు వ్యాపారం చేస్తున్నాడు. కొద్దిరోజులు కిందట ఊరు నుంచి పరారవడంతో అతని వద్ద చీట్టీలు కట్టిన వారు మోసగించాడని తెలిసుకుని సోమవారం ఉదయం టౌన్ పోలీస్‌స్టేషన్‌కి వెళ్లి ఎస్ఐ పాపారావుకు తమని ఆదుకోవాలని వేడుకున్నారు. ఎస్ఐ వెంటనే స్పందించి రాత పూర్వకంగా ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేసి ఎఫ్ఐఆర్ రాస్తానని బాధితులకు భరోసా ఇ చ్చారు. ఇదిలా ఉండగా చీట్టీలు వ్యాపారి సోమశేఖర్ సుమారు నాలుగు కోట్ల రూపాయలతో పరారై చీట్టీలు కట్టిన వారికి శఠగోపం పెట్టాడని స్థానికులు అనుకుంటున్నారు.

# జొన్నవలసలో పిల్లలకు ఉచిత వైద్య పరీక్షలు



**విజయనగరం రూరల్ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** వెంకట పద్మ ఫౌండేషన్ సౌజన్యంతో సోమవారం విజయనగరం మండలం జొన్నవలసలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. చిన్నపిల్లల సంబంధించిన అన్ని రకాల వ్యాధులకు తనిఖీలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. 152 మంది పిల్లలకు వివిధరకాల పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు.తొలుత శిబిరాన్ని సర్పంచ్ కంది రమాదేవి ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ అప్పారావు, కంది గణపతి తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ జిల్లాల ఆర్చరీ చాంపియన్ షిప్



**పార్వతీపురం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ 66వ ఆర్చరీ (విలువిద్యా) అంతర జిల్లాల అండర్ 14,17 సంవత్సరాల బాలబాలికల విలువిద్యా క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. సోమవారం ఈ పోటీలను జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్, పోలీసు సూపరింటెండెంట్ వి.విద్యాసాగర్ నాయుడు జ్యోతి ప్రజ్వలన, జాతీయ జెండా ఆవిష్కరించి జూనియర్ కళాశాల ప్రాంగణంలో ప్రారంభించారు. పోటీలు 15వ తేదీ వరకు మూడు రోజులు జరగనున్నాయి. ఈ పోటీల్లో రాష్ట్రంలో గల ఉమ్మడి 13 జిల్లాల నుండి బాలురు 250 మంది బాలికలు 250 మంది 15 మంది సాంకేతిక నిపుణులు పాల్గొన్నారు. ఈ విలువిద్యా పోటీలు రిజర్వ్, కాంపౌండ్, ఇండియన్ రౌండ్స్ అను 3 విభాగాల్లో నిర్వహిస్తున్నామని జిల్లా క్రీడల చీఫ్ కోచ్ ఎస్.వెంకటేశ్వరరావు తెలిపారు. జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ క్రీడాకారులు అందరూ ఆత్మస్థైర్యంతో, పట్టుదలతో ఏకాగ్రతతో ఆడాలని అలా ఆడితే పతకాలు,గెలుపు సిద్ధిస్తాయని చెప్పారు. ప్రతి ఒక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని క్రీడాకారులకు ఆయన సూచించారు. జిల్లా నుండి ఖచ్చితంగా అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని మెడల్స్ సాధించి రాష్ట్రానికి, దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాక్షించారు. జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ వి.విద్యాసాగర్ నాయుడు మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని, దేహదారుఢ్యాన్ని పెంపొందిస్తాయన్నారు. మంచిఆరోగ్యం, తెలివితేటలు, మంచి ప్రవర్తన ఒక్క క్రీడల వల్లే సాధ్యం అని అందుకు ప్రతీ విద్యార్థి నచ్చిన క్రీడలలో ఒకదానిని ఎంచుకొని రాణించాలని అన్నారు. మంచి క్రీడా స్ఫూర్తి అలవర్చుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి డా.ఎస్.డి.వి.రమణ, ఆర్చరీ సెక్రటరీ డి.గాంధీ, ప్రతినిధులు జి.భానుమూర్తి. ఎం.మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటిని కల్పించండి : టీడీపీ నేతలు



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** మండలలోని కలెక్టర్ నిశాంత్ కుమార్ కలిసి తోటపల్లి ఎడమ కాలువ మొదటి రెండు బ్రాంచ్‌లు పని పూర్తిగా ప్రారంభించని కారణంగా తక్షణమే కాలువలకు నీటిని విడుదల చేసి త్రాగు, సాగునీరు కల్పించాని టీడీపీ నాయకులు కోరారు. ఈమేరకు సోమవారం జాయింట్ కలెక్టర్ ఆనంద్ స్పందనలో కలిసి వినతిపత్రం అందజేశారు. గరుగుబిల్లి మండలంలో వివిధ గ్రామాల్లో వివిధ గ్రామాల్లో సుమారు 5000 మెట్రిక్ టన్నుల ధాన్యం నెలలో రైతులు కళ్లాల్లోనూ పంట పొలాల్లో అమ్మకానికి సిద్ధంగా ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని వినతిపత్రం ఇవ్వటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అక్కేన మధుసూదన్‌రావు, జిల్లా కార్యదర్శి అంబటి రాంబాబు, పెద్దింటి పూర్ణచంద్రావు, సర్పంచ్ గోవింద నాయుడు, ఎం.నారాయణ స్వామి, చొక్కా దామోదర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా వాహనాలు తనిఖీ



**రామభద్రపురం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** మండల పరిధిలోగల ఆరికతోట గ్రామ జంక్షన్‌లో సోమవారం వాహనాలను ముమ్మరంగా తనిఖీ నిర్వహించినట్లు ఎస్ఐ బి.సురేంద్రనాయుడు తెలిపారు. ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాలు మేరకు ఈ తనిఖీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతీ వాహనాలు నడుపుతున్న యజమానులకు డ్రైవర్లకు తగు హెచ్చరికలు చేశారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని ప్రభుత్వం చేసిన సూచనలు పాటించాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడుపరాదన్నారు. వాహనదారులకు తగు సూచనలు ఇచ్చామన్నారు.

# 2 మందికి ఉచిత కంటి వైద్య సేవలు



**చీపురుపల్లి ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** మానవీయత స్వచ్ఛంద సేవా సంస్థ గోవిందరాజులు ఆధ్వర్యంలో పట్టణం లోని విజయ ఎంటర్ప్రైజెస్ దరి ఉచిత నేత్ర వైద్య శిబిరం సోమవారం నిర్వహించారు. ఓపి 52 మంది కాగా 16 మంది క్యాటరాక్ట్ ఆపరేషన్లకు, కార్నియా ఆపరేషన్లకు ఇద్దరు గుర్తించడమైనది. వారిని పుష్పగిరి కంటి ఆసుపత్రి సహకారంతో ఆపరేషన్లు ఉచితంగా చేసి కావలసిన మందులు కూడా ఇవ్వడం జరుగుతుందని గోవింద రాజులు తెలిపారు. కార్యక్రమంలో వెంకటేశ్వరరావు, మాజీ ఎంపిటిసి రవిరాజు, ఉష, విజయ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పేద పెండ్లికూతురుకు వితరణ



**మక్కువ, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:** వెంకటభైరిపురం గ్రామంలో ఎమ్మెస్సార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సర్పంచ్ శ్రీమతి మరడ.వెంకటరత్నం గారు యడ్ల.గంగులు కుమార్తెలయినటువంటి యడ్ల వెంకటలక్ష్మి కి పెళ్లి కానుకగా పదివేల రూపాయలు, చీర జాకెట్టు, గాజులు, మరియు పసుపు కుంకుమ నిమిత్తం ఇవ్వడం జరిగినది. ఈ పెళ్లి కానుకలను అందుకొని వారి ఆశీస్సులు కూడా తీసుకున్నారు.గత 4 సంవత్సరాలుగా గా జరిగే ఈ పెళ్లి కానుక కార్యక్రమం ఇకముందు కూడా ప్రతీ ఆడపడుచుకు అందుతుందని సర్పంచ్ శ్రీమతి మరడ.వెంకటరత్నం గారు ఈ సందర్భంగా తెలియపరిచారు. వారికి మా ఎమ్మెస్సార్ ఫౌండేషన్ తరపున మరియు మా గ్రామం తరుపున ప్రత్యేక ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్సార్ ఫౌండేషన్ అధ్యక్షులు మరడ.శ్రీనివాసరావు మరియు యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# బొగ్గుల దిబ్బ ఇళ్ల తొలగింపుపై ధర్నా




**విజయనగరం కార్పొరేషన్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** విజయనగరం బొగ్గుదిబ్బలోని 50 ఏళ్ళగా నివాసం ఉంటున్న 117 ఇళ్ల అక్రమ తొలగింపునకు నిరసనగా సీపీఎం నగర కమిటీ కార్యదర్శి రెడ్డి శంకరరావు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అక్రమంగా ఇళ్ల తొలగించిన బాధితులకు తక్షణమే ఇళ్ల నిర్మించాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ ఎ.సూర్యకుమార్‌కి వినతి పత్రం అందజేశారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ ఇళ్లు లేని వారికి గుంకలాంలో ఇళ్లు మంజూరు చేయాలని, అంతవరకు వీరు నివాసం ఉండేందుకు లంకాపట్నంలోని హుదూద్ ఇళ్లల్లో అవకాశం కల్పించాలని నగరపాలక కమీషనర్ శ్రీరాములునాయుడును సూచించారు. ఇచ్చిన మాట ప్రకారం వెంటనే హుదూద్ ఇళ్లు అప్పగించాలని రెడ్డి శంకరరావు డిమాండ్ చేశారు. ప్రభుత్వం, నగరపాలక సంస్థ అధికారులు ఇళ్లను అక్రమంగా తొలగింపు చేయడం దారుణమన్నారు. ఇళ్లు తొలగిస్తామని ఎటువంటి నోటీసులు ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నగర కార్యవర్గ సభ్యులు బి.రమణ, కె.వి.పి.ఎస్ జిల్లా కార్యదర్శి ఆర్.ఆనంద్, అప్పలకొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

# యువగళం యాత్రతో వైసీపీకి ముచ్చెమటలు

### – మాజీ ఎమ్మెల్యే కోళ్ల



**శృంగవరపుకోట, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** టీడీపీ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్‌బాబు నిర్వహిస్తున్న యువగళం పాదయాత్రను చూసి వైసీపీ ప్రభుత్వానికి ముచ్చెమటలు పడుతున్నాయని ఎస్.కోట నియోజకవర్గ టీడీపీపార్టీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. సోమవారం ఎస్ కోటలోని 3,4,5,వార్డుల్లో ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోళ్ల పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్ గా దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టిన ఘనత ఒక్క సీఎం జగన్ కేదక్కిందని ఆమె తెలిపారు. వైసీపీ పాలనలో రాష్ట్రాభివృద్ధి పూర్తి స్థాయిలో పతనమైపోయిందని సంక్షేమం పేరిట రాష్ట్రాన్ని దోచేస్తున్నారని ఆరోపించారు. నిత్యావసర ధరలు, విద్యుత్ చార్జీలు పెరుగుదల వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వంలో రాష్ట్రం అంచెలంచెలుగా అభివృద్ధి పథంలో నడిచిందని అయితే వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయి ప్రజలపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. లోకేష్ బాబు పాదయాత్ర ప్రారంభించి 16 రోజులు 201 కిలోమీటర్ల దూరం సాగించిన సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి బారీ కేక్‌ను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు జీఎస్.నాయుడు,మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, రాష్ట్ర ఐటిడిపి కార్యదర్శి చెక్కా కిరణ్ కుమార్, సీనియర్ నాయకులు మల్లేశ్వరరావు పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అల్బెండ్‌జోల్ మాత్రలు పంపిణీ



**గజపతినగరం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** మండలంలోని వివిధ గ్రామాల్లో గల 44 ఉన్నత, ప్రాథమిక ఉన్నత, ప్రాథమిక పాఠశాలలోని 15,000 మంది విద్యార్థులకు డిఈసి, ఆల్బెండ్ జోల్ మాత్రలు సోమవారం పంపిణీ చేశారు. మరుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కృష్ణారెడ్డి పరవేక్షణలో వైద్య సిబ్బంది మండలంలోని ప్రతి పాఠశాలలో కార్యక్రమం నిర్వహించారు. గజపతినగరం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు డి.గౌరినాయుడు విద్యార్థులకు మాత్రలను వేసి మింగించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై అవగాహన



**బాడంగి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** మండలంలోని గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో రైతులకు ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పిఎండిఎస్ నవ ధాన్యాలపై రైతులకు అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. స్కూల్ టీచర్లు, పిల్లలు, అంగన్వాడీ కార్యకర్తలు, రైతులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ర్యాలీ అనంతరం రైతులు అందరూ ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పిఎండిఎస్, నవధాన్యాలు వేసి భూమిలో జీవవైవిధ్యం పెంచుకోవాలని భూమిలో కార్బన్ శాతం పెంచాల్సిన అవసరంఉంది. రసాయన ఎరువులు, పురుగు మందులు వాడకం ఆపేసి అందరూ రైతులు తక్కువ ఖర్చుతో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో ఆరోగ్యకరమైన పంటలు పండించి ఎక్కువ దిగుబడులు సాధించాలని మాస్టర్ ట్రెయినర్ ఆర్.శ్రీనివాస్ రైతులకు వివరించడం జరిగింది. గ్రామంలో ఉన్న రైతులు అందరూ పిఎండిఎస్ వేసి మన గ్రామంలో ఏ ఒక్క రైతు పురుగుమందులు వాడకుండా ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పంటలు పండించి మన గ్రామాన్ని బయో విలేజ్‌గా చెయాలనిజడ్పీటీసీ రామారావు రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రంలో జడ్పీటీసీ రామారావు, ఏవో శిరీష, ఎంటిఆర్ శ్రీనివాస్. వి.ఏ.ఏ జయలక్ష్మి, యూనిట్ ఇన్‌ఛార్జి వై.ఈశ్వరరావు, ఆర్.రమణ, జి.సన్యాసి నాయుడు, అప్పలనాయుడు, ఐ.సి.ఆర్.పి నారాయణమ్మ, రామలక్ష్మి, గౌరీ ఎం.చైతన్య, జయలక్ష్మి, డి.వెంకటరమణ, కె.ఉమా, హైమా, వై.సత్యనారాయణ, భారతి, భవాని హాజరయ్యారు.

# ఉరి వేసుకుని యువకుడు మృతి



**పాచిపెంట, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** వివాహ విషయంలో మనస్పర్ధలు వచ్చి యువకుడు ఉరిపోసుకుని మృతి చెందినట్లు ఎస్.ఐ మామిడి వెంకటరమణ విలేకరులకు సోమవారం సాయంత్రం తెలిపారు. పోలీసులు వివరాలు ప్రకారము మండలంలో గల పాంచాలి గ్రామానికి చెందిన జి.సోమశేఖర్ (28) యువకుడు పదో తేదీ నుండి కనిపించ లేదని పరిసర ప్రాంతంలో గాలించినప్పటికీ దొరకక పోవడంతో కుటుంబ సభ్యులు కుటుంబాలు ఆందోళన చెందుతున్న సమయంలో మృతదేహం పాంచాలి గ్రామ శివారును ఎయిర్ టవర్ మెయింటెనెన్స్ రూమ్‌లో కనిపించినట్లు పోలీసులకు సమాచారం ఇచ్చారని ఆయన ఈ మేరకు కేసు నమోదు చేసినట్టు ఆయన తెలిపారు.

# హక్కుల పరిరక్షణకు ఉద్యమించడం బాధాకరం




**గరివిడి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను మహిళలు పున: సాధించుకునేందుకు ఉద్యమాలు చేసే దుస్థితి రావడం బాధాకరమని మానవహక్కుల పౌండేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు భోగాపురపు శ్రీదేవి అన్నారు. మానవ హక్కునే మహిళల హక్కులని ఆమె ఉద్ఘాటించారు. హ్యూమన్ రైట్స్ పౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బొడ్డపాటి దాసు పర్యవేక్షణలో గ్రామైక్య సంఘాల సహాయకులతో గరివిడి మానవ హక్కుల పరిరక్షణలో మహిళల పాత్ర అనే అంశంపై అవగాహన సదస్సు జరిగింది. సదస్సులో శ్రీదేవి ఉపన్యసిస్తూ భారత రాజ్యాంగం మహిళలకు కల్పించిన హక్కులు హరించి పోయే పరిస్థితి ఉత్పన్నమవడం విచారకరమన్నారు. హక్కులు కోసం మహిళా లోకం ఉద్యమించే స్థితి ఏర్పడటం బాధాకరమన్నారు. హక్కులు ద్వారా మహిళలు ఉజ్వల భవిష్యత్‌ని ఏర్పచుకునే దిశగా పురోగమించాలని ఆమె కోరారు. మహిళలు వస్త్రధారణ, ఇతర అంశాలపై అనేక సందర్భాల్లో మహిళలను కించపరిచే పరిస్థితులు ఏర్పడటం, అనుచిత వ్యాఖ్యానాలు చేసే స్థితి సమాజంలో కనిపించడం బాధాకరమని హ్యూమన్‌రైట్స్ పౌండేషన్ రీజియన్ అధ్యక్షులు మానాపురపు హరీష్‌కుమార్ మాట్లాడుతూ ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు ప్రశ్నించే హక్కుని హరించే స్థితి, లింగ వివక్షకు దర్పణం పట్టే దయనీయ పరిస్థితులు ఉత్పన్నమవడం బాధాకరమని ఆయన అన్నారు. మహిళలు తమకున్న హక్కులు ద్వారా సమాజంలో ధైర్యంగా పురోగమించాలన్నారు. సదస్సులో జిల్లా అధ్యక్షులు వైరామ్మోహనరావు, ఉపాధ్యక్షులు పోలీసు, చీపురుపల్లి అధ్యక్షుడు బి.సూర్యనారాయణ, వెలుగు ఏపిఎంలు లోపింటి పద్మ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years
మంగళవారం, 14 ఫిబ్రవరి 2023

# కోలగట్లా.. దిగజారుడు మాటలు మానుకో..!



**విజయనగరం (ప్రభాత వార్త) :** కోలగట్ల వీరభద్రస్వామి దిగజారుడు మాటలు మానుకోవాలని టీడీపీ నాయకులు ఐవిపి రాజు, కనకల మురళీమోహన్, ప్రసాదుల ప్రసాద్, గంటా పోలినాయుడు అన్నారు. సోమవారం సాయంత్రం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ లోకేష్‌కి చంద్రబాబుతోనే హాని ఉందంటూ కోలగట్ల చౌకబారు ప్రకటనలు చేయడం సిగ్గుచేటన్నారు. లోకేష్ పాదయాత్రకు వస్తున్న స్పందన చూసి వైకాపా నాయకుల్లో వణుకు మొదలయ్యిందన్నారు. అసహనంతో చౌకబారు విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. సొంత కుటుంబ సభ్యుడి హత్యను రాజకీయం చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. వివేక్ హత్య కేసులో వాస్తవాలను కప్పిపుచ్చడానికే గుండె పోటు అంటూ డ్రామాలాడారన్నారు. సిబిఐ విచారణకు సహకరించి దోషులను శిక్షించడానికి ముఖ్యమంత్రి జగన్ ఎందుకు చొరవ చూపడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాల న్నారు. అశోక్ గజపతిరాజు గురించి మాట్లాడే నైతిక అర్హత కోలగట్లకు లేదన్నారు. విజయనగరం నియోజకవర్గ ప్రజలు ఏడు సార్లు ప్రజాప్రతినిధిగా అశోక్ గజపతిరాజును గెలిపించారని, ప్రజలు ఆయన వెన్నంటే ఉన్నారన్న విషయాన్ని కోలగట్ల గ్రహించాలన్నారు. గత ఎన్నికల్లో కూడా అశోక్ గజపతిరాజుకు విజయనగరం నియోజకవర్గంలో వచ్చిన మెజార్టీ ఆయనపై ప్రజలకున్న నమ్మకానికి నిదర్శనమన్నారు. విజయనగరంలో కాలనీలు కట్టించిన ఘనత అశోక్ గజపతిరాజుదేనన్నారు. అలాగే పట్టణంలో అనేక రోడ్లను విస్తరణ తమ హయాంలోనే జరిగిందన్నారు. మహారాజ ఆసుపత్రి అభివృద్ధి, అర్బన్ హెల్త్ సెంటర్లు అశోక్‌గజపతిరాజు హయాంలో జరిగినవేనన్నారు. విజయనగరం పట్టణ ప్రజలకు త్రాగునీరు అందించిన ఘనత అశోక్ గజపతిరాజు కుటుంబ సభ్యులకే దక్కుతుందన్నారు. అలాగే సంతకాల వంతెన, రైల్వే అండర్, ఫుట్‌ఓవర్ బ్రిడ్జీలు అశోక్ గజపతి రాజు హయాంలోనే జరిగాయన్నారు. అలాగే ఉత్తరాంధ్రాలో హైవే విస్తరణ, గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు అశోక్ గజపతిరాజు కృషి ఫలితంగానే జరుగుతున్నాయన్నారు. రాజమండ్రి నుండి ఏజెన్సీ ప్రాంతా లను కలుపుతూ విజయనగరం కలెక్టర్ ఆఫీస్ వరకు జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులు అశోక్ గజపతిరాజు హయాంలోనే మంజూరయ్యాయన్నారు. చెల్లూరు నుండి గొట్లాం వరకు ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం కూడా ఆయనే మంజూరు చేసారన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే అనేక అభివృద్ధి పనులు అశోక్ గజపతిరాజు మంజూరు చేసినవేనన్నారు. ఒక పనికి రెండు మూడుసార్లు కొబ్బరి కాయలు కొడుతూ షోయింగ్ చేసే కోలగట్ల అభివృద్ధి గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. అశోక్ గజపతిరాజు చేసిన అభివృద్ధి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. కళ్లున్న గుడ్డివాడిలా కోలగట్ల నటిస్తున్నారని ఎద్దేవా చేశారు. భవిష్యత్ తరాల గురించి ఆలోచించి అభివృద్ధి ప్రణాళికలు అందించే అశోక్ గజపతిరాజు గురించి మాట్లాడితే ప్రజలు హర్షించరన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు కర్రోతు నర్సింగరావు, ఆల్తి బంగారుబాబు, మైలపల్లి పైడిరాజు, కోండ్రు శ్రీనివాసరావు, రమేష్, పెంటకోట సత్యనారాయణ, కెంగువ శ్రీను, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# సీఓలు, ఆర్పీలపై విచారణకు ఆదేశం

### – నేడు డిప్యూటీ మేయర్ ప్రత్యేక సమావేశం – వార్తపై స్పందన

**విజయనగరం కార్పొరేషన్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) సీఓలు, ఆర్పీల అక్రమ వసూళ్ళపై విచారణ చేయాలని మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ బి.సుధాకరరావు ఆదేశించినట్లు తెలిసింది. ఈ మేరకు సీటీమిషన్ మేనేజర్ (సీఎంఎం) కె.సన్యాసిరావును సంజాయిషీ కోరినట్లు తెలిసింది. 'మెప్మాలో ఉప్మా లా మేసేస్తున్నారు' అనే శీర్షికతో సోమవారం వార్తలో వచ్చిన వార్తపై పి.డి సుధాకరరావు స్పందించారు. ఈ మేరకు దీనిపై వివరణ ఇవ్వాలని ఆదేశించినట్లు తెలిసింది. ఒకవైపు సీఓలు, మరోవైపు ఆర్పీలు కూడా ఈ వార్తపై ఉలిక్కి పడ్డారు. డ్వాక్రా మహిళల నుంచి వీరు అక్రమంగా మామూళ్లు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు చాలా రోజుల నుంచి వినిపిస్తున్నాయి. అయినప్పటికీ సంబంధిత అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తుండటంతో వీరి ఆగడాలకు అడ్డు అదుపులేకుండా పోతోంది. నాన్‌లోకల్‌కు చెందిన ఇద్దరు సీఓలు పెత్తనం చలాయిస్తున్నారని ఆరోపణలు కూడా ఉన్నాయి. ముఖ్యంగా డిప్యూటీ మేయర్, మెప్మా కమిటీ సభ్యురాలైన కోలగట్ల శ్రావణి కూడా వార్తలో వచ్చిన వార్తపై ఆరా తీసినట్లు తెలిసింది. ఈ మేరకు నగరపాలక సంస్థ కార్యాలయంలో సీఓలు, ఆర్పీలతో మంగళవారం ఒక సమావేశం నిర్వహించనున్నట్లు తెలిసింది.

# సరైన ఆర్థిక వ్యవహారమే మనల్ని కాపాడుతుంది




**విజయనగరం (ప్రభాత వార్త) :** బ్యాంకు వినియోగదారులను అప్రమతం చేయడానికి రిజర్వ్ బ్యాంకు అఫ్ ఇండియా పలు సూచనలు చేసింది. ఇందుకు సంబంధించి ప్రజల్లో అవగాహన పెంచడానికి పోస్టర్లను ముద్రించింది. సరైన ఆర్థిక వ్యవహారమే మిమ్మల్ని కాపాడుతుందనే నినాదంతో ముద్రించిన ఈ పోస్టర్లను స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సూర్య కుమారి, ఎల్.డి.ఎం శ్రీనివాసరావు, బ్యాంకు ఉన్నతాధికారులు ఆవిష్కరించారు. ఇప్పుడు పొదుపు చేయండి, భవిష్యత్తును సురక్షితం చేసుకోండి, పొదుపు చేసే అలవాటే మిమ్మల్ని ఆర్థిక ఇబ్బందుల నుండి కాపాడగలదనే విషయాన్ని ప్రజలు గమనించాలని ముద్రించారు. ఓటిపి, పాస్ వర్డ్ పిన్ లేదా బ్యాంకు ఖాతా వివరాలను ఇతర వ్యక్తిగత వివరాలను ఎవ్వరితోనూ పంచుకోకూడదని పోస్టర్ల ద్వారా చైతన్యం చేయడం జరుగుతుందని ఎల్.డి.ఎం తెలిపారు. ఫోన్‌లో గోప్యమైన సమాచారం అనగా కాంటాక్ట్ మెసేజ్‌లు, లొకేషన్, కెమెరా, గ్యాలరీ వంటి మొదలైన వాటిని ఎవరైనా వాడేందుకు అనుమతించే ముందు జాగ్రత్త వహించాలన్నారు. కష్టపడి సంపాదించిన డబ్బు విలువైనదని, తెలివిగా ఖర్చు చేయాలని, మందుగా బడ్జెట్ చేయు, తర్వాత ఖర్చు చేయు అనే అంశాలను పోస్టర్ నందు పొందుపరచారు.

# 80 లీటర్లు నాటు సారా పట్టుకున్న పోలీసులు



**పాచిపెంట, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పాచి పెంట శివాలయం సమీపంలో అక్రమంగా రవాణా చేస్తున్న సారాను ద్విచక్ర వాహనంతో అక్రమ రవాణా పోలీసులు పట్టుకున్నట్లు ఎస్సై వెంకటరమణ విలేకరులకు తెలిపారు. పోలీసులు వివరాలు ప్రకారము మండల కేంద్రమైన పాచిపెంట గ్రామానికి చెందిన జి దాసు క్యాన్లతో అక్రమంగా తరలిస్తుండగా పోలీసులకు వచ్చి సమాచారం మేరకు పట్టుకుని వారికి కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. మత్తు పదార్థులైన గుట్కా గంజాయి మద్యం తదితర పదార్థాలను క్రియ విక్రయాలు జరిపినట్లయితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## టెండరు ప్రకటన

వ్యవసాయమార్కెట్ కమిటీ, విజయనగరము కార్యాలయమునకు అవసరమైన ప్రింటింగ్, మరియు స్టేషనరీ ఐటెమ్స్ సరఫరాచేయుటకు Shield Tender లు తేది. 14-2-2023 నుండి 18-02-2023 మధ్యాహ్నం 1:00 గం॥ వరకు స్వీకరించబడును. తేది 18-02-2023 సాయంత్రం 04.00 గంటలకు హాజరయిన టెండరు దారుల సమక్షములో Shield Tender లు తెరువబడును. టెండరును రద్దు పరుచటకు గాని లేదా Re-Tender ను పిలుచుటకు గాని కార్యదర్శి వారికి పూర్తి అధికారము కలదని తెలియజేయడమైనది. వివరాల కొరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ, విజయనగరము కార్యాలయము ఆఫీసు పనివేళల యందు సంప్రదించగలరు.

ప్రత్యేక శ్రేణి కార్యదర్శి (పూ.అ.బా)
వ్యవసాయమార్కెట్ కమిటీ,
విజయనగరము

# ప్రభుత్వానికి ప్రతిపక్షమంటే చులకనా : సంధ్యారాణి



**సాలూరు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాదయాత్ర చేస్తే తప్పులేనిది నారా లోకేశ్ పాదయాత్ర చేస్తే ఏదో తప్పు చేసినట్టుగా ప్రభుత్వం అడ్డంకులు సృష్టించడం ఎంతవరకు సమంజసమని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యురాలు జి.సంధ్యారాణి ప్రశ్నించారు. సోమవారం ఆమె నివాసం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో రాజ్యాంగ వ్యవస్థలు కుప్పకూలాయని, జగన్ ప్రభుత్వం అత్యంత అప్రజాస్వామికంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఏపీలో 4 వేల కిలోమీటర్లు నారా లోకేశ్ పాదయాత్రకు శ్రీకారం చుట్టారని, పాదయాత్రను అడ్డుకునేందుకు అధికార పార్టీ అన్ని వ్యవస్థలను దుర్వినియోగం చేస్తోందన్నారు. ఈ నెల 2 తేదీన లోకేశ్ ప్రచార వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారని, 3న బంగారు పాళ్యంలో విద్యుత్ సరఫరాను నిలిపేశారని, 4న మైక్ కట్ చేసారని పర్సనల్ సెక్యూరిటీని బెదిరించారన్నారు. ఈ చర్యలను సుమోటోగా కోర్టులూగాని, కేంద్రం ప్రభుత్వం గాని, గవర్నర్‌గాని వెంటనే జోక్యం చేసుకోవాలని కోరారు. టీడీపీ పట్టణ అధ్యక్షుడు నిమ్మది చిట్టి, బందాపు సతీష్, రమణ తదితరులు పాల్గొన్నారు.

# టార్గెట్ 40 శాతం పూర్తి చేయాలి



**బొబ్బిలి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** మీకిచ్చిన టార్గెట్ 40 శాతం పూర్తి చేయాలని మున్సిపల్ కమీషనర్ ఎస్.శ్రీనివాసరావు తెలిపారు. టిడ్కో 1,2 లేఅవుట్లు నిర్మాణ పనులు తొందరగా చేయించకపోతే మెమోలు జారీ తప్పదన్నారు. సాయంత్రంలోగా ఇళ్ల నిర్మాణం పనులు ప్రోగ్రెస్‌తో కూడిన ఫైల్ చూపాలని హెచ్చరించారు. తదుపరి ఉన్న టార్గెట్ పూర్తి చేయించడానికి మీరు సంసిద్ధంగా ఉండాలన్నారు. సచివాలయ ఉద్యోగులు, హౌసింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

# సౌకర్యాలను వినియోగించుకోవాలి : ప్రిన్సిపాల్



**శృంగవరపుకోట, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** ఎస్.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నున్న సౌకర్యాలను విద్యార్థులు వినియోగించుకోవాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ కేశవరావు తెలిపారు. సోమవారం ప్రిన్సిపాల్ కేశవరావు డిగ్రీ కళాశాలలో నున్న సౌకర్యాలు ఎన్ సీసీ,ఎన్ఎస్ఎస్, డిజిటల్ ,వర్చువల్ క్లాసేస్,డిజిటల్ లైబ్రరీ, జిమ్,జేకేసీ మొదలగు వసతులన్నీ ఉన్నాయని తెలియజేసేందుకు అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులుతో సమావేశం నిర్వహించారు.ప్రతీ ఒక్క విద్యార్థి డిగ్రీ కళాశాలలో చేరాలని మంచి విద్యతో పాటు సౌకర్యాలును వినియోగించుకోవాలని ప్రిన్సిపాల్ కేశవరావు తెలిపారు.ఈకార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నాయుడు, ఉపాధ్యాయులు వీరన్న, శ్రీనువాసరావు,ఎన్ఎస్ఎస్ అధికారి వలీ ఖాన్, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు తమ భవిష్యత్తు పట్ల అప్రమత్తంగా ఉండాలి



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** విద్యార్థులు తమ భవిష్యత్తు పట్ల అప్రమత్తంగా ఉండాలని మండలపోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఎం.రాజేష్ అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా పోలీసు సూపరింటెండెంట్ వి.విద్యసాగర్ నాయుడు ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం పలు అంశాలపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకొని ఇటు తల్లిదండ్రులకు అటుగ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా ఎస్సై రాజేష్ కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుఎస్.ఎల్. పాత్రుడు, కల్లూరి రవీంద్ర, మహిళా పోలీసు సంరక్షణ అధికారి భవాని తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ దరఖాస్తు ప్రక్రియ పూర్తి



**మక్కువ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** మండలంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్ల నమోదు ప్రక్రియ పూర్తయిందని తహ సీల్దార్ ఆవాల సూర్యనారాయణ తెలిపారు. మొత్తం 727 దరఖాస్తులు అందాయని దరఖాస్తులు వెరిఫికేషన్ పూర్తయిన తర్వాత తుది జాబితా వెల్లడిస్తామని సోమవారం నాడు విలేకరులతో తెలిపారు.

# నాటుసారా నిర్మూలనకు అధిక కృషి : సిఐ జైబీమ్




**బొబ్బిలి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** నాటుసారా నిర్మూలనకు మా వంతు కృషి చేస్తూ సత్ఫలితాలు సాధిస్తున్నామని బొబ్బిలి ఎస్ఇబి సిఐ జైబీమ్ వెల్లడించారు. సోమవారం ఎస్ఇబి చాంబర్‌లో విలేకర్లతో మాట్లాడుతూ బొబ్బిలి సర్కిల్ ఆఫీసులో చేరిన 340 నాటుసారా బట్టీలను ధ్వంసం చేశామన్నారు. రామభద్రపురం, తెర్లాం, బాడంగి, బొబ్బిలిలో 215 మందిని అరెస్టు చేశామని అన్నారు. 52,485 లీటర్ల సారాయి సీజ్ చేశామని అన్నారు. సారా బట్టీలను ఉపయోగించే బెల్లాం ఒక లక్ష 13 వేల 65 లీటర్ల బెల్లాం ఊట ధ్వంసం చేశామన్నారు. 62 వాహనాలను ఏడు లక్షల 13 వేల రూపాయలు వాహనాల వేలం ద్వారా వచ్చిందని అన్నారు. 295 మందిపై బైండవర్ కేసులు పెట్టామన్నారు. ఎనిమిది మందిపై క్రిమినల్ కేసులు పెట్టామన్నారు. మెట్టవలస గ్రామంలో ఒక వ్యక్తిపై పిడి యాక్ట్ పెట్టామన్నారు. ఏకేటగిరిలో ఉన్న గ్రామాలను గుర్తించి మోసూరువలస, నిమ్మలపాడు, కొయ్యకొండవలస అక్కెనవలస గ్రామాలతో పాటు 13 గ్రామాలను గుర్తించి పూర్తిగా అక్కడ బట్టీలు లేకుండా నిర్మూలించామని అన్నారు. ప్రతీ గ్రామంలో నాటు సారాపై ప్రజలలో అవగాహన కల్పించామన్నారు. ఎక్కడైన నాటుసారా బట్టీలు పెడితే చట్టపరమైన చర్యలు చేపడతామని అన్నారు. అనుమతులు లేని ప్రాంతం నుంచి ఇసుక రవాణా చేస్తే ఆ వాహనాలు సీజ్ చేస్తామని అన్నారు.

# తాబేలవలస గ్రామానికి మౌలిక సదుపాయాలు కల్పించాలి



**కురుపాం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** తాబేలవలస గ్రామానికి మంచి నీటి బోరు, రోడ్డు లాంటి మౌలిక సదుపాయా లను కల్పించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు గరుగుబిల్లి సూరయ్య, కుండంగి లింగరాజు డిమాండ్ చేసారు. కురుపాం మండలం మొండెంకాళ్లు పంచాయతీ తాబేలువలస గ్రామానికి మౌళిక సదుపాయాలను కల్పించాలని కురుపాం మండల తహశీల్దార్ ఆఫీసు ముందు ధర్నా సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించారు., మౌళిక సదుపాయాలను కల్పించాలని తాహీశీల్దార్ రమేష్ కుమార్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మొండింఖల్ పంచాయతీ పరిధిలోని తాబేలవలసలో సుమారు 30 గిరిజన కుటుంబాలు మౌళిక సదుపాయాలు లేక నానాఅవస్థలు పడుతుండడం జరుగుతుందీ, 20సంవత్సరాల గిరిజన గూడేలు ఎలా ఉండాయో,ప్రస్తుతం ఇంత నాగరికత వచ్చినా అక్కడ కనీసం మౌళిక సదుపాయాలు లేక వెనకబడి ఉన్నారాన్నారు. అత్యవసరంగా త్రాగడానికి మంచినీటి బోరు వేయాలని,తాబేలవలస నుండి గోర్జపాడు పంచాయతీ రాజ్ రోడ్డు వరకూ రోడ్డు వేయాలని, జగనన్న తరహా ప్రభుత్వం ఇల్లు నిర్మాణాలు చేపట్టాలని, గ్రామానికి మినీ అంగన్వాడీ సెంటర్ ను కేటాయించాలని కోరుతూ వినతిపత్రం లో వివరించారు., వీటన్నిటికి తాహీశీల్దార్ సానుకూలంగా స్పందించడమైనది,ఈ కార్యక్రమం లో సీపీఐ జిల్లా సమితి సభ్యులు పువ్వుల ప్రసాద్, మండంగి సింగన్న,పత్రిక మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

# చూచిరాతకు సర్వం సిద్ధం..!

## విద్యాశాఖామంత్రి ఇలాఖాలో దారుణం..! నీతికి ఇంటర్‌లో అవినీతి చెద..!



విజయనగరం (ప్రభాత వార్త) : విద్యార్థినీ, విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దాల్సిన ఇంటర్‌మీడియేట్ కళాశాలల్లో అవినీతి కంపు కొడుతోంది. ప్రతీ ఏడాది ఇదే తంతు. ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థినీ, విద్యార్థులకు ప్రతీ ఏడాది నిర్వహించే నీతిశాస్త్రం, పర్యావరణ అధ్యయనం సబ్జెక్టుల పరీక్షలను చూచి రాసుకునేందుకు రంగం సిద్ధమైంది. రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లా కూడా ఇందుకు ఒక వేదిక కావడం గమనార్హం. రాష్ట్రంలో, జిల్లాలో దాదాపు అన్ని ఇంటర్ విద్యా సంస్థల్లో ఇదే తంతు. పిల్లలకు నీతిని బోధించాల్సిన కళాశాలల్లోనే అవినీతి కార్యకలాపాలు జరగడం శోచనీయం. ఈ కారణంగానే విద్యార్థినీ, విద్యార్థుల జీవితాల్లో నీతి, ధర్మం, సత్యం తదితర పదాలకు అర్థం లేకుండా పోతోంది. దీనిపై పలువురు తల్లిదండ్రులు సైతం ప్రతీ ఏడాది ఆందోళన వ్యక్తం చేస్తున్నా పట్టించుకున్న నాధుడు లేడు.

**ఇదీ సంగతి..!**

విద్యార్థినీ, విద్యార్థుల్లో నీతి, ధర్మం, క్రమశిక్షణ వంటి అంశాలు, వాటిని పిల్లలకు అవగాహన కల్పించడంలో కుటుంబం, సమాజం పాత్ర గురించి తెలియజెప్పేందుకు ఇంటర్ ప్రథమ సంవత్సరంలో విద్యార్థులకు ప్రత్యేకంగా నీతిశాస్త్రాన్ని ఒక సబ్జెక్టుగా ప్రవేశపెట్టారు. అదేవిధంగా ప్రకృతి భాగస్వామి అయిన మనిషి ఎంతలా ఆ ప్రకృతిపై ఆధారపడి ఉన్నాడో తెలియజెప్పేందుకు పర్యావరణ అధ్యయనాన్ని మరో సబ్జెక్టుగా ఏర్పాటు చేశారు. ఈ రెండు సబ్జెక్టులకు ప్రాధాన్యత ఇచ్చి, ప్రత్యేకంగా అధ్యాపకులతో బోధన చేయాల్సి ఉంది. ఈ సబ్జెక్టులకు ఒక్కొక్కదానికి ప్రత్యేకంగా పరీక్షలు ముందుగానే నిర్వహిస్తారు. పబ్లిక్ పరీక్షలకు ముందస్తుగానే వీటిని ఆయా కళాశాలల్లో నిర్వహించాలి. కానీ ఇందుకు భిన్నంగా జరుగుతోంది. ఈ రెండు పరీక్షలను విద్యార్థినీ, విద్యార్థులకు చూచి రాసుకునే సౌకర్యాన్ని దాదాపు అన్ని కళాశాలల్లో కల్పిస్తున్నారు. ఆ పరీక్షల రోజున కళాశాలల నిర్వాహకులే పుస్తకాలు ఏర్పాటు చేసి పరీక్ష రాయిస్తున్నారు. అదేవిధంగా ఈ సబ్జెక్టులపై రికార్డులు కూడా విద్యార్థినీ, విద్యార్థులు రాయాల్సి ఉంటుంది. ఇది కూడా ఒక దమాబుస్సుగానే కొనసాగుతోంది. ఈ సబ్జెక్టులపై పరీక్షలు జరిగే తేదీలను ఇంటర్ మీడియట్ బోర్డు ప్రకటిస్తుంది. ఈ ఏడాది ఈనెల 15వ తేదీన నీతిశాస్త్రం, 17వ తేదీన పర్యావరణ అధ్యయన పరీక్ష తేదీలను ప్రకటించడం జరిగింది. ఈమేరకు దాదాపు అన్ని కళాశాలలు చూచి రాతకు ఏర్పాట్లు పూర్తి చేశాయి. ఆ తేదీలలో ప్రథమ సంవత్సరం విద్యార్థినీ విద్యార్థులకు పరీక్షలు జరుగనున్నాయి. తరగతి గదిలో కూర్చొబెట్టి పుస్తకాలిచ్చి పరీక్ష రాయించడం ఆనవాయితీగా వస్తోంది. మరోవైపు రికార్డులు పేరు చెప్పి దాదాపు అన్ని కళాశాలలు విద్యార్థినీ, విద్యార్థుల నుంచి 200 రూపాయలు చొప్పున వసూలు చేస్తున్నారు. రికార్డులకు 50 రూపాయలు పోయినా 150 రూపాయలు మిగిలిపోయినట్లే. ఈ లెక్కన ఆ కళాశాలలో ఎంతమంది ప్రథమ సంవత్సరం విద్యార్థినీ, విద్యార్థులు ఉంటే అంత సొమ్ము కళాశాలల నిర్వాహకులకు మిగిలిపోతుంది. ఇది ఒక రకంగా విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులను నిలువుదోపిడీ చేస్తున్నట్లేనని పలువురు తల్లిదండ్రులు వాపోతున్నారు.

**ఇదేమి చోద్యం..!**

కాగా విద్యార్థినీ, విద్యార్థులకు ఇంటర్ స్థాయిలో నీతి, ధర్మం, న్యాయం గురించి, విలువలు గురించి తెలియజెప్పే ప్రధాన ఉద్దేశ్యంతో నీతిశాస్త్రాన్ని ప్రవేశపెట్టారు. ఈ సబ్జెక్టు విస్తృతమైనది. ప్రతీ విద్యార్థినీ, విద్యార్థికి చాలా అవసరం. వారి జీవితాలకు ఈ సబ్జెక్టు పునాది. వారి భవిష్యత్‌ను తీర్చిదిద్దుతుంది. అలాగే పర్యావరణ అధ్యయనం కూడా అత్యంత ఆవశ్యకం. ప్రకృతి ప్రాధాన్యతను ఈ సబ్జెక్టు వివరిస్తుంది. తద్వారా భావితరాలకు సహజ వనరులైన గాలి, నీరు, నేల పరిరక్షణ విషయంలో అవగాహన కల్పిస్తుంది. అధ్యాపకులను నియమించి బోధించాల్సిన ఈ సబ్జెక్టులను అన్ని కళాశాలలు తుంగలోకి తొక్కాయి. ఏ ఒక్క కళాశాల కూడా అధ్యాపకులను నియమించ లేదు. ఈ సబ్జెక్టుల బోధన జరగడం లేదు. ఇంతకంటే దారుణం ఇంకేముంటుంది. పైగా ఈ సబ్జెక్టులను చూచిరాత చేయిస్తున్నారు. దీన్ని బట్టి అసలు విద్యార్థినీ, విద్యార్థులకి ఎలాంటి సంకేతాన్ని ఇవ్వదలుచుకున్నారు. అన్ని సబ్జెక్టులు కూడా ఇలాగే చూచిరాసేలా చేయొచ్చుకదా అని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. మిగిలిన సబ్జెక్టులను చాలా కఠినంగా పరీక్షలు నిర్వహిస్తూ, ఈ రెండు సబ్జెక్టులను ఇలా గాలికొదిలేయడం ఏమిటని వారు నిలదీస్తున్నారు. పిల్లలకు ఇంకేమి నీతి నియమాలు, విలువలు తెలుస్తాయని మథన పడుతున్నారు.

**అధికారులు ఉన్నట్టా.. లేనట్టా..!**

ఈ తంతు ప్రతీ ఏడాది యథేచ్ఛగా సాగుతూనే ఉంది. అన్ని కళాశాలల్లో బహిరంగంగా చూచిరాతలు జరుగుతూనే ఉన్నాయి. కానీ ఏ ఒక్క అధికారి కూడా పట్టించుకున్న దాఖలాలు లేవు. అధికారులు కఠినంగా ఉన్నట్లయితే ఈ పరిస్థితి ఏర్పడదు కదా అని పలువురు తల్లిదండ్రులు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు. ఇంతలా చూచిరాతలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడంపై లోగుట్టు పెరుమాళ్లకెరుక అంటూ తల్లిదండ్రులు మర్మగర్భంగా నవ్వుకుంటున్నారు. అధికారులు ఏసీ గదులు వదిలి కళాశాలలను తనిఖీ చేస్తే అసలు కథ బయటకు వస్తుంది. ఆయా కళాశాలల రికార్డులు తనిఖీ చేస్తే గుట్టురట్టవుతుంది. విద్యార్థినీ, విద్యార్థులను ప్రశ్నిస్తే బోధన జరుగుతున్నది లేనిది తేటతెల్లమవుతుంది. కానీ ఇంతవరకు ఏ అధికారి కూడా చొరవ చూపలేదు. కళాశాలలకేసీ కన్నెత్తి చూడలేదు. రికార్డులు తనిఖీ చేయలేదు. విద్యార్థినీ, విద్యార్థులను ప్రశ్నించలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ పరీక్షలు జరిగే రోజున గుట్టుచప్పుడు కాకుండా కళాశాలలను ఆకస్మిక తనిఖీలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అలవాటుగా ముందస్తు సమాచారం ఇవ్వకుండా తనిఖీ చేస్తే వ్యవహారం తేలిపోతుందని తల్లిదండ్రులు కోరుతున్నారు. తద్వారా పిల్లల భవిష్యత్‌ను కాపాడినవారవుతారని వారు ఆశిస్తున్నారు.

# గొట్టివలస ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకుడు సస్పెన్షన్



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** మండల పరిధిలో గొట్టివలస మరు పెంట గ్రామాల ఉపాధి పనులు సోమవారం జిల్లా నీటియాజమాన్య సంస్థ, పథక సంచాలకులు కె.రామచంద్రరావు పరిశీలిం చారు. పరిశీలనలో భాగంగా గొట్టివలస ఉపాధిహామీ పనులు జరుగుతున్న సమ యంలో ఉదయం 6 గంటల నుంచి పని ప్రదేశంలో పనిని ప్రారంభించాల్సిన బాధ్యత క్షేత్ర సహాయకునికి ఉండగా వేతనదారులు, క్షేత్ర సహాయకుడు 9 గంటల అయినా పని ప్రారంభించలేదని క్షేత్ర సహాయకునిపై పి.డి.కె.రామచంద్రరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా విధులు నిర్లక్ష్యంగా వహించనుననట్లు గుర్తించి గొట్టివలస క్షేత్ర సహాయకుడు నల్ల సూర్య నారాయణు విధుల నుంచి సస్పెండ్ చేయడం జరిగిందని డ్వాక్రా పి.డి తెలిపారు.బాధ్యతలు నిర్లక్ష్యంగా నిర్వర్తించకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఇక నుంచి ఇలా జరిగితే చర్యలు తప్పవన్నారు.

# రాష్ట్ర వాలీబాల్ పోటీలకు సిరిపురం విద్యార్థిని



**సంతకవిటి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** ఈనెల తేదీ 14 నుంచి 16 వరకు పల్నాడు జిల్లా (గుంటూరు)నరసరావు పేటలో జరుగు రాష్ట్ర స్థాయి అండర్- 14 వాలీబాల్ పోటీలకు జడ్పీహెచ్ స్కూల్ సిరిపురం విద్యార్థిని కర్రి బిందుమాధవి ఎంపికయ్యారని పాఠశాల ప్రదానపాధ్యాయుడు వజ్జ వెంకటరావు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ డోల తిరుపతిరావు, ఎం.కామినాయుడు, విద్యా కమిటీ చైర్మన్ కర్రి.రఘేంద్ర, పాఠశాల ఉపాధ్యాయులు మహాలక్షుమయ్య, వెంకటరావు, నారాయణబాబు, ఆదినారాయణ, శ్రీనివాసరావు, అప్పలరాజు, శ్రీనివాసం, వెంకటరమణ, స్వామి వసంతలక్ష్మి, సునీల, ఈశ్వరమ్మ, శ్రీవల్లి, రంగమ్మ, కల్యాణి, ప్రభాకర్ అభినందించారు.

# ఆనంద్‌కుమార్, రవిశేఖర్‌కు తగిన ప్రాధాన్యం



**నెల్లిమర్ల,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** టిడిపి నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జి పదవిని ఆశించిన పార్టీ నెల్లిమర్ల మండల కమిటీ అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి, నాయకుడు సువ్వాడ రవిశేఖర్ సేవలను రాష్ట్ర అధిష్టానం గుర్తించి తగిన ప్రాధాన్యం ఇస్తుందని పార్టీ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి కిమిడి కళా వెంకటరావు వెల్లడించారు. ఆయన సోమవారం రవిశేఖర్ స్వగృహానికి వచ్చి రవిశేఖర్, వనజాక్షి, ఆనంద్‌కుమార్‌లతో మాట్లాడారు. పార్టీకోసం మరింత చైతన్యంతో పని చేయాలని సూచించారు. సీనియర్‌లకు,పార్టీకి సేవలు చేసిన వారికి తప్పనిసరిగా గుర్తింపు లభిసుందన్నారు. పార్టీ స్థాపించిన నాటినుండి రవిశేఖర్ పార్టీ పటిష్టానికి ఎంతో కృషి చేసారని గుర్తు చేసారు.టిడిపికి మంచిరోజులు వస్తున్నాయని పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కర్రోతు బంగార్రాజుకు అంతా మద్ద తిచ్చి గెలుపునకు కృషి చేయాలన్నారు.ఈ సమావేశంలో పార్టీ ఇన్‌ఛార్జి కర్రోతు బంగార్రాజు, డెంకాడ మాజీ ఎంపిపి కంది చంద్రశేఖర్,భోగాపురం మండల కమిటీ అధ్యక్షుడు కర్రోతు సత్యన్నా రాయణ, పార్టీ జిల్లా కార్యదర్శి లంక అప్పలనాయుడు,నెల్లిమర్ల నగర పంచాయితీ నాయకుడు అవనాపు సత్యన్నారాయణ, పూసపాటిరేగ మాజీ జెడ్పీటిసి ఆకిరి ప్రసాదరావు,కోటపాటి తిరుపతిరావు, జిల్లా మహిళా కార్యదర్శి కింతాడ కళావతి పాల్గొన్నారు.

# కాశీసుందర విశ్వేశ్వరస్వామికి పూజలు చేసిన పాలవలస కుటుంబం



**వీరఘట్టం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** మండలంలోని చిదిమి గ్రామంలో ఇటీవల ఎంపీపీ దమలపాటి వెంకటరమణ నాయుడు కుటుంబ సభ్యులు నూతనంగా నిర్మించిన పార్వతీ సమేత కాశీ సుందర విశ్వేశ్వరస్వామి ఆలయాన్ని సోమవారం పాలవలస కుటుంబ సభ్యులు సందర్శించుకున్నారు. రేగిడి ఆమదాలవలస జెడ్పీటీసీ పాలవలస ఇందుమతి, పాలకొండ జెడ్పీటీసీ పాలవలస గౌరీపార్వతిలు కలిసి ఆలయాన్ని సందర్శించారు. వీరికి ఆలయ ధర్మకర్తలతో పాటు పురోహితులు ప్రత్యేక ప్రార్థనలు చేసి పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ దమలపాటి ఉమా మహేశ్వరరావు, నీటి పారుదల శాఖ డీఈఈ రవికుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కోనేటిలో దిగి వ్యక్తి మృతి?



**విజయనగరం క్రైం ఫిబ్రవరి 13 ప్రభాత వార్త :** పట్టణ శివారు ప్రాంతమైన అయ్యన్నపేట అయ్యన్న కోనేరులో వంగర మహంకాళి (30) మద్యం మత్తులో కోనేటిలో దిగి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అయ్యన్నపేటకు చెందిన మహంకాళి సోమవారం ఉదయం మద్యం సేవించి, పాల్నగర్‌లో గల తన బావ దుకాణం వద్దకు వెళ్లి అనంతరం అక్కడ సమీపంలో గల అయ్యన్న కోనేరు వద్దకు చేరుకొని తన ఒంటిపై ఉండే బట్టలను, మద్యం బాటిల్ గట్టుపై ఉంచి కోనేటిలోకి దిగినట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఒకటవ పట్టణ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అదృశ్యం కేసుగా నమోదు చేశారు. అయితే చీకటి పడడంతో నీటిలో గాలింపునకు అవకాశం లేనందున మహంకాళి కోనేటిలో మృతి చెందాడా లేదా అనేది ఇంకా నిర్ధారణ కావాల్సి ఉందని పోలీసులు చెబుతున్నారు.

# ప్రేమకు పట్టాభిషేకం...వాలంటైన్స్‌డే..!




**విజయనగరం కలెక్టరేట్,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** ప్రేమ ఒక మధురమైన భావన.. మాటల్లో వర్ణించలేనిది..ప్రేమ ఒక అంద మైన అనుభూతి. ప్రేమకు ఎల్లలు లేవు. ధనిక, పేద తారతమ్యం లేదు. ప్రేమలో ఉన్నవారి మదిలో మెదిలే భావాలు ఏ కవికీ అందవు.. 'నా ఎదనిండా నీ రూపు నింపేస్తా.. నీ మది నిండా నా ప్రేమను కురిపిస్తా..నీ తోడునై నిన్ను ముందుకు నడిపిస్తా..నీ నీడనై నీ వెంటనే నడిచొస్తా.. నా ఊహల్లో మెరిసావు.. నా ఊపిరై నిలిచావు' ఇలా ప్రేమను తెలియ జేయడానికి ప్రేమికులు తమ గుండె లోతుల్లో గూడు కట్టుకున్న అనేక భావాలను వ్యక్తపరుస్తుంటారు. అయితే ప్రేయసీ ప్రియులు తమ మనసులో మాటను బయట పెట్టడానికి వేయి కళ్లతో ఎదురు చూసే ప్రత్యేకమైన రోజు వాలంటైన్ డే. అది రానే వచ్చింది. ఫిబ్రవరి 14న ప్రపంచవ్యాప్తంగా ప్రేమికులు జరుపుకొనే ప్రేమికుల రోజు వాలంటైన్స్‌డే వెనుక ఒక భగ్న ప్రేమికుడి దీన గాథ ఉంది. ప్రేమలో ఉన్న యువతీ యువకులు పండగలా జరుపుకునే వాలంటైన్స్‌డే ఒక గొప్ప వ్యక్తి మరణించిన రోజు అంటే ఆశ్చర్యం కలుగకమానదు. మూడో శతాబ్దంలో రోమ్ సామ్రాజ్యాన్ని క్లాడియస్ చక్రవర్తి పరిపాలించేవాడు.అతనికి వివాహ వ్యవస్థపై అస్సలు నమ్మకం ఉండేది కాదు. పెళ్లి చేసుకుంటే మగాళ్లకు బుద్ధి,శక్తి నశిస్తాయనే అపోహ ఉండేది.దీంతో తన రాజ్యంలోని సైనికులెవరూ వివాహం చేసుకోకూడదని ఆంక్షలు విధించాడు. క్లాడియస్ నిర్ణయంతో రాజ్యంలోని మగాళ్లంతా మూగవేదనతో రోదించేవారు. అలాంటి టైంలో పుట్టాడు వాలంటైన్. క్రైస్తవ ప్రవక్తగా పేరుగాంచిన ఇతను క్లాడియస్ నిర్ణయాలను వ్యతిరేకించడమే కాకుండా మగాళ్లు పెళ్లి చేసుకోడానికి బుద్ధి నశించడానికి ఎలాంటి సంబంధం లేదని చాటి చెప్పాడు.అంతే కాకుండా ప్రేమ వల్ల ప్రపంచం ఆహ్లాదకరంగా,ఆనందకరంగా మారుతుందని ప్రేమోపదేశాలు చేసి ప్రేమ వివాహాలను ప్రోత్సహించడం ప్రారంభించాడు. దాంతో పాటు తానే సైనికులకు, అధికారులకు వివాహం జరిపిస్తా నని పిలుపునిచ్చాడు. అప్పటివరకూ ప్రేమకు ముఖం వాచిపోయి ఉన్న సైనికులంతా ప్రేమలోని ఆనందాన్ని అనుభవించడం మొదలుపెట్టారు.ఇలా ఎంతోమంది అభిమానాన్ని చూరగొన్నాడు వాలంటైన్. ఆయన అభిమానుల్లో జైలు అధికారి కుమార్తె కూడా ఉండడం విశేషం. రోజు రోజుకూ వాలంటైన్‌కు అభిమానులు పెరిగిపోవడంతో రోమ్ రాజు క్లాడియస్‌కు భయం పట్టుకుంది. కానీ తన ఆర్డర్‌ను వ్యతిరేకించిన వాలంటైన్‌కు శిక్ష వేయకుండా నిద్ర పోకూడదనుకు న్నాడు. యువతకు ప్రేమ పాఠాలు నేర్పి వారిని బలహీనులుగా తయారు చేస్తున్నావని అభియోగం మోపి వాలంటైన్‌కి ఉరిశిక్ష విధించాడు. అలా క్రీ.శ.269 ఫిబ్రవరి 14న వాలంటైన్‌కు ఆ శిక్షను అమలు చేసాడు. అయితే చనిపోయేవరకు ప్రియురాలి గురించే తలచుకుంటూ ఉండేవాడు వాలంటైన్. 'యువర్ వాలంటైన్' అని ఆమెకు ఒక లేఖ కూడా రాసాడు.అలా ఆ మాట ప్రేమికుడికి పర్యాయపదంగా మారిపోయింది.అప్పటినుంచి ప్రపంచ వ్యాప్తంగా ప్రేమికులు వాలంటైన్‌కు నివాళి అర్పిస్తూ తమ ప్రేమను సెలబ్రేట్ చేసుకోవడం ఆనవాయితీగా మారింది. ఇదీ ప్రేమికుల రోజు వాలంటైన్ డే వెనుకున్న కథ.

# బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

**– డిగ్రీ పట్టాలు పట్టుకోవాల్సిన వయసులో పిల్లలను మోస్తోన్న బాలలు**

**– రక్తహీనతను నిర్మూలిద్దాం – ఎస్‌బీసీసీ జిల్లా కోఆర్డినేటర్ బి.రామకృష్ణ**



**విజయనగరం (ప్రభాత వార్త) :** బాల్య వివాహాల వల్ల డిగ్రీ పట్టాలు అందుకోవాల్సిన వయసులో బాలలు పిల్లల్ని మోస్తున్నారని సామాజిక, పరివర్తన మార్పు సమాచార వ్యవస్థ జిల్లా సమన్వయ అధికారి బి.రామకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి జిల్లా కలెక్టర్ సూర్యకుమారి ఆదేశాల మేరకు జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ సూచనలతో ఎస్బీసీసీ విభాగం ద్వారా విద్యా ర్థులకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. సోమవారం సాయంత్రం గుర్ల మండల జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, రక్తహీనతకు కారణాలు, పౌష్టికాహారం, జంక్ ఫుడ్ వల్ల కలిగే ప్రమాదాలు, వ్యక్తిగత పరిశుభ్రత, విద్య ప్రాముఖ్యత, ఉన్నత లక్ష్యాలు తదితర అంశాల గురించి వివరించారు. బాల్య వివాహాల వల్ల మాతా, శిశుమరణాలు ఎక్కువగా సంభవిస్తాన్నాయన్నారు. ప్రపంచంలోనే అత్యధికంగా బాల్య వివాహాలు జరుగుతున్న దేశాలలో భారత్ మూడో స్థానంలో ఉందన్నారు. మన రాష్ట్రంలో వీటి వల్ల సమాజంలో అమ్మాయిలు సామాజికంగా, ఆర్థికంగా ఎక్కువగా నష్టపోతున్నారన్నారు. వీటిని అరికట్టేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో భాగంగా రానున్న మూడేళ్లలో బాల్య వివాహాలు జీరోకు చేరుకోవాలని సూచించారన్నారు. బాల్య వివాహాల వల్ల రాష్ట్రంలో 59 శాతం మంది గర్భిణీలు ప్రసవ సమయంలో రక్తహీనతతో మరణిస్తాన్నారని వివరిం చారు. అలాంటి మరణాలు జరగకుండా అడ్డుకట్ట వేయాలంటే బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూ లించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. బాల్య వివాహాల నిర్మూలన చట్టం ప్రకారం ఎక్కడైన బాల్య వివాహాలు జరిగితే రెండేళ్ల జైలు, లక్ష రూపాయలు జరీమానా విధించే అవకాశం ఉందన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే 112 లేదా 1098 నంబరునకు సమాచారం అందించాలన్నారు. ఇదిలా ఉండగా సాధారణంగా ప్రతి ఒకరికి హీమోగ్లోబిన్ 1215 శాతం ఉండాల న్నారు. రక్తహీనత ఉన్న విద్యార్థులు వేగంగా అలసటకు గురి కావడం, నీరసం వంటి లక్షణాలు కలిగి ఉంటారన్నారు. రక్తహీనతను అధిగమించేందుకు ప్రతిరోజు మంచి పోషక విలువలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి.ఉమామహేష్, ఉపాధ్యా యులు ఎ.శ్రీనివాసరావు, ఆర్.రామారావు, ఎం.కృష్ణ తదితర ఉపాధ్యాయులతోపాటు ఎఎన్ఎం సంతోషి, మహిళా సంరక్షణ కార్యదర్శి సునీతపాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# రవితేజ...రావణాసుర. ఓ లిరికల్ వీడియో ...



**వరుస బ్లాక్‌బస్టర్లతో** ఫుల్‌స్వింగ్‌లో ఉన్న మాస్ మహారాజా రవితేజ, క్రియేటివ్ డైరెక్టర్ సుధీర్‌వర్మ దర్శకత్వంలో అభిషేక్ పిక్చర్స్, ఆర్‌టి టీమ్ వర్క్స్‌పై రూపొందుతున్న ఎంగేజింగ్ యాక్షన్‌థ్రిల్లర్ రావణాసుర.తో ఈ సారి థ్రిల్ చేయటానికి సిద్ధంఆ ఉన్నారు. అభిషేక్ నామా, రవితేజ ఈచిత్రానికి నిర్మాతలు. రవితేజ పుట్టినరోజున రావణాసుర అనే డిఫరెంట్ షేడ్స్ చూపించే ఒక గ్లింప్స్ విడుదల చేయటం ద్వారా ప్రమోషన్లను ప్రారంభించారు. ఇటీవల హర్షవర్ధనన రామేశ్వర్ స్వరపరిచిన టీం సాంగ్‌ను విడుదల చేయటం ద్వారా మ్యూజిక్ ప్రమోషన్స్‌ను స్టార్ట్‌చేశారు. హర్షవర్ధన్‌రామేశ్వర్‌తోపాటు భీమ్స్ సిసిరోలియో ఈచిత్రానికి సంగీతం అందించారు. సోమవారం మేకర్స్ రెండో సింగిల్ ప్యార్‌లోన పాగల్ లిరికల్ వీడియోను ఫిబ్రవరి 18న విడుదల చేయనున్నట్టు అనౌన్స్‌చేశారు. షేడ్స్‌తో బ్లాక్ అవుడ్ ఫిట్ ధరించిన రవితేజ పోస్టర్‌లో అల్ట్రా స్టైలిష్‌గా కన్పిస్తే గ్రేస్‌ఫుల్ డ్యాన్స్ మూమెంట్‌తో ఆకట్టుకున్నారు.. సుధీర్‌వర్మ ఈ సినిమాలో రవితేజను లాయర్ పాత్రలో మునుపెన్నడూ చూడని విధంగా హైయాక్షన్‌లో ప్రజెంట్ చేస్తున్నారు. శ్రీకాంత్ విస్సా ఈచిత్రానికి సరికొత్త కథను అందించారు. సుధీర్‌వర్మ తన మార్క్ టేకింగ్‌తో ఈచిత్రాన్ని కథనంలో ఊహించని మలుపులతో స్టైలిష్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిస్తున్నారు. సుశాంత్ కీలకపాత్రలో నటిస్తున్నారు. అనుఇమ్మాన్యుయేల్, మేఘా ఆకాష్, ఫరియా అబ్దుల్లా, దక్షా నగర్కర్, పూజిత పొన్నాడ, హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఏప్రిల్ 7న ఈచిత్రం గ్రాండ్‌గా విడుదలకానుంది.



న్యూఫొటోలుక్ : ఆషికా రంగనాథ్

# షారూఖ్ 'జవాన్'లో బన్నీ





**బా**లీవుడ్ బాద్షా షారూఖ్‌ఖాన్ ప్రస్తుతం సిద్ధార్థ్ ఆనంద్ డైరెక్షన్ వహించిన తాజా చిత్రం 'పఠాన్' భారీ విజయంతో దూసుకుపోతున్నారు.. ఈచిత్రంలో దీపికా పడుకొనే హీరోయిన్‌గా నటించారు.. ఈచిత్రంలో జాన్ అబ్రహం ప్రతినాయకుడిగా నటించారు.. అట్లీ దర్శకత్వంలో కింగ్ ఖాన్ తన తదుపరి భారీ చిత్రం జవాన్ షూటింగ్‌ను తాజాగా పున:ప్రారంభించారు.. తాజాగా ఈచిత్రంలో అతిథి పాత్రలో నటించటానికి దర్శకుడు అట్లీ టాలీవుడ్ స్టార్ హీరో అల్లు అర్జున్‌ను సంప్రదించినట్టు సోషల్‌మీడియాలో రూమర్స్ విన్పిస్తున్నాయి అయితే పాన్‌ఇండియన్ మూవీలో

# కథ వినగానే చేయాలని అనుకున్నా

**ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్‌తో కలిసి తెలుగు, తమిళ భాషల్లో నిర్మించిన ద్విభాషా చిత్రం సార్ (తెలుగు), వాతి (తమిళం)'.. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తున్న ఈచిత్రానికి సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మాతలు.. స్టార్ యాక్టర్ ధనుష్, సంయుక్త మీనన్ జంటగా వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కిన ఈచిత్రం ఫిబ్రవరి 17న ప్రపంచ వ్యాప్తంగా భారీస్థాయిలో థియేట్లలో విడుదల కానుంది. ధనుష్ నటించిన తొలి తెలుగు సినిమా కావటంతో తెలుగులో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలకు ప్రేక్షకుల నుంచి మంచి అద్భుతమైన స్పందన లభించింది. ప్రచార కార్యక్రమాల్లో భాగంగా తాజాగా హీరోయిన్ సంయుక్త మీనన్ మీడియాతో మాట్లాడారు.**



**మీ సినీ ప్రయాణం గురించి చెప్పండి?**

2015లో మొదటి సినిమా చేశాను. అప్పటికి సినిమానే కెరీర్‌గా ఎంచుకోవాలి అనుకోలేదు. నేను కేరళలోని ఒక గ్రామానికి చెందిన అమ్మాయిని., చుట్టు పక్కల వాళ్లకి ఏదో ఒక సినిమా చేశానని చెప్పుకోవాలి అనుకున్నాను. మొదటి సినిమా తర్వాత చదువు కోసం ఒక ఏడాది విరామం తీసుకున్నాను. కానీ విధి మళ్లీ సినిమాల్లోకి తీసుకొచ్చింది.. నటిగా సంతృప్తినిచ్చే ఒక్క సినిమా చేస్తే చాలు అనుకుని సినిమాలు చేయటం మొదలుపెట్టాను. ఈక్రమంలో సినిమాతోప్రేమలో పడ్డాను.. ఇపుడు సినిమానే జీవితం అయిపోయింది. నటగా విభిన్న పాత్రలు పోషించి మెప్పించాలని అనుకుంటున్నారు. తెలుగులో సినిమాలు చేయటం మొదలుపెట్టాక ఇది నా కెరీర్‌లోఉత్తమ దశ అన్పించింది..

**సార్ గురించి చెప్పండి?**

నేను తెలుగులో మొదట బింబిసార ఆ తర్వాత విరూపాక్ష సినిమా అంగీకరించాను. ఈసినిమాలు విడుదలయ్యాక కొత్త సినిమాల గురించి ఆలోచించాలని అనుకున్నాను. కానీ ఇంతలో సితార బ్యానర్‌లో బీమ్లా నాయక్‌లో నటించే అవకాశం వచ్చింది.. ఒరిజినల్‌తో పోలిస్తే తెలుగులో నేను పోషించిన పాత్రలో చేసిన మార్పులు నచ్చి. వెంటనే ఆ సినిమా అంగీకరించటం జరిగింది.. బీమ్లా నాయక్ షూటింగ్ సమయంలోనే నా నటన నచ్చి సితారలో మరో సినిమా అవకాశమిచ్చారు.. అదేసార్ చిత్రం డైరెక్టర్ వెంకీ గారు కథ చెప్పగానే ఈసినిమాకచ్చితంగా చేయాలి అనుకున్నాను.. కథ చాలా బాగుంది.. అందులో నా పాత్ర కూడ నచ్చటంతో వెంటనే అంగీకరించాను.. ఈ తర్వాత లుక్ టెసన్ట చేసి ఫైనల్ చేశారు.

**ధనుష్‌తో కలిసి నటించే అవకాశం రావటం ఎలా అన్పించింది?**

చాలా సంతోషంగా అన్పించింది.. ఎప్పటి నుంచో ఆయన సినిమాలు చూస్తున్నాను. ఆయనకు అభిమానిని ఆయన మంచి నటుడు, అలాగే పెద్ద స్టార్ కూడ అలాంటి నటుడితో కలిసి నటించటం చాలా ఆనందాన్ని ఇచ్చింది.

**కెరీర్‌ప్రారంభంలోనే పెద్ద హీరోలతో కలిసి పనిచేయటం ఎలా ఉంది?**

ముందుగా కథ ఎలా ఉంది? పాత్ర ఎలా ఉంది? అని చూస్తాను. కథ బాగుంటే చిన్న సినిమాలు కూడ పెద్ద విజయాలు సాధిస్తాయి.. ఇంకా దానికి స్టార్ తోడైతే ఎక్కువ మందికి రీచ్ అవుతుంది.. అలాగే ఆ హీరో అభిమానుల ప్రేమ కూడ దక్కుతుంది.. బీమ్లానాయక్ సమయంలో పవన్‌కల్యాణ్ గారి అభిమానులు ఎంతో ప్రేమ చూపించారు.

**ఈ చిత్రంలో మీపాత్ర ఎలా ఉండబోతుంది?**

డైరెక్టర్ వెంకీగారి గత సినిమాల్లో మాదిరిగానే ఇందులో కూడ హీరోయిన్ పాత్రకు ప్రాధాన్యత ఉంటుంది. ఇందులో నేను మీనాక్షి అనే బయాలజీ టీజర్ పాత్రలో కన్పిస్తాను. ఈ సినిమాలో కథానాయకుడి పాత్రతో పాటు నా పాత్రకూడ బలంగా ఉంటుంది. సినిమా ప్రధాన కథలోకి వెళ్లినపుడు హీరో పాత్రతోపాటు నా పాత్ర ప్రయాణం సాగుతుంది.

**సినిమా ఎలా ఉండబోతుంది?**

ఇందులో విద్యావ్యవస్థ గురించి సందేశం ఇవ్వటమే కాదు. ఎంటర్‌టైన్‌మెంట్ కూడ ఉంటుంది. అన్నివర్గాల ప్రేక్షకులను మెప్పించే అంశాలు ఉన్నాయి..

**డైరెక్టర్ వెంకీ అట్లూరి గురించి చెప్పండి?**

ఆయనలో మంచి రచయిత, దర్శకుడు ఇద్దరూ ఉన్నారు. నటీనటుల నుంచి ఎమోషన్స్‌రాబట్టుకుంటారు .ఆయన సెట్‌లోచాలా సరదాగా ఉంటారు. దర్శకుడిగా తన పనిని వందశాతం చేస్తారు

**డబ్బిర్ మీరే చెప్పారా?**

ఈసినిమాకు డబ్బింగన చెప్పలేకపోయాను. అదే సమయంలో ఇతర సినిమాల షూటింగ్‌లు ఉండటం వల్ల ఎక్కువ టైం కేటాయించలేకపోయాను.. ఈసినిమాకు డబ్బింగ్ చెప్పలేకపోయాననే బాధ ఇప్పటికీ ఉంది.

**ధనుష్ నుంచి ఏం నేర్చుకున్నారు?**

ఆయన అద్భుతమైన నటుడు. ఎక్కువ తక్కువ కాకుండా పాత్రకు ఏం కావాలో అది చేస్తారు.. ఆయన నుంచి నటనలో మెలకువలు నేర్చుకున్నాను.

**మీ తెలుగు గురువు ఎవరు?**

నా తెలుగు ట్యూటర్ ఆశ.. నాకు తెలుగు బాగా నేర్పించారు. షూటింగ్ సమయంలో నేను తెలుగు బాగా మాట్లాడటం చూసి అందరూ ఎంతో సంతోషించారు.

**ఇతర సినిమాలు?**

విరూపాక్ష షూటింగ్ చివరి దశలో ఉంది. బింబిసార2 ప్లాన్‌చేస్తున్నాం.

# 10 రోజుల్లో రూ.10కోట్లు

**యం**గ్ టాలెంటెడ్ నుటడు సుహాస్ నటించిన తాజా చిత్రం 'రైటర్ పద్మభూషణ్'.. ఈనెల 3న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈచిత్రానికి షణ్ముఖ ప్రశాంత్ దర్శకుడిగా పరిచయం అయ్యారు. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈచిత్రం అన్ని కేంద్రాల్లో ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంది.. ఈ మూవీలో సుహాస్‌కు జోడీగా టీనా శిల్పరాజ్ నటించింది.. విడుదలైన మొదటివారంలో మంచి వసూళ్లను రాబట్టుకుంది.. ఈసినిమా రెండో వారంలో కూడ అదే విధంగా మంచి వసూళ్లు సాధించింది.. మంచి కంటెంట్‌తో తెరకెక్కిన ఈమూవీ ప్రపంచ వ్యాప్తంగా 10 రోజుల్లో రూ.10.01 కోట్ల వసూళ్లు సాధించినట్టు మేకర్స్ ప్రకటించారు.. చిన్న బడ్జెట్‌తో తీసిన చిత్రానికి ఇదిచాలా పెద్దమొత్తం అని చెప్పాలి.. ఇప్పటి వరకు విడుదలన ఏ సుహాస్ సినిమాకు అయినా ఇది అత్యధి కంగా చెబుతున్నారు. ఈచిత్రం నాన్ థియేట్రికల్ డేట్స్ ద్వారా నిర్మాతలు భారీ లాభాలను అర్జించి నట్టు తెలుస్తోంది. ఈచిత్రం లో రోహిణి మొల్లేటి, ఆశిష్ విద్యార్థి, శ్రీ గౌరి ప్రియారెడ్డి, గోపరాజు, ప్రవీణ్ కటారియా కీలకపాత్రల్లో నటించారు.. ఈచిత్రాన్ని లహరి ఫిలిమ్స్‌తో కలిసి ఛాయ్ బిస్కెట్ ఫిల్మ్స్ నిర్మించింది.. శేఖర్‌చంద్ర సంగీతం సమకూర్చారు.




# తిరుపతిలో ఆడియో ఆవిష్కరణ

**మె**గాప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ జీఎ2 పిక్చర్స్ బ్యార్‌పై తెరకెక్కతున్న సినిమా వినరోభాగ్యము విష్ణు కథ.. సక్సెస్‌ఫుల్ ప్రొడ్యూసర్ బన్నీవాసు, నిర్మాతగా వ్యవహరి స్తున్నారు. ఈసినిమానుంచి రిలీజైన సాంగ్స్, టీజర్ అన్ని మంచి అంచనాలను క్రియేట్ చేశాయి.. అలాగే డీసెంట్‌గా రిలీజ్ చేసిన ట్రైలర్ ఈ సినిమాపై మరింత అంచనాలను పెంచింది.. నెంబర్ నైబరింగ్ కాన్సప్ట్‌తో



# నాని 'దసరా' నుంచి సాంగ్

**నా**చురల్ స్టార్ నాని మోస్ట్ ఎవైటెడ్ పాన్‌ఇండియా మూవీ దసరా.. శ్రీలక్ష్మి వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి భారీఎత్తున నిర్మిస్తున్నారు. ఈసినిమాతో శ్రీకాంత్ ఓదెల దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. కీర్తిసురేష్ హీరోయిన్‌గా నటిస్తోంది. మాస్ అపీలింగ్ ప్రమోషనల్ మెటీరియల్‌తో భారీ అంచనాలను నెలకొల్పింది.. నాని మాసియెస్ట్ ఫస్ట్‌లుక్‌తో పాటు ఫస్ట్‌సాంగ్‌ప ధూమ్ దామ్‌కు మంచి స్పందన వచ్చింది.. ఇటీవలే విడుదలైన దసరా టీజర్ నేషనల్ సెన్సేషనల్‌గా నిలిచింది.. అన్నివర్గాల ప్రేక్షకులను అలరింఇచ అన్ని భాషల్లో టాప్‌ట్రెండింగ్‌లో కొనసాగుతోంది.. తాజాగా మేకర్స్ దసరా నుంచి సెకండ్ సింగిల్ ఓరి వారి.. పాటను విడుదల




చేశారు. మళ్లీ మళ్లీ వినాలనిపించేలా ఉంది.. సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో నాచురల్‌స్టార్ నాని మాట్లాడారు.. దసరాలో నాకు చాలా ఇష్టమైన పాట ఓరి వారి అన్నారు. నా పర్సనల్ ఫిలాసఫీకి దగ్గర ఉన్న పాటిది అన్నారు ఒకసారి అమ్మాయి మనది కాదన్న తర్వాత కాసేపు బాధపడాలి.. ఇలాంటి పాటలు వినాలు.. ఇంటికెళ్లి అవ్వ ఒడిలో దూరి చంటి బిడ్డలా పడుకోవాలి (నవ్వుతూ) అదే ఈ పాట లిరిక్స్.. శ్రీమణి చాలా అద్భుతంగా రాశారన్నారు. సంతోష్ నారాయణ్ బ్రిలియంట్ మ్యూజిక్ ఇచ్చారన్నారు.. విజువల్‌గా ఈపాట నా కెరీర్‌లోనే బెస్ట్‌సాంగ్ అన్నారు. మార్చి 30న స్క్రీన్‌మీద చూస్తున్నపుడు స్టన్ అయిపోతారన్నారు. వినే కొద్దీ నచ్చేపాట అన్నారు. నెలల తరబడి నా చెవిలో మ్రోగుతూనే ఉందన్నారు. దసరా అందరం సెలబ్రేట్ చేసుకునే సినిమా అన్నారు. కార్యక్రమంలో శ్రీకాంత్ ఓదెల మాట్లాడుతూ, ఇది నాచురల్‌గా ఉండే కథ అన్నారు. మా ఊర్లో జరిగిన కొన్ని పాత్రల నుంచి తీసుకుని రాసుకున్న డ్రామా అన్నారు. నానిగారు చాలా హార్డ్‌వర్క్ చేశారని అన్నారు. దీక్షిత్‌శెట్టి, సముద్రఖని, సాయికుమార్, జరీనా వహాబ్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. దసరా చిత్రాన్ని మార్చి 30న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఏకకాలంలో విడుదల చేస్తున్నారు.

# వారితో నటిస్తానని ఊహించలేదు: తమన్నా



**టా**ప్ హీరోలతో నటిస్తున్నానని తాను ఎన్నడూ ఊహించలేదని సీనియర్ హీరోయిన్ తమన్నా సంచలన వ్యాఖ్యలు చేశారు.. తాజాగా ఆమె మాటల్లోనే.. చిరంజీవి, రజనీకాంత్ వంటి స్టార్ హీరోలతో నటిస్తానని ఎపుడూ ఊహించలేదన్నారు. చిరంజీవితో తాను 'సైరా నరసింహారెడ్డి' లో నటించానని అన్నారు. అలాగే ఇపుడు 'జైలర్' చిత్రంలో రజనీసార్‌తోచేస్తున్నానని పేర్కొన్నారు.. రజనీసార్‌తో నటించటంతో నా జీవిత కల నిజమైందన్నారు. ఇదిలా ఉండగా తమన్నా పెళ్లిపై రూమర్స్ వస్తున్న సంగతి తెలిసిందే..

శ్రీకాకుళం వార్త



# ఆశ్వీరదించండి...అండగా నిలుస్తా

## ఎంఎల్‌సి అభ్యర్థి వేపాడ చిరంజీవి



కవిటి, ఫిబ్రవరి13ప్రభాతవార్త: ఆశ్వీరదించండి...అండగా నిలుస్తానంటూ ఎంఎల్‌సి అభ్యర్థిగా పోటీలో ఉన్న పట్టబద్రుల అభ్యర్థి డాక్టరు వేపాడ చిరంజీవి కోరారు. ఈమేరకు సోమవారంనాడు కవిటిమండలం రామయ్యపుట్టుగ గ్రామములోగల ఎమ్మెల్యే ఆశోక్ స్వగృహంలో ఆశోక్‌ను కలిసి తమను బలపరచమని కోరారు. ఈ సందర్భముగా తన వద్ద విధ్యాబుద్దులు నేర్చుకున్న ఎందరో విధ్యార్థులు, ఉద్యోగులు ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ తనను ఎంఎల్‌సి అభ్యర్థిగా బలపరిచి గెలిపిస్తే నిరుద్యోగులకు అలానే ఉద్యోగులకు అండగా నిలుస్తానని అన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగం తాండవిస్తుందని క్రమపద్దతిలో జాబ్ క్యాలెండర్ లేక ఎందరో నిరుద్యోగులు వయస్సు మీరి నిరుద్యోగులుగా మిగులు తున్నారని అన్నారు. అలానే ఉద్యోగులకు సిపిఎస్ విధానం ప్రాణసంకటంగా మారిందని దీనిని తొలగించడానికి తాను పూర్తిస్థాయిలో కృషిచేస్తానని అన్నారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులుగా ఉన్నవారికి ఉద్యోగ భద్రత కల్పిస్తామని అన్నారు. అలానే ఉత్తరాంధ్రలో ప్రతి జిల్లాకు ఒక స్టడీ సర్కిల్‌ను ఏర్పాటు చేస్తానని అన్నారు. విశాఖలో రైల్వేవిశాఖ జోన్ ఏర్పాటుకు, ఉక్కు పరిశ్రమ భద్రతకు పూర్తిస్థాయిలో కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటికే అనేక సేవా కార్యక్రమములో పాల్గొన్నానని తనకు ఎంఎల్‌సిగా అవకాశం కల్పిస్తే మరింత ప్రజాసేవకు ముందుకు వస్తానని అన్నారు. ఈ కార్యక్రమములో మాజీ జెడ్‌పిటిసి బెందాళం రమేష్, పుల్లట సంతోష్, బుడ్డెపు కామేష్ రెడ్డి, మాజీ ఎఎంసి సహదేవరెడ్డి, ఎంపిటిసి ప్రతినిధి సంతోష్‌కుమార్, దేశంనేతలు మణిచంద్రప్రకాష్, బాసుదేవ్ రౌళోతోపాటు పలువురు దేశంనేతులు, అభిమానులు, పట్టుబద్రులు పాల్గొన్నారు.

# సరోజనమ్మ మృతి తీరని లోటు



కవిటి, పిబ్రవరి13ప్రభాతవార్త: సరోజనమ్మ మృతి దుగానపుట్టుగ గ్రామానికి తీరని లోటు అంటూ మాజీ మంత్రి గౌతు శ్యామసుందర శివాజీ అన్నారు. ఈమేరకు సోమవారంనాడు దుగానపుట్టుగ గ్రామములో ఇటీవల కాలంలో సర్పంచ్ దుగాన బద్రాచలం తల్లి దుగాన సరోజనమ్మ అనారోగ్యంతో మృతిచెందింది. సోమవారంనాడు పెద్దకర్మ కారణంగా మాజీ మంత్రి గౌతు శివాజీ దుగానపుట్టగ గ్రామానికి చేరి సరోజనమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలర్పించారు. భద్రాచలం కుటుంబానికి పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్బముగా ఆయన మాట్లాడుతూ సరోజనమ్మ కుటుంబం ఈ గ్రామానికి అనేక విధాలుగా అభివృద్ధి పథంలో నడిపించిందని అన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా శ్రీశైన సంఘం ప్రతినిధులు పలువురు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# పదో తరగతి మెరిట్ విద్యార్థులకు అవార్డులు



ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

మండలం లొద్దపుట్టి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గత ఏడాది పదో తరగతి మెరిట్ విద్యార్థులకు గిన్ని హరిప్రియమ్మరెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు 97వ జయంతి పురస్కరించుకుని అవార్డులు అందజేశారు. మొదటి స్థానంలో నిలిచిన రెడ్డి మోహిని, రెండవ స్థానంలో నిలిచిన ఇసురు భవానీ, మూడవ స్థానంలో నిలిచిన జామి అక్షయలకు ట్రస్టు కార్యదర్శి గిన్ని కామరాజురెడ్డి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం తిరుమలరావు, లక్ష్మీభాయి, హేమంతరావు, సబిత, మురళీధర్, కామరాజు, ధర్మాసాహు, జయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# పరమాత్ముడు ఒక్కడే



ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

పరమాత్ముడు ఒక్కడేనని ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విద్యాలయం రాజయోగిని బ్రహ్మకుమారి వరలక్ష్మి అన్నారు. మహాశివరాత్రి పురస్కరించుకుని ఈ నెల 19 వరకు ద్వాదశ జ్యోతిర్లింగాల ప్రదర్శనను సురంగిరాజా మైదానంలో ఏర్పాటు చేశారు. భక్తులకు ఆధ్యాత్మిక బోధన అందిస్తూ మహాశివరాత్రి విశిష్టత, ఉపవాస దీక్ష ఫలితం, జాగరణ గురించి వివరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సుధారాణి, బాలామణి, నారాయణ, కిరణ్మయి, నీరజ, కైలాస్, రోజా, బాలాజీ, కృష్ణమణి, కృష్ణవేణి, స్వర్ణభారతి విద్యాసంస్థల చైర్మన్‌చాట్ల తులసీదాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌కు రుణపడి ఉంటాం

గార, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటామని 1998 క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు అన్నారు. రాష్ట్రంలోని అర్హత కలిగి ఉన్న క్వాలిఫైడ్ ఉపాధ్యాయులకు జగన్మోహన్‌రెడ్డి చేసిన నిర్ణయంతో ఈ కుటుంబాలలో వెలుగు నింపిందని అలాగే మా కుటుంబాలు ఎప్పటికి జగన్ చేసిన నిర్ణయం మరువబోమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.వి.పాపాచారి, కింతలి శ్రీనివాసరావు, నల్లబాటి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.


# గోల్డ్ మెడల్ సాధించిన విజ్ఞాన్ విద్యానికేతన్ విద్యార్థులు



నరసన్నపేట, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

ఇటీవల అమీర్ ఆర్ట్ అకాడమీ వారు నిర్వహించిన ఆలిండియా చిల్డ్రన్ ఆర్ట్ కాంపిటీషన్‌లో స్థానిక విజ్ఞాన్ విద్యానికేతన్‌కు చెందిన జవ్వాది ఓంకార్, జవ్వాది శ్యామ్‌లు బాలచిత్ర కళాశ్రీ అవార్డు పొంది స్వర్ణపతకం సాధించారు. విద్యానికేతన్ ప్రిన్సిపాల్ వారిని అభినందిస్తూ చిత్రలేఖనంలో ప్రతిభను కనబర్చడం ద్వారా విద్యార్థులు వారి ఏకాగ్రతను, సృజనాత్మకతను మెరుగుపర్చుకోవచ్చని, వారి విలువైన సమయాన్ని సద్వినియోగం చేసుకోవచ్చని తద్వారా వారి మనోవికాసానికి దోహదపడుతుందని అన్నారు. విద్యార్థులను అభినందిస్తూ స్వర్ణపతాకాన్ని ప్రశంసాపత్రాన్ని అందించారు. విద్యార్థి దశలోనే పిల్లలు అనేక నైపుణ్యాదారితంగానే ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగన్నాథం, సత్యం, రామకృష్ణ, రవికుమార్, రవిశంకర్, శ్రావణి, లక్ష్మి, ఉషారాణి, దీపిక చిన్నారిలు ఉన్నారు.

# జీడి రైతులకు సలహా




మందస, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

మండలంలో బేతాళపురం పంచాయతీలో గల రట్టి, శిగలపుట్టుగ మరియు బేతాళపురం గ్రామాల్లో ఐరిస్ అగ్రో లిమిటెడ్ టీం సభ్యులతో వైఎస్సార్ హార్టికల్చర్ యూనివర్సిటీ మెంబర్ బత్తిని లక్ష్మణ్ మరియు సచివాలయం అగ్రికల్చర్ అసిస్టెంట్ హరికృష్ణ రైతులతో కలిసి జీడి తోటల్లో పర్యటించారు. ప్రస్తుతం పూత ఏ విధంగా ఉందో ఏ మందులు వాడాలో రైతులకు సూచించారు. పూత నుంచి వచ్చిన పిందెలను కాపాడుకోవడానికి ఎటువంటి మందులను వాడాలో, ఎలా వాడాలో రైతులకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో అగ్రో లిమిటెడ్ కృష్ణారావుతో పాటు రైతులు పాల్గొన్నారు.

# క్లారెట్ స్కూల్‌లో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ పోటీలు

నరసన్నపేట, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

స్థానిక నరసన్నపేట సెయింట్ క్లారెట్‌స్కూల్ వార్షికోత్సవంలో భాగంగా ఈ నెల 21న జరుగు ఐటీ ఎక్స్‌ప్లోరా కార్యక్రమంలో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నరసన్నపేటలోని పలు పాఠశాలలకు ఫాదర్ బాలకుమార్ ఆహ్వానించినట్లు తెలిపారు. విద్యార్థులలో నేటి సాంకేతిక పరిజ్ఞానాన్ని మెరుగుపర్చుకోవడానికి మరియు ప్రస్తుత రోజుల్లో ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ ప్రాముఖ్యత తెలుసుకోవడానికి ఇదొక వేదికగా నిలుస్తుందని ఆయన భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పేర్లు వారి స్కూల్ ప్రిన్సిపాళ్ల యొక్క అనుమతితో 15వ తేదీ నుంచి 17వ తేదీ మధ్యలో నమోదు చేసుకుని ఈ పోటీలలో పాల్గొనవల్సిందిగా తెలియజేశారు. అదే విధంగా ఈ పోటీలు 7వ తరగతి నుంచి 9వ తరగతి (సీనియర్) వారికి 1.రోబోటిక్స్ మానవ జాతికి వరమా లేక శాపమా, 2.సైబర్ సెక్యూరిటీ మరియు ముప్పు, 3.క్లౌడ్ కంప్యూటింగ్ 2020-30 మధ్యలో, 4.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ భవిష్యత్తులో ఎలా ఉండబోతుంది. అలాగే 5వ తరగతి నుంచి 6వ తరగతి (జూనియర్స్) వారికి 1.గ్లోబల్ టెక్నాలజీ, 2.ఆన్‌లైన్ ఎడ్యుకేషన్, 3.గ్లోబల్ వార్మింగ్, 4.సోషల్ మీడియా, 5.సేవ్ గర్ల్ చైల్డ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈపోటీల్లో పాల్గొన్న వారికి మొదటి బహుమతిగా 5వేలు, రెండవ బహుమతిగా 2500, మూడవ బహుమతిగా 1800 నగదు బహుమతి ఇవ్వనున్నట్లు ప్రకటనలో తెలిపారు.

# ఉమారామలింగేశ్వరస్వామి ఆలయ ప్రారంభోత్సవం



సారవకోట, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

సారవకోట మండలం కిడిమి గ్రామంలో శ్రీశ్రీశ్రీ ఉమారామలింగేశ్వరస్వామి ఆలయ ప్రారంభోత్సవం సందర్భంగా మాజీ శాసనసభ్యులు, ఇన్‌చార్జ్ బగ్గు రమణమూర్తి, సర్పంచ్ రొక్కం చిరంజీవిదాసు, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ధప్రసాదాలు స్వీకరించారు.

# బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి



ఆమదాలవలస, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని టీడీపీ జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్ డిమాండ్ చేశారు. సోమవారం ఇటీవల లారీ ప్రమాదంలో నాలుగు కుటుంబాలను పరామర్శించారు. ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రమాదంలో గురువందల పాపమ్మ, అంబటి సత్తెమ్మ, కురమాన లక్ష్మి, అమలాపురం గౌరమ్మల కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా కూన రవికుమార్ మాట్లాడుతూ బాధితులందరూ కూలి పనులు చేసుకుని జీవిస్తున్నారని, ఆ కుటుంబాలకు ప్రభుత్వపరంగా ఒక్కొక్క కుటుంబానికి రూ.25లక్షలు ఇవ్వాలని అన్నారు. రాష్ట్రంలో లారీ ప్రమాదంలో ఒకేరోజు నలుగురు ఉపాధి కూలీలు మృతి చెందితే కనీసం ఇద్దరు మంత్రులు, ఒక శాసన సభాపతి, కనీసం బాధిత కుటుంబాలను ఓదార్చకపోవడం దారుణమన్నారు. దీనికి కారణం ఈ ఇసుక లారీ విజయనగరానికి చెందిన ఒక రాజకీయ నాయకుడేనని అనుమానం కలుగుతుందన్నారు. ఇప్పటికైనా స్థానిక నాయకులు, అధికారులు, బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. స్థానిక ఎంపీపీ గాని, జెడ్పీటిసి గాని బాధిత కుటుంబాలను ఓదార్చకపోవడం వైకాపా పాలనకు నిదర్శనమన్నారు. ఈయనతో పాటు సర్పంచ్ బొడ్డేపల్లి గౌరిపతిరావు, మాజీ సర్పంచ్ మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం



ఆమదాలవలస, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

సరుబుజ్జిలి మండలం ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు ఆర్‌బిఐ ఆదేశాల మేరకు యూనియన్ బ్యాంక్ సౌజన్యంతో ఎస్ఎస్‌టి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సైబర్ మోసాలు కొరకు టోల్‌ఫ్రీ 1930, రిజర్వ్‌బ్యాంక్, ఇంటిగ్రేటెడ్ అంబడ్స్‌మన్ టోల్‌ఫ్రీ 14448లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ ఆర్.భూషణరావు, లెక్చరర్లు కృష్ణమూర్తి, రాంప్రసాద్, రామారావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఆమదాలవలస సిఎఫ్ఎల్ సిబ్బంది సిహెచ్.వెంకటేష్ (చిన్నా) రామారావు నిర్వహించారు.

# అనంతరావు సంతాపసభను ఏర్పాటు చేసిన సాయిరాం భక్తులు



పాతపట్నం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

పాతపట్నం టౌన్ ప్రశాంతినగర్‌లో నివాసముం టున్న రిటైర్డ్ ఉపాధ్యాయులు గుంపు అనంత రావు ఇటీవల ఒరిస్సా పర్లాఖిమిడిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. సోమవారం ఆయన సంతాప సభను కుటుంబ సభ్యులు సాయిరాం భక్తులు నిర్వహించారు. కార్యక్రమా నికి విద్యావేత్త, పాతపట్నం నియోజకవర్గ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు చిన్నప్పటి నుంచి మంచి మిత్రులు అనంతరావు మాస్టారు అని అన్నారు. ఆయన ప్రతీ ఒక్కరిని ప్రేమతో నవ్వుతూ పలకరించే వ్యక్తి అని అలాంటి వ్యక్తి ఇంత తొందరగా మనల్ని విడిచిపెట్టి వెళ్లడం బాధాకరమని అన్నారు. అనంతరం అనంతరావు మాస్టారు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పారసెల్లి రామరాజు మాస్టర్, రిటైర్డ్ ఎంపీడీఓ సలాన చిరంజీవులు, ఎన్ని లింగరాజు మాస్టారు, కొండాల చక్రధర మాస్టారు, శాసనపురి మధుబాబు, నాగాలపెల్లి శ్రీనివాసరావు, దారాపు గోవిందరావు, పడాల షన్ముఖరావు, లింగాల వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కాలనీలో ఇదేమీ ఖర్మ కార్యక్రమం

పాతపట్నం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

పాతపట్నం ఇందిరమ్మ కాలనీలో సోమవారం నిర్వహించిన ఇదేమీ ఖర్మ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్‌బాబు పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను, అసమర్థతను, ఈ ప్రభుత్వం చేసే దౌర్జన్యాలు, అక్రమ మైనింగ్, ఇసుక, మద్యంపై చేసే దోపిడీలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం బీసీసెల్ ఉపాధ్యక్షులు పైల లక్ష్మయ్య, పాతపట్నం టీడీపీ మండల అధ్యక్షుడు పైల బాబ్జీ, పట్టణ అధ్యక్షుడు సైలాడ సతీష్, నల్లి లక్ష్మణ, ఆర్.చలపతి, నట్టుబాబు, ఇప్పిలి మురళి, ఇప్పిలి రాజా, అక్కంద్ర సన్యాసిరావు, తడక లోకేశ్వరరావు, రౌతు షన్ముఖరావు, గోరుశెట్టి దుర్గారావు, ఇప్పిలి సింహాచలం, కొమరాపు రాము, శాసనపూరి బుల్లిబాబు, ఇప్పిలి సురేష్, టి.వెంకటరావు, మళ్లీ రాజారావు, కలమట పార్వతీశం, సింహాచలం తదితరులు పాల్గొన్నారు

# ఎంపీటీసీ కుటుంబానికి పరామర్శ



బూర్జ, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

మండల టీడీపీ అధ్యక్షులు వావిలపల్లి రాంజీ మాతృమూర్తి, అల్లెన ఎంపీటీసీ శ్రీరామవరప్రసాదమ్మ ఇటీవల చనిపోయిన విషయం తెల్సిందే. ఆ కుటుం బానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సువ్వారి గాంధీ సోమవారం పరామర్శించారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. శ్రీరామవ రప్రసాదమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం లాభం గ్రామంలో దువ్వరపు రమణ అత్త అంపోలు నారాయణమ్మ కుటుంబాన్ని పరామర్శించారు. ఆయనతో పాటు మండల కార్యకర్తలు ఆదినారాయణ, రాజారావు, సింహాచలం, తదితరులు ఉన్నారు.

# స్టింగ్ నూతన ప్రచారం విడుదల

సరుబుజ్జిలి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

పెప్సికో ఇండియాకు చెందిన స్టింగ్ భారతదేశ యువతను ఉత్తేజపరిచే శక్తితో గొప్ప ఉత్సాహం యొక్క స్టింగ్ నేడు తమ నూతన ప్రచారాన్ని తమ బ్రాండ్ అంబాసిడర్ సూపర్‌స్టార్ అక్షయ్‌కుమార్‌తో విడుదల చేసింది. ఈ ప్రచారం ఈ వేసవిలో వీక్షకులను ఆకట్టుకుంటూ అత్యంత చమత్కరమైన మరియు ఉత్సాహపూరితమైన చిత్రంతో రానుంది. ఇది బ్రాండ్ యొక్క ఎనర్జీ బోలేతో స్టింగ్ అనే నమ్మకాన్ని ప్రతిధ్వనించేలా వుంటుందని ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు. ఈ చిత్రం ఓ కళాశాలలోని రసాయన ల్యాబ్‌లో ప్రారంభమవుతుందని అక్షయ్‌కుమార్ స్టింగ్‌ని ఉపయోగించేలా నటించారన్నారు. అబ్ మజా అయా సర్? అంటూ ముగుస్తుందని చెప్పారు.

# ఇజ్జువరంలో పూడికతీత పనులు



సంతబొమ్మాళి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం ఇజ్జువరం గ్రామంలో సోమవారం పారిశుధ్య కార్యక్రమం ముమ్మరంగా చేపట్టారు. మురికి కాలువల్లో పారిశుధ్య కార్మికులు పూడికలు తొలగించారు. పంచాయతీ సర్పంచ్ బొడ్డేపల్లి లావణ్య, కిషోర్ ఆధ్వర్యంలో వీధులను శుభ్రం చేసి కాలువల్లో బ్లీచింగ్ చల్లారు. ప్రస్తుతం మండలంలో పలు పంచాయతీల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహిస్తున్న నేపథ్యంలో ఇజ్జువరంలో పారిశుధ్యం పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ ఉప్పాడ ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీటీసీ విగ్రహావిష్కరణ



సారవకోట, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

మొదిలికొత్తూరు గ్రామం మహసింగి పంచాయతీకి చెందిన మాజీ ఎంపీటిసి సభ్యులు కరణం మనోహరరావు గత ఏడాది ఇదే నెలలో మృతి చెందగా కుటుంబ సభ్యులు ఆయన జ్ఞాపకార్ధం కోసం గ్రామంలో తన విగ్రహం నిర్మించి ఎంపిపి కూర్మినాయుడుచే ఆవిష్కరణ చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఆయనకు శాంతి చేకూర్చాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. మనలో లేకపోయినా తన విగ్రహం రూపంలో మనముందు కనిపిస్తుంటారని పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామస్తులు, అభిమానులు అన్నారు. తన భార్య ఇందిరమ్మ ఇద్దరు కుమార్తెలు, సోదరుడు గోవిందరావు, తల్లిద ండ్రులు బైరాగి, అన్నపూర్ణమ్మ, గ్రామస్తులు, నాయకులైన రాష్ట్ర యువజన విభాగపు ప్రధానకార్యదర్శి ఎంపిపి సోదరుడు వెంకట సత్యన్నారాయణ, సర్పంచ్‌లు ఉరిటి రంజిత్, కె.షన్ముఖరావు, బి.సుధాకర్, పి.శ్రీహరి, జె.అనిరుద్రుడు, గొంటి లక్ష్మణరావు, టి.రాందాసు, బల్ల రాంబాబు, నక్క రామరాజు, పొన్నాడ మోహనరావు, కోనారి సింహాచలం, బూర్లె మోహనరావు, పోలాకి కేశవరావు, బాద్ర లక్ష్మీనారాయణ, శోభనాపురం మురళీధర్ అనేక మంది పాల్గొని తాను ప్రజల కోసం చేసిన సేవలు, మానవత్వం గురించి మాట్లాడినారు. ఇటువంటి నాయకుడు మనలో లేకపోవడం బాధాకరమన్నారు.

# ప్రభుత్వ స్థలాన్ని మంజూరు చేయాలి



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

మండల కేంద్రం కోటబొమ్మాళిలో వైఎస్సార్ సీపీ పార్టీ కార్యాలయం ఏర్పాటుకు ప్రభుత్వ స్థలం మంజూరు చేయాలని టెక్కలి సబ్‌కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డిని తన కార్యాలయంలో సోమవారం మండలానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. వీరిలో ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటిసి సభ్యులు దుబ్బ వెంకటరావు, కళింగ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, తిలారు ఎంపీటీసీ తర్ర అప్పలనాయుడు, మెండ తాత తదితరులు ఉన్నారు.

# ఆలయ ప్రతిష్ట మహోత్సవానికి ఆహ్వానం



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

శ్రీకాకుళంలోని బలగ శ్రీబాలత్రిపుర కాలభైరవ (పీఠం) దేవాలయ ప్రతిష్ట మహోత్సవానికి హాజరు కావాలని టెక్కలి శాసనసభ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడుకు తన క్యాంపు కార్యాలయం నిమ్మాడలో సోమవారం పలువురు యువకులు ఆహ్వానపత్రికను అందజేశారు. అలాగే సంతబొమ్మాళి మండలం నర్సాపురం పంచాయతీ యువకులు అచ్చెన్నాయుడును మర్యాదపూర్వకంగా కలుసుకుని పలు సమస్యలపై చర్చించారు.

# ఆశా వర్కరు బాధ్యతాయుతంగా పని చేయాలి



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

గ్రామంలో ఆశా వర్కరు బాధ్యతాయుతంగా పని చేయాలని ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు కోరారు. మండలం గంగరాం పంచాయతీ పరిధిలో నూతనంగా ఆశ వర్కర్‌గా ఎంపిక కాబడిన వంకల జ్యోతికి సోమవారం నియామకపు ఉత్తర్వులు ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పేరాడ జ్యోత్స్న, సచివాలయ సిబ్బంది, వార్డు సభ్యులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# మండలంలోని పలు కుటుంబాలను పరామర్శించిన లోతుగెడ్డ



కొత్తూరు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలంలో సోమవారం కొత్తూరు వైస్ ఎంపీపీ మరియు పాతపట్నం నియోజకవర్గనేత లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు మండలం లోని సిరుసువాడ కడుము గ్రామాల్లో వలురౌతు సుందరమ్మతో పాటు వైఎస్సార్‌సీపీ నాయకులు అరసవిల్లి గణపతి అలాగే కడుము గ్రామానికి చెందిన గుజ్జ రామారావు తల్లి కాలం చెల్లిన సంగతిని తెలుసుకుని తన అనుచరులతో కలిసి ఆయా కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయా కుటుంబాల సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. అదే విధంగా ఆయా కుటుంబాలకు అండగా ఉంటానని భరోసానిచ్చినట్లు తెలిసింది.

# కాశీసుందర విశ్వేశ్వరస్వామి పూజలు నిర్వహించిన పాలవలస కుటుంబం



వీరఘట్టం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

మండలంలోని చిదిమి గ్రామంలో ఇటీవల ఎంపీపీ దమలపాటి వెంకటరమణనాయుడు కుటుంబ సభ్యులు నూతనంగా నిర్మించిన పార్వతీ సమేత కాశీ సుందర విశ్వేశ్వరస్వామి ఆలయాన్ని సోమవారం పాలవలస కుటుంబ సభ్యులు సందర్శించుకున్నారు. రేగిడి ఆమదాలవలస జెడ్పీటీసీ పాలవలస ఇందుమతి, పాలకొండ జెడ్పీటీసీ పాలవలస గౌరీపార్వతిలు కలిసి ఆలయాన్ని సందర్శించారు. వీరికి ఆలయ ధర్మకర్తలతో పాటు పురోహితులు ప్రత్యేక ప్రార్ధనలు చేసి పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ దమలపాటి ఉమామహేశ్వరరావు, నీటి పారుదల శాఖ డీఈఈ రవికుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

14-02Pg10exHMNWJQEAB:Layout 1 2/14/23 12:57 AM Page 1



## ఐపిఎల్ వేలంలో అన్‌సోల్డ్‌గా మిగిలిపోయిన
# తెలంగాణ అమ్మాయి




**ముంబయి:** ముంబై వేదికగా ఇవాళ జరుగుతున్న తొట్టతొలి మహిళల ఐపిఎల్ మెగా వేలంలో టీమిండియా క్రికెటర్లు అనూహ్య ధరలు దక్కించుకున్నారు. తొలి రౌండ్ వేలం పూర్తయ్యే సరికి అత్యధిక ధర దక్కించుకున్న ప్లేయర్‌గా స్మృతి మంధాన ఉంది. స్టార్ ఓపెనర్ అయిన స్మృతిని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంచైజీ 3.4 కోట్లకు ధర వెచ్చించి సొంతం చేసుకుంది. ఈమె తర్వాత దీప్తి శర్మ, జెమీమా రోడ్రిగెజ్, షెఫాలీవర్మ, రిచాఘోష్, పూజావస్త్రాకర్, టీమిండియా కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్, రేణుకాసింగ్, యస్తికా భాటియా భారీ ధర పలికిన వారిలో ఉన్నారు. మెగా వేలంలో తెలుగు రాష్ట్రాలకు చెందిన ఇద్దరు ప్లేయర్లు ఇప్పటివరకు లిస్టింగ్‌లోకి రాగా కర్నూలుకు చెందిన కేశవరాజుగారి అంజలి శర్వాణిని యూపి వారియర్జ్ 55 లక్షలకు దక్కించుకుంది. తెలంగాణ బిడ్డ గొంగడి త్రిష 10 లక్షల బేస్‌ప్రైజ్ విభాగంలో లిస్టింగ్‌కు వచ్చినప్పటికీ ఏ ఫ్రాంచైజీ ఆసక్తి కనబరచలేదు. వేలం ట్రెండ్‌ను బట్టి త్రిషకు భారీ ధర దక్కుతుందని అంతా ఊహించారు. అయితే ఈ అమ్మాయిని జట్టులో చేర్చుకునేందుకు ఏ జట్టు ఆసక్తి కనబరచకపోవడం ఆశ్చర్యాన్ని కలిగించింది. వేలంలో మరో దఫా లిస్టింగ్ అయ్యే ఛాన్స్ ఉండటంతో చివర్లో అయినా ఏదో ఒక జట్టు అమ్మాయిని దక్కించుకోవచ్చు. 17 ఏళ్ల స్పిన్ బౌలింగ్ ఆల్‌రౌండర్ అయిన త్రిష ఇటీవల జరిగిన అండర్ 19 టీ20 వరల్డ్‌కప్‌లో సత్తాచాటడం ద్వారా వెలుగులోకి వచ్చింది. సీనియర్ జట్టుకు ఆడకపోవడం ఈ అమ్మాయి మైనస్ అయిఉండవచ్చునని క్రికెట్ ఫాలోవర్స్ అనుకుంటున్నారు. తెలంగాణలోని భద్రచలానికి చెందిన త్రిష అండర్ 19, వరల్డ్‌కపల్ 2023 ఫైనల్లో కీలక ఇన్నింగ్స్ ఆడి టీమిండియా జగజ్జేతగా నిలపడంలో కీలక పాత్ర పోసించింది. రైట్‌హ్యాండ్ బ్యాటింగ్, లెగ్‌బ్రేక్ బౌలింగ్ చేసే త్రిష ఫీల్డింగ్‌లోనూ అదరగొడుతుంది. వేలం ప్రక్రియ ఇవాళ రాత్రి వరకు సాగనుండడంతో ఏదో ఒక జట్టు త్రిషను సొంతం చేసుకోవాలిన ఆశిద్దాం. కాగా వేలంలో తొలి రౌండ్ పూర్తయ్యేసరికి త్రిషతో పాటు భారత్‌కు చెందిన క్రికెటర్లు తాన్యా భాటియా, సుష్మవర్మ, పూనమ్ యాదవ్, ప్రిషిత బసు, సౌమ్యతివారి, అర్చనాదేవి, మన్నత్ కశ్యప్, నజ్లా సిఎంసి, సోనమ్‌యాదవ్, ఫబ్బూమ్ షకీల్, ఫలక్‌నాజ్, సోనియా మెండియా, శిఖా షాలోట్, హర్లీ గాలా అన్‌సోల్డ్‌గా మిగిలిపోయారు. ఇప్పటివరకు కేవలం 78 మాత్రమే వేలానికి రాగా ఇంకా 412 మంది తమ అదృష్టాన్ని పరీక్షించుకోవాల్సి ఉంది.

## కోహ్లీ తర్వాత ఆ ఫీట్ సాధించిన అందరినీ కొనేసిన ఫ్రాంచైజీ?

**న్యూఢిల్లీ:** ఐపిఎల్‌లో బలమైన జట్లలో ఢిల్లీ క్యాపిటల్స్ ఒకటి. ఈ లీగ్ ప్రారంభమైన కొత్తలో ఢిల్లీ డేర్‌డెవిల్స్‌గా ఉన్న ఈ ఫ్రాంచైజీ ఆ తర్వాత తమ పేరును ఢిల్లీ క్యాపిటల్స్‌గా మార్చుకుంది. టోర్నీలో బలమైన జట్లలో ఒకటిగా పేరొందింది. ఈక్రమంలోనే ఇప్పుడు మహిళల ఐపిఎల్‌లో కూడా అడుగుపెట్టింది. మహిళల ఐపిఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టును ఏర్పాటు చేసింది. ఈ టీంలోకి కొందరు కీలక ఆటగాళ్లను కూడా వేలంలో కొనుగోలు చేసింది. వీరిలో జెమీమా రోడ్రిగెజ్, షెఫాలీ వర్మ వంటి ప్లేయర్లు కూడా ఉన్నారు. ఇక్కడ ఢిల్లీ ఫ్రాంచైజీ తను చాలా కాలంలో ఫాలో అవుతున్న రూల్‌ను కొనసాగించింది. ఇప్పటివరకు అండర్ 19 వరల్డ్‌కప్ గెలిచిన టీమిండియా కెప్టెన్లు అందర్నీ ఢిల్లీ ఫ్రాంచైజీనే కొనుగోలు చేసింది. ఐపిఎల్ తొలి సీజన్లో విరాట్ కోహ్లీనీ మాత్రమే తమ జట్టులో చేర్చుకోవడంలో విఫలమైంది. ఆ తర్వాత కప్పు కొట్టిన టీమిండియా యువకెప్టెన్ ఉన్ముక్త్‌చంద్, ఆ తర్వాత పృథ్వీషా, చివరగా యష్‌ధుల్ ముగ్గుర్నీ ఈ ఫ్రాంచైజీనే కొనుగోలు చేసింది. ఈ క్రమంలోనే ఇటీవల ముగిసిన మహిళల అండర్ 19 వరల్డ్‌కప్ గెలిచిన భారతకెప్టెన్‌ను కూడా కొనుగోలు చేసింది. ఈ టోర్నీలో భారత్‌కుసారథ్యం వహించిన షెఫాలీ వర్మను మంచి ధరకు ఢిల్లీ ఫ్రాంచైజీ దక్కించుకుంది. మిగతా ఫ్రాంచైజీల నుంచి గట్టి పోటీ వచ్చినా ఎదుర్కొన్న ఢిల్లీ ఆమె కోసం భారీ ధర పెట్టింది. బేస్ ధర రూ.50 లక్షలలతో వేలంలో నిలిచిన ఆమెకు రూ.2కోట్లు చెల్లించి తమజట్టులోకి తీసుకుంది. తొలి మహిళల ఐపిఎల్‌లో ఆమెకే జట్టు పగ్గాలు అందించినా ఆశ్చర్యం లేదు. అదే జరిగితే చాలా కాలంపా టు ఆ జట్టు సారథ్య బాధ్యతలు షెఫాలీ చేతిలోనే ఉంటాయని అనిపిస్తోంది.



## మళ్లీ పెళ్లి చేసుకోబోతున్న హార్దిక్ పాండ్యా

**న్యూఢిల్లీ:** టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య మళ్లీ పెళ్లి చేసుకోబోతున్నాడు. అవును మీరు విన్నది నిజమే! అయితే పాండ్య రెండో పెళ్లి చేసుకోవడం లేదు. తన సతీమణి, సెర్బియా నటి నటాషా స్టాంకోవిచ్‌ను మరోసారి వివాహం చేసుకోబోతున్నాడు. వీరిద్దరికి ఇదివరకే పెళ్లయి ఓ కుమారుడు కూడా ఉన్న సంగతి తెలిసిందే. 2020 లాక్‌డౌన్‌లో వీరు రిజిస్టర్ మ్యారేట్ చేసుకున్నారు. దీంతో ఆత్మీయులు, బంధుమిత్రుల సమక్షంలో సంప్రదాయబద్ధంగా మరోసారి వివాహం చేసుకోవాలని పాండ్య ఎప్పటినుంచో భావిస్తున్నాడట. ఈ క్రమంలోనే ఈ ఫిబ్రవరి 14న హార్దిక్ , నటాషా జోడీ ఘనంగా పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఈ వేడుకకు రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్ వేదిక కానుంది. ఫిబ్రవరి 13 నుంచి ఫిబ్రవరి 16 వరకు వివాహ వేడుకలు జరుగుతాయని సమాచారం. ఈ నాలుగు రోజుల్లో హల్దీ, మెహందీ, సంగీత్ వేడుకలు నిర్వహిస్తారని తెలుస్తోంది. ఈ విషయంపై హార్దిక్ నటాషా ఇంకా స్పందించలేదు. 2019 డిసెంబరు 31న దుబాయ్‌లో పాండ్య నటాషా చేతికి ఉంగరం తొడిగి వినూత్నంగా తన ప్రేమను వ్యక్తపరిచి ఎంగేజ్‌మెంట్ చేసుకున్నాడు. ఆమె కూడా పాండ్య ప్రేమను అంగీకరించింది. ఆ తర్వాత కుటుంబ సభ్యుల సమక్షంలో ఆమెను పెళ్లి చేసుకున్నాడు. 2020లో లాక్‌డౌన్‌లో తన భార్య గర్భవతి అని సోషల్ మీడియాలో పెట్టినప్పుడే అతడికి పెళ్లయిందని తెలిసింది. అదే యేడాది జులైలో పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది నటాషా. ఆ బాబుకి అగస్త్య పాండ్య అని నామకరణం చేశారు.

## భారత్, ఆసీస్ మూడో టెస్టుకు ఇండోర్ వేదిక కానుంది!

**న్యూఢిల్లీ:** బోర్డర్ గవాస్కర్ సిరీస్‌లో భాగంగా భారత్, ఆస్ట్రేలియా మధ్య మార్చి 1 నుంచి ధర్మశాలలో జరగాల్సిన మూడో టెస్టును మరో చోటుకు తరలించారు. మూడో టెస్టుకు ఇండోర్‌లోని హోల్కర్ స్టేడియం ఆతిథ్యం ఇవ్వనున్నట్లు బిసిసిఐ ఒక ప్రకటనలో తెలిపింది. ధర్మశాలలో ఔట్‌ఫీల్డ్ సిద్ధంగా లేకపోవడమే అందుకు కారణమని బిసిసిఐ ఒక ప్రకటనలో తెలిపింది. ధర్మశాలలో ఔట్‌ఫీల్డ్ సిద్ధంగా లేకపోవడమే అందుకు కారణమని బిసిసిఐ వర్గాలు తెలిపాయి. బిసిసిఐ క్యురేటర్ తపోష్ ఛటర్జీ ఇప్పటికే హిమాచల్




ప్రదేశ్ క్రికెట్ సంఘం స్టేడియం పిచ్, ఔట్‌ఫీల్డ్‌ను తనిఖీ చేసి బోర్డుకు నివేదిక అందించాడు. అయితే తొలుత ఈ మ్యాచ్‌ని విశాఖపట్నం లేదా బెంగళూరుకు తరలిస్తారని వార్తలొచ్చాయి. చివరికి ఇండోర్‌ని వేదికగా ఖరారు చేస్తూ బిసిసిఐ నిర్ణయం తీసుకుంది. ఇక సిరీస్ విషయానికొస్తే నాగ్‌పూర్‌లో జరిగిన తొలి టెస్టులో టీమిండియా ఇన్నింగ్స్ 132 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఢిల్లీ వేదికగా ఫిబ్రవరి 17 నుంచి రెండో టెస్టు మ్యాచ్ ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌లో కూడా కంగారు జట్టును కంగుతినిపించాలని టీమిండియా భావిస్తోంది. తొలి టెస్టులో ఘోర ఓటమిపాలైన ఆసీస్ ఈ మ్యాచ్‌లో గెలిచి పుంజుకోవాలని చూస్తోంది. ఇందులో భాగంగానే కొత్త స్పిన్నర్ మాట్ కుహ్నెమాన్‌ను జట్టులోకి తీసుకుంది.




# మహిళల ఐపిఎల్ వేలం

### భారీ ధర పలికిన ఆటగాళ్ల జాబితా!

ముంబయి: వుమెన్స్ ప్రీమియర్ లీగ్ అరంగేట్ర సీజన్‌కు సంబంధించిన వేలంలో మహిళా క్రికెటర్ల పంట పండింది. ఆటగాళ్లపై ఫ్రాంచైజీలు కోట్ల వర్షం కురిపించాయి. ముంబైలోని జియో కన్వెన్షన్ సెంటర్ వేదికగా జరుగుతున్న వేలంలో తమకు కావాల్సిన ఆటగాళ్ల కోసం ఫ్రాంచైజీలు ఎంతకైనా తెగిస్తున్నాయి. భారత వైస్ కెప్టెన్ స్మృతి మంధాన రూ.3 కోట్ల 40 లక్షల రూపాయలు పలుకగా, కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్ రూ.1.8 కోట్లు దక్కించుకుంది. టీమిండియా ఆల్‌రౌండర్ దీప్తిశర్మ రూ.2.6 కోట్లు పలికింది. వేలంలో ఆస్ట్రేలియా మహిళా క్రికెటర్లకు జాక్‌పాట్ ధర లభిస్తోంది. బిగ్‌బాష్ లీగ్ ఆడిన అనుభవం ఉండటంతో ఆస్ట్రేలియా ఆటగాళ్ల కోసం ఫ్రాంచైజీలు ఎగబడుతున్నాయి. స్మృతి మంధానను రాయల్ చాలెంజర్స్ బెంగళూరు రూ.3.4 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. ఇదే అత్యధిక ధర కాగా ఆస్ట్రేలియా ప్లేయర్ నాట్ సివర్ రూ.3.2 కోట్లకు ముంబై ఇండియన్స్ తీసుకోగా అష్లేగ్రహమ్‌ను గుజరాత్ జెయింట్స్ రూ.3.2 కోట్లకు కొనుగోలు చేసింది. దీప్తిశర్మను రూ.2.6 కోట్లకు ఉత్తరప్రదేశ్ ఫ్రాంచైజీతీసుకుంది. స్మృతి మంధానా రూ.3.4కోట్లు, నాట్ సివర్ రూ.3.2 కోట్లు అష్లే గార్డనర్ రూ.3.2 కోట్లు, దీప్తి శర్మ రూ.2.6 కోట్లు, జెమీమా రోడ్రిగ్స్ రూ.2.2 కోట్లు, షెఫాలీ వర్మ రూ.2 కోట్లు, బెత్ మూనీ రూ.2 కోట్లు, హర్మన్‌ప్రీత్ కౌర్ రూ.1.8 కోట్లు, ఎక్లెస్టోన్ రూ.1.8 కోట్లు, తహిళా మెక్‌గ్రాత్ రూ.1.4 కోట్లు, రేణుకసింగ్ రూ.1.5 కోట్లు, ఎల్లిస్ పెర్రీ రూ.1.7 కోట్లు.

# టీమిండియా కెప్టెన్లు ఇద్దరూ ముంబై దగ్గరే!




**ముంబయి:** ఐపిఎల్‌లో ముంబై ఇండియన్స్ జట్టుకు అరుదైన ఘనత ఉంది. పురుషుల ఐపిఎల్‌లో ఎక్కువ సార్లు ట్రోఫీ నెగ్గిన జట్టు ఇదే. ఇప్పుడు మహిళల ఐపిఎల్‌లో కూడా ఇలాంటి ఫీట్ సాధించేందుకు ముంబై సిద్ధమైంది. అందుకే మహిళల ఐపిఎల్ వేలంలో మంచి ఆటగాళ్లను టార్గెట్ చేసి కొనుగోలు చేసింది. ఈ క్రమంలోనే భారత మహిళల జట్టు సారథి హర్మన్‌ప్రీత్‌కౌర్‌ను ముంబై ఇండియన్స్ జట్టు కొనుగోలు చేసింది. 50 లక్షల బేస్ ప్రైజ్‌తో ఉన్న ఆమెను ముంబై జట్టు 1.8 కోట్ల రూపాయలు చెల్లించి తమ జట్టుతో కలుపుకుంది. ముంబై ఇండియన్స్ పురుషుల జట్టులో ప్రస్తుత టీమిండియా సారథి రోహిత్ శర్మ ఉన్న సంగతి తెలిసిందే. అతనే ముంబైకి ఎన్నో విజయాలు అందించాడు. అతని సారథ్యంలో ఈ జట్టు ఎన్నో ట్రోఫీలు కూడా ఖాతాలో వేసుకుంది. ఇప్పుడు అదే ఫీట్‌ను మహిళల జట్టుతో కూడా సాధించాలని ముంబై ఫ్రాంచైజీ ఉవ్విళ్లూరుతోంది. కానీ ఇలా ఐపిఎల్ ట్రోఫీ నెగ్గాలంటే మంచి కెప్టెన్ అవసరం చాలా ఉంటుంది. అందుకే వేలంలో టీమిండియా సారధి హర్మన్‌ప్రీత్‌కౌర్ కోసం గట్టిగా పోటీ పడి ఎట్టకేలకు తమ సొంతం చేసుకుంది. హర్మన్‌ప్రీత్‌తో పాటు ఇంగ్లండ్ మహిళల జట్టు స్టార్ ఆల్‌రౌండర్ నటాలీ సివర్‌ను కూడా ముంబై కొనేసింది. ఆమె కూడా 50లక్షల బేస్ ధరతో తన పేరు నమోదు చేసుకోగా నటాలీ కోసం ముంబై జట్టు రూ.3.2 కోట్లు ఖర్చు పెట్టడం గమనార్హం. వీళ్లతో పాటు రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ జెయంట్స్, యూపి వారియర్జ్,ఢిల్లీ క్యాపిటల్స్ కూడా వేలంలో హుషారుగా పాల్గొన్నాయి. కీలకమైన ఆటగాళ్ల కోసం ఈ ఫ్రాంచైజీలు గట్టిగా పోటీ పడ్డాయి. మహిళల ఐపిఎల్‌కోసం 1525 మంది క్రీడాకారిణులు తమ పేర్లు నమోదు చేసుకున్నారు. అయితే వీరిలో 409 మంది మాత్రమే మహిళల ఐపిఎల్ వేలంలో పాల్గొంటున్నారు. వీరిలో 246 మంది భారతీయ ప్లేయర్లు కాగా 163 మంది విదేశీ క్రీడాకారిణులు.

ఫారెన్ ప్లేయర్లలో 8 మంది అసోసియేట్ దేశాలకు చెందిన వారు. అలాగే వేలంలోని ప్లేయర్లలో తమ తమ దేశాల తరఫున అంతర్జాతీయ మ్యాచులు ఆడిన క్యాప్డ్ ప్లేయర్లు 202 మంది. మిగతా వారిలో 199 మంది అంతర్జాతీయ అరంగేట్రం ఇంకా చెయ్యలేదు. మహిళల ఐపిఎల్‌లో మొత్తం అయిదు జట్లు ఉన్నాయి. టైటిల్ కోసం ఇవే పోటీపడతాయి. ఈ అయిదుజట్ల వద్ద మొత్తం 90 స్లాట్స్ ఉన్నాయి. వీటిలో 30 స్లాట్లు విదేశీ ప్లేయర్లకు కేటాయించారు.

# పైలట్ల జీతాలు పెంచనున్న ఇండిగో !

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** దేశంలో విమాన ప్రయాణాలు కొవిడ్ పూర్వస్థాయికి చేరుకున్నాయి. విమానయాన సంస్థల ఆర్థిక పరిస్థితి క్రమంగా మెరుగుపడుతోంది. ఈ నేపథ్యంలో ఉద్యోగులకు ఇచ్చే ప్రోత్సాహకాలకు క్రమంగా కంపెనీలు పునరుద్ధరిస్తున్నాయి. తాజాగా ఇండిగో తమ పైలట్ల వేతనాల్లో వార్షిక పెంపు ప్రక్రియను పునరుద్ధరించనున్నట్లు ప్రకటించింది. ఏప్రిల్ నుంచి దీన్ని అమల్లోకి తీసుకురానున్నట్లు ఉద్యోగులకు ఇ-మెయిల్ ద్వారా తెలియజేసింది. కరోనా సంక్షోభ సమయంలో విమాన యాన సంస్థలన్నీ తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయిన విషయం విదితమే. దీంతో ఉద్యోగులకు ఇచ్చే అన్ని రకాల ప్రోత్సాహకాలను ఉపసంహరించుకున్నాయి. వేతనాల్లోనూ కోత విధించాయి. తాజాగా కార్యకలాపాలు కరోనా పూర్వస్థాయికి చేరుకున్న నేపథ్యంలో కంపెనీలు తిరిగి పాత వేతన పద్ధతులను పునరుద్ధరిస్తున్నాయి. తాజాగా ఎటిఆర్ విమానాలను నడిపే పైలట్ల వేతనాలను కూడా పెంచే యోచనలో ఉన్నట్లు ఇండిగో ఫ్లైట్ ఆపరేషన్స్ విభాగ ఉపాధ్యక్షుడు ఆశీమ్ మిత్ర తెలిపారు. దీనికి సంబంధించిన ప్రకటన త్వరలో ఉంటుందని పేర్కొన్నారు. సాధారణంగా ఎయిర్‌బస్ పైలట్లతో పోలిస్తే ఎటిఆర్ విమానాల పైలట్లకు వేతనాలు తక్కువగా ఉంటాయి. మరోవైపు ఇండిగో నవంబరులోనే తమ పైలట్ల వేతనాలను కరోనా పూర్వస్థాయికి పెంచింది. డిసెంబరుతో ముగిసిన మూడో త్రైమాసికంలో ఇండిగో రూ.1,422 కోట్ల నికర లాభాలను నమోదు చేసింది. ఆదాయం 60.7 శాతం పెరిగి రూ.14,933 కోట్లకు చేరింది. అంతకుముందు వరసగా మూడు త్రైమాసికాల్లో కంపెనీ నష్టాలు చవిచూసింది.




# మరిన్ని షేర్లు తాకట్టు పెట్టిన అదానీ

**ముంబై, ఫిబ్రవరి 13:** రోజురోజుకూ తన కంపెనీ షేర్ల విలువ తగ్గిపోవడం అదానీ గ్రూప్ కంపెనీలకు పెద్ద తల నొప్పిగా మారింది. ఈ క్రమంలో గ్రూప్‌కు చెందిన మూడు కంపెనీల షేర్లు అదనంగా తాకట్టుపెట్టాలని నిర్ణయించింది. షేర్లను తాకట్టు పెట్టి అదానీ గ్రూప్ ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం ఎస్‌బిఐ వద్ద లోన్ పొందింది. అయితే ప్రస్తుతం మార్కెట్లో కంపెనీ షేర్ల పతనం కారణంగా అదానీ పోర్ట్స్, అదానీ ట్రాన్స్‌మిషన్, అదానీ గ్రీన్ ఎనర్జీ కంపెనీల షేర్లను అదనంగా ఎస్‌బిఐకి తాకట్టు పెట్టాయి. హిండెన్‌బెర్గ్ వివాదం కారణంగా దాదాపు 120 బిలియన్ డాలర్లు అదానీ గ్రూప్ కంపెనీలు నష్టపోయాయి. దీంతో తరిగిన విలువకు సమానమైన షేర్లను తనఖా పెట్టాల్సి వచ్చినట్లు తెలుస్తోంది. అదానీ గ్రూప్ మూడు కంపెనీల షేర్లను ఎస్‌బిఐ క్యాప్ ట్రస్టీ కంపెనీకి తాకట్టు పెట్టింది. అదానీ గ్రూప్ ఇప్పటి వరకు తన షేర్లలో ఒక శాతం ఎస్‌బిఐక్యాప్ తాకట్టుపెట్టింది. దీని కింద 75 లక్షలకు పైగా ఎపిసెజ్ షేర్లు తనఖాలో ఉన్నాయి. అలాగే అదానీ గ్రీన్ కంపెనీకి చెందిన మొత్తం 1.06శాతం షేర్లను 60లక్షల అదనపు షేర్లలో తాకట్టు పెట్టింది. స్టాక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ ప్రకారం అదానీ ట్రాన్స్‌మిషన్‌లోని మొత్తం 0.55 శాతం షేర్లతో పాటు 1.3 లక్షల అదనపు షేర్లు తాకట్టు పెట్టబడ్డాయి. ఆస్ట్రేలియాలోని అదానీ గ్రూప్ కార్మైకేల్ కోల్ మైనింగ్ ప్రాజెక్ట్ కోసం ఎస్‌బిఐ అందించిన చెల్లింపులకు హామీగా ఎస్‌బిఐ మరొక బ్యాంకుకు జారీచేసిన 300 మిలియన్ డాలర్ల క్రెడిట్ లెటర్‌లో భాగంగా అదానీ గ్రూప్ అదనపు హామీగా సోమవారం మూడు కంపెనీల షేర్లను తాకట్టు పెట్టినట్లు ఎస్‌బిఐ ఒక ప్రకటన విడుదల చేసింది. ఏదైనా మార్క్-టు-మార్కెట్ నష్టాల ఖాతాలో టాప్ అప్ చేయాల్సిన అవసరం ఉందో లేదో అంచనా వేయడానికి ప్రతి నెలాఖరులో కొలేటరల్ సమీక్షించబడుతుందని బ్యాంకు వెల్లడించింది. షేర్ల పతనం కారణంగా ఏర్పడిన నష్టాల తర్వాత అదానీ గ్రూప్ తాజాగా తన ఆదాయ వృద్ధి లక్ష్యాన్ని 40 శాతం నుంచి దాదాపు సగానికి తగ్గించుకుంది. ఇప్పటి వరకు అదానీ గ్రూప్ మార్కెట్ క్యాప్ సుమారు 117 బిలియన్ డాలర్ల మేర తగ్గడంతో ఈ నిర్ణయం తీసుకుంది. ఆదాయ లక్ష్యం 15-20 మధ్య ఉండవచ్చని కంపెనీ భావిస్తోంది. ఇటీవల గౌతమ్ అదానీ కంపెనీ షేర్లను తాకట్టు నుంచి విడిపించనున్నట్లు వెల్లడించారు. అయితే పరిస్థితులు పూర్తి వ్యతిరేకంగా ఉన్నందున సోమవారం ఎస్‌బిఐకి మరిన్ని షేర్లను కంపెనీ తాకట్టుగా ఇవ్వాల్సి వచ్చింది.



# బ్యాంకు లాకర్‌లో దాచుకున్న డబ్బుకు చెదలు

**జైపూర్, ఫిబ్రవరి 13:** రాజస్థాన్, ఉదయ్‌పూర్‌లోని పంజాబ్ నేషనల్ బ్యాంకులో ఇటీవల ఊహించని ఘటన చోటు చేసుకుంది. బ్యాంకు లాకర్‌లో దాచిన డబ్బుకు చెదలు పట్టడంతో ఓ కస్టమర్ దిమ్మెరపోయారు. కాలాజీ గోరాజీలోని పిఎన్‌బి బ్రాంచ్‌లో సునిత మెహతా అనే మహిళ సుమారు రూ.2 లక్షలు దాచుకున్నారు. ఇటీవల ఓ రోజు ఆమె లాకర్‌లోని డబ్బును ఇంటికి తెచ్చుకున్నారు. తీరా డబ్బు ప్యాకెట్‌ను తెరచి చూస్తే కొన్ని కరెన్సీ నోట్లు పొడిపొడిగా అయిపోయి కనిపించాయి. చెదలు పట్టడంతో నోట్లు నాశనమయ్యాయని గుర్తించిన ఆమెకు నోట మాట రాలేదు. రూ.15 వేల విలువ గల చిన్న నోట్లన్నీ పూర్తి స్థాయిలో నాశనమవగా, రూ.500 నోట్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. ఈ క్రమంలో బ్యాంకుకు వెళ్లిన ఆమె సిబ్బందిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణం తన డబ్బు వాపస్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు బ్యాంకు మేనేజరుకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. దీంతో బాధితురాలు నష్టపోయిన మొత్తాన్ని బ్యాంకు అప్పటికప్పుడు తిరిగిచ్చేసింది. స్థానిక కథనాల ప్రకారం, బ్యాంకు అధికారులు కూడా ఈ పరిణామంతో షాకైపోయారు. లాకర్‌లో దాచిన కరెన్సీ నోట్లలో చాలామటుకు చెదలుపట్టి నిరుపయోగంగా మారినట్లు గుర్తించి నివ్వెరపోయారు. స్థానికంగా ఈ వార్త కలకలం రేపడంతో కస్టమర్లు బ్యాంకుకు పోటెత్తారు. సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చెదలు నివారణ కోసం బ్యాంకు పటిష్ట చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.



# విస్కీ దిగుమతుల్లో ఫ్రాన్స్‌ను దాటేసిన భారత్!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** ఖరీదైన ఫారిన్ మద్యం స్కాచ్ విస్కీ దిగుమతుల్లో భారత్ ఫ్రాన్స్‌ను అధిగమించింది. 2021తో పోలిస్తే 2022లో ఈ విస్కీ దిగుమతులు ఏకంగా 60 శాతం పెరిగాయి. స్కాట్‌ల్యాండ్‌కు చెందిన స్కాచ్ విస్కీ అసోసియేషన్ లెక్కల ప్రకారం, భారత్ 2021లో 205 మిలియన్ల 70సిఎల్ బాటిళ్ల విస్కీని దిగుమతి చేసుకుంటే 2022లో 219 మిలియన్ల బాటిళ్లను దిగుమతి చేసుకుంది. ఈ లెక్కన భారత్ స్కాచ్ మార్కెట్ పదేళ్లలో 200 శాతం వృద్ధి చెందింది. మరోవైపు రెండంకెల వృద్ధి ఉన్నప్పటికీ, ఇండియన్ విస్కీ మార్కెట్‌లో స్కాచ్ విస్కీ టాటా కేవలం రెండు శాతమే. యూకే-భారత్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కారణంగా భారత్ తమ మార్కెట్‌ను మరింత విస్తరించుకునేందుకు స్కాట్‌ల్యాండ్ విస్కీ కంపెనీలకు వీలు కలిగిందని స్కాచ్ విస్కీ అసోసియేషన్ పేర్కొంది. రానున్న ఐదేళ్లలో ఒక బిలియన్ బ్రిటిష్ పౌండ్ల మేర వృద్ధి ఉంటుందని అభిప్రాయపడింది. 2021లో భారత్‌కు స్కాచ్ ఎగుమతుల విలువ 282 మిలియన్ బ్రిటిష్ పౌండ్లు. తైవాన్, సింగపూర్, ఫ్రాన్స్‌ల తర్వాత ఇది అయిదో స్థానం. 2022లోనూ యూరోపియన్ యూనియన్‌ను ఆసియా పసిఫిక్ రీజియన్ అధిగమించి అతిపెద్ద ప్రాంతీయ మార్కెట్‌గా అవతరించింది. కోవిడ్ అనంతరం భారత్ సహా తైవాన్, సింగపూర్, చైనాలకు స్కాచ్ ఎగుమతుల్లో రెండంకెల వృద్ధి నమోదైంది.



## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు


**ముంబై, ఫిబ్రవరి 13:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నష్టాల్లో ముగిసాయి. ఉదయం ఫ్లాట్‌గా ప్రారంభమైన సూచీలు కాసేపటికే నష్టాల్లోకి జారుకున్నాయి. రోజంతా అదే ధోరణిలో కొనసాగాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు సూచీలను కలవరపర్చాయి. దీనికి దిగ్గజ కంపెనీల షేర్ల పతనం కూడా తోడైంది. చివరికి సెన్సెక్స్ 250.86 పాయింట్లు క్షీణించి 60,431.84 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 85.60 పాయింట్లు దిగజారి 17,770.90 పాయింట్ల వద్ద స్థిరపడింది. టైటాన్ కంపెనీ, ఎల్‌అండ్‌టి, ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఐటిసి, హెచ్‌డిఎఫ్‌సి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, కోటాక్ మహీంద్రా బ్యాంకు, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఎస్‌బిఐ, ఇన్ఫోసిస్, టిసిఎస్, బజాజ్ ఫైనాన్స్, టెక్ మహీంద్రా, విప్రో, యాక్సిస్ బ్యాంకు, బజాజ్ ఫిన్‌సర్వ్, టాటా మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా వంటి షేర్లు క్షీణించాయి. మూడో త్రైమాసికంలో బిహెచ్ఇఎల్ ఫలితాలు అంచనాలను అందుకోలేకపోయాయి. దీంతో ఈ సంస్థ షేరు సోమవారం 4.97 శాతం పతనమై రూ.71.65 వద్ద నిలిచింది. అదే విధంగా అదానీ గ్రూప్ కంపెనీల షేర్లు కూడా నష్టాల్లోనే కొనసాగాయి. సిటి యూనియన్ బ్యాంకు షేరు 15.34 శాతం దిగజారి 135.50 రూపాయల వద్ద నిలిచింది.



# వాణిజ్యం

## నిస్సాన్, రెనాల్ట్ రూ.5,300 కోట్ల పెట్టుబడులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** ప్రముఖ వాహన తయారీ సంస్థలైన నిస్సాన్, రెనాల్ట్ తమ భాగస్వామ్యాన్ని పునరుద్ధరించిన తర్వాత సంయుక్త వ్యాపార వ్యూహాలను సోమవారం ప్రకటించాయి. అందులో భాగంగా ఇరు కంపెనీలు ఉత్పత్తి, ఆర్‌అండ్‌డి కార్యకలాపాలను పెంచడం, ఎలక్ట్రిక్ వాహనాలు, కార్బన్ న్యూట్రల్ తయారీకి మారడం వంటి లక్ష్యాలను నిర్దేశించాయి. వీటికోసం ఇరు కంపెనీలు సుమారు రూ.5,300 కోట్ల పెట్టుబడులు పెడతామని చెప్పాయి. చెన్నైలోని ప్లాంట్ నుంచి రెండు పూర్తి ఈవీలతో పాటు కొత్త వాహనాల తయారీ కోసం ఈ నిధులను వినియోగించనున్నట్లు తెలిపాయి. దీని ద్వారా చెన్నైలోని రెనాల్ట్ నిస్సాన్ టెక్నాలజీ అండ్ బిజినెస్ సెంటర్‌లో పెట్టుబడులతో కొత్త 2వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.




ఇరు కంపెనీలు మూడు మోడళ్ల చొప్పున దేశీయంగా తయారీ చేయనున్నాయి. అందులో నాలుగు ఎస్‌యువి మోడళ్లు, రెండు ఎలక్ట్రిక్ కార్లు ఉంటాయి. ఈ మోడళ్లను భారత వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా తయారు చేయడమే కాకుండా ఇక్కడి నుంచి విదేశాలకు ఎగుమతి చేసే లక్ష్యంలో భాగంగా రూపొందిస్తామని కంపెనీలు పేర్కొన్నాయి. అంతేకాకుండా చెన్నైలోని తమ ప్లాంట్ 2045 నాటికి కార్బన్ న్యూట్రల్‌గా మారుతుందని, ఇప్పటి నుంచి ప్లాంటులో ఇంధన వినియోగాన్ని 50 శాతం తగ్గిస్తూ, 100 శాతం పునరుత్పాదకతకు మారేందుకు చర్యలు తీసుకోనున్నట్లు కంపెనీలు హామీఇచ్చాయి. ఇప్పటికే ఈ ప్లాంటులో 50 శాతానికిపైగా విద్యుత్ సౌర, బయోమాస్, విండ్ రూపాల్లో వినియోగిస్తున్నారు. కాగా ఇటీవల ఇరు కంపెనీల భాగస్వామ్యాన్ని సమతుల్యం చేసేందుకు నిస్సాన్‌లో రెనాల్ట్ తన వాటాను 15 శాతానికి తగ్గించుకోనున్నట్లు ప్రకటించిన విషయం విదితమే.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.